5-12Pg1exHMNWJQE.qxd:5-12Pg1exHMNWJQE.qxd 01/01/01 9:14 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ fb.com/vaartha
Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
5-12-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 307 పేజీలు: 12 వెల: 6.50

104 యేళ్ల వృద్ధునికి జైలు నుంచి విముక్తి

వ్యోమగాములు లేని గగన్‌యాన్-2025లో..

9లో

## ఎంఎస్‌ఎంఇలుగా
# స్వయం సహాయక సంఘాలు

### ప్రతి కుటుంబానికి ఒక పారిశ్రామికవేత్త ఉండాలి
### మహిళలుసొంత కాళ్లపై నిలబడేలా ఉపాధికల్పన
### ఐదు కేటగిరీలుగా ఎస్‌హెచ్‌జీలు: సిఎం చంద్రబాబు



**విజయవాడ, డిసెంబరు 4,ప్రభాతవార్త ప్రతినిధి :** ప్రతి కుటుంబానికి ఒక పారిశ్రామికవేత్త (వన్ ఫ్యామిలీవన్ ఎంటర్‌ప్రెన్యూర్) లక్ష్యానికి అనుగుణంగా రాష్ట్రంలోని స్వయం సహాయక సంఘాలను ఆర్థికంగా పురోగతి సాధించేలా చూడాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. సెర్ప్, మెప్మా అధికారులతో సిఎం చంద్రబాబు రివ్యూ మిట్‌ను నిర్వహించారు.స్వయం సహాయక సంఘాలు ఉత్పతి రంగంలో మంచిఫలితాలు సాధించే దిశలో ప్రభుత్వం అండగా ఉండాలని ఆదేశించారు. మహిళలు సొంత కాళ్ల మీద నిలబడేలా వారికి ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం మరో అడుగు ముందుకేసింది. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం సిఎం చంద్రబాబు సిద్ధమన్నారు.

ఎంఎస్‌ఎంఇలుగా స్వయం సహాయక గ్రూపు మహిళలకు ప్రోత్సాహం కల్పించి పారిశ్రామిక వేత్తలు ఎదిగేందుకు సహకరించాలని వన్ ఫ్యామిలీ వన్ ఎంటర్‌ప్రెన్యూర్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. అందులో భాగంగావన్ ఫ్యామిలీ వన్ ఎంటర్‌ప్రెన్యూర్ కార్యాచరణలో స్వయం సహాయక సంఘాలకు ప్రాధాన్యం ఇవ్వాలని సిఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారు. ఎంఎస్‌ఎంఇలుగా స్వయం సహాయక సంఘాలు ఎదిగేలా చర్యలు చేపట్టాలని సూచించారు. వవన్ ఫ్యామిలీవన్ ఎంటర్‌ప్రెన్యూర్ లక్ష్యానికి అనుగుణంగా రాష్ట్రంలోని స్వయం సహాయక సంఘాలను ఆర్థికంగా పురోగతి సాధించేలా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సెర్ప్, మెప్మా అధికారులను ఆదేశించారు. ఇందు కోసం అన్ని ఎస్‌హెచ్‌జీలను వాటి ఆదాయ ఆర్జన బట్టి ఐదు కేటగిరీలుగా విభజించాలని సూచించారు. ఏడాదికి రూ.లక్ష కన్నా తక్కువ ఆదాయం వచ్చే గ్రూపును నాన్ లాక్‌పతిగా, రూ.లక్ష నుంచి రూ.10 లక్షలు వరకు లాక్‌పతి, రూ.10 లక్షలు పైన సంపాదిస్తే మైక్రో రూ.50 లక్షలు కన్నా అధికంగా ఆదాయం వస్తే స్మాల్, రూ.కోటి కన్నా ఎక్కువ ఆర్జిస్తే మీడియం కేటగిరీలుగా విభజించాలని అన్నారు. అలాగే వ్యవసాయం, పరిశ్రమలు, సేవా రంగం వారీగా ఆదాయ వివరాలు ఉండాలని తెలిపారు.

డోన్ దీదీ పథకాన్ని స్వయం సహాయక సంఘాలు సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. స్వయం సహాయక సంఘాలను ఎంఎస్‌ఎంఇలుగా రిజిస్ట్రేషన్ చేసే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని చంద్రబాబు ఆదేశించారు. తద్వారా కేంద్ర ప్రభుత్వం వివిధ పథకాల కింద అందించే ప్రోత్సాహకాలతో ఆయా సంఘాలకు లబ్ధి చేకూరుతుందని అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో కనీసం లక్ష ఎంఎస్‌ఎంఈ రిజిస్ట్రేషన్లు అయినా చేయాలని తెలిపారు. ఈ కామర్స్ ప్లాట్‌ఫామ్‌లను వినియోగించుకుని ఆర్థికంగా బలోపేతం అయ్యేలా స్వయం సహాయక బృంద సభ్యులకు శిక్షణ అందించాలని

>>2

## భూ ప్రకంపనల ప్రభావం స్వల్పమే

### రిక్టర్‌పై 3 పాయింట్లలోపే నమోదు

**విజయవాడ, డిసెంబరు 4, ప్రభాతవార్త ప్రతినిధి:** ఉదయం ఆంధ్రప్రదేశ్‌లోని ఎన్టీఆర్ జిల్లా నుంచి విశాఖ జిల్లా వరకు స్వల్పంగా సంభవించిన భూప్రకంపనలు రిక్టర్ స్కేలుపై మూడు పాయింట్ల లోపే నమోదై ఉంటుంది. రాష్ట్రంలో పలు చోట్ల రెండు నుంచి మూడు సెకన్లు మాత్రమే భూమి కంపించింది. ఇది ఫీబుల్ స్థాయిగా నిర్ధరణ అయింది. తెలంగాణ ములుగు జిల్లాలో 5.3 తీవ్రత నమోదు కాగా.. ఏపీలో రాజమండ్రి వరకు 230 కిలోమీటర్ల వాయువ్య దిశలో దాని ప్రభావం 2.9 లోపుగా ఉంటుంది. ఏపీలో చాలా స్వల్ప స్థాయిలో భూమి కంపించిందని, 12 స్థాయిలతో కూడిన భూకంప తీవ్రత జాబితాలో ఇది రెండో స్థానమేనని కూర్మనాథ్ వెల్లడించారు. దీన్ని ఫీబుల్ స్థాయి అని పిలుస్తారని ఆయన చెప్పారు. ఫీబుల్ స్థాయిలో భూకంపం

>>2

## పిఎస్‌ఎల్‌వి-సి59 ప్రయోగం నేటికి వాయిదా

- సాంకేతిక వైఫల్యమే కారణం
- నేటి సాయంత్రం 4.12 గంటలకు ప్రయోగిస్తాం: ఇస్రో
- ఉపగ్రహ శ్రేణి ప్రోబా3 లోనే సమస్య?

9లో

## ఇంటర్ విద్యార్థులకూ మధ్యాహ్న భోజనం

### - మంత్రి లోకేష్



**విజయవాడ డిసెంబరు 4 ప్రభాత వార్త ప్రతినిధి:** ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని మానవవనరుల శాఖ మంత్రి నారా లోకేష్ నిర్ణయించారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 2018లో వీరికీ ఈ పథకం ఉండేది. అప్పట్లో కళాశాలల్లో హాజరు గణనీయంగా పెరిగింది. 2019లో జగన్ ప్రభుత్వం ఈ పథకాన్ని రద్దుచేసింది. ఇప్పుడు మళ్లీ టిడిపి అధికారంలోకి రావడంతో ఈ పథకాన్ని అమలు చేయాలని మంత్రి నిర్ణయించారు. పాఠశాల, ఇంటర్మీడియట్ విద్యపై నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడుతూ పదోతరగతి పూర్తిచేసిన పేద విద్యార్థుల్లో డ్రాపౌట్స్ ఎక్కువగా ఉన్నారు. ప్రభుత్వ కళాశాలల్లో మధ్యాహ్న భోజనం అందించడం ద్వారా డ్రాపౌట్స్‌ను

>>2



నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణతో ప్రమాణ స్వీకారం చేయిస్తున్న మంత్రి కందుల

## సాంస్కృతిక వైభవాన్ని పునరుద్ధరిస్తాం

### -మంత్రి కందుల దుర్గేష్
### నాటక అకాడెమీ చైర్మన్‌గా గుమ్మడి గోపాలకృష్ణ ప్రమాణం

**విజయవాడ,డిసెంబరు 4,ప్రభాతవార్తప్రతినిధి:** కళలు సాంస్కృతిక వైభవాన్ని వైభవాన్ని పునరుద్ధరించటమే మా ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర పర్యటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖామాత్యులు కందుల దుర్గేష్ అన్నారు. నృత్య, నాటక, సృజనాత్మకత, సాంస్కృతిక అకాడమీలతో కళారంగానికి పూర్వ వైభవం తీసుకువస్తామని ఆంధ్రప్రదేశ్ సృజనాత్మకత మరియు సంస్కృతి సమితి ఆధ్వర్యంలో విజయవాడ దుర్గాపురంలోని ఘంటసాల వెంకటేశ్వర రావు ప్రభుత్వ సంగీత నృత్య కళాశాలలో గాన గంధర్వులు, పద్మశ్రీ ఘంటసాల 102వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అలాగే ఆంధ్రప్రదేశ్ నాటకఅకాడమీ ఛైర్మన్‌గా గుమ్మడి గోపాలకృష్ణ ప్రమాణ స్వీకారమహోత్సవం అత్యంత వేడుకగా నిర్వహిం

>>2

## వ్యవసాయం, గ్రామీణాభివృద్ధిలో
# నాబార్డు కీలకం

### విజయవాడలో ప్రాంతీయ కార్యాలయాన్ని ప్రారంభించిన మంత్రులు కింజారపు, పయ్యావుల
### కౌలు సమస్యల పరిష్కారానికి త్వరలో ప్రత్యేక చట్టం: మంత్రులు
### డ్రోన్లతో వ్యవసాయానికి చర్యలు



బుధవారం నాబార్డు ప్రాంతీయ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న మంత్రులు కింజారపు, పయ్యావుల

**విజయవాడ,డిసెంబరు4,ప్రభాతవార్తప్రతినిధి:** కౌలు రైతుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చట్టం. తీసుకుని వస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్య శాఖామాత్యులు కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. రాష్ట్రానికి గ్రోత్ ఇంజన్ వ్యవసాయ మన్నారు.అందుకే ప్రభుత్వం వ్యవసాయానికి ప్రత్యేక ప్రాధాన్యతను ఇస్తోందన్నారు.రాష్ట్రాభివృద్ధికి నాబార్డ్ తనవంతు కృషి చేస్తోందని అన్నారు.బుధవారం విజయవాడలోని స్టాలిన్ సెంట్రల్ కాంప్లెక్స్‌లో నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ (నాబార్డ్) ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ కార్యాలయాన్ని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభా వ్యవహారాల శాఖామాత్యులు పయ్యావుల కేశవ్, నాబార్డ్ ఛైర్మన్ షాజీ కెవి లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ. నాబార్డ్ ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ కార్యాలయాన్ని విజయవాడ నడిబొడ్డున ఏర్పాటు చేయడం శుభపరిణామం అన్నారు. రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేయడంతో పాటు అక్కడ మౌలిక సదుపాయాలు కల్పించడంలో నాబార్డు విశేష కృషి చేస్తోందన్నారు. స్వర్ణాంధ్ర2047 లక్ష్యంతో వ్యవసాయ రంగానికి సిఎం చంద్రబాబు పెద్దపీట వేస్తూ ముందుకెళ్తున్నారని తెలిపారు. ఇటీవల ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్‌లో వ్యవసాయానికి రూ.45 వేల కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో వ్యవసాయం, అనుబంధ రంగాలు, గ్రామీణప్రాంతాలను అభివృద్ధి చేయడంలో నాబార్డ్ కీలక

>>2



## రైల్వే ఎన్నికలలో తొలిరోజు 52.7శాతం పోలింగ్

**గుంతకల్లు రైల్వే,డిసెంబరు 4,ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాలతో సహా దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో రైల్వే కార్మిక సంఘాల గుర్తింపుకై జరుగుతున్న ఎన్నికలు తొలిరోజు పోలింగ్ ముగిసే సమయానికి 52.70 శాతానికి చేరుకోవడం అందరిని సంభ్రమాశ్చర్యాలకు గురి చేస్తోంది. ఏపి, తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ రాష్ట్రాల పరిధిలోని దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో మొత్తం 10డివిజన్‌లలో మొత్తం 170పోలింగ్ కేంద్రాలలో 78,434మంది ఓటర్లకు గాను తొలిరోజు 41,342మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు ఎన్నికల అధికార వర్గాల సమాచారం. తొలిరోజు పోలింగ్ ముగిసే సమయానికి రైల్వే జీఎం కార్యాలయంలో (హెడ్ క్వార్టర్స్) 64.02శాతం ఓట్లు పోల్ కాగా సికింద్రాబాద్ డివిజన్‌లో-48.60శాతం ఓట్లు పోల్‌కాగా, హైదరాబాద్-48.72శాతం, విజయవాడ- 52.49 శాతం, గుంతకల్లు డివిజన్-52.86

>>2

## వెలగపూడిలో సిఎం చంద్రబాబు సొంతిల్లు!

**విజయవాడ డిసెంబరు 4 ప్రభాతవార్త ప్రతినిధి:** వెలగపూడిలో సొంతింటిని నిర్మించుకునే ఆలోచనలో సిఎం చంద్రబాబు పడినట్లు కీలక సమాచారం. గత పదేళ్లుగా ఆయన కృష్ణా నది ఒడ్డున ఉండవల్లి కరకట్ట మార్గంలోని లింగమనేనికి చెందిని అతిథిగృహంలో ఉంటున్నారు. అమరావతి నిర్మాణం పనులు ఒక స్థాయికి వచ్చిన తరువాత వెలగపూడిలో సచివాలయానికి దగ్గరగా సొంతిల్లు నిర్మించుకుంటానని చంద్రబాబు చెబుతూ వచ్చారు.ఈ క్రమంలో ఆయన ఇటీవల రాజధాని ప్రాంతంలో ఇంటిస్థలం కొనుగోలు చేశారు. వివిధ ప్రాంతాల్లో అన్వేషించిన అనంతరం వెలగపూడి రెవెన్యూ పరిధిలోని ఈ స్థలాన్ని ఎంపిక చేశారు. 25వేల చదరపు గజాల ఈ ప్లాట్ ఈ-6 రోడ్డుకు ఆనుకొని ఉంది. ఇది ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు రైతుల పేరిట ఉన్న రిటర్నబుల్ ప్లాట్. ఇప్పటికే ఆ రైతులకు డబ్బు చెల్లించినట్లు తెలిసింది. దీనికి నాలుగు వైపులా రోడ్డు ఉంది. రాజధానిలో కీలకమైన సీడ్ యాక్సెస్ మార్గం కూడా దీని పక్కనుంచే వెళ్తుంది. గెజిటెడ్ అధికారులు, ఎన్జీవోల నివాసర సముదాయాలు, న్యాయమూర్తుల బంగ్లాలు, తాత్కాలిక హైకోర్టు, విట్, అమరావతి గవర్నమెంట్ కాంప్లెక్స్ తదితర కీలక భవనాలు ఈ ప్లాట్‌కు రెండు కి.మీ పరిధిలోనే ఉన్నాయి. దాదాపు 5 ఎకరాల్లో ఉన్న ప్లాట్‌లో కొంత విస్తీర్ణంలోనే ఇల్లు నిర్మించి, మిగిలిన స్థలాన్ని ఉద్యానం, రక్షణ సిబ్బందికి గదులు, వాహనాల పార్కింగ్ తదితరాలకు వినియోగించనున్నట్లు తెలిసింది. ప్రస్తుతం ఈ ప్లాట్‌లో వివిధ చోట్ల మట్టి పరీక్షలు చేస్తున్నారు. దీంతో చంద్రబాబు చిరునామా ఇక వెలగపూడి కాబోతుందనే కథనాలు జోరుగా వస్తున్నాయి.



బుధవారం మంగళగిరిలో కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి అనగాని సత్యప్రసాద్

## అనర్హులకు కేటాయించిన
# ఇళ్ల పట్టాలు వెనక్కి

### లీజు, కేటాయింపు భూముల వినియోగంపైనా పరిశీలన
### రెవెన్యూ సదస్సులో అక్రమాల లెక్క తీస్తాం
### - రాష్ట్ర రెవెన్యూ మంత్రి సత్యప్రసాద్

**విజయవాడ,డిసెంబరు 4,ప్రభాతవార్త ప్రతినిధి:** ఇళ్ల పట్టాల్లో అవకతవకల నిగ్గు తెలుస్తామని రాష్ట్ర రెవెన్యూశాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు.వీడియో రెవెన్యూ సదస్సుల నిర్వహణ నేపథ్యంలో బుధవారం మంగళగిరిలోని సిసిఎల్ఎ కార్యాయలంలో జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో మంత్రి అనగాని సత్యప్రసాద్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.

భూములకు సంబంధించిన అన్ని రకాల సమస్యలపై రెవెన్యూ సదస్సుల్లో ఫిర్యాదులు తీసుకుంటామని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. ప్రతి గ్రామంలోనూ సదస్సులు నిర్వహిస్తామన్నారు. గత ప్రభుత్వ పాపాల పరంపర కారణంగా భూవివాదాలు పెద్ద ఎత్తున పెరిగిపోయాయని, వాటన్నింటికీ పరిష్కారం చూపేందుకే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రెవెన్యూ సదస్సుల్లో ఆ గ్రామానికి సంబంధించిన అన్ని రకాల భూ రికార్డులను ప్రదర్శిస్తామని చెప్పారు. గ్రామంలో ఉన్న అసైన్డ్ భూములు, ఫ్రీ హోల్డ్ భూములు, లీజ్ భూములు, కేటాయింపు భూములు ఇలా అన్ని రకాల భూముల వివరాలు రెవెన్యూ సదస్సుల్లో ప్రకటిస్తామని చెప్పారు. ఆ గ్రామంలో ఎన్ని ఇళ్ల పట్టాలు మంజూరు చేశారనే వివరాలను కూడా వెల్లడిస్తామని చెప్పారు. గత ప్రభుత్వంలో 22 లక్షల ఇళ్ల పట్టాలను ఇచ్చామని గొప్పగా చెప్పుకున్నప్పటికీ వాటిల్లో పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు ఇళ్ల స్థలాలు నావి అని చెప్పుకునేందుకు ముందుకు రావడం లేదని, అంటే ఇళ్ల పట్టాల మంజూరులోనూ పెద్ద

>>2

# 3 సమస్యలపై ఇక ఉద్యమం

### రైతులు, కరెంటు ఛార్జీలు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై ఆందోళనలకు సిద్ధం
### ఈ నెల 11, 27, జనవరి 3న ఆందోళనలు: మాజీ సిఎం జగన్



**విజయవాడ,డిసెంబరు4,ప్రభాతవార్తప్రతినిధి:** రైతుల సమస్యలు, కరెంటు ఛార్జీల మోత.. ఫీజు రీయింబర్స్‌మెంట్..మూడింటిపై ఆందోళన చేపడుతున్నట్లు మాజీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి వెల్లడించారు. ఈనెల 11, 27, 2025 జనవరి 3న ఈ ఆందోళన కార్యక్రమాలు జరుగుతాయన్నరు. క్షేత్రస్థాయి నుంచి ప్రభుత్వాన్ని నిలదీయడం. ఆయా అధికారిక కార్యాలయాల్లో వినతి పత్రాల సమర్పణ చేపట్టాలని ఆయన పార్టీ శ్రేణులను ఆదేశించారు.తాడేపల్లి క్యాంప్ ఆఫీస్‌లో వైయస్సార్సీ జిల్లాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులతో మాజీ సీఎం, పార్టీ అధ్యక్షుడు శ్రీ వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి సమావేశ నిర్వహించారు. పలు అంశాలపై చర్చ. కార్యాచరణ ప్రణాళిక ఖరారు. పార్టీని మరింత బలోపేతం చేసే దిశలో చర్యలపై సమావేశంలో చర్చించారు.ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వర్గాలను కూటమి ప్రభుత్వం దగా చేస్తున్నదన్నారు. ఆరు నెలల్లోనే కూటమి ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత వచ్చిందన్నారు. ఇంతటి వ్యతిరేకత ఎప్పుడూ, ఎక్కడా చూడలేదు. సూపర్ సిక్స్, సూపర్ సెవెన్.. గాలికెగిరిపోయాయి. చెప్పిన అబద్దాలు, చేసిన మోసాలు ప్రజల్లో కోపంగా మారాయి. ఎక్కడికక్కడ ప్రజలు ప్రశ్నించే పరిస్థితి వచ్చిందన్నారు. రాష్ట్రంలో వ్యవస్థలన్నీ నీరు గారిపోయాయన్నారు. రైతులు, విద్యార్థులు, అన్ని వర్గాలు ఇబ్బంది పడుతున్నాయి. అయినా నిరసన వ్యక్తం చేసే పరిస్థితి కూడా లేదు. ప్రశ్నించే వారిపై కేసులు పెడుతున్నారు. రాష్ట్రమంతటా భయాందోళనలు నెలకొన్నాయి. ప్రభుత్వం కేసులు మ్యానుఫ్యాక్చ రింగ్ చేస్తోందని వైయస్ జగన్ స్పష్టీకరించారు. ఎక్కడికక్కడ అవినీతి విచ్చలవిడిగా నడుస్తోంది. యథేచ్ఛగా రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తోంది. మద్యం, ఇసుక, పేకాట క్లబ్బుల్లో

>>10

## నేడే 'మహా' సిఎం ప్రమాణం

### ఫడ్నవిస్‌తోపాటు షిండే, అజిత్‌లు కూడా
### ఆజాద్ మైదాన్‌లో భారీ ఏర్పాట్లు

**ముంబయి,డిసెంబరు 4:** మహారాష్ట్ర ముఖ్యమంత్రి పదవిపై నెలకొన్న ఉత్కంఠ ఎట్టకేలకు వీడింది. బిజెపి శాసనసభా పక్ష నాయకుడిగా దేవేంద్ర ఫడ్నవిస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం విధాన్‌సభ ఆవరణలో జరిగిన బిజెపి శాసనసభా పక్ష సమావేశంలో కేంద్ర పరిశీలకులు ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, గుజరాత్ మాజీ సిఎం

>>2



మాజీ రాష్ట్రపతి ఆర్ వెంకటరామన్ జయంతి సందర్భంగా ఆయనకు నివాళులర్పిస్తున్న రాష్ట్రపతి ముర్ము

# నాబార్డు కీలకం

>> పాత్ర పోషిస్తోందన్నారు. రాష్ట్రంలో వ్యవసాయం, అనుబంధ రంగాలు 64 శాతం, రాష్ట్ర జిడిపిలో నాబార్డ్ 34 శాతంగా ఉన్నాయన్నారు. రాష్ట్ర విభజన సమయంలోనే కేంద్ర ప్రభుత్వ సంస్థలను అమరావతికి తీసుకువచ్చేందుకు అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఇప్పటివరకు హైదరాబాద్‌లో ఉన్న నాబార్డ్ ప్రాంతీయ కార్యాలయం రాష్ట్రానికి రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. అమరావతిలో నిర్మించే నాబార్డ్ శాశ్వత ప్రాంతీయ కార్యాలయానికి ఇప్పటికే భూమిని కేటాయించడం జరిగిందని, దేశంలోనే ఎక్కడాలేని విధంగా అన్నిరకాల సదుపాయాలతో ఒక ఐకానిక్‌లా నిర్మాణం పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. వ్యవసాయానికి పూర్వవైభవం తీసుకొస్తామని, కౌలు రైతులను ఆదుకునేందుకు ప్రత్యేక చట్టం అమలు చేస్తామన్నారు. ఫిషరీస్ రంగంలో ఆంధ్రప్రదేశ్‌ను అగ్రగామిగా నిలబెట్టేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని, ఎగుమతులను మరింత ప్రోత్సహిస్తామన్నారు. డ్రోన్లతో వ్యవసాయం చేసేలా కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని, ఇప్పటికే 40 వేల డ్రోన్లు ఇవ్వాలని నిర్ణయించారన్నారు. నాబార్డ్, బ్యాంకింగ్ సెక్టార్ ప్రభుత్వానికి సహకరించి రాష్ట్రాభివృద్ధికి తమ వంతు పాత్ర పోషించాలని మంత్రి అచ్చెన్నాయుడు ఆకాంక్షించారు. రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభా వ్యవహారాల శాఖామాత్యులు పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ.. నాబార్డు సహాయంతో ప్రతిపాదించిన పథకాలు, ప్రాజెక్టులన్నింటినీ ప్రారంభించి మంజూరైన రుణాలను సద్వినియోగం చేసుకునేందుకు సంబంధిత అన్ని ప్రభుత్వ శాఖలు కృషి చేయాలని సూచించారు. భారత్ అతివేగంగా అభివృద్ధి చెందుతోందని, నాబార్డ్ సహకారంతో రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో నడిపేందుకు కూటమి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందన్నారు. బ్యాంకింగ్ నెట్ వర్క్‌ను బలోపేతం చేయడానికి మరియు సమ్మిళిత బ్యాంకింగ్‌ను ప్రోత్సహించడానికి నాబార్డ్ విశేష కృషి చేస్తుందని, స్వయం ఉపాధిని పెంపొందించడం, చిన్నతరహా పరిశ్రమల ఏర్పాటులో నాబార్డ్ ముఖ్యపాత్ర పోషిస్తోందని తెలిపారు.

## తరగతి గదిలోనే టీచర్ అనుమానాస్పద మృతి

### పిల్లలు కొట్టడంవల్లే మృతిచెందాడని భార్య ఫిర్యాదు

**రాయచోటి,డిసెంబరు 4:** కడపజిల్లాలో తీవ్ర విషాదం నెలకొంది. తరగతి గదిలోనే ఓ ఉపాధ్యాయుడు అనుమానాస్పద స్థితిలోమృతిచెందాడు. పోలీసులు మృతుని బంధువులు తెలిపిన వివరాల ప్రకారం రాయచోటి పట్టణం కొత్తపల్లి ఉర్దూ హైస్కూలులో ఎజాస్ అహ్మద్ అనే ఉపాధ్యాయుడు తరగతి గదిలోనే కుప్పకూలాడు. విద్యార్థులు అల్లరిచేస్తుండగా వారిపై కేకలువేసే సమయంలో గుండెపోటుకు గురై కుప్పకూలినట్లు తెలుస్తోంది వెంటనే గమనించిన సిబ్బంది ఆయన్ను రాయచోటి ఆసుపత్రికి తరలిస్తుండగా అప్పటికే మృతిచెందాడని వైద్యులు ధృవీకరించారు. అయితే తన భర్తది గుండెపోటు కాదని తరగతి గదిలో ముగ్గురు విద్యార్థులు బలంగా కొట్టడం వల్లే చనిపోయాడడని మృతుని భార్య రెహమూన్ ఆరోపించారు. మృతుని భార్య ఫిర్యాదుమేరకు పోలీసులు కేసునమోదు చేసిదర్యాప్తుచేస్తున్నారు.

# స్వయం సహాయక సంఘాలు

>> చెప్పారు. ఎస్‌హెచ్‌జీ సభ్యుల తలసరి ఆదాయం రాష్ట్ర తలసరి ఆదాయం కన్నా చాలా తక్కువ ఉందని, దీనిపై దృష్టి పెట్టి వారి ఆదాయ మార్గాలు మెరుగు పరిచేలా ఆలోచన చేయాలని ఆదేశించారు. ఇక అనుసరణగా జరిగిన సమీక్షలో స్వర్ణాంధ్రప్రదేశ్2047 కోసం పది సూత్రాలతో విజన్ పై సిఎం చంద్రబాబు చర్చించారు. ఈ మేరకు 2047 విజన్ డాక్యుమెంట్ ఎకానమీ, సర్వీసెస్, భవిష్యత్తు ఆధారపడుతుందన్న సిఎం పేదరిక నిర్మూలన, సమ్మిళిత వృద్ధిరేటు, ఉపాధి కల్పన, నైపుణ్య శిక్షణ, మానవ వనరుల వృద్ధి, నీటి వనరుల వృద్ధితో పాటు అగ్రి టెక్, ఉత్తమ లాజిస్టిక్స్, పునరుత్పాదక ఇంధన వనరుల పెంపు లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. డీప్ టెక్, స్వచ్ఛ్ ఆంధ్ర, ఉత్పత్తి పెంపుపై దృష్టి పెట్టామన్న సిఎం నిర్దిష్ట కాలపరిమితిలో పేదరిక నిర్మూలనకు చర్యలు చేపడతామని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు తీరుపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చ చోటు చేసుకుంది. ఏడాదికి 15 శాతం వృద్ధి రేటు సాధన టార్గెట్‌గా స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్ 2047 ప్రణాళిక రూపొందించినట్టు సీఎం చంద్రబాబు వివరించారు. 2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా ఏపీ అభివృద్ధి లక్ష్యంగా విజన్ డాక్యుమెంట్‌ను రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గాల స్థాయిలో రూపొందించినట్టు సీఎం స్పష్టం చేశారు. వ్యవసాయం, ఆక్వా తదితర రంగాల్లో అభివృద్ధి సాధించేలా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసినట్టు సిఎం నీతి ఆయోగ్ సిఇఒకి వివరించారు. ప్రభుత్వ ప్రాధాన్యాలైన పేదరిక నిర్మూలన, ఈజ్ ఆఫ్ లివింగ్, సామాజిక మౌలిక సదుపాయాల అభివృద్ధి, డెమొగ్రాఫిక్ మేనేజిమెంట్, డేటా సెంటర్, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ వంటి గ్రోత్ ఇంజన్లతో వృద్ధి రేటు సాధించేలా ఈ ప్రణాళికలు రూపొందాయని వీటిని సమర్థంగా అమలు చేసేలా కార్యాచరణ చేసినట్టు సిఎం ఈ సమావేశంలో స్పష్టం చేశారు.

# భూ ప్రకంపనల ప్రభావం స్వల్పమే

>> సంభవిస్తే ఎటువంటి ప్రమాదాలకు అవకాశం ఉండదని రోణంకి కూర్మనాథ్ వెల్లడించారు. ప్రజలెవరూ ఆందోళన చెందొద్దని భరోసానిచ్చారు.

సిస్మిక్ జోన్ పరంగా చూసినా ప్రస్తుతానికి ఏపీ సేఫ్ జోన్‌లోనే ఉందని తెలిపారు. బుధవారం ఉదయం 7.27 గంటలకు కొన్ని సెకన్ల పాటు భూమి కంపించింది. దీంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. ఇళ్లు, అపార్ట్‌మెంట్ల నుంచి బయటకు పరుగులు తీశారు. తెలంగాణలోని ములుగు జిల్లా మేడారంలో భూకంప కేంద్రాన్ని గుర్తించారు. దీని తీవ్రత రిక్టర్ స్కేలుపై 5.0గా నమోదైంది. ఈ మేరకు హైదరాబాద్‌లోని సీఎస్ఐఆర్- ఎన్‌జీఆర్ఐ శాస్త్రవేత్తలు వెల్లడించారు. భూకంప కేంద్రం నుంచి 225 కి.మీ పరిధిలో ప్రకంపనల ప్రభావం కనిపించింది. ఏపీలోని విజయవాడ విశాఖపట్నం, జగ్గయ్యపేట, నందిగామ, ఏలూరు సహా పలు ప్రాంతాల్లో భూమి కంపించింది. తెలంగాణలో హైదబాద్‌లో నగంలోని పలు ప్రాంతాలతో పాటు ఉమ్మడి ఖమ్మం, రంగారెడ్డి ,వరంగల్,కరీంనగర్, జనగామ జిల్లాల పరిధిలో ప్రకంపనలు వచ్చాయి. హైదరాబాద్ నగర పరిధిలోని వనస్థలిపురం హయత్‌నగర్ , అబ్దుల్లాపూర్‌మెట్ పరిసర ప్రాంతాల్లో భూమి కంపించింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ములుగు, హనుమకొండ, భూపాలపల్లితో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని కొత్తగూడెం, మణుగూరు , భద్రాచలం , చర్ల, చింతకాని, నాగులవంచ, ఇల్లెందు, గోదావరి పరివాహక ప్రాంతాల్లో ప్రకంపనలు వచ్చాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సుమారు 3 సెకన్ల పాటు ప్రకంపనలు వచ్చినట్లు స్థానికులు తెలిపారు. ములుగు నుంచి 50 కిలోమీటర్ల ఈశాన్యం వైపు ఏటూరు నాగారం భూకంప కేంద్రంలో రిక్టర్ స్కేల్‌పై 5 తీవ్రతగా భూకంపం నమోదైందని వరంగల్ కాకతీయ వర్సిటీ జియాలజీ విభాగాధిపతి ఆర్.మల్లికార్జునరెడ్డి తెలిపారు. గతంలో 1969,2018 లో కొత్తగూడెం, భద్రాచలంలో భూ ప్రకంపనలు వచ్చాయని వెల్లడించారు. భూ కంపాలకు సంబంధించి రెండు తెలుగు రాష్ట్రాలు మూడో జోన్ కిందికి వస్తాయన్నారు.

# నేడే 'మహా' సిఎం ప్రమాణం

>> విజయ్ రూపానీలు ఎమ్మెల్యేలతో చర్చలుజరిపారు. చివరకు ఫడ్నవిస్‌ను ఏకగ్రీవంగా ప్రతిపాదించడంతో మూడోసారి ముఖ్యమంత్రిగా దేవేంద్ర గంగాధర ఫడ్నవిస్ ప్రమాణస్వీకారానికి అడ్డంకులు తొలగిపోయాయి. నిన్నమొన్నటివరకూ ఏక్‌నాథ్‌షిండేతో ఉన్న అభిప్రాయబేధాలకు తెరపడింది. హైకమాండ్‌జోక్యంతో షిండే మెత్తబడినట్లే తెలుస్తోంది. సుమారు పక్షంరోజులపాటు కొనసాగిన అనిశ్చితికి ముఖ్యమంత్రి, ఇద్దరు డిప్యూటీ సీఎంల నియామకంతో తెరపడుతోంది. అలాగే మహాయుతి పార్టీల శాసనసభా పక్ష సమావేశంలోకూడా ఫడ్నవిస్‌సీఎం అభ్యర్థిత్వానికి ఆమోదం లభించడంతో ముగ్గురు దిగ్గజనేతల సమక్షంలో గవర్నర్‌ను కలిసి ప్రభుత్వం ఏర్పాటుకు ఆహ్వానించాలని లేఖ ఇచ్చారు. దీనితో గవర్నర్ రాధాకృష్ణన్‌కూడా ప్రభుత్వం ఏర్పాటుచేసి మెజార్టీనిరూపించుకోవాలని సూచించారు. గురువారం ఆజాద్‌మైదాన్‌లో సాయంత్రం ఐదు గంటలకు ముఖ్యమంత్రిగా దేవేంద్ర ఫడ్నవిస్, డిప్యూటీ సీఎంలుగా ఏక్‌నాథ్‌షిండే, అజిత్‌పవార్‌లచేత గవర్నర్‌ప్రమాణ స్వీకారంచేయిస్తారు. ఈ ముగ్గురు మాత్రమే తొలుత ప్రమాణంచేస్తారని, కేబినెట్‌పదవుల పంపకాలు ముగిసిన తర్వాత కేబినెట్‌ప్రమాణ స్వీకారం ఆపై స్పీకర్ ఎన్నికలు కొనసాగుతాయని కేంద్రదూతలు ప్రకటించారు.



బుధవారం సిఎం చంద్రబాబుతో భేటీ అయిన నాబార్డు ఛైర్మన్ షాజీ కృష్ణన్ జీ, అధికారులు

# సిఎం చంద్రబాబుతో నాబార్డు ఛైర్మన్ భేటీ

## గ్రామీణాభివృద్ధికి రుణ పరిమితి పెంపునకు అంగీకారం

### నాలెడ్జ్ ఎకానమీకి నాబార్డు సంపూర్ణ సహకారం

**విజయవాడ, డిసెంబర్ 4, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో వ్యవసాయం, గ్రామీణాభివృద్ధికి మరింత రుణం అందించేందుకు సహకారం అందిస్తామని నాబార్డు ఛైర్మన్ షాజీ కృష్ణన్ జీ హామీ ఇచ్చారు. గ్రామీణ ప్రాంతాలను నాలెడ్జ్ ఎకానమీలో మరింత మెరుగు పరిచేందుకు పూర్తి మద్దతిస్తామని అన్నారు. ఉండవల్లి నివాసంలో సిఎం చంద్రబాబుతో నాబార్డు ఛైర్మన్ షాజీ కృష్ణన్ జీ బుధవారం సమావేశమయ్యారు. వ్యవసాయం, గ్రామీణాభినాభివృద్ధి, సూక్ష్మ, మధ్య తరహా పరిశ్రమలకు సహకారం, మత్స్య రంగం అభివృద్ధి వంటి అంశాలపై చర్చించారు. స్వయం సహాయక బృందాలు, ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్, పారిశ్రామిక వేత్తలుగా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు నాబార్డు మద్దతుగా నిలుస్తుందని షాజీ కృష్ణన్ జీ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. రూరల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలెప్మెంట్ ఫండ్ కింద పిపిపి విధానంలో రాష్ట్రవాటాగా వయబిలిటీ గ్యాప్ నిధులను ప్రభుత్వం సమకూర్చుతుందని సిఎం అన్నారు. ఏపీకి ఆర్ఐడీఎఫ్ కింద అందించే అదనపు కేటాయింపులు, సహకార సంఘాలకు రాయితీలు మరింత అందిస్తామని షాజీ కృష్ణన్ జీ పేర్కొన్నారు.

# సాంస్కృతిక వైభవాన్ని పునరుద్ధరిస్తాం

>> చారు. ముందుగా కీ.శే. పద్మశ్రీ. ఘంటసాల విగ్రహానికి మంత్రి కందులు దుర్గేష్, గుమ్మడి గోపాల కృష్ణ, నాయకులు, కళాకారులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమీ ఛైర్మన్ గా గుమ్మడి గోపాలకృష్ణ చేత మంత్రి కందుల దుర్గేష్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ పద్య నాటకంలో గుమ్మడితో సరితూగగల సమకాలిన నటుడు లేడని గుర్తుచేశారు. మన తెలుగు ఖ్యాతిని దేశ, విదేశాల్లో పెంపొందించారన్నారు. అసలు తెలుగు సంస్కృతిలోనే పద్య నాటకం ఒక భాగమని, రాగయుక్తంగా పద్య నాటకాన్ని ప్రదర్శించడంలో మన శైలీ ప్రపంచంలో మరే భాషకు లేదన్నారు. అంతటి విశిష్టత ఉన్న పద్య నాటకం కీర్తిని దశదిశలా వ్యాపించచేసిన గుమ్మడి గోపాలకృష్ణ మనందరికి ఆదర్శనీయుడని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. కళాకారులకు అండగా కూటమి ప్రభుత్వం నిలుస్తుందని, వారికి నిలిచిపోయిన పింఛన్లు మరలా పునరుద్ధరించాలన్న ఆలోచన చేస్తున్నామన్నారు. పర్యాటక, కళా రంగాన్ని పెంచి పోషించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇవి రెండు ఒకదానితో ఒకటి ముడిపడి ఉంటాయని, పర్యాటకులకు ఆహ్లాదాన్ని అందించేందుకు కళాకారులు తమ వంతు సహకారం అందిస్తూ వస్తున్నారని ఇకపై కూడా వారి సేవలు సద్వినియోగం చేసుకుంటామన్నారు. కళాకారులను ప్రోత్సహించడంలో భాగంగా ఒక రోడ్ మ్యాప్ రూపొందిస్తున్నామని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. ఇకపై కళాకారుల జీవితాల్లో వెలుగులు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. కళారంగం గొప్పతనానికి వన్నె తెచ్చిన గుమ్మడి సారథ్యంలో ఇక ఆయా రంగాలు కొత్త శోభను సంతరించుకుని నూతన కళాకారులకు కొత్త ఊపు తెస్తారని ఆశిస్తున్నానన్నారు. తొలి నాళ్లలో సినిమాటోగ్రఫీ మంత్రిగా చేసిన నేటి సీఎం చంద్రబాబు, స్వయాన కళాకారుడైన నేటి ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నేతృత్వంలో సాంస్కృతిక వైభవం వెలుగొందుతొందని మంత్రి కందుల దుర్గేష్ నొక్కి వక్కాణించారు.నాటక అకాడమి నూతన ఛైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన కళారత్న గుమ్మడి గోపాలకృష్ణ మాట్లాడుతూ తనకు ఛైర్మన్ గా పదవి రెండోసారి ఇవ్వడంపై సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు. మొదటి సారి కూడా ఇదే రోజున అంటే డిసెంబర్ 4న ప్రమాణ స్వీకారం చేశానన, మళ్లీ రెండో సారి కూడా డిసెంబర్ 4న ప్రమాణ స్వీకారం చేయడం గొప్పగా ఉందన్నారు. గత ప్రభుత్వ హాయాంలో పద్మశ్రీ వచ్చిన కళాకారులను సైతం పిలిచి ఒక్క శాలువా కప్పిన దాఖలాలు లేవని ఎద్దేవాచేశారు. ముందుగా కీ.శే. పద్మశ్రీ. ఘంటసాల పాటల కచేరీని ఏర్పాటు చేశారు. అనంతరం నూతన ఛైర్మన్‌ను మంత్రి, ఎమ్మెల్యేలు వర్ల కుమార్ రాజా, యార్లగడ్డ వెంకట్రావ్, రాష్ట్ర సృజనాత్మకత మరియు సంస్కృతి సమితి ఛైర్మన్ తేజశ్వీలు, నాయకులు, కళాకారులు శాలువాలు, పూల మాలలతో ఘనంగా సత్కరించారు.


THE GOVERNMENT OF BODOLAND

Results of 04/12/2024

M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:23
1st Prize Rs.100000/- 172916
2nd Prize Rs.7000/- 59624
3rd Prize Rs.3500/-
16904 24395 25930 37653 67843
82234 85067 93224 94412 98065
4th Prize Rs.200/-
2982 3408 4301 6441 6470
7656 8320 9184 9756 9970
5th Prize Rs.100/-
1308 2012 2024 2533 6003
7230 7802 7944 9478 9900
6th Prize Rs.50/-
0057 2198 4047 5623 6856 8501
0168 2429 4343 5726 6924 8594
0256 2579 4462 5782 7000 8658
0397 2584 4513 5904 7083 8719
0569 2659 4530 5983 7161 8859
0596 2785 4532 6098 7212 8885
0732 2963 4696 6109 7303 8954
0852 3021 4727 6226 7363 9055
1165 3081 4949 6366 7412 9147
1208 3576 5010 6416 7425 9439
1550 3578 5032 6445 7457 9658
1607 3601 5154 6544 7861 9695
1648 3615 5316 6607 7895 9737
1711 3634 5341 6649 7906 9817
1798 3814 5368 6695 8108 9827
1862 3823 5509 6719 8130
2189 3909 5513 6847 8394

SINGAM SERIES Dr No:23
1st Prize Rs.100000/- 321122
2nd Prize Rs.7000/- 36090
3rd Prize Rs.3500/-
04639 09338 21982 37216 38167
57777 58915 64893 67186 94840
4th Prize Rs.200/-
1015 3119 4586 6316 6360
6926 7410 7452 9567 9569
5th Prize Rs.100/-
0479 1213 2900 4224 4529
5244 6989 9121 9651 9815
6th Prize Rs.50/-
0072 1994 3300 4759 6464 8364
0142 2012 3323 4777 6542 8403
0177 2029 3330 4910 6553 8524
0308 2088 3673 5195 6738 8614
0388 2131 3768 5201 6907 8728
0563 2221 3781 5209 6924 8810
0687 2260 3818 5496 6958 8992
0726 2391 4313 5499 6978 9035
0746 2569 4390 5522 7017 9115
0918 2937 4394 5645 7256 9132
1060 2943 4528 5806 7296 9325
1120 2993 4564 5919 7839 9332
1171 3050 4571 5938 7883 9401
1540 3209 4616 6244 8004 9593
1697 3219 4654 6361 8179 9774
1825 3263 4665 6366 8248
1869 3287 4692 6455 8297

KUIL SERIES Dr No:23
1st Prize Rs.100000/- 583928
2nd Prize Rs.7000/- 49909
3rd Prize Rs.3500/-
00009 11678 22480 30707 30805
36634 63332 63881 71792 89289
4th Prize Rs.200/-
0088 0626 1805 1990 4264
4722 6076 7356 7630 9219
5th Prize Rs.100/-
1546 3595 4903 6813 7070
7163 7896 8155 9214 9949
6th Prize Rs.50/-
0014 1012 2569 4653 6810 8857
0077 1128 2588 4863 6995 8898
0158 1272 2759 5004 7145 8951
0164 1514 2766 5190 7187 8954
0230 1576 2855 5346 7215 9061
0407 1589 3151 5572 7301 9074
0432 1641 3751 5676 7335 9126
0456 1708 3776 5694 7363 9128
0496 1710 3896 5792 7407 9372
0500 1742 3947 5963 7589 9429
0572 1843 4083 6018 7733 9669
0587 1948 4168 6071 7803 9750
0686 2226 4186 6415 8015 9763
0799 2235 4353 6473 8154 9784
0825 2345 4446 6509 8348 9805
0910 2359 4544 6525 8363
0974 2361 4610 6766 8643

ROSA SERIES Dr No:23
1st Prize Rs.100000/- 285734
2nd Prize Rs.7000/- 19712
3rd Prize Rs.3500/-
00224 02091 04864 45456 60927
61708 67970 70184 89620 93952
4th Prize Rs.200/-
0506 0531 0969 0979 1100
3126 3622 3891 6954 7326
5th Prize Rs.100/-
1254 2819 2860 4029 6120
6361 6643 7132 8315 8980
6th Prize Rs.50/-
0005 2005 3616 4962 7181 8486
0014 2026 3632 5005 7336 8503
0021 2040 3709 5378 7435 8550
0053 2100 3806 5477 7544 8782
0122 2132 3868 5542 7562 8954
0253 2447 4061 5604 7659 9132
0516 2559 4084 5628 7799 9164
0577 2572 4090 6070 7807 9624
0589 2737 4120 6074 7877 9631
0851 2909 4276 6112 7884 9651
1249 3067 4343 6138 8022 9656
1389 3168 4401 6175 8255 9739
1547 3297 4589 6210 8319 9884
1559 3323 4601 6251 8345 9908
1734 3347 4696 6383 8359 9998
1737 3387 4763 6698 8410
1826 3604 4858 6926 8455

DEAR SERIES Dr No:23
1st Prize Rs.100000/- 698645
2nd Prize Rs.7000/- 10924
3rd Prize Rs.3500/-
01832 08818 21027 25350 40254
61704 77056 80230 88406 93530
4th Prize Rs.200/-
0497 2355 2779 3347 3495
5467 5748 6727 8271 9944
5th Prize Rs.100/-
1971 2075 3144 4858 5655
5850 5974 7863 9378 9574
6th Prize Rs.50/-
0046 1771 3220 4899 6994 8871
0048 1940 3329 5150 7125 9096
0081 1962 3397 5162 7134 9136
0442 2095 3528 5201 7221 9337
0495 2196 3729 5685 7246 9358
0889 2378 3742 5746 7399 9472
1001 2398 3756 5782 7634 9592
1051 2403 3908 5789 7878 9619
1124 2415 4010 5868 7898 9650
1240 2513 4082 6028 7993 9735
1372 2555 4211 6090 8022 9790
1407 2677 4393 6143 8109 9836
1411 2734 4645 6264 8123 9876
1543 2840 4676 6291 8228 9915
1642 2997 4695 6379 8393 9934
1717 3005 4786 6851 8453
1745 3063 4842 6958 8527

THANGAM SERIES Dr No:23
1st Prize Rs.100000/- 314421
2nd Prize Rs.7000/- 90200
3rd Prize Rs.3500/-
04830 05195 08852 11070 19802
33027 37388 55824 61559 91277
4th Prize Rs.200/-
0630 1037 2852 3400 4810
5133 6082 6354 7298 8378
5th Prize Rs.100/-
0566 0988 4088 4776 4917
6033 6300 6901 6957 8291
6th Prize Rs.50/-
0057 1500 3277 4550 7001 8825
0090 1694 3301 4664 7276 8963
0121 1868 3310 4679 7561 8972
0161 1884 3338 4893 7737 9064
0381 2390 3642 4894 7746 9143
0463 2602 3687 4925 7821 9296
0571 2606 3707 5087 7858 9361
0830 2801 3748 5355 7863 9365
0896 2810 3851 5717 7886 9376
0899 2834 3870 5723 7888 9487
0918 2963 3937 5841 7900 9509
0928 2984 3938 5947 8346 9595
0956 3007 3971 6614 8414 9662
1063 3021 4416 6723 8497 9800
1261 3046 4456 6773 8530 9844
1313 3136 4495 6849 8544
1398 3171 4518 6963 8673

THE GOVERNMENT OF BODOLAND

Results of 04/12/2024

M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:23
1st Prize Rs.100000/- 581574
2nd Prize Rs.7000/- 07580
3rd Prize Rs.3500/-
02526 04126 24796 29262 30433
52470 75976 79837 81781 82580
4th Prize Rs.200/-
1839 2048 3480 6415 6721
7263 7556 8444 9196 9610
5th Prize Rs.100/-
0640 1484 1690 2579 3187
4003 4798 5155 6982 9023
6th Prize Rs.50/-
0039 1681 3441 4746 6775 8737
0118 1686 3563 4831 7081 8859
0168 1745 3818 5037 7189 9064
0295 1775 3912 5097 7446 9087
0478 1780 4014 5118 7681 9202
0486 1908 4244 5149 7787 9255
0568 2103 4476 5407 7873 9469
0647 2117 4504 5510 7888 9543
0660 2147 4539 5526 7913 9660
0954 2313 4556 5731 7991 9702
1126 2803 4605 5758 8040 9775
1249 2829 4622 5963 8254 9786
1350 3110 4626 6338 8395 9790
1519 3230 4666 6572 8451 9874
1571 3264 4668 6576 8610 9908
1627 3306 4686 6654 8632
1644 3342 4719 6668 8640

NALLANERAM SERIES Dr No:23
1st Prize Rs.100000/- 455277
2nd Prize Rs.7000/- 25808
3rd Prize Rs.3500/-
11654 34213 36219 47273 62679
77272 89390 92219 92988 99961
4th Prize Rs.200/-
0669 1408 2136 2478 2569
3074 3869 4425 5280 9021
5th Prize Rs.100/-
0061 0072 1638 2632 5903
7504 7799 7831 8918 9139
6th Prize Rs.50/-
0005 1768 3653 5488 6754 8346
0011 1883 3793 5738 7003 8443
0022 1908 3866 5829 7010 8760
0163 2148 3937 5937 7073 8771
0412 2257 4118 5969 7117 8805
0454 2730 4162 6035 7213 9016
0556 2815 4259 6165 7324 9290
0586 2881 4281 6195 7530 9335
0675 2915 4417 6283 7587 9370
0825 2926 4690 6295 7593 9394
0914 3068 4868 6308 7729 9468
0975 3161 5077 6374 7864 9538
1200 3179 5099 6390 7917 9588
1253 3256 5190 6516 7987 9704
1464 3353 5390 6548 7989 9889
1504 3445 5405 6675 8069
1562 3469 5480 6711 8336

KUMARAN SERIES Dr No:23
1st Prize Rs.100000/- 125852
2nd Prize Rs.7000/- 54608
3rd Prize Rs.3500/-
19952 23645 36857 38915 55365
65060 66973 74855 75480 99516
4th Prize Rs.200/-
0046 0379 2255 3969 4564
4599 5002 5660 5706 7460
5th Prize Rs.100/-
0097 1373 4010 5942 6347
6770 7322 7946 8943 9310
6th Prize Rs.50/-
0064 2040 3080 5807 6862 8409
0209 2050 3423 5818 7031 8520
0298 2148 3870 5853 7059 8673
0890 2257 3872 5912 7068 8892
0932 2316 3943 6031 7074 8944
0957 2368 3947 6071 7106 8988
1030 2490 4099 6098 7149 9021
1250 2531 4240 6145 7227 9307
1465 2567 4335 6225 7416 9312
1591 2701 4454 6354 7521 9322
1645 2706 4874 6399 7854 9402
1702 2818 4976 6416 7864 9469
1859 2948 5059 6482 7978 9696
1870 2977 5285 6495 8080 9720
1879 2997 5574 6589 8166 9889
1965 3001 5633 6698 8173
2014 3046 5715 6836 8328

VISHNU SERIES Dr No:23
1st Prize Rs.100000/- 448837
2nd Prize Rs.7000/- 73695
3rd Prize Rs.3500/-
15192 29345 29640 35484 64698
74592 76448 87646 93901 98962
4th Prize Rs.200/-
2185 5080 5213 6577 6696
6883 6931 8125 8308 9888
5th Prize Rs.100/-
0601 1661 3161 3654 3731
6249 6380 9311 9775 9903
6th Prize Rs.50/-
0102 1431 3115 4826 6558 8513
0169 1528 3150 4906 6629 8751
0270 1712 3180 5098 7065 8896
0349 1717 3282 5175 7128 8906
0502 1732 3395 5264 7168 8928
0547 1885 3398 5358 7253 8965
0556 2129 3941 5391 7431 8990
0624 2147 4077 5395 7453 9038
0653 2400 4216 5475 7827 9101
0654 2410 4291 5640 7828 9209
0709 2443 4304 5876 7841 9273
0747 2772 4359 5897 7866 9286
0795 2813 4406 5937 8107 9624
1022 2877 4421 5949 8168 9671
1130 2881 4463 5975 8178 9787
1180 2900 4484 6003 8256
1321 3001 4690 6076 8316

SWARNALAXMI SERIES Dr No:23
1st Prize Rs.100000/- 258430
2nd Prize Rs.7000/- 71930
3rd Prize Rs.3500/-
14359 14586 25896 36943 47630
58597 69450 71169 82369 93178
4th Prize Rs.200/-
2096 3265 4023 4040 4130
5474 6622 7204 7338 8677
5th Prize Rs.100/-
0636 1181 2104 2890 3592
3960 5009 5628 6985 8161
6th Prize Rs.50/-
0065 2416 3732 5380 7043 8527
0147 2425 3742 5490 7089 8688
0499 2577 4078 5510 7140 8751
0678 2717 4183 5606 7148 8849
0805 2744 4197 5738 7237 8964
0827 2749 4364 5849 7520 9001
0897 2775 4365 5967 7562 9029
1116 2885 4419 6032 7564 9394
1135 3097 4449 6079 7574 9407
1211 3106 4476 6202 7608 9589
1228 3141 4617 6303 7650 9722
1341 3243 4662 6540 7741 9735
1437 3375 4760 6667 7870 9919
1595 3396 4988 6717 7923 9921
1825 3481 5085 6771 8109 9950
1909 3527 5197 6783 8220
1947 3534 5212 6946 8263

LION SERIES Dr No:23
1st Prize Rs.100000/- 946232
2nd Prize Rs.7000/- 68106
3rd Prize Rs.3500/-
13451 13839 24622 35272 46596
57727 68681 79526 81713 92119
4th Prize Rs.200/-
1900 2307 3359 4166 4444
5544 7060 7392 9558 9791
5th Prize Rs.100/-
1905 2794 3099 4244 4371
6215 7113 8042 8296 9937
6th Prize Rs.50/-
0073 1166 3020 5454 6807 8366
0087 1197 3044 5464 6828 8490
0141 1210 3192 5543 6834 8721
0149 1242 3450 5711 6875 9089
0270 1271 3696 5752 6974 9129
0294 1573 3789 5776 6991 9143
0315 1815 3963 6023 7107 9170
0355 2136 4002 6338 7182 9499
0456 2197 4437 6434 7481 9715
0488 2214 4497 6455 7530 9738
0497 2284 4611 6546 7653 9794
0507 2333 4620 6550 7794 9801
0523 2357 4666 6569 7816 9852
0569 2382 4934 6650 7857 9924
0698 2415 4952 6665 8052 9982
0742 2788 5005 6677 8177
0935 2839 5158 6778 8244


# ఇళ్ల పట్టాలు వెనక్కి

>> కుంభకోణం జరిగిందని అర్థమోతోందన్నారు. వైసీపీ కార్యకర్తలకు పెద్ద ఎత్తున ఇళ్ల పట్టాలను కట్టబెట్టినట్లు తెలుస్తోందని, వీటన్నింటిపైన రెవెన్యూ సదస్సుల్లో చర్చించి లబ్దిదారుల జాబితాలను వెల్లడించి అనర్హులను తేలుస్తామని చెప్పారు. అనర్హులుగా తేలిన వారి నుండి ఇంటి స్థలాన్ని వెనక్కి తీసుకొని అర్హులైన లబ్ధిదారులకు కేటాయిస్తామని తెలిపారు. ఇళ్ల పట్టాల అంశంలోనే కాక అసైన్డ్ భూముల ఫ్రీ హోల్డ్ చేసిన వాటిల్లో ఏవైనా అక్రమాలు జరిగాయా అనేది కూడా రెవెన్యూ సదస్సుల్లో పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. లీజు భూములు, కేటాయింపు భూములు ఆ గ్రామంలో ప్రయోజనకరంగా ఉన్నాయో లేవో పరిశీలిస్తామని, వాటిల్లోనూ అక్రమాలు జరిగితే వాటిని తిరిగి తీసుకునేలా చర్యలు తీసుకుంటామన్నారు. సామన్యుల భూములను అక్రమంగా 22ఏ లో చేర్చారా లేదా అనే అంశాన్ని కూడా రెవెన్యూ సదస్సుల్లో పరిశీలిస్తామని, ఎవరైనా నష్టపోతే వారికి న్యాయం చేస్తామని చెప్పారు. అలాగే బలవంతంగా సామన్యుల నుండి ఎవరైనా భూములు లాక్కున్నారా అనే అంశాన్ని కూడా పరిశీలిస్తామని, వారిపైన కఠిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. కొత్త రేషన్ కార్డుల మంజూరుపైన కూడా రెవెన్యూ సదస్సుల్లో చర్చిస్తామని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. అన్ని రకాల భూ వివాదాలకు పరిష్కారం చూపేందుకే ఈనెల ఆరో తేదీ నుండి రాష్ట్ర వ్యాప్తంగా 17,564 గ్రామాల్లో రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర రెవిన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. గత ఐదేళ్ల కాలంలో వైసీపీ ప్రభుత్వం భూ వివాదాలను పరిష్కరించేందుకు ఎటువంటి ప్రయత్నం చేయకపోగా...వారి స్వార్థం కోసం, భూములను ప్రజల నుండి లాగేసుకునేందుకోసం మరిన్ని సమస్యలను కల్గించారని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ణంలో భూ వివాదాలు నెలకొన్నాయని చెప్పారు. వీటిని పరిష్కరించి సామాన్య ప్రజలకు న్యాయం చేసే ఉద్దేశ్యంతో సీఎం చంద్రబాబు ఎప్పటికప్పుడు రెవెన్యూ అంశాలపైన సమీక్షలు చేస్తున్నారని చెప్పారు.

# 52.7 శాతం పోలింగ్

>> శాతం, గుంటూరు-55.85శాతం, నాందేడ్-50.39శాతం, తిరుపతి వర్క్‌షాప్-61.15శాతం, గుంటుపల్లి(రాయనపాడు) వర్క్‌షాప్-59.02శాతం, లాలాగూడ వర్క్‌షాప్-72.18శాతం చొప్పున తొలిరోజు మొత్తం 52.70 శాతం ఓటింగ్ నమోదైంది. పోలింగ్ కేంద్రాలలో అక్కడక్కడా చెదురుమదురుగా సంఘటనలు మినహా మిగిలిన అన్ని ప్రాంతాలలో ఎన్నికలు సజావుగా జరిగినట్లు సమాచారం. జోనల్ స్థాయి ఎన్నికల అధికారులు,నాయకులు ఎన్నికలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఎన్నికల నిర్వహణకు ఎలాంటి ఇబ్బందులు,అవాంతరాలు ఉత్పన్నం కాకుండ తొలిరోజు సజావుగా నిర్వహించారు.

**గుంతకల్లు డివిజన్‌లో :**

రాయలసీమకే తలమానికమైన గుంతకల్లు రైల్వే డివిజన్‌లో కార్మికుల/ఓటర్ల సంఖ్యను పరిగణనలోకి తీసుకొని ఎన్నికల యంత్రాంగం మొత్తం 34పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసింది. వీటిలో డివిజనల్ కేంద్రంలో ఆరు పోలింగ్ కేంద్రాలుండగా అన్ని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలే. రైల్వే కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికలు తొలిరోజున డివిజన్ వ్యాప్తంగా 52.86శాతంగా పోలింగ్ నమోదైంది. (పోలింగ్ శాతం మరింతపెరిగే అవకాశం ఉంది) ఎన్నికల సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు సంభవించకుండ ఎన్నికల అధికారులు,రైల్వేరక్షక దళం,స్థానిక పోలీసులు గట్టి పోలీసు బందోబస్తు,భద్రతలను ఏర్పాటు చేశారు. ఎన్నికల అధికార యంత్రాంగం,రైల్వే మజ్దూర్ యూనియన్, ఎంప్లాయిస్ సంఘ్ డివిజనల్ కార్యదర్శులు విజయ్‌కుమార్, ప్రభాకర్, ప్రభుతులు,అర్బన్ సిఐ మనోహర్‌ల పర్యవేక్షణలో పోలీసులు గట్టి బందోబస్తును నిర్వహిస్తున్నారు.

# ఇంటర్ విద్యార్థులకూ మధ్యాహ్న భోజనం

>> కొంత తగ్గించే అవకాశం ఉంది. సంకల్ప్ ద్వారా చేపట్టిన మదింపు ఆధారంగా వెనుకబడిన విద్యార్థులను గుర్తించి లెక్చరర్లు, సిబ్బందిని కేర్‌టేకర్లుగా నియమించాలి. కళాశాలల్లో దెబ్బతిన్న భవనాలకు మరమ్మతులు చేపట్టాలి. రాష్ట్రవ్యాప్తంగా 7న తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల సమావేశాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించాలి. సిఎం చంద్రబాబుతో పాటు నేనూ ఈ సమావేశానికి హాజరవుతాను అని తెలిపారు. పాఠశాలల్లో విద్యా ప్రమాణాల మెరుగుదల మౌలిక సదుపాయాల కల్పన ప్రధాన లక్ష్యంగా స్టార్ రేటింగ్ ఇవ్వాలని ఈ సమావేశంలో నిర్ణయించారు. విద్యార్థుల్లో నైతిక విలువలు పెంపొందించే పాఠ్యాంశాల కోసం ప్రభుత్వ సలహాదారు చాగంటి కోటేశ్వరరావు సలహాలు తీసుకోవాలి. విద్యార్థులకు జపనీస్ విధానంలో జీవన నైపుణ్యాలు అలవరిచేలా చర్యలు తీసుకోవాలి. పాఠశాల విద్యకు గొడ్డలపెట్టులా గత ప్రభుత్వం తెచ్చిన జీఓ-117ను రద్దుచేయాలని నిర్ణయించిన నేపథ్యంలో మెరుగైన విధానం అమలుకు గ్రామస్థాయిలో అభిప్రాయ సేకరణ జరపాలి. పాఠశాల ఆవరణల్లో ఉద్యోగ మేళాలకు మినహా ఎలాంటి కార్యకలాపాలకూ అనుమతి ఇవ్వకూడదు అని మంత్రి లోకేశ్ సూచించారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి కేజీ నుంచి పీజీ వరకు కరికులం ప్రక్షాలనపై సమావేశంలో చర్చించారు. సమీక్షలో పాఠశల విద్య కార్యదర్శి కోన శశిధర్, పాఠశాల విద్య, ఇంటర్మీడియట్ విద్య డైరెక్టర్లు విజయరామరాజు, కృతికాశుక్లా పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

**తేది : 05-12-2024, గురువారం**
**శ్రీ క్రోధి నామ సంవత్సరం,**
**మార్గశిరమాసం, దక్షిణాయనం,**
**హేమంత ఋతువు, శుక్లపక్షం,**
చవితి మ.12.50
ఉత్తరాషాఢ సా.5.26
వర్జ్యం : రా.9.24-11.00
దు.ఉ.10.15-11.00, 2) మ.2.42-3.27
శుభసమయం : ఉ.3.45-4.20,
సా.6.00-7.00
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం:** జీవిత భాగస్వామితో ఏర్పడిన విభేదాలు పరిష్కరింపబడతాయి. వ్యవహారాలలో విజయం

**వృషభం:** ఆశించిన బదిలీ లేక ఉద్యోగపరమైన ఉన్నతిని పొందుతారు. కాంట్రాక్టులు లాభిస్తాయి.

**మిథునం:** తీసుకునే నిర్ణయాలు గొప్పగా ఉండవు. నిష్ణాతుల సలహాలను పరిగణలోనికి తీసుకోవడం మంచిది.

**కర్కాటకం :** ఇతరులకు కీలకమైన బాధ్యతలను అప్పగించండి. సోదరీ వర్గాన్ని ఆదరిస్తారు.

**సింహం:** కుటుంబ బాధ్యతలను, వృత్తి వ్యాపారాలను సమపాళ్ళలో సమర్థించు కోగలుగుతారు.

**కన్య :** అధిక ధనవ్యయాన్ని కలిగి ఉంటారు. ముఖ్యమైన కార్యక్రమాలు సకాలంలో పూర్తి చేస్తారు.

**తుల :** ఇంటా బయటా అనుకూలంగా వుంటుంది. స్థిరాస్తి వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదుర్చుకుంటారు.

**వృశ్చికం:** కోర్టు కేసుల నుండి బయట పడతారు. మాటల చాతుర్యంతో ఎదుటి వారిని ఆకట్టుకుంటారు.

**ధనుస్సు:** పాతమిత్రుల నుండి విలువైన సమాచారం అందుకొంటారు. స్థలం కొనుగోలు చేస్తారు.

**మకరం:** వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి. ఉద్యోగులకు బదిలీల సూచన.

**కుంభం:** సంఘంలో పలుకుబడి కలిగిన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి. ధనలాభం.


**మీనం :** ఆరోగ్య సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు. అప్రయత్నంగా అవకాశాలు కలిసి వస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

05-12Pg3exHMNWJQEKT.qxd:05-12Pg3exHMNWJQEKT.qxd 01/01/01 8:55 AM Page 1



# పోలవరం పునరావాస పనుల అదనపు ధరల చెల్లింపునకు ఆస్కారం : సిఎం చంద్రబాబు



**విజయవాడ డిసెంబర్ 04 ప్రభాతవార్త ప్రతినిధి:** పోలవరం ప్రాజెక్టు పునరావాస పనులు చేస్తున్న కాంట్రాక్టర్లుకు జీవో 35ను వర్తింపజేసేందుకు ఆలోచన చేస్తున్నామని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఎప్పుడో ఆగిపోయిన పనులను ఇప్పుడు పాత ధరలకు చేసేందుకు కాంట్రాక్టర్లు అంతగా ఆసక్తి చూపడం లేదు. జీవో 35 ప్రకారంఅదనపు ధరలు చెల్లించేందుకు ఆస్కారం ఉంటుందనే సూచనల వచ్చాయి.ఈ క్రమంలో ఈ అంశంపై సీఎం చంద్రబాబు అధికారులతో చర్చించారు. ఈలోపు షెడ్యూల్ రూపకల్పనకు మరింత లోతుగా అధ్యయనం చేయాలన్నారు. 2027 డిసెంబర్ నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయగలమని అధికారులు సీఎంకు నివేదించారు. షెడ్యూలు ప్రకటించి పనులు ప్రారంభమైన తర్వాత ఒక్కరోజు కూడా వృథా కాకూడదని ముఖ్యమంత్రి చెప్పారు.. పోలవరంలో 41.15 మీటర్ల ఎత్తుకు నీటిని నిల్వ చేసేందుకు వీలుగా పునరావాసం చేపట్టేందుకు మొత్తం 38060 కుటుంబాలను తరలించాల్సి ఉంది. ఇందులో 20946 కుటుంబాలను తరలించేందుకు అవసరమైన గృహ నిర్మాణ పనులు పూర్తి చేయాలంటే ప్రస్తుతం ఇంకా రూ.428.05 కోట్ల విలువైన పనులు మిగిలి ఉన్నాయి. ఈ టెండర్లన్నీ ఎప్పుడో పిలిచినవి. ప్రస్తుతం పాత ధరలకు పనిచేసేందుకు గుత్తేదారులు సిద్ధంగా లేరు. ఈ పనులకు తాజాగా అంచనాలు రూపొందించి మళ్లీ టెండర్లు పిలిస్తే రూ.1091 కోట్ల ఖర్చవుతాయి. అదే జీవో 35ను పాత ఒప్పందాలకు వర్తింపజేస్తే రూ.502.57 కోట్లు ఖర్చవుతుంది. అందువల్ల జీవో 35 వర్తింపజేసేందుకు అనుమతి ఇవ్వాలి అని ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్ కోరగా ముఖ్యమంత్రి చర్చించి అంగీకరించారు. పోలవరంలో రూ.996.47 కోట్ల పెండింగు బిల్లులు ఉన్నాయని అవి చెల్లిస్తే కేంద్ర ప్రభుత్వాన్ని మళ్లీ అడ్వాన్సుగా నిధులు కోరవచ్చని తెలిపారు. తక్షణమే పెండింగు బిల్లులు చెల్లించాలని సీఎం ఆదేశించారు. పోలవరం ప్రాజెక్టును విదేశీ నిపుణుల బృందం సందర్శించడం వారు చేసిన సూచనలు, వాటికి అనుగుణంగా ఏం చేస్తున్నదీ జలవనరులశాఖ అధికారులు ముఖ్యమంత్రి నివేదించారు. గోదావరి వరద జలాలను బనకచర్ల రెగ్యులేటర్‌కు మళ్లించే ప్రాజెక్టును ఆర్థికంగా భారమైనా చేపడదామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. వివిధ ఏజెన్సీలకు ఈ ప్రతిపాదనను అప్పచెప్పి అధ్యయనం చేయించాలని ఆయన ఆదేశించారు. చింతలపైడి ఎత్తిపోతల పథకం పనులు ముందుకు తీసుకువెళ్లేందుకు పర్యావరణ అఉమతుల పరంగా సమస్యలు ఉన్నాయని అధికారులు సీఎం కు చెప్పారు. సుప్రీంకోర్టులో సీనియర్ న్యాయవాదులతో ఈ అంశంపై పోరాడి తగిన పరిష్కారం చూడాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. హంద్రీనీవా కాలువ లైనింగ్, వెడల్పు పనులకు సంబంధించి త్వరగా టెండర్ల ప్రక్రియ పూర్తి చేయాలని పనులు వెంటనే ప్రారంభించాలని కోరారు. వెలిగొండ పనులపైనా సమీక్షించారు. 2026 జూన్ నాటికి ఈ పనులు పూర్తి చేయాలన్నారు.

# సిఎం ప్రోగ్రాం కోఆర్డినేటర్‌గా మాజీ ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్

**విజయవాడ,డిసెంబరు4,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కార్యక్రమాల నిర్వహణకు రాజానగరం మాజీ ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్ ను సీఎం ప్రోగ్రాం కోఆర్డినేటర్ గా నియమించారు.ఈ పదవి క్యాబినెట్ ర్యాంక్ తో ఉంటుంది.ఈ పదవికి పెందుర్తి వెంకటేష్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.సీఎం చంద్రబాబు కార్యక్రమాలు, పర్యటనలు,సమావేశాలకు సంబంధించి ముందస్తు పర్యవేక్షణ, ఏర్పాటురు సీఎం ప్రోగ్రాం కోఆర్డినేటర్ చూస్తారు.

# అమరావతి ఎక్స్‌ప్రెస్‌కు అత్యాధునిక ఎల్‌హెచ్‌బి బోగీలు

**గుంతకల్లు రైల్వే,డిసెంబరు 4,ప్రభాతవార్త** సీమాంధ్ర మీదుగా ప్రస్తుతం షాలిమార్-వాస్కో-షాలిమార్‌ల మధ్య తిరిగే అమరావతి ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులకు జర్మనీ దేశపు అత్యాధునిక యాంత్రిక,సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన ఎల్‌హెచ్‌బి బోగీలతో నడుపనున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ఈ నెల 16న సోమవారం షాలిమార్ నుంచి వాస్కోడగామాకు బయలుదేరే నెంబర్ 18047అమరావతి ఎక్స్‌ప్రెస్‌తో ఎల్‌హెచ్‌బి బోగీలను ప్రవేశ పెడుతున్నట్లు తెలిపారు. అలాగే ఈ నెల 19న గురువారం వాస్కోడగామా నుంచి షాలిమార్‌కు బయలుదేరే నెంబర్ 18048అమరావతి ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులకు ఎల్‌హెచ్‌బి బోగీలతో నడుపనున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

# 8వ వేతన సంఘం ఏర్పాటు ప్రతిపాదన ప్రభుత్వం వద్ద లేదు!

## - రాజ్యసభలో కేంద్రం వెల్లడి

**గుంతకల్లు రైల్వే,డిసెంబరు 4,ప్రభాతవార్త** కేంద్రప్రభుత్వ సిబ్బందికి సంబంధించి 8వ వేతన సంఘాన్ని ఏర్పాటు చేసే ప్రతిపాదన ఏదీ కూడా కేంద్రప్రభుత్వం వద్ద లేదని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. ఉత్తరప్రదేశ్, సమాజ్‌వాదీ పార్టీకి చెందిన రాజ్యసభ సభ్యులు జావేద్ అలీఖాన్,రామ్‌జీ లాల్ సుమన్‌లు అడిగిన ప్రశ్నకు(ప్రశ్న నెంబర్: 870)కి సమాధానంగా కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్‌చౌదరి ప్రత్యుత్తరం ఇస్తూ,కేంద్ర 8వ వేతన సంఘం ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదన ఏదీ కూడా ప్రస్తుతానికి ప్రభుత్వం వద్ద లేదని సమాదానం ఇచ్చారు.

# మంత్రి లోకేశ్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపిన ఆర్టీసి డ్రైవర్ లోవరాజు



**విజయవాడ డిసెంబర్ 04 ప్రభాతవార్త ప్రతినిధి:** నిధి నిర్వహణలో సినిమా పాటకు స్టెప్పులు వేసి సస్పెన్షన్‌కు గురైన తుని ఆర్టీసీ డిపో డ్రైవర్ లోవరాజు మానవ వనరుల శాఖామంత్రి నారా లోకేశ్ ను కలిశారు. తన సస్పెన్షన్ రద్దు చేయించి, తిరిగివిధుల్లోకి తీసుకునేలా చొరవ చూపించిన మంత్రిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. కాకినాడ జిల్లా తుని ఆర్టీసీ డిపోలో లోవరాజు అవుట్ సోర్సింగ్ విధానంలో డ్రైవర్‌గా పనిచేస్తున్నారు. అక్టోబర్ 24 న బస్సు రౌతులపూడి నుంచి తుని డిపోకు వెళ్తుండగా మార్గమధ్యలో కర్ర లోడ్‌తో ట్రాక్టర్ అడ్డొచ్చింది. చిన్న రోడ్డు కావడం, బస్సు ముందుకు వెళ్లలేని పరిస్థితుల్లో బస్సును నిలిపివేశారు. ఈ లోగా ప్రయాణికులకు వినోదం పంచడానికి లోవరాజు సరదాగా సినిమా పాటకు డ్యాన్స్ వేశారు. దీన్ని ఓ యువకుడు వీడియో తీయడంతో వైరల్ అయ్యింది. సోషల్ మీడియాలో డ్రైవర్ చేసిన డ్యాన్స్ చూసి మంత్రి లోకేశ్ మెచ్చుకున్నారు. ఈలోగానే నిబంధనలు ఉల్లంఘించారనే కారణంతో అధికారులు ఆయనను సస్పెండ్ చేశారు. ఇది మంత్రి లోకేశ్ దృష్టికి రావడంతో సస్పెన్షన్ ఉత్తర్వులు రద్దు చేయిస్తానని హామీ ఇచ్చారు. అమెరికా నుంచి తిరిగి వచ్చిన తర్వాత వ్యక్తిగతంగా కలుస్తానని లోవరాజుకు మాట ఇచ్చారు. ఈ రోజు తన కుటుంబసభ్యులతో వెళ్లి మంత్రిని కలిశారు. ఈ సందర్భంగా లోవరాజు యోగక్షేమాలను అడిగిన మంత్రి అన్ని విధాల అండగా ఉంటానన్నారు.

# సాగునీటి సంఘాల ఎన్నికలు వాయిదా

**విజయవాడ,డిసెంబరు 4,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఈ నెల 5వ తేదిన జరగాల్సిన సాగునీటి సంఘాల ఎన్నికలు వాయిదా పడ్డాయి. ఈ మేరకు కలెక్టర్‌లకు రాష్ట్ర ప్రభుత్వం సమాచారం పంపింది. ఇటీవల వచ్చిన తుపాను, భారీ వర్షాల కారణంగా సాగునీటి సంఘాల ఎన్నికలను వాయిదా వేస్తునట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. తదుపరి నోటిఫికేషన్ తేదీని త్వరలో వెల్లడిస్తామని పేర్కొంది. ప్రస్తుత షెడ్యూలు ప్రకారం ఎన్నికలు ఈనెల 8న జరగాల్సి ఉంది. డిస్ట్రిబ్యూటరీ కమిటీలకు ఈ నెల 11న, ప్రాజెక్టు కమిటీలకు ఈ నెల 14న ఎన్నికలు జరగాల్సి ఉంది. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న నీటి సంఘం ఎన్నికలకు సంబంధించిన ఓటర్ల జాబితా తప్పులతడకగా విడుదలైంది. దీనిని పరిశీలించుకున్న రైతులు ఒక్క ఓటు ఉండాల్సి ఉండగా ఎన్ని సర్వే నంబర్లు ఉంటే అన్ని ఓట్లు ఉండడంతో అయోమయంలో పడ్డారు. వైఎస్ఆర్ జిల్లా బద్వేల్ నీటి సంఘం ఎన్నికల సంబంధించిన ఓటర్ల జాబితే ఇందుకు నిదర్శనం. ఎన్నో ఏళ్లుగా జరగని నీటి సంఘాల ఎన్నికలను ఈ సారి ప్రభుత్వం ఈ నెల 8వ తేదీన నిర్వహించాలని ప్రణాళికలను సిద్ధం చేసింది. ఎన్నికల నిర్వహణకు సంబంధించి శిక్షణ కార్యక్రమాలను కూడా నిర్వహించింది. అయితే ఓటర్ల జాబితా తప్పులు తడకగా ఉండడం వల్ల ఓటు హక్కు ఎలా వినియోగించుకోవాలని రైతులు ఆందోళన చెందుతున్నారు. పాస్ పుస్తకం నుంచి ఆధార్ కార్డు ఉన్న కొందరు ఓటర్లు నమోదు కాలేదు. దీనిపై సంబంధిత అధికారులను అడిగితే సరైనా సమాధానం చెప్పడం లేదని రైతులు వాపోతున్నారు. బద్వేలు నియోజకవర్గ వ్యాప్తంగా మీడియా ఇరిగేషన్ కింద 10 నీటి సంఘాలు, మైనర్ ఇరిగేషన్ కింద 50 నీటి సంఘాలు ఉన్నాయి. సుమారు 6 వేల మంది రైతులు ఓటర్లుగా ఉన్నారు.ఓటర్ల జాబితా తప్పులు తడకగా ఉండడంతో రైతులు తమ ఓటు హక్కు ఎలా వినియోగించుకోవాలని ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా ఓటర్ల జాబితాను సవరించి తప్పులు లేకుండా చూడాలని రైతులు అధికారులను వేడు కుంటున్నారు.

# బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడి పిరికిపంద చర్య

## - తిరుపతిలో హిందువుల ర్యాలీ




**తిరుపతి,డిసెంబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** బంగ్లాదేశ్‌లో హిందూ మహిళల పట్ల సభ్యసమాజం సిగ్గుతో తలదించుకునేలా మానవమృగాలు దాడులు చేస్తున్న ఉన్మాదులను కఠినంగా డిమాండ్ చేస్తూ తిరుపతిలో హిందువులు ర్యాలీ నిర్వహించారు. బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడి పిరికిపందచర్యగా బిజెపి నాయకుడు నవీన్‌కుమార్‌రెడ్డి ఖండించారు. బంగ్లాదేశ్‌లో మైనార్టీలపై దాడిని భారతదేశం మొత్తం తీవ్రంగా ఖండిస్తుందన్నారు. బుధవారం సాయంత్రం తిరుపతిలో బంగ్లాదేశీయుల చర్యలకు నిరసనగా శాంతియుత ర్యాలీ జరిగింది. ఇస్కాన్ పూజారుల అరెస్టు హేయమైన చర్యఅని, చిన్మయి కృష్ణదాస్, శ్యామ్ దాస్‌లను వెంటనే విడుదల చేయాలన్నారు.

# బిసి కార్పొరేషన్లకు విధులతో పాటు నిధుల కేటాయింపు: మంత్రి సవిత

**విజయవాడ,డిసెంబరు4,ప్రభాతవార్తప్రతినిధి:** బీసీ కార్పొరేషన్లకు విధులతో పాటు నిధులూ కేటాయించామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత,జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయంలో మంత్రి సవితను ఎమ్మెల్యే అరవింద్ బాబు, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ చిలకలపూడి పాపారావు, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ ఛైర్మన్ వెంకట గురుమూర్తి సహా బీసీ సంఘాల నాయకులు కలిశారు. ఈ నెల ఆరో తేదీన కృష్ణా జిల్లా అవనిగడ్డ డిగ్రీ కళాశాల మైదానంలో జరగనున్న తన ఆత్మీయ అభినందన సభకు హాజరుకావాలని మంత్రి సవితను అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ ఛైర్మన్ చిలకలపూడి పాపారావు కోరారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ గా నియమితులైన చిలకలపూడి పాపారావును మంత్రి సవిత అభినందించారు. టీడీపీ ఆది నుంచి బీసీలకు పెద్దపీట వేస్తోందన్నారు. బడుగు, బలహీన వర్గాల వారికి రాజ్యాధికారం కల్పించిన ఘనత అన్న ఎన్టీఆర్, సీఎం చంద్రబాబుదేనని తెలిపారు. జగన్ పాలనలో బీసీ కార్పొరేషన్లన్నీ నిర్వీర్యమయ్యాయన్నారు. వైసీపీ నేతలకు రాజకీయ ఉపాధి కల్పించడానికే జగన్ బీసీ కార్పొరేషన్లకు పాలక మండళ్లను నియమించారన్నారు. పదవులు కట్టబెట్టి, నిధులు కేటాయించలేదన్నారు.



మంత్రిని అవనిగడ్డ ఆత్మీయ సదస్సుకు ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే అరవింద్ బాబు, అగ్నికుల క్షత్రియ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్

# కొండపై అన్నీ అక్రమాలే! - శ్వేతపత్రం విడుదల చేయాలి

## - టిటిడిలో ఆర్థిక అక్రమాలు, కుంభకోణాలపై కాంగ్రెస్ గర్జన




**తిరుపతి,డిసెంబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రపుణ్యక్షేత్రం తిరుమల కొండపై గత ఐదేళ్లలో వైసిపి ప్రభుత్వం, పెద్దలు అనేక అక్రమాలు చేశారని , ఆర్థిక అక్రమాలు, హాకర్ లైసెన్స్‌లు, కాంట్రాక్టర్ల ఆక్రమాలు, మంచినీళ్ల సీసాల కుంభకోణంపై టిటిడి శ్వేతపత్రంవిడుదల చేయాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. ఇష్టారాజ్యంగా గత ఐదేళ్లలో స్వామి వారికి భక్తులు కానుకగా సమర్పించిన కానుకలను, నిధులను ఖర్చుచేసి, తమ రాజకీయ ప్రాబల్యం పెంచుకోవడానికి చూశారని మండిపడ్డారు. తిరుమలలో జరిగిన అక్రమాలు, అవినీతిపై విచారణ చేసి శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం ఉదయం టిటిడి పరిపాలన భవనం వద్ద కాంగ్రెస్ నాయకులు గర్జనసభ నిర్వహించారు. తిరుపతి నగర కాంగ్రెస్ అధ్యక్షుడు గౌడపేర చిట్టిబాబు నాయకత్వంలో చేపట్టిన ఈ నిరసన సభకు పిసిసి ఉపాధ్యక్షుడు దొడ్డారెడ్డి రాంభూపాల్‌రెడ్డి, నెల్లూరుజిల్లా కాంగ్రెస్ ఇన్‌ఛార్జి మాంగాటి గోపాల్‌రెడ్డి, పిసిసి ప్రధాన కార్యదర్శి వెంకటనరసింహులు, కాంగ్రెస్ పార్టీ కేడర్ నేతలు చిత్తూరు శివశంకర్, మురళీ కృష్ణ, సుప్రజ, నరేంద్రబాబు, మల్లికార్జున, తలారి గోపి, మోహన్, లక్ష్మి తదితరులు కార్యకర్తలతో పెద్దసంఖ్యలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ గత ఐదేళ్లలో మాజీ ధర్మకర్తలమండలి ఛైర్మన్లు, సభ్యులు, అధికారులు,నాయకులు ఇష్టారాజ్యంగా అక్రమాలకు పాల్పడ్డారని, నిధులు దుర్వినియోగం చేశారని, నధికార హాకర్లను పెంచి పోషించారన్నారు. పర్యావరణ పరిరక్షణ పేరుతో తక్కువ ధరకు భక్తులకు లభించే ప్లాస్టిక్ నీళ్ళసీసాలను నిషేధించి ఆ స్థానంలో గాజుసీసాలో నీటిసీసాలు విక్రయాలకు అనుమతిలివ్వడం వెనుక భారీగా అవినీతి ఉందన్నారు. ఈ వ్యాపారాల్లో కుంభకోణం జరిగిందని, లక్షలాదిరూపాయలు కమీషన్లు దండుకుని తమ వారికి కట్టబెట్టారని ఆరోపించారు. ఏకంగా దుకాణాలను మార్చుకునేందుకు కోట్లరూపాయల్లో లావాదేవీలు జరిగాయని, హాకర్ల వ్యాపారాలు చేసుకునేందుకు కొందరు వైసిపి నేతలు లక్షల్లో దండుకుని తమవారికి ఇచ్చారని ఆరోపించారు. గాజునీటిసీసాల వ్యాపారంలో ఏకంగా ఓ వైసిపి కీలకనేతకు భారీగా ముడుపులు అందాయని సంచలనం ఆరోపణలు చేశారు.

# బిఐఎస్ ఆధ్వర్యంలో స్మార్ట్ వాటర్ యూజ్ మేనేజ్‌మెంట్

## - రాష్ట్ర ప్రభుత్వాధికారులకు ట్రైనింగ్

**విజయవాడ, డిసెంబర్ 4, ప్రభాత'వార్త' :** బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్స్ ఆధ్వర్యంలో విజయవాడలో బుధవారం స్మార్ట్‌వాటర్ మేనేజ్‌మెంట్‌పై రాష్ట్రప్రభుత్వాధికారులకు ట్రైనింగ్ ప్రోగ్రామ్‌ను నిర వ్రహించారు. తాగునీరు, ఇతర నీటి నిర్వహణలో ప్రమాణాల అనువర్తనాలపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా జరిగిన ఈ కార్యక్రమంలో బిఐఎస్ సైంటిస్ట్ ఎఫ్/ సీనియర్ డైరెక్టర్ మరియు బిఐఎస్ హెడ్ ఎం.ఎ.జె వినోద్ ప్రసంగిస్తూ వ్యవసాయం, పరిశ్రమలు, సేవలు, నగరాలు వంటి అనేక రంగాల్లో వర్తించే నీటి సామర్థ్యం, నీటి వ్యవస్థల స్థిరత్వం కోసం నీటినిర్వహణ పై సాంకేతికతను మెరుగుపరిచేలా ఈ శిక్షణ నిర్వహిస్తున్నామన్నారు.

అలాగే స్మార్ట్‌వాటర్ యూజ్ మేనేజ్‌మెంట్ ప్రమాణాల పరిధిపై చర్చించామని, కమ్యూనిటీల్లో నీటి సామర్థ్యాన్ని పెంచడంలో ప్రమాణాల గురించి ఆయన వివరించారు. ఈ సందర్భంగా పైపులద్వారా తాగునీరు, గృహావసరాల కు నీటిపంపిణీ పై క్లుప్తంగా చర్చించారు. విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్, ఎపి సెర్ప్, జిల్లా సైన్స్ అధికారి, అధికారులు, ఇంజనీర్లు పాల్గొన్నారు. కార్యక్రమంలో సైంటిస్ట్ డి/ జాయింట్ డైరెక్టర్ రమాకాంత్‌సాగర్, స్మార్ట్ వాటర్‌యూజ్ మేనేజ్‌మెంట్ స్టాండర్డ్స్‌పై సానిటరీ ఫిట్టింగ్‌లు మరియు ఉపకరణాలు, వాటర్ కోసెట్లు, స్టోరేజ్‌ట్యాంకులు, డీజర్ కూలర్లు, వాషింగ్‌మెషిన్లు, నీటి సరఫరా వ్యవస్థలు, డ్రిప్ ఇరిగేషన్ పై దృష్టి కేంద్రీకరించాలన్నారు. బిఐఎస్ కేర్‌యాప్, ఐఎస్ఐ మార్క్, హాల్‌మార్క్, రిజిస్ట్రేషన్ మార్క్ వంటి ప్రొడక్స్ సర్టిఫికేషన్ మార్కుల గురించి వివరించారు.

# తిరుమల సమాచారం

## తిరుమలలో ఆక్రమణలపై ఛైర్మన్ నాయుడు ఆగ్రహం

### - నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు



**తిరుమల,డిసెంబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలకొండపై దుకాణాదారులు, హోటళ్ళు, ఇతరత్రా వ్యాపారులు లైసెన్స్ పొందిన సమయంలో పేర్కొన్న నిబంధనల మేరకు వ్యాపారాలు చేసుకోవాలని, అనధికారఆక్రమణలకు పాల్పడితే చర్యలు తప్పవని టిటిడి బోర్డు ఛైర్మన్ బిఆర్‌నాయుడు హెచ్చరించారు. కేటాయించిన స్థలం కంటే అధికంగా స్థలాలను ఆక్రమించుకుని వ్యాపారాలు చేస్తున్న వాటిని వెంటనే తొలగించాలని ఆయన ఆదేశించారు. నిబంధనలు ఉల్లంఘించి వ్యాపారాలు చేస్తున్న వారిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. టిటిడిలో రెవెన్యూ, పంచాయతి,విజిలెన్స్ అధికారులు తమ పనితీరును నిక్కచ్చిగా సాగించాలన్నారు. టిటిడి ఛైర్మన్ హోదాలో ఆయన తిరుమలలో పరిస్థితులు, వ్యాపారాలు, దుకాణాదారులకు లైసెన్స్‌లు, హాకర్లు అనధికార వ్యాపారాలు ఇతరత్రా వాటిపై అవగాహన కల్పించుకున్నారు.దీంతో బుధవారం మధ్యాహ్నం ఆయన రెవెన్యూ, పంచాయతి, విజిలెన్స్ అధికారులతో కలసి తిరుమలలో వరాహస్వామి విశ్రాంతి భవనం ప్రాంతం, షాపింగ్ కాంప్లెక్స్ ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ తనిఖీల్లో దుకాణాదారులకు కేటాయించిన స్థలం కంటే అధికంగా ఆక్రమించుకోవడం, వ్యాపారాలు చేస్తుండటంపై అసహనం వ్యక్తం చేశారు. ఇలాగే ఆక్రమణలు ఉంటే చర్యలు తప్పవని తెలిపారు. దుకాణాల లైసెన్స్‌లు, హాకరు లైసెన్స్‌లను ఆయన తనిఖీ చేశారు. టిటిడి ఎస్టేట్ అధికారి వెంకటేశ్వర్లు, విఎస్ఒ సురేంద్ర,ఇతర అధికారులు పాల్గొన్నారు.

## విశ్వేశప్రసన్నతీర్థస్వామికి పెద్దమర్యాద



**తిరుమల,డిసెంబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం విచ్చేసిన కర్నాటక ఉడిపి ఫెజావర్ మఠం పీఠాధిపతి విశ్వేశప్రసన్నతీర్థస్వామికి టిటిడి అధికారులు పెద్దమర్యాదతో స్వాగతం పలికారు. బుధవారం ఉదయం శిష్యులతో కలసి తిరుమలకు వచ్చిన స్వామికి బేడి ఆంజనేయస్వామి ఆలయం వద్ద టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, బోర్డు సభ్యుడు భానుప్రకాష్‌రెడ్డి, టిటిడి వింగ్ విఎస్ఒ ఎన్టీవిరామ్‌కుమార్, ఆలయ పేష్కార్ రామకృష్ణ, పారుపత్తేదార్ హిమత్‌గిరి ఆలయ సాంప్రదాయంగా స్వాగతం పలికారు. మహద్వారం నుండి ఆలయంలోనికి చేరుకున్న విశ్వేశప్రసన్నతీర్థస్వామి తొలుత ధ్వజస్తంభానికి మొక్కారు. ఆనందనిలయంలోనికి చేరుకుని వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని కానుకలు సమర్పించారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. అదనపు ఇఒ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## పిఎస్‌ఎల్‌వి - సి 59 విజయవంతం కావాలి



**తిరుమల,డిసెంబర్ 4ప్రభాత వార్తప్రతినిధి:** శ్రీహరికోట నుండి బుధవారం ఉదయం ప్రయోగించాల్సిన పిఎస్‌ఎల్‌వి సి 50న రాకెట్ ప్రయోగం విజయవంతం కావాలని కోరుతూ ఇస్రో శాస్త్రవేత్తలు తిరు మలకు వచ్చారు. బుధవారం వేకువ జామున స్వామివారి సుప్రభాత సేవలో ఇస్రో ప్రతినిధులు ఆలయంలోనికి చేరుకుని నమూనా రాకెట్‌కు స్వామివారి పాదాలచెంత ఉంచి పూజలుచేశారు. శ్రీవారి ఆశీస్సులందుకున్నామని శాస్త్రవేత్తలు విశ్వాసం వ్యక్తం చేశారు.

## రాష్ట్రం అభివృద్ధిలో ముందంజ

### మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి



**తిరుమల,డిసెంబర్ 4ప్రభాత వార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో సుపరిపాలన దిశగా అడుగులు వేస్తోందని, అభివృద్ధిలో దేశంలో ముందంజలో ఉండాలని దేవదేవుడు శ్రీవేంకటేశ్వర స్వామిని వేడుకున్నట్లు రాష్ట్రమంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి తెలిపారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఏడుకొండలస్వామిని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు. బుధవారం ఉదయం మంత్రి కుటుంబంతో కలసి ఆలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శించుకున్నారు. టిటిడి అధికారులు స్వామివారితీర్థప్రసాదాలు అందజేశారు.

## పంచమిసారె ఊరేగింపునకు ఏర్పాట్లు సిద్ధం

### - భక్తులకు అసౌకర్యం లేకుండా సదుపాయాలు



**తిరుమల,డిసెంబర్ 4ప్రభాత వార్తప్రతినిధి:** తిరుచానూరులో కొలువైన శ్రీపద్మావతిఅమ్మవారికి జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాల్లో చివరఘట్టమైన పంచమి తీర్థానికి అశేషసంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున ఏర్పాట్లుపై టిటిడి, పోలీసు, విజిలెన్స్ సంయుక్తంగా పర్యవేక్షించారు. తిరుమల శ్రీవారి నుండి తిరుచానూరు అమ్మవారికి సారే ఊరేగింపుగా తీసుకురానుండటంతో ఇందుకు తిరుపతి అలిపిరి నుండి నగరంలో ఊరేగింపుగా వెళ్ళే మార్గాలను పరిశీలించారు. టిటిడి ఇఒ శ్యామలరావు, తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, టిటిడి జెఇఒ వీరబ్రహ్మం,తిరుపతి శాంతిభద్రతల అదనపు ఎస్పీ రవిమనోహరచారి తదితరులు అన్ని ప్రాంతాలను పరిశీలించారు. శుక్రవారం (రేపు)జరిగే పంచమిని విజయవంతం చేయడంతోబాటు భక్తులకు అసౌకర్యం లేకుండా పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించాలని, ఏర్పాట్లుచేయాలని ఆదేశించారు.

## తప్పుచేశా.. రీల్స్ చేయడం పొరబాటే - క్షమాపణచెప్పిన యువతి

**తిరుమల,డిసెంబర్ 4ప్రభాతవార్తప్రతినిధి:** దేవదేవుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనానికి బుధవారం ఉదయం వచ్చిన పూజిత యువతి తిరుమలకు చేరుకునే ముందు అలిపిరి సప్తగిరి తనిఖీ కేంద్రానికి కొంతముందే ఓ పాటకు డాన్స్ చేసింది. ఈ డాన్స్ రీల్స్‌ను కొందరు సెల్‌ఫోన్‌లో చిత్రీకరించి సామాజిక మాధ్యమాల్లో వైరల్ చేశారు. దీంతో యువతి చేసిన పాట అలిపిరి తనిఖీ కేంద్రం వద్ద కావడంతో ఆలయ పవిత్రత, టిటిడి నిబంధనలు ఉల్లంఘించిందని సామాజిక మాధ్యమాల్లో భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై టిటిడి విజిలెన్స్ అధికారులు కూడా యువతిపై కేసు నమోదు చేసేందుకు చర్యలకు ఉపక్రమించారు.వాతావరణానికి ఆకర్షితురాలై పాటకు రీల్స్‌డాన్స్ చేయడం జరిగిందని, అది తప్పని ఊహించలేదని వీడియో రిలీజ్ చేసింది.

వార్త

సంకల్ప బలం ఉన్నవాడు ప్రపంచం మొత్తాన్నే తనకు అనుకూలంగా మలచుకోగలుగుతాడు.

-గోథే

# రోజులు మారాయి

ఒకప్పుడు కుటుంబ నియంత్రణ పథకాలంటూ ఊదరకొట్టిన దేశాలు ఇప్పుడు సంతానోత్పత్తి శీఘ్రగతిన జరగాలనడం విశేషం. ఇప్పుడు ప్రపంచమంతా ప్రతి జంటకూ అధిక సంతానే ముద్దనే ధోరణిలో ఉన్నాయి. ఆర్ఎస్ఎస్ అధినేత మోహన్ భగవత్ తాజాగా దేశంలో ప్రతిజంట ముగ్గురు పిల్లలకు జన్మనివ్వాలని పిలుపునివ్వడంతో పలువురు రాజకీయ నేతలు మాత్రం ఇదెక్కడి తంటా! అని విమర్శల్లోకి దిగుతున్నారు. సామాజికాంశాలతో ముడిపడి ఉన్న సమస్యకు పరిష్కారం ఏమిటో విజ్ఞులు, శాస్త్రజ్ఞుల మేధావి వర్గంతో చర్చించదగిన విషయం. అలా కాకుండా రాజకీయ ఉద్దండుల నుంచే సంతానోత్పత్తి తగ్గిపోతుందన్న భావనతో పిలుపులు, సందేశాలు వెలువడుతున్నాయి. జనాభాలో క్షీణత వలన సమాజ ప్రగతి మసకబారుతుందన్న వారి ఆలోచనను ఏమాత్రం కొట్టిపారేయలేం. ఆలోచించదగిన విషయమే. గతంలో కుటుంబ నియంత్రణ పద్ధతుల అమలులో చైనాతో పోటీపడినట్లే ఇప్పుడు సంతానోత్పత్తి రేటు పెంచాల్సిన విషయంలో కూడా అదే దేశంతో మనం పోటీ పడుతున్నాం. భారత దేశంలో జనాభా తగ్గుదల ఆందోళనకరమే. జపాన్, చైనా వంటి మిగతా దేశాల దారిలో భారత్ కూడా ఈ అంశంపై ప్రచారంలో దిగింది. ఆ దేశాలు గతంలో కుటుంబ నియంత్రణ చికిత్సలకిచ్చినట్లే ఇప్పుడు సంతానోత్పత్తికి కూడా ప్రోత్సాహకాలు ఇవ్వడం ప్రారంభించాయి. భారతదేశంలోమహిళల సగటు లేదా సంతానోత్పత్తి రేటు 2.1 కంటే తక్కువగా ఉంది. నిజానికిది జనాభా తగ్గుదల లేక నిలకడగా ఉండే రేటుగా భావిస్తుంటారు. ఇక్కడే చిక్కొచ్చిపడింది. ఈ రేటు ఇంకాస్త తగ్గిందంటే జనాభా తగ్గుదలను సూచిస్తుంది. ఇకపై ఇలాంటి పరిస్థితి కొనసాగితే ఈ భూమ్మీద సమాజం అంతరించిపోతుందన్నది ఒక భయం పట్టుకొంది. భారత జనాభా విధానం ఇదే చెబుతోంది. సమాజ మనుగడ సాధించాలంటే జననాల రేటును పెంచుకోవడం తప్పనిసరి. 1950 ప్రాంతంలో ఒక మహిళ సంతానోత్పత్తి రేటు తన జీవిత కాలంలో 4.7గా ఉండేది. కానీ ఆ తర్వాత కాలంలో బాగా తగ్గిపోయింది. 2017లో సంతానోత్పత్తి రేటు 2.4 శాతానికి తగ్గింది. ఈ అంశంపై యూనివర్సిటీ ఆఫ్ వాషింగ్టన్ వారి ఇన్స్టిట్యూట్ ఆఫ్‌హెల్త్ మెట్రిక్స్ అండ్ ఇవాల్యుయేషన్ అధ్యయన ఫలితాలను బట్టి చూస్తే 2100 సంవత్సరం నాటికి జనాభా వృద్ధి రేటు 1.7 శాతానికి పడిపోయే అవకాశం ఉంది. 2064 నాటికి ప్రపంచ జనాభా 970 కోట్లకు చేరుకుంటుందని అటుపై మరో 35యేళ్లకు 880 కోట్లు జనాభా మిగిలి ఉంటారని ఆ అధ్యయన సారాంశం. ఇలా ప్రతి 35-40 యేళ్లకు 90 కోట్ల మంది తగ్గితే జనాభా కోసం వెదుక్కోవాల్సి ఉంటుందని కొందరు పాశ్చాత్యులు లెక్కలు వేస్తున్నారు. ఒకపక్క పెరిగే జనాభాకు అవసరమైన ఆహార భద్రత కోసం హరిత, శ్వేత విప్లవాలంటూ సంస్కరణలు, ప్రయోగాల ద్వారా సత్ఫలితాల కోసం వెంపర్లాడుతున్నాం. ప్రకృతి వైపరీత్యాలు కరువు కాటకాలు, తుఫాన్లు, వరదలు కారణంగా జనాభా తగ్గే అవకాశం ఉందని ఒక అరచనా. అలాగే ఆహార కొరత కూడా ఉండొచ్చుననేది ఇతర అంశాల గణాంకాలు చెబుతున్నాయి. ఏదిఏమైనా సంతానోత్పత్తి రేటు తగ్గిపోతుందన్న అంచనాలు బహు ఆందోళనలకు దారితీస్తున్నాయి. రష్యా వంటి దేశాలు కూడా ఈ అధ్యయనాలపై ఆందోళన చెందుతున్నాయి. ఇదంతా దేశానికొచ్చిన ప్రమాదమే తప్ప ఏఒక్క దేశానికో సంబంధించింది కాదని నిర్ధారణ అయింది. కాబట్టే ఈ నేపథ్యంలో రష్యా దేశం జనాభా తగ్గుదలను అరికట్టేందుకు, జనన శాతం పెంచేందుకు ప్రత్యేక చర్యలుచేపట్టింది. ప్రపంచంలోనే తొలిసారిగా 'మినిస్ట్రీ ఆఫ్ సెక్స్' అనే ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయనుంది. ఎక్కువ మంది పిల్లల్ని కనమంటూ ప్రోత్సాహకాలుఅందచేస్తోంది. జపాన్, ఇటలీ, జర్మనీ వంటి అభివృద్ధి చెందిన దేశాలలో తక్కువ జనన నిరోధరేటు కారణంగా యువతపెరుగుదల తగ్గిపోయింది. వృద్ధులకు సహాయపడే వారిసంఖ్య కూడా తగ్గిపోతుందనే వాదన ఉంది. కాలుష్య, పర్యావరణ, వాతావరణ మార్పులు కూడా ఎక్కువ మంది పిల్లల్ని కనే పరిస్థితి లేకుండా మహిళలకు ఆటంకం కలిగిస్తున్నాయి. దీనికి తోడు వివాహాలు ఆలస్యమవడం వంటి కారణాలు కూడా సంతానోత్పత్తికి అవరోధాలుగా ఉన్నాయి. జనాభా సంక్షోభం ఎదుర్కొనే దేశాల విషయానికొస్తే పిల్లల పెంపకానికి మద్దతు లేక దాని ప్రభావం జనాభా అభివృద్ధి మీద పడుతోంది. జనాభారేటు తక్కువవుతుందన్న హెచ్చరికలున్న దేశాలలో జనాభా అభివృద్ధి అవశ్యకతనుతెలియ చెప్పడమే కాకుండా ఆర్థిక ప్రోత్సాహకాలు వంటివి కూడా ఇవ్వడం అవసరం. అభివృద్ధి చెందిన దేశాలు సైతం ఇప్పుడు ప్రోత్సాహకాలు ఇచ్చే దిశగా యోచిస్తున్నాయి. జనాభా పెరుగుదలలో ఆర్థికాభివృద్ధి ముడిపడి ఉంటుందన్నది ఒక భావన. అందుకే దేశ సమతుల అభివృద్ధి కోసం జనాభా పెంపుదల అవసరంగా గోచరిస్తోంది. సంప్రదాయ కుటుంబ వ్యవస్థలు, ఆర్థికపరిమితులు ఆదాయవ్యత్యాసాలు ప్రస్ఫుటంగా ఉన్న భారత దేశంలో ప్రతిజంట ముగ్గురు సంతానానికి కారకులవ్వాలన్న సూచన ఆమోదయోగ్యం కాకపోవచ్చు. ప్రభుత్వాలే ఆయా కుటుంబాలకు జీవన పర్యంతం ఏవేని ఆర్థిక ప్రోత్సాహకాలు కల్పించే అవకాశముంటేనే ఇలాంటి పిలుపులు విజయవంతమౌతాయేమో ప్రయోగాత్మకంగా చూడాలి. కానీ ప్రస్తుత తరుణంలో భారతీయ సమాజం ఇలాంటి పిలుపులకు పెద్దగా స్పందిస్తుందని అనుకోవడం అత్యాశే అవుతుంది.

వారసత్వంగా సంక్రమించినదానికంటే స్వయం కృషి ద్వారా సాధించుకొన్నదే మిన్న.



దావిన్సి

విజయాన్ని నిరంతరం నిలబెట్టుకోవడమే విజేతకు ఎదురయ్యే అసలైన సవాలు.



రవీంద్రనాథ్ ఠాగూర్

## ప్రజావాక్కు



### జాప్యానికి అందరూ బాధ్యులే!

మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌పై ఉన్న కేసుల విచారణలోజాప్యానికి కారణాలు చెప్పమనిపన్నెండు సంవత్సరాల తర్వాత సుప్రీంకోర్టు సి.బి.ఐ.ని అడగడం విచిత్రంగా ఉంది! దేశంలో వివిధన్యాయస్థానాల్లో న్యాయమూర్తుల ఖాళీలు 5611 ఉన్నట్లు కేంద్ర న్యాయశాఖా మంత్రి కొద్ది రోజులక్రితం పార్లమెంట్‌కి తెలిపారు! నిజానికి ఈ ఖాళీల భర్తీ చేయడంలోనే అంతులేని జాప్యం జరుగుతుంది. మరిఇందుకు బాధ్యులుఎవరు? లేకుండా కేసుల విచారణ ఎలా ముందుకు సాగుతుంది? అలాగే విచారణ మధ్యలో న్యాయమూర్తి బదలీ అయినా, పదవీ విరమణ చేసినా ఆ కేసు విచారణ మొదటికి వస్తుంది? కొంతమంది జడ్జీలు కేసు విచారణకు వచ్చిన సందర్భంలో నాట్ బిఫోర్ మీ అంటూ విచారణ నుంచి తప్పుకుంటున్నారు! ఈ వెసులుబాటుకి విదేశాల్లో అవకాశంఉందా? అమెరికా వంటి అభివృద్ధి చెందిన దేశాల్లో కేసు విచారణలో ఇంతటి జాప్యం ఉందనే వైనాన్ని ప్రభుత్వం, న్యాయస్థానం విచారించాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు,ఏలూరు జిల్లా

### అవినీతిని అరికట్టాలి

ఇటీవల ఉభయరాష్ట్రాల్లో కొన్నిలక్షల ప్రజలకు ఎన్నో విషయాల్లో సమస్యలు ఎదురవుతున్నాయి. అత్యంత ఉన్నత అధికార హోదా ఉన్న వ్యక్తులు చాపకింద నీరులా అవినీతి, అధికార దుర్వినియోగంచేస్తూ బయటపడుతున్నారు. రాజును బట్టి రాజ్యం అన్నారు పెద్దలు. ఆ హోదాకివిలువ, ప్రజలకురక్షణ అప్పుడేసాధ్యం. ఏప్రభుత్వమైన ప్రజల సంక్షేమానికి పెట్టిన పథకాలు అమలు బాధ్యత ప్రభుత్వానిదే. వాటిని సరిదిద్దేందుకు ఏదైనా సహేతుక చర్య తీసుకోవచ్చు. అప్పుడే ప్రజాస్వామ్యానికి పరమార్థం అవుతుంది.

-బొల్లోజు మేఘనాథ్, విశాఖపట్నం

### గల్ఫ్‌లో భారతీయుల ఇక్కట్లు

పొట్టకూటి కోసం, తన కుటుంబాన్ని పోషించుకోవడం కోసంఏజెంట్ల మాటలునమ్మి, సౌదీఅరేబియా, దుబాయ్, బహ్రెయిన్ తదితర గల్ఫ్ దేశాలకు వెళ్లి భారతీయులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అక్కడి యజమాని ఏ మాత్రం మానవత్వం చూపకుండా భారతీయులు చేత వెట్టిచాకిరీ చేయించుకుంటున్న ఈ మధ్యన వార్తపత్రికల్లో ఎక్కువగా వార్తలు వస్తున్నాయి.

-డి. వెంకటరెడ్డి, బెంగళూరు

### రోడ్లపై దృష్టిపెట్టాలి

అంతరాష్ట్ర రహదారి అయిన రాయచూర్ రోడ్డుపై పూర్తి స్థాయిలో దృష్టిపెట్టాలి. చాలాచోట్ల రోడ్లు వేసినప్పటికీ అక్కడక్కడ బిటి రోడ్డు వేయకుండా వదిలివేశారు. ముఖ్యంగా పర్ధిపురం నుంచి మధ్యలో రోడ్డుకు మరమ్మత్తులు చేయాలి. పర్ధిపురంలో రోడ్డు అంతా గుంతలమయంగా ఉన్నది. అలాగే అయిజ వచ్చేవరకు పర్ధిపురం మధ్యలో మూడు చోట్ల రోడ్డు అంతా గుంతలమయంగా మారినది. పాలకులు ఈ రోడ్డుపై దృష్టి పెట్టి మరమ్మతులు చేయాలి.

-సాగర్, శాంతినగర్

### పెరుగుతున్న మోసాలు

గ్రామాలలో అమాయకులైన ప్రజలను కొంతమందిఆర్థిక మోసాలు చేస్తున్నారు. మాయ మాటలతో ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని వేల రూపాయలు లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారు. రాజకీయ నాయకుల అండదండ మాకు ఉంది అని పనులు చేస్తామని మాయ మాటలు చెప్పి ప్రజలను మోసం చేస్తున్నారు. ఫోన్ చేస్తే ఎత్తడం లేదు. ఇంటికి వెళితే నిత్యం ఇంటికి తాళం వేసి ఉంటుంది. తిరిగి తిరిగి సంబంధిత బాధితులు విసిగి వేసారిపోతున్నారు. అడిగితే దాడులు దౌర్జన్యాలు చేస్తున్నారు. పోలీసుశాఖ వారు ఇట్టి వారిని గుర్తించి శిక్షించాలి. ఇట్టి సమస్యలపై పోలీస్ స్టేషన్‌లో అవగాహన చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలి. ఇట్టి విషయంలో వచ్చిన దరఖాస్తులను స్వీకరించి సంబంధిత బాధితుల కోసం న్యాయం చేయాలి. మోసపోయిన వారికి డబ్బులు ఇప్పించాలి. ఇట్టి వాటిపై ప్రత్యేక చట్టం చేయాలి.

-రాపాక రవీందర్, జనగాం

### స్వర్ణాంధ్రప్రదేశ్‌గా మారాలంటే

ఆంధ్రప్రదేశ్ గురించి దేశమంతా గొప్పగా చెప్పుకోవాలన్నా, ఆంధ్రప్రదేశ్ స్వర్ణాంధ్రప్రదేశ్‌గా మారి అద్భుత విజయాలు సాధించాలన్నా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోనే అది సాధ్యపడుతుంది. దేశంలో ఎక్కడికి వెళ్లినా గర్వంగా, తల ఎత్తుకునేలా వ్యవసాయరంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకురావాలి. విరివిగా పరిశ్రమలు నెలకొల్పి యువతకు ఉద్యోగావకాశాలు కల్పించాలి. పారిశ్రామికీకరణకు ఊతమిచ్చే ఐటీని ప్రోత్సహించాలి. గ్రామాలలో అందమైన కొలను లాంటి చెరువులు పునరుద్ధరించి, రాష్ట్రమంతా మొక్కలు నాటి పచ్చదనం నింపాలి. గాలి కాలుష్యాన్ని తగ్గించాలి.

-ఎన్.జి.రంగారావు, నెల్లూరుజిల్లా

మీ నవి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# స్వచ్ఛంద సేవ ఉద్యమంలా సాగాలి

*స్వచ్ఛంద సేవ ప్రపంచవ్యాప్తంగా ఉద్యమంగా కొనసాగించటానికి ఐరాస కృషి చేస్తుంది. ప్రపంచ వ్యాప్తంగా రెడ్‌క్రాస్ స్కౌట్స్ అండ్ గైడ్స్ వలు స్వచ్ఛంద సంస్థలు ఎన్‌జివోలు సంస్థలను ప్రోత్సహిస్తు భాగస్వాములను చేస్తూ అన్ని దేశాల్లో స్వచ్ఛంద సంస్థలను సమన్వయం చేస్తూ ఐరాస వలు కార్యక్రమాలు నిర్వహిస్తుంది. ప్రపంచంలో అంతర్యుద్ధాలు, ప్రకృతి వైపరీత్యాలు వరదలు భూకంపాలు వైరస్లు సంభవించినప్పుడు వలంటీర్లు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సమస్యల్లో చిక్కుకున్న వారిని ఆదుకుంటున్నారు. 1985 నుండి ఐరాస లక్షలాది మంది వలంటీర్లతో స్వచ్ఛందసేవను అందిస్తుంది. హెచ్ఐవి/ ఎయిడ్స్ అదుపు ఎయిడ్స్ వ్యతిరేక ప్రచారం భూకంపాలు సునామీ, వరదలు ప్రకృతి వైపరీత్యాలు, యుద్ధాలు, ఘర్షణలు, కరోనా లాంటి మహమ్మారి సమయంలో స్వచ్ఛంద సేవకులు అక్కడికి చేరి బాధితులకు సేవలు అందిస్తున్నారు.*



నేదునూరి కనకయ్య

సేవ త్యాగానికి ప్రతీక, సమాజ మార్పుకు మార్గదర్శి మనిషికి సేవాభావం ఆత్మ సంతృప్తిని ఇస్తుంది. సమాజానికి సేవచేయాలని చాలా మంది చెపుతారు. కాని కొంతమంది మాత్రమే దానిని ఆచరిస్తారు. నేడు స్వచ్ఛందంగా సేవ చేసేవారు ప్రపంచంలో ఎక్కువగానే ఉన్నారు. ఎలాంటి ప్రతిఫలం లేకుండా లాభాన్ని ఆశించకుండా జగతిని జాతినికష్టాల్లో వున్న వారికి ఆపన్నహస్తం అందిస్తూ మేము ఉన్నాము అనే భరోసా భద్రతను అందిస్తూ వారి రక్షణ కొరకుకృషి చేస్తున్న వారు ఎక్కువ సంఖ్యలో ఉన్నారు. స్వచ్ఛంద సేవకులు చేసే సేవకు విలువకట్టలేం లాభాపేక్ష లేకుండా మానవీయ కోణంలో సేవచేస్తున్న వారికోసం వలంటీర్ల కోసం స్వచ్ఛంద సేవా ప్రాధాన్యత పట్ల అవగాహన చైతన్యం కలిగించి ప్రపంచ శాంతి అభివృద్ధికి మద్దతుగా వలంటీరిజాన్ని మెరుగుపర్చడం కోసం కష్టాల్లో వున్న వారికి ఎలాంటి లాభాపేక్ష లేకుండా వారిని రక్షించేందుకు ముందుకు వస్తున్న సేవలను గుర్తించడం కోసం మానవీయత దృక్పథంతో స్వచ్ఛంద సేవలను విస్తృత పరిచి ప్రపంచ ప్రజలను మోటివేట్ చేయాలనే ఉద్దేశంతో ఐక్యరాజ్య సమితి 5 డిసెంబర్ నాడు "అంతర్జాతీయ స్వచ్ఛంద సేవకుల దినోత్సవం" (ఇంటర్ నేషనల్ వలంటీర్స్ డే) ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాలలో నిర్వహిస్తుంది. స్వచ్ఛంద సేవ ప్రపంచవ్యాప్తంగా ఉద్యమంగా కొనసాగించటానికి ఐరాస కృషి చేస్తుంది. ప్రపంచ వ్యాప్తంగా రెడ్‌క్రాస్ స్కౌట్స్ అండ్ గైడ్స్ పలు స్వచ్ఛంధ సంస్థలు ఎన్‌జివోలు సంస్థలను ప్రోత్సహిస్తు భాగస్వాములను చేస్తూ అన్ని దేశాల్లో స్వచ్ఛంద సంస్థలను సమన్వయం చేస్తూ ఐరాస పలు కార్యక్రమాలు నిర్వహిస్తుంది. ప్రపంచంలో అంతర్యుద్ధాలు, ప్రకృతి వైపరీత్యాలు వరదలు భూకంపాలు వైరస్లు సంభవించినప్పుడు వలంటీర్లు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సమస్యల్లో చిక్కుకున్న వారిని ఆదుకుంటున్నారు. 1985 నుండి ఐరాస లక్షలాది మంది వలంటీర్లతో స్వచ్ఛందసేవను అందిస్తుంది. హెచ్ఐవి/ ఎయిడ్స్ అదుపు ఎయిడ్స్ వ్యతిరేక ప్రచారం భూకంపాలు సునామీ, వరదలు ప్రకృతి వైపరీత్యాలు, యుద్ధాలు, ఘర్షణలు, కరోనా లాంటి మహమ్మారి సమయంలో స్వచ్ఛంద సేవకులు అక్కడికి చేరి బాధితులకు సేవలు అందిస్తున్నారు. ఐక్యరాజ్యసమితి 130 దేశాలలో 86 ఫీల్డ్ యూనిట్లలో ఐరాస వలంటీర్స్ సంఘం ఏర్పడింది. ఐరాస గుర్తించిన 7700 మంది వలంటీర్లు ప్రపంచ వ్యాప్తంగా ఎక్కడ ఏమి జరిగినా అక్కడకు చేరి సేవలు అందిస్తున్నారు. వీరిలో 80 శాతం మంది అభివృద్ధి చెందిన దేశాల నుండి సేవలు అందిస్తున్నారు. మిగతావారు సమస్యలు ఎదుర్కుంటున్న




దేశాలకు చెందిన వారు ఉన్నారు. 2000సం॥ నుండిఐరాస ఆన్లైన్ వలంటీర్స్ విభాగం అందుబాటులోకి వచ్చింది. ఈ విభాగం ఫ్రెంచ్ స్పానిష్, ఇంగ్లీష్ భాషల్లో "ఆన్లైన్ సేవలు "అందించే వలంటీర్స్ పని చెస్తున్నారు. 2014లో16.134 సందర్భాలలో వలంటీర్లు విశేష సేవలు అందించారు. వలంటీర్స్ స్వచ్ఛందంగా ప్రపంచ వ్యాప్తంగా సామాజిక ఆర్థిక అభివృధి కార్యక్రమాలలో క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారు. ప్రపంచంలో ఉన్న పేదరికం నిరక్షరాస్యత, ఆర్థిక అసమానతలు సామాజిక అసమానతలను స్త్రీ పురుష వివక్ష ఆకలి చావులు, బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన లింగ వివక్ష ఉమెన్ ట్రాఫికింగ్, బానిసత్వ నిర్మూలన పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నివారణ ప్రకృతి వైపరీత్యాలనుండి ప్రజలను రక్షించడం. వైద్య, ఆరోగ్య సేవలు అందించడం జాతీయ అంతర్జాతీయ ఉపద్రవాల నుండి ప్రజలను ఆదుకోవడం పునరావాస సౌకర్యాల ఏర్పాటులో వలంటీర్స్ గణనీయమైన సేవలు అందిస్తున్నారు. వలంటీర్లు స్వచ్ఛంద సేవా ద్వారా ప్రభుత్వాలు అమలుచేస్తున్న పలు అభివృధి సంక్షేమ పథకాలలో ప్రజలను భాగస్వాములను చేసి ప్రభుత్వ పతకాల ఫలితాలు ప్రజలకు చేరవేయడంలో వారధిగా "సమన్వయ కర్తలు' గా పనిచేస్తూ సామాజిక ఆర్థిక మార్పుకు కృషిచేస్తున్నారు. సమాజ అభివృద్ధిలో ప్రజలను స్వచ్ఛందంగా పాల్గొనేవిధంగా మోటివేట్ చేయడం. మానవ వనరుల వికాసం నైపుణ్యాభివృద్ధి సాంకేతిక వృద్ధి సమాచార విస్తరణ, మెరుగైన ఆరోగ్య వ్యవస్థ కొరకు స్వచ్ఛంద సేవకులు విశేష కృషిచేస్తున్నారు. ప్రపంచాన్ని వేధిస్తున్న 8 సమస్యలను మిల్లినియమ్ డెవలప్మెంట్ గోల్స్ సాధించడంలో వలంటీర్స్ పాత్రగుర్తించింది. హెచ్ఐవి/ ఎయిడ్స్ వ్యాప్తి అడ్డుకోవడం ,సంపూర్ణ అక్షరాస్యత సాధించడం ప్రాథమిక విద్య అభివృద్ధి, మొదలగు సమస్యల పరిష్కారానికి వలంటీర్లు చేస్తున్న కృషి అనన్య సామాన్యమైంది. యూరప్‌లో వలసలు, పేదరికం మౌలిక వసతుల కొరత వున్నప్రాంతాల్లో వలంటీర్స్ సేవలు ఎంతో అవసరం. వలెంటరుగా పని చేస్తూ ఎంతో మందికి స్ఫూర్తి కలిగించడం సమాజ సేవలో ఇతరులను భాగస్వాములను చేయడం ఈ ఏడాది ఐక్యరాజ్యసమితి అంతర్జాతీయ స్వచ్ఛంద సేవా దినోత్సవం లక్ష్యం" గ్లోబల్ ఆఫ్ లాస్ గివ్ వలంటీర్స్ ఏ హ్యాండ్" అందుకే స్వచ్ఛంధ సేవకు చేయూతనిద్దాం. బాధితులకు బాసటగా నిలుదాం. సోషల్ వర్క్‌ను పాఠ్యాంశంగా ప్రవేశ పెట్టాలి. కేంద్ర రాష్ట్రస్థానిక ప్రభుత్వాలు, పాఠశాల కళాశాల స్థాయిలో స్వచ్ఛంద సేవా గుణం విద్యార్థుల్లో పెంపొందించడం కోసం విద్యార్థులను సోషల్ వర్క్ స్వచ్ఛంద సేవా కార్యక్రమాలలోభాగస్వాములను చేసే పాఠ్యాంశాలను ప్రవేశ పెట్టాలి. ప్రభుత్వం పౌరసమాజం, స్వచ్ఛంద సంస్థలు మహిళా యువజన సంఘాలు వ్యాపార వర్తక సంఘాలు స్వచ్ఛంధ సేవాను ఒక ఉద్యమంగా కొనసాగించాలి. విశ్వమానవ సౌభ్రాతృత్వం తో మానవాభివృద్ధికై జరిగే కృషిలో స్వచ్ఛంద సేవా వాలంటీర్స్ క్రియాశీలక పాత్ర పోషించి సమాజానికి దశ దిశ నిర్దేశకులుగా నిలువాలని ఆశిద్దాం. యువత రాజకీయ రంగంలో భాగస్వాములై మెరుగైన సమాజనిర్మాణానికి ఉద్యమిస్తారని ఆశిద్దాం. ●

# రాష్ట్రంలో మరిన్ని మహిళా జైళ్లు అవసరం

**ముచ్కుర్ సుమన్ గౌడ్**

సాధించుకున్న రాష్ట్రంలో అన్ని రంగాల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర రక్షణ వ్యవస్థలో, నేరాలను అదుపు చేసే సంస్కరణలుచేసి నేరస్తులను సక్రమంగామార్చే వ్యవస్థలో పోలీస్ శాఖతోపాటు జైళ్లశాఖ కూడా ముఖ్యమైన శాఖ. పెరుగుతున్న జనాభాను దృష్టిలో ఉంచుకొనినేరాలను అదుపు చేస్తూ శిక్షపడిన వారిని సంస్కరణ చేస్తూ రాష్ట్రాన్ని సురక్షితంగా ఉంచేలా భవిష్యత్తు చర్యలు అవసరం. కాబట్టి ఉమ్మడి రాష్ట్రంలో జైళ్లశాఖలో అనేక ఇబ్బందులుఎదుర్కొన్న స్వరాష్ట్రంలో ఇంకా సమస్యలు కొన్ని తీరడంలేదు. జనాభాకి తగ్గట్టుగా రాష్ట్రంలో జైళ్ల అభివృద్ధి అవసరం కాబట్టి మహిళలకు ప్రత్యేక జైలు హైదరాబాద్ నగరంలో మాత్రమే ఉంది. తర్వాత వరంగల్ జైలు కూల్చివేసిన తర్వాత అనేక ఇబ్బందులు ఏర్పడినవి. సిబ్బందికి మహిళా ఖైదీలను వరంగల్ నుండి హైదరాబాద్‌కుతరలించడంతో స్పెషల్ మహిళా జైలులో ఖైదీలసంఖ్య ఎక్కువ పెరిగింది. జైళ్ల శాఖ అధికారులు నర్సంపేటలో సబ్‌జైలుని మహిళలకి కేటాయించడం జరిగింది. కానీ వరంగల్ జైలు కూల్చివేసిన నష్టాన్ని అది భర్తీ చేయలేకపోతుంది. హైదరాబాద్ రేంజ్‌లో ప్రత్యేక మహిళా జైలు ఉంది. హైదరాబాద్ చుట్టుపక్కల జిల్లాల వారికి ఉద్యోగులకు సిబ్బందికి ఖైదీలకు సౌకర్యంగా ఉంది. కానీ వరంగల్ రేంజ్‌లో ప్రత్యేక మహిళా జైలు లేకపోవడంతో ఉమ్మడి నిజామాబాద్ అదిలాబాద్, కరీంనగర్ వంటి జిల్లాలో ఉన్నసిబ్బందికి, ఖైదీలకు తీవ్ర అన్యాయం జరుగుతుంది. కాబట్టి నర్సంపేటలో మహిళల కోసం సబ్ జైల్ ఏర్పాటు చేసినా అది రాష్ట్రబార్డర్‌లో ఉన్నది. సిబ్బందికి శిక్షపడిన ఖైదీలకు కూడా దూరమే. కాబట్టి కరీంనగర్‌లో లేదా నిజామాబాద్‌లో ప్రత్యేక మహిళా సెంట్రల్ జైలు ఏర్పాటు సిబ్బందికి, శిక్ష పడిన ఖైదీలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. వరంగల్ రేంజ్ పరిధిలో గల కొన్ని సబ్ జైళ్లు మూసివేసినారు అందులో అన్ని సౌకర్యాలు బస్టాండ్ కి దగ్గరలో ఉన్నజైలు ఆర్మూర్ సబ్‌జైలు కాబట్టి నిజామాబాద్‌ని సెంట్రల్ జైలు చేసిన అది నిజామాబాద్ నగరానికి దూరంగా ఉండటంతో మహిళా సిబ్బందిని కేటాయించిన ఇప్పటివరకు జైళ్ల శాఖ మహిళా ఉద్యోగులు అక్కడ విధులు నిర్వహించడం లేదు. అంటే నిజామాబాద్ సెంట్రల్ జైలు మహిళా సిబ్బందికి ఏమి ఉపయోగకరంగా లేదు. కాబట్టి నగరానికి దూరంగా ఉండటంతో అక్కడ మహిళ ఉద్యోగులు విధులు నిర్వహించడానికి ఇష్టపడటం లేదు. అక్కడ నియామకమైన సిబ్బంది అటాచ్మెంట్‌లతో ఇన్ని రోజులు వేరే జైల్లో విధులు నిర్వహిస్తున్నారు. ఇన్ని రోజులు అక్కడ మహిళా ఖైదీలను మహిళ హోంగార్డులతోనే అక్కడమహిళా జైలు నడిపిస్తున్నారు. జైళ్ల శాఖకి సంబంధించిన మహిళలు ఒక్కరు కూడా నిజామాబాద్ సెంట్రల్ జైల్లో ఎవరు విధులు నిర్వహించడం లేదు. కాబట్టి ప్రభుత్వం జైళ్ల శాఖ అధికారులు ఆలోచన చేసి అన్ని వసతులు ఉన్నా నిజామాబాద్ సెంట్రల్ జైలు పరిధిలోగల ఆర్మూర్ సబ్ జైలు ని మహిళా ప్రత్యేక జైలుగా అభివృద్ధి చేయాలి. నిజామాబాద్ సెంట్రల్ జైలుని పూర్తిగా పురుషులకు కేటాయించి అర్మూర్ సబ్ జైలుని మహిళా జైలుగా ఏర్పాటు చేస్తే అన్ని విధాలుగా అభివృద్ధి అవుతుంది. ఆర్మూర్ మహిళా సబ్ జైలుగా ఏర్పాటు చేస్తే మూసేసిన సబ్ జైలుని కూడా తెరిచినట్లు అవుతుంది. భవిష్యత్తులో అభివృద్ధి కోసం జైళ్లశాఖ భూములను కాపాడుకోవాలి. ఇప్పటికే గతంలో ఎన్నో భూములను జైళ్ల శాఖ కోల్పోవాల్సి వచ్చింది. కాబట్టి నగరం మధ్యలో ఉన్న ఆర్మూర్ సబ్ జైలు స్థలంని కూడా వేరే శాఖలకి కేటాయించక ముందే జైలు శాఖ అధికారులు ప్రభుత్వంతో చర్చలు జరిపి మూసేసిన ఆర్మూర్ సబ్ జైలును తిరిగి ప్రారంభం చేయాలి. పోలీస్ శాఖలో ఎంతో కీలకంగా పనిచేసిన మహిళా ఉన్నతాధికారిని జైళ్ల శాఖకు డైరెక్టర్ జనరల్ అధికారిగా నియామకమైన నుండి జైళ్ల శాఖలో ఎన్నో సంస్కరణలు తీసుకొని వచ్చి అభివృద్ధి చేస్తున్నారు. ఎన్నో కీలకమైన నిర్ణయాలు తీసుకొని సిబ్బంది, ఖైదీల సమస్యలను పరిష్కరించడంలో జైళ్లశాఖ అభివృద్ధిలో కీలకంగా మారుతున్న సందర్భంగా ఉన్నత అధికారిగా ఉన్నప్పుడే మహిళా సిబ్బందికి న్యాయం చేసేవిధంగా భవిష్యత్తు అభివృద్ధి దృష్టిలో ఉంచు కొని భవిష్యత్తులో తీసుకునే నిర్ణయాలు సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలి. పోలీస్ నియామక బోర్డు ద్వారా జైళ్ల శాఖ సిబ్బందిని నియమిస్తున్నారు. అందరు మాదిరిగానే రాసే పోటీ పరీక్ష ఒక్కటే పరిగెత్తిన పరుగు ఒక్కటే. వేసుకున్న యూనిఫామ్ ఒక్కటే, కానీ పోలీసు సిబ్బందికి ఉండే ఆరోగ్య భద్రత జైళ్ల శాఖ సిబ్బందికి లేదు. ఏడాదికి ఒకసారి ఇచ్చే యూనిఫామ్ అలవెన్స్, పైసలు పోలీస్ సిబ్బందితో పోలిస్తే జైళ్ల శాఖ సిబ్బందికి చాలా తక్కువగా ఇస్తున్నారు. నియామకం ఒక్కటే కానీ నిబంధనలు వేరు. పేరుకే ప్రభుత్వ ఉద్యోగం కానీ ఆరోగ్య సమస్య వస్తే భద్రత లేని బ్రతుకులు వారివి కాబట్టి ప్రభుత్వం ఆలోచన చేసి జైళ్ల శాఖ ఉద్యోగులకు ఆరోగ్య భద్రత కల్పించాలి. అన్ని శాఖ లకు ఇచ్చినట్లే యూనిఫామ్‌లు, అలవెన్స్ పెంచాలి. ●

# మనం తాగుతున్నది జలమా! గరళమా?

**సిద్ధగౌని సుదర్శన్**

భూమిమీద వృక్షాలు, జంతువులు, మానవాళి మనుగడకు, వాటి పెరుగుదలకు గాలి తరువాత ముఖ్యమైనది నీరు. ఇది ప్రకృతి సమస్త జీవులకు ప్రసాదించిన ఒక అపురూపమైన పదార్థం. ప్రకృతిలో ఉన్న సమస్త జీవులకు నీరు ప్రాణాధారం. తొలి జీవి పుట్టుక నీటితోనే జరిగింది. తాగునీరు అరుదైన వస్తువుగా మారింది. గ్రామాల్లో, పట్టణాల్లో నివసించే కోట్లాది ప్రజలకు స్వచ్ఛమైన తాగు నీరు సరఫరా చేసే ప్రక్రియ సక్రమంగా నిర్వర్తించలేకపోతున్నాయి పలు దేశాలు. అధిక జనాభా కలిగిన భారతదేశం కూడా స్వచ్ఛమైన తాగు నీరు అందించలేకపోవడంతో అతి పెద్ద సమస్యగా రూపుదాల్చింది. దేశంలోని 80 శాతం జనాభా మంచినీళ్ల రూపంలో విషం తాగుతున్నారు. ఆ విషయాన్ని ఇండియన్ పార్లమెంట్ సాక్షిగా బయటపెట్టారు. దిగ్భ్రాంతి కలిగించేలా రాజ్యసభ చెప్పిన లెక్కల ప్రకారం దాదాపు భారతదేశ జనాభా విషపూరిత మంచినీళ్లు తాగుతున్నారు. అన్ని రాష్ట్రాల్లోని భూగర్భ జలాల్లో విషపూరిత లోహాలు అధికంగా ఉన్నట్లు వెల్లడించింది. దేశ జనాభాలో 80శాతానికి పైగా ప్రజలు భూమి నుండి నీటిని పొందుతున్నారు. భూగర్భ జలాల్లో ప్రమాదకర లోహాలు నిర్దేశిత ప్రమాణాన్ని మించి ఉన్న నీళ్లను తాగుతున్నారని జల్ శక్తి మంత్రిత్వ శాఖ చెబుతోంది. తాగు నీటి వనరులు కలుషితమై ఉన్న నివాస ప్రాంతాల సంఖ్యను రాజ్యసభ బయట పెట్టింది. ఆ నివేదిక ప్రకారం 671 ప్రాంతాలు ఫ్లోరైడ్, 814 ప్రాంతాలు ఆర్సెనిక్, 14,079 ప్రాంతాలు ఇనుము, 9,930 ప్రాంతాలు లవణీయత, 517 ప్రాంతాలు నైట్రేట్, 111 ప్రాంతాలు భారీ లోహాలతో ఉన్న భూగర్భ జలాలు ఉన్నాయని వివరించింది. భూగర్భ జలాల్లోని విషంనగరాల కంటే గ్రామాలలో చాలా తీవ్రంగా ఉంది. గ్రామాల్లో తాగు నీటికి ప్రధాన వనరులు చేతి పంపులు, బావులు, నదులు లేదా చెరువులు. సాధారణంగా గ్రామాల్లో ఈ నీటిని శుభ్రం చేయడానికి మార్గం లేదు. దీంతో గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు విషపూరితమైన నీటిని తాగాల్సివస్తోందని రాజ్యసభ వెల్లడించింది. ప్రభుత్వం జల్ జీవన్ మిషన్‌ను ఆగస్టు 2019 లో ప్రారంభించినట్లు లోక్‌సభకు తెలిపింది. దీని కింద 2024 నాటికి ప్రతి గ్రామీణ ఇంటికి కుళాయిల ద్వారా తాగునీరు సరఫరా చేయాలి. కానీ, ప్రభుత్వం ఇచ్చిన డేటా ప్రకారం ఇప్పటివరకు 9.81కోట్ల కుటుంబాలకు కుళాయి నీటినిసరఫరా చేస్తున్నారు. ఇది కాకుండా, అమృత్ 2.0 పథకాన్ని కేంద్ర ప్రభుత్వం అక్టోబర్ 2021లో ప్రారంభించింది. దీని కింద, వచ్చే 5 సంవత్సరాలలో అంటే 2026 నాటికి అన్ని నగరాలకు కుళాయి నీటిని సరఫరా చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారని రాజ్యసభ వేదికగా ప్రభుత్వం చెబుతోంది. నీరు రాష్ట్రానికి సంబంధించిన అంశమని, కాబట్టి ప్రజలకు తాగునీరు అందించాల్సిన బాధ్యత రాష్ట్రాలదేనని కేంద్రప్రభుత్వం పార్లమెంటు వేదికగా తెలపడం గమనార్హం. అయితే కేంద్ర



ప్రభుత్వం కూడా స్వచ్ఛమైన తాగునీటిని అందించేందుకు అనేక పథకాలు అమలు చేస్తోందని వివరించింది. భారత దేశ వ్యాప్తంగా జనాభా తాగుతోన్న విషపూరిత మంచి నీళ్ల గురించి రాజ్యసభ వేదికగా కేంద్రం చెప్పిన ముఖ్య అంశాలివి. 25 రాష్ట్రాల్లోని 209 జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భూగర్భ జలాల్లో లీటరుకు 0.01 మి.గ్రా కంటే ఎక్కువ ఆర్సెనిక్ ఉంటుంది. 29 రాష్ట్రాల్లోని 491 జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భూగర్భ జలాల్లో ఐరన్ లీటరుకు 1 మి.గ్రా కంటే ఎక్కువగా ఉంటుంది. 11 రాష్ట్రాల్లోని 29 జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భూగర్భ జలాల్లో కాడ్మియం లీటరుకు 0.003 మి.గ్రా కంటే ఎక్కువగా ఉంటుంది. 16 రాష్ట్రాల్లోని 62 జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భూగర్భజలాల్లో క్రోమియం లీటరుకు 0.05 మి.గ్రా కంటే ఎక్కువగా ఉంటుంది. 18 రాష్ట్రాల్లోని 152 జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భూగర్భ జలాల్లో యురేనియం లీటరుకు 0.03 మి.గ్రా కంటే ఎక్కువగా ఉంటుంది. ఒక వ్యక్తి ప్రతిరోజూ సగటున 3 లీటర్ల నీరు తాగుతాడని సాధారణంగా నమ్ముతారు. అయితే ప్రభుత్వ పత్రాల ప్రకారం ఆరోగ్యంగా ఉండాలంటే రోజూ కనీసం 2 లీటర్ల నీరు తాగాలి. మీరు ప్రతిరోజూ 2 లీటర్ల నీరు తాగితే, కొంత మొత్తంలో విషం శరీరంలోకి ప్రవేశిస్తుంది. భూగర్భ జలాల్లోని ఆర్సెనిక్, ఇనుము, సీసం, కాడ్మియం, క్రోమియం, యురేనియం నిర్దేశిత ప్రమాణం కంటే ఎక్కువగా ఉండటం వల్ల మన ఆరోగ్యంపై ప్రత్యక్ష ప్రభావం చూపుతుంది. అధిక ఆర్సెనిక్ అంటే చర్మ వ్యాధులు, క్యాన్సర్ వచ్చే ప్రమాదం పెరుగుతుంది. అధికఇనుము అల్జీమర్స్, పార్కిన్సన్స్ వంటి నాడీవ్యవస్థకు సంబంధించిన వ్యాధులను సూచిస్తుంది. నీటిలో అధిక మొత్తంలో సీసం మన నాడీ వ్యవస్థపై ప్రభావం చూపుతుంది. అధిక స్థాయి కాడ్మియం మూత్రపిండాల వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతుంది. అధిక మొత్తంలో క్రోమియం చిన్నప్రేగులలో వ్యాపించే హైపర్‌ప్లాసియాకు కారణమవుతుంది. ఇది కణితుల ప్రమాదాన్ని పెంచుతుంది. త్రాగే నీటిలో యురేనియం అధికంగా ఉండటం వల్ల కిడ్నీ వ్యాధులు, క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉంది. మొత్తం మీద విషపూరిత మంచినీళ్లు తాగుతూ దేశ జనాభా అనారోగ్యానికి గురవుతున్నారు. ఫలితంగా అనారోగ్య భారత్ దిశగా పాలకులు దేశాన్ని తీసుకెళుతున్న పరిస్థితి నెలకొంది. అరవైశాతం దేశ జనాభా నీళ్లు లేక నానా యాతనలు పడుతున్నారని, ప్యూరిఫైడ్ వాటర్ అందక ఏటా దాదాపు రెండు లక్షలమంది చనిపోతున్నారని గతంలో నీతి ఆయోగ్ ఆవేదన వెలిబుచ్చింది. 2030 నాటికి ఇప్పుడు ఉన్న నీటికి రెండింతల డిమాండ్ అవసరమవుతుందని అంచనా వేసింది. 2030 నాటికి దేశ జనాభాలో 40శాతం మందికి గొంతు తడుపుకోవడానికి నీళ్లే దొరకని పరిస్థితి వస్తుందని కాంపోజిట్ వాటర్ మేనేజ్‌మెంట్ ఇండెక్స్ (సీడబ్ల్యుఎంఐ) రిపోర్ట్ కూడా గతంలో వెల్లడించింది. మూడేళ్ల క్రితం నాటి నివేదిక ప్రకారం నీళ్లకు సంబంధించి దేశం డేంజర్ జోన్‌లోఉంది. ఈ క్రైసిస్ నుంచి బయటపడటానికి సర్కార్‌వెంటనే చర్యలు చేపట్టాలని కోరింది. యుద్ధ ప్రాతిపాదికన వాటర్ రిసోర్సెస్ మేనేజ్‌మెంట్‌ని పక్కాగా అమలు చేయాలని సూచించింది. మంచినీళ్లు దొరక్కపోవడంతో చాలామంది కలుషిత నీళ్లనే తమకు తెలిసిన పద్ధతిలో శుద్ధి చేసుకుని తాగుతున్నారు. దీంతో ప్రతిఏడాది రెండు లక్షల మంది కలుషిత నీళ్లు తాగి ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. అడుగంటిపోతున్న గ్రౌండ్ వాటర్‌ని సీడబ్ల్యుఎంఐ సీరియస్‌గా తీసుకుంది. గ్రౌండ్ వాటర్‌ని అదేవిధంగా వ్యవసాయానికి అవసరమైన నీళ్లను పెంచుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేసింది. ●

# సిపి ఆదేశాల మేరకు నగరంలో విస్తృతంగా వాహన తనిఖీలు

## - తనిఖీలో పాల్గొన్న 45 బృందాలు - 525 వాహనాల సీజ్

**విజయవాడ క్రైం,డిసెంబరు 4,ప్రభాతవార్త:** ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజశేఖరబాబు ఆదేశాల మేరకు జిల్లా లోని అన్ని పోలీస్‌స్టేషన్ల పరిధిలో ట్రాఫిక్,లా అండ్ ఆర్డర్ పోలీసు అధికారులు,సిబ్బందితో కలిసి ముఖ్య కూడళ్ళలో వివిధ అసాంఘికా కార్యకలాపాల నివారణకు విజిబుల్ పోలీసింగ్,వాహన తనిఖీలను నిర్వహించారు. చట్ట వ్యతిరేకంగా



మద్యం,గంజాయి,నిషేధిత గుట్కా రవాణా,అక్రమ నగదు,ఇతర వస్తువుల రవాణాను నియంత్రించడం,అనుమానిత ప్రదేశాలపై నిఘా పటిష్టం చేయడంతో పాటు విరివిగా ఆయా ప్రదేశాలను తనిఖీ చేశారు. ట్రాఫిక్,పోలీసు అధికారులు 45 బృందాలుగా ఏర్పడి నగరం లోని ముఖ్య ప్రదేశాల్లో తనిఖీలను నిర్వహించారు. వీటికి డిప్యూటీ పోలీస్ కమీషనర్లు,అసిస్టెంట్ పోలీసు కమీషనర్లు నేతృత్వం వహించారు.ఈ సందర్భంలో సరైన రికార్డులు,నెంబరు ప్లేట్లు లేని 525 వాహనాలను స్వాధీనం చేసుకొని సీజ్ చేశారు. సదరు తనిఖీలలో హెల్మెట్ పెట్టని వారిని,సీటు బెల్టు పెట్టని వారిని,ట్రిపుల్ రైడింగ్ చేసే వారిని,రాష్ డ్రైవింగ్ చేసేవారిని,రిపీటెడ్ చలానాలు గల వాహనాలను గుర్తించి రూ.11,800లను జరిమానాగా విధించారు. సీజ్ చేసిన వాహనాల ఇంజన్,ఛాయిస్ నెంబర్లను తనిఖీ చేసారు. సరైన రికార్డులు లేని వాహనాలకు జరిమానాను విధించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్‌లను ధరించాలని, లేనిపక్షంలో సదరు వాహనదారులకు జరిమానా విధించడంతో పాటు వాహనాలను కూడ సీజ్ చేస్తామని తెలిపారు. ఈ నెల 10 నుండి సరైన రికార్డులు లేని,ఇన్సూరెన్స్ లేని ఆటోలపై కూడ మోటారువాహన చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.

# యూనిఫారం ధరించని ఆటో డ్రైవర్లపై చర్యలు : సిపి రాజశేఖరబాబు

**విజయవాడ క్రైం,డిసెంబరు 4,ప్రభాతవార్త:** యూనిఫారం ధరించని ఆటో డ్రైవర్లపై చర్యలు తీసుకుంటామని సిపి రాజశేఖరబాబు హెచ్చరించారు. నగరంలో ట్రాఫిక్ నియమాల అమలును మరింత కట్టుదిట్టం చేయడంలో భాగంగా,ఆటో డ్రైవర్లు యూనిఫారం ధరించడంలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని ఆయన తెలిపారు. నిబంధనల ప్రకారం,ఆటో డ్రైవర్లు యూనిఫారం ధరించడం తప్పనిసరని,దీని వల్ల ప్రయాణీకులు ఆటో డ్రైవర్లను గుర్తించడం సులభమవడమే కాక,ట్రాఫిక్ క్రమశిక్షణకు తోడ్పాటు కలుగుతుందన్నారు. యూనిఫాం లేకుండా డ్రైవింగ్ చేస్తూ పట్టుబడితే ఆది మొదటి సారైతే సామాజిక అవగాహన కలి ్పంచి,హెచ్చరిస్తామని, తిరిగి అదే తప్పు చేస్తే జరిమానాను విధించడమే కాక రవాణా అధికారులకు తెలియపరుస్తామని తెలిపారు. యూనిఫాం ధరించని ఆటో డ్రైవర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రజల భద్రత,ట్రాఫిక్ శ్రేయస్సు కోసం ఈ చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.

# కొణిజేటి రోశయ్య సేవలు మరువలేనివి

## -మాజీమంత్రి శిద్దా రాఘవరావు

**విజయవాడ, డిసెంబర్ 4, ప్రభాత'వార్త' :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మాజీ ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రిగా కొణిజేటి రోశయ్య



అందించిన సేవలు మరువలేనివని మాజీ మంత్రి శిద్దా రాఘవరావు అన్నారు. హైదరాబాద్‌లో జరిగిన బుధవారం కొణిజేటి రోశయ్య వర్ధంతి సభలో ఆయన ప్రసంగించారు. కార్యక్రమంలో తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి, తెలంగాణ మంత్రులు భట్టి విక్రమార్క, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, డి శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, ఏపి మంత్రి టిజి భరత్, మాజీ రాజ్యసభ సభ్యులు టిజి వెంకటేష్, జిఎంఆర్‌గ్రూప్ చైర్మన్ గ్రంధి మల్లిఖార్జున్, రోశయ్య కుమారులు కొణిజేటి శివసుబ్బారావు, నారాయణ మూర్తి లతో పాటు పైడా కృష్ణ ప్రసాద్, అమరవాడి లక్ష్మీనారాయణ, బెల్డి శ్రీధర్, వ్యాపార వాణిజ్య రంగాల ప్రముఖులు తదితరులు పాల్గొని ప్రసంగిస్తూ రోశయ్య సేవలను ప్రస్తుతించారు.

# భూప్రకంపనలు

## భయాందోళనతో పరుగులు తీసిన ప్రజలు

**ఎ కొండూరు, డిశంబరు 4, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం విస్సన్నపేట గంపలగూడెం మండలాల్లో బుధవారం ఉదయం భూకంపం వల్ల భూప్రకంపనాలు సంభవించాయని అనేకమంది ప్రజలు మీడియాకు తెలిపారు. తిరువూరు ఎ కొండూరు విస్సన్నపేట గంపలగూడెం మండలాల్లో ఈ భూకంపం 2 నుండి 3 సెకన్ల పాటు ఉందని పలువురు తెలిపారు. అదే విధంగా ఈ నియోజకవర్గం ప్రజలు ఆందోళన చెందుతున్నారు. తిరువూరులోని రాజుపేటలో ఒక ఇంటి గోడ నెర్రెలు ఇవ్వడంతో ఆందోళనతో పరుగులు తీశారు. తెలుగు రాష్ట్రాల్లో మళ్లీ భూకంపాలు వచ్చే అవకాశం ఉందని ఎన్.జి.ఆర్.ఐ శాస్త్రవేత్త



డా॥శేఖర్ అంచనా వేశారని కొన్ని ప్రసార మాధ్యమాల్లో వార్తలు రావడంతో ప్రజలు తీవ్ర భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నియోజకవర్గంలో 1969లో ఈ భూకంపం సంభవించిందని సీనియర్ సిటీజన్‌లు తెలిపారు. మండలంలోని చీమలపాడులో డా॥కోలా నరసింహారావు, కోమటికుంట గ్రామంలో సిహెచ్ గోపాలరావు, రేపూడి, కుమ్మరికుంట్ల గ్రామాల్లో ఈ భూప్రకంపనలు సంభవించాయని రాష్ట్ర గిరిజన సంఘం నేతలు మీడియాకు తెలిపారు.

# నెంబర్‌ప్లేట్ లేని వాహనాలకు అపరాద రుసుము

**తిరువూరు, డిశంబరు 4, ప్రభాతవార్త :** కమీషనర్ ఆఫ్ పోలీస్ రాజశేఖర్ బాబు ఆదేశాల మేరకు ఏసిపి ప్రసాద్ రావు పర్యవేక్షణలో



బుధవారం పట్టణ పరిధిలోని స్థానిక బోసు బొమ్మసెంటర్‌లో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కె గిరిబాబు మరియు సెక్టార్ వన్ ఎస్సై కెవిజివి సత్యనారాయణ వాహనాలు తనిఖీ నిర్వహించి నెంబర్ ప్లేట్ లేని ద్విచక్ర వాహనదారులకు అపరాధ రుసుము విధించి ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కల్పించి మైనర్లకు టూవీలర్లు ఇవ్వరాదని ద్విచక్ర వాహనాలకు తప్పనిసరిగా నెంబర్ ప్లేట్ కలిగి ఉండాలని మరియు వాల్యుబుల్ రికార్డ్స్ కలిగి ఉండాలని వివరించారు.




# విజయవాడ వార్త


# మాజీ సిఎం రోశయ్యకు నివాళి

**జగ్గయ్యపేట, డిసెంబర్ 4, ప్రభాతవార్త :** హైదరాబాద్ మాదాపూర్ హైటెక్ హెచ్ఐసిసిలో బుధవారం ఏర్పాటుచేసిన దివంగత మాజీ ముఖ్యమంత్రి, మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య వర్ధంతి సభలో జగ్గయ్యపేట ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ పాల్గొని ఘన నివాళులర్పించారు. ఈసందర్భంగా అదే వేదికపై రాజగోపాల్ తెలంగాణా సిఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కలను కలుసుకుని ఆత్మీయంగా సంభాషించారు.



**జగ్గయ్యపేటలో ప్రత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభం:** జగ్గయ్యపేట పట్టణంలోని కోదాడ రోడ్‌లోగల వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) 2024-25 ప్రత్తి కొనుగోలు కేంద్రాన్ని స్థానిక ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ బుధవారం ఉదయం ప్రారంభించారు. ప్రతి పండించిన రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తిచేశారు. కార్యక్రమంలో టిడిపి నేతలు కట్టా వెంకట నరసింహారావు, కొఠారు సత్యనారాయణప్రసాదు, మైనేని రాధాకృష్ణ, యానాల గోపీచంద్, గట్టిడి దుర్గాప్రసాద్, గుంజ ఏడుకొండలు, కారం శ్రీను, పల్లెబోయిన నాగరాజు, అధికారులు, రైతులు పాల్గొన్నారు.


కెనరా బ్యాంక్ Canara Bank

మిడ్ కార్పొరేట్ బ్రాంచ్, 54-15-4బి, లక్ష్మి ఎవెన్యూ, శ్రీనివాసనగర్ బ్యాంక్ కాలనీ, విజయవాడ-8

**హైపోథికేషన్ అగ్రిమెంట్ ప్రకారం బ్యాంకుకి సెక్యూరిటీగా హైపోథికేట్ చేసిన మెషినరీస్ అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన**

కెనరా బ్యాంక్ మిడ్ కార్పొరేట్ బ్రాంచ్, విజయవాడ వారికి ఋణగ్రహీత(లు): M/s మెడికా ఏజెన్సీస్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న యజమానురాలు: శ్రీమతి వల్లభనేని ప్రసన్న లక్ష్మి వారు చెల్లించవలసిన బకాయి రూ.40,72,885/- (అక్షరాల నలభై లక్షల డెబ్బై రెండు వేల ఎనిమిది వందల ఎనభై ఐదు రూపాయలు ) + తేది 28.11.2024 వడ్డీ మరియు ఖర్చులను కలిపి మొత్తమును రాబట్టుకొనుటకు కెనరా బ్యాంక్, మిడ్ కార్పొరేట్ బ్రాంచ్, విజయవాడ మేనేజర్‌చే స్వాధీనం చేసుకున్న, బ్యాంకుకి హైపోథికేటెడ్/ఛార్జ్ చేసిన దిగువ వివరించిన మెషినరీను హైపోథికేషన్ అగ్రిమెంట్ 11(C) ప్రకారం తేది 20.12.2024న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారులకు తెలియజేయడమైనది.

**ఇ-వేలం తేది & సమయం: 20.12.2024, ఉ॥ గం. 10.30 ని.లకు**

రిజర్వు ధరలో 10% ధరావత్తును ఆర్.టి.జి.ఎస్/నెఫ్ట్/ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా కెనరా బ్యాంక్, మిడ్ కార్పొరేట్ బ్రాంచ్, విజయవాడ వారి ఖాతా నెం. 209272434, ఐ.ఎఫ్.ఎస్.సి కోడ్: CNRB0013767 కు తేది: 18.12.2024, సా॥ 4.30 గం.ల లోపుగా చెల్లించవలెను.

ఒకవేళ ఎన్‌కంబ్రెన్స్‌లు ఏమైనా ఉన్నచో వాటితో కలిపి స్థిరాస్తి వివరములు:

కృష్ణా జిల్లా-521212, సూరంపల్లి గ్రామం మరియు గ్రామపంచాయితీ, ALEAP ఇండస్ట్రియల్ ఎస్టేట్, ఆర్.ఎస్.నెం. 368, 369/1, 369/2, 371, 372, ప్లాట్ నెం. 79 లోని వల్లభనేని ప్రసన్న లక్ష్మి పేరునగల M/s మెడికా ఏజెన్సీస్‌కు సంబంధించిన సర్జికల్ మెటీరియల్స్ తయారుచేసే ETO ఇండస్ట్రియల్ స్టెరిలైజేషన్ మెషీన్ మరియు ఇతర ఎక్విప్‌మెంట్.

**రిజర్వు ధర: రూ. 1,61,000/-** **ధరావత్తు సొమ్ము: రూ. 16,100/-**

అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.com లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్, మిడ్ కార్పొరేట్ బ్రాంచ్,విజయవాడ, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ గారిని ఆఫీసు పనివేళలలో సంప్రదించగలరు. ఫోన్: 0866-2428864.

ఇ-వేలం విధానం కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి: మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, వెబ్‌పోర్టల్ https://www.bankeauctions.com శ్రీ పి. ధరణీకృష్ణ, మొబైల్: 9948182222.

తేది: 28.11.2024, ప్రదేశం: విజయవాడ | సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్



**ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్**

రింగ్‌రోడ్డు బ్రాంచ్, 40-9-27, రింగ్ రోడ్డు, క్రింద అంతస్తు, బెంజ్ సర్కిల్, విజయవాడ-520008, ఫోన్: (866) 2475029, 2485260, E-Mail : iob1067@iob.in

**ముందస్తు అమ్మకం ప్రకటన**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8(6) ప్రకారం జారీ చేయడమైనది

వీరికి, తేది : 21.11.2024

శ్రీ మధిర రాము, తండ్రి : మోహన రావు మధిర,(పార్టనర్ / హామీదారు/తనఖాదారు) 10-265, SRI IPL గన్నవరం, కృష్ణా, ఆంధ్రప్రదేశ్ – 521101 (ఆధార్ కార్డు ప్రకారం)

సర్ / మేడమ్

మెస్సర్స్ టర్న్ అప్ ఫుడ్స్ వారి ఎన్‌పిఎ అకౌంట్ నెం. 106703707000024 - రూ.52,38,351.53 పై, ఎన్‌పిఎ అకౌంట్ నెం. 106733000000101- రూ.4,21,91,896.44 పై, గురించి

1. SARFAESI ACT-2002 లోని నిబంధనల ప్రకారం మీపై ప్రారంభించబడిన రికవరీ చర్యల గురించి తెలియజేస్తూ.
2. ఈ దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము తేది.08-05-2024న దిగువ షెడ్యూలులో పేర్కొన్న సెక్యూర్డు ఆస్తులను స్వాధీనత తీసుకోవడమైనది. సదరు స్వాధీనతా ప్రకటనను తేది.11.05.2024న ప్రజాశక్తి (తెలుగు దినపత్రిక) మరియు ది హన్స్ ఇండియా (ఇంగ్లీషు దినపత్రిక) లలో ప్రచురించబడినది. ఈరోజు వరకు మీరు బ్యాంకునకు చెల్లించవలసిన బకాయిలు చెల్లించలేదు.
3. మీరు అనగా పైన తెలిపిన ఋణగ్రహీతలు/తనఖాదారులు/హామీదారులు తేది.03.01.2023 నాటి డిమాండ్ నోటీసు మరియు తేది.08.05.2024 నాటి స్వాధీనతా నోటీసు జారీ చేసిన తరువాత పూర్తి బకాయి చెల్లించడంలో విఫలమైనారు. అందువలన దిగువ షెడ్యూలులో తెలిపిన సెక్యూర్డు ఆస్తులను సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్స్ 8 & 9తో చదువబడే సెక్షన్ 13(4) చట్టం ప్రకారం "ఎక్కడ ఎలా వున్నది అలానే" "ఏది ఎలా వుంటే అలానే" పద్ధతిపై విక్రయించాలని ప్రతిపాదించబడినది.
4. లోను ఖాతా యొక్క బకాయి తేది.31.10.2024 నాటికి రూ.4,74,30,247.97 పై మరియు ఒప్పంద రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు/ఛార్జీలు మొ॥నవి, పూర్తిగా తిరిగి చెల్లించే తేదీ వరకు చెల్లించవలసి ఉంటుంది.
5. బ్యాంకుకు చెల్లించవలసిన బకాయి తేది.31.10.2024 నాటికి రూ.4,74,30,247.97 పై. చెల్లించడానికి మీకు SARFEASI చట్టం ప్రకారం సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8(6) క్రింద మీకు 30 రోజుల నోటీసు ఇస్తున్నాము. తదుపరి, మీరు చట్టం సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) యొక్క నిబంధనల ప్రకారం సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.
6. మీరు పైన పేర్కొన్న విధంగా బ్యాంకుకు బకాయిలను చెల్లించడం ద్వారా ఆస్తులను విడిపించుకోవడంలో విఫలమైతే, SARFEASI చట్టం యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని నిబంధనల ప్రకారం బకాయిలను రాబట్టుకొనుటకు ఆస్తులు విక్రయానికి ఉంచబడతాయి.

**ఆస్తి షెడ్యూలు**

**ఆస్తి నెం.1 (వ్యవసాయేతర ఖాళీ భూమి) : ఆస్తి యజమాని : శ్రీ మధిర రాము, తండ్రి : మోహన రావు మధిర:** ఆంధ్రప్రదేశ్ – 522403, గుంటూరు జిల్లా, సత్తెనపల్లి మున్సిపాలిటీ, వడ్డపల్లి గ్రామం వద్ద సమీప డోర్ నెం.11-5-42, సర్వే నెం.102 (డాక్యుమెంట్ నెం.1617/2021, తేది.17.02.2021) లోని ఎ.1.00 సెంట్ల విస్తీర్ణం గల వ్యవసాయేతర భూమి మోహన రావు గారి కుమారుడు అయిన మధిర రాము గారి పేరున కలదు. **హద్దులు : తూర్పు** : యజమానుల భూమి ఎ.1.00 సెంట్లు, **దక్షిణం** : మందాడి శ్రీనివాసరావు గారికి చెందిన భూమి, **పడమర** : యజమానుల భూమి ఎ.1.00 సెంట్లు, **ఉత్తరం** : రోడ్డు. **విస్తీర్ణం : ఎ.1.00 సెంట్లు (4840.00 చ॥గ॥లు)**

తేది : 04-12-2024, ప్రదేశం: విజయవాడ | అధీకృత అధికారి, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్



**ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్**

రింగ్‌రోడ్డు బ్రాంచ్, 40-9-27, రింగ్ రోడ్డు, క్రింద అంతస్తు, బెంజ్ సర్కిల్, విజయవాడ-520008, ఫోన్: (866) 2475029, 2485260, E-Mail : iob1067@iob.in

**ముందస్తు అమ్మకం ప్రకటన**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8(6) ప్రకారం జారీ చేయడమైనది

వీరికి, తేది : 21.11.2024

మెస్సర్స్ అభేద్య పవర్ ప్రైవేట్ లిమిటెడ్, డి.నెం.74-12-8ఎ, షాపు నెం.8, రాధాకృష్ణ రెసిడెన్సీ, ఆటోనగర్ గేట్ దగ్గర, పటమట, విజయవాడ-520007. తనఖాదారులు / హామీదారులు : 1) శ్రీ శీలం దేవి వివేకానంద, తండ్రి: లేటు శ్రీ శీలం కోటిలింగం, డి.నెం.74-12/2-2/9డి, శివాజీ నగర్, కొత్త ఎలక్ట్రిసిటీ కాలనీ, పటమట, విజయవాడ-520007 (తనఖాదారు / హామీదారు), 2) శ్రీ శీలం పద్మజ, భర్త: యస్.దేవి వివేకానంద, డి.నెం.74-12/2-2/9డి, శివాజీ నగర్, కొత్త ఎలక్ట్రిసిటీ కాలనీ, పటమట, విజయవాడ-520007 (తనఖాదారు / హామీదారు), 3) శ్రీ శీలం లెనిన్, తండ్రి: లేటు శ్రీ శీలం కోటిలింగం, డి.నెం.74-12/2-6/8, శివాజీ నగర్, కొత్త ఎలక్ట్రిసిటీ కాలనీ, పటమట, విజయవాడ-520007 (తనఖాదారు/హామీదారు), 4) శ్రీ శీలం సూర్య చంద్రశేఖర్ ఆజాద్, తండ్రి: లేటు శ్రీ శీలం కోటిలింగం, ప్లాట్ నెం.123, శివాజీ నగర్, కొత్త ఎలక్ట్రిసిటీ కాలనీ, పటమట, విజయవాడ-520007 (తనఖాదరు / హామీదారు), 5) శ్రీ శీలం వెంకట శివాజీ దుర్గాంబ ప్రసాద్, తండ్రి: లేటు శ్రీ శీలం కోటిలింగం, డి.నెం.74-12/2-2/9డి, శివాజీ నగర్, కొత్త ఎలక్ట్రిసిటీ కాలనీ, పటమట, విజయవాడ-520007 (తనఖాదారు / హామీదారు), 6) శ్రీ శ్రీలం భుజేంద్రనాథ్ లహరి, తండ్రి: లేటు శ్రీ శీలం కోటిలింగం, డి.నెం.74-12/2-2/9డి, శివాజీ నగర్, కొత్త ఎలక్ట్రిసిటీ కాలనీ, పటమట, విజయవాడ-520007 (హామీదారు), 7) శ్రీ శీలం సాయి సుందర్, తండ్రి: శ్రీ శీలం వెంకట శివాజీ దుర్గాంబ ప్రసాద్, డి.నెం.74-12/2-2/9డి, శివాజీ నగర్, కొత్త ఎలక్ట్రిసిటీ కాలనీ, పటమట, విజయవాడ-520007 (హామీదారు), 8) శ్రీమతి శీలం నిర్మల, భర్త: శ్రీ శీలం వెంకట శివాజీ దుర్గాంబ ప్రసాద్, డి.నెం.74-12/2-2/9డి, శివాజీ నగర్, కొత్త ఎలక్ట్రిసిటీ కాలనీ, పటమట, విజయవాడ-520007 (హామీదారు).

సర్ / మేడమ్

మెస్సర్స్ అభేద్య పవర్ ప్రైవేట్ లిమిటెడ్, వారి ఎన్‌పిఎ అకౌంట్ నెం. 106703381400002, రూ.24,18,93,595/-, తేది.31.10.2024 గురించి

1. SARFAESI ACT-2002 లోని నిబంధనల ప్రకారం మీపై ప్రారంభించబడిన రికవరీ చర్యల గురించి తెలియజేస్తూ.
2. ఈ దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము తేది.23-12-2019న దిగువ షెడ్యూలులో పేర్కొన్న సెక్యూర్డు ఆస్తులను స్వాధీనత తీసుకోవడమైనది. సదరు స్వాధీనతా ప్రకటనను తేది.28.12.2019న ప్రజాశక్తి (తెలుగు దినపత్రిక) మరియు ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ (ఇంగ్లీషు దినపత్రిక) లలో ప్రచురించబడినది. ఈరోజు వరకు మీరు బ్యాంకునకు చెల్లించవలసిన బకాయిలు చెల్లించలేదు.
3. మీరు అనగా పైన తెలిపిన ఋణగ్రహీతలు/తనఖాదారులు/హామీదారులు తేది.12.02.2019 నాటి డిమాండ్ నోటీసు మరియు తేది.23.12.2019 నాటి స్వాధీనతా నోటీసు జారీ చేసిన తరువాత పూర్తి బకాయి చెల్లించడంలో విఫలమైనారు. అందువలన దిగువ షెడ్యూలులో తెలిపిన సెక్యూర్డు ఆస్తులను సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్స్ 8 & 9తో చదువబడే సెక్షన్ 13(4) చట్టం ప్రకారం "ఎక్కడ ఎలా వున్నది అలానే" "ఏది ఎలా వుంటే అలానే" పద్ధతిపై విక్రయించాలని ప్రతిపాదించబడినది.
4. లోను ఖాతా యొక్క బకాయి తేది.31.10.2024 నాటికి రూ.24,18,93,595/- ...
5. బ్యాంకుకు చెల్లించవలసిన బకాయి తేది.31.10.2024 నాటికి రూ.24,18,93,595/- ...

**ఆస్తి షెడ్యూలు**

తేది : 04-12-2024, ప్రదేశం: విజయవాడ | అధీకృత అధికారి, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్



**ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్**

రింగ్‌రోడ్డు బ్రాంచ్, 40-9-27, రింగ్ రోడ్డు, క్రింద అంతస్తు, బెంజ్ సర్కిల్, విజయవాడ-520008, ఫోన్: (866) 2475029, 2485260, E-Mail : iob1067@iob.in

**ముందస్తు అమ్మకం ప్రకటన**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8(6) ప్రకారం జారీ చేయడమైనది

వీరికి, తేది : 21.11.2024

1. శ్రీ ముల్పూరి రామకృష్ణ, తండ్రి : శ్రీ లక్ష్మణ స్వామి (మేనేజింగ్ డైరెక్టర్, మెస్సర్స్ ముల్పూరి ఫుడ్స్ & ఫీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్), ఫ్లాట్ నెం. 3బి, దుర్గ రెసిడెన్సీ, గ్రీన్ ల్యాండ్ రోడ్డు, బృందావన్ కాలనీ, విజయవాడ – 520010. 2. ముల్పూరి ఫిషరీస్ ప్రైవేట్ లిమిటెడ్, డి.నెం. 3-93, రామన్నగూడెం, వట్టిగుడపాడు పోస్ట్, నూజివీడు, కృష్ణాజిల్లా – 521211, ఆంధ్రప్రదేశ్. 3. శ్రీ ముల్పూరి లక్ష్మణ స్వామి, తండ్రి : శ్రీ ముల్పూరి వెంకటేశ్వరరావు (మెస్సర్స్ ముల్పూరి ఫుడ్స్ & ఫీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్), చిరునామా -1: 12-136, రామనగరం, చల్లపల్లి మండలం, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్ – 521126. చిరునామా-2: డోర్ నెం.7-321/ఎ, బంగినపల్లి తోట, కృష్ణ విలాస్ కాలనీ, నూజివీడు టౌన్, కృష్ణాజిల్లా – 521201. 4. శ్రీ బొబ్బిలి విజయ రామారావు, తండ్రి : శ్రీ వెంకటప్పయ్య, డి.నెం.7-321/ఎ, కృష్ణ విలాస్ కాలనీ, నూజివీడు టౌన్ & మండలం, ఏలూరు జిల్లా – 521201. 5. శ్రీ యార్లగడ్డ శివరామ ప్రసాద్, తండ్రి : శ్రీ గోపాలయ్య, డి.నెం.19-85/3, అమ్మవారితోట, నూజివీడు టౌన్ & మండలం, ఏలూరు జిల్లా – 521201. 6. శ్రీమతి పర్వతనేని వెంకట రత్నమాంబ, భర్త : శ్రీ వెంకట కృష్ణయ్య, డి.నెం.6-16, కాట్రేనిపాడు గ్రామం, ముసునూరు మండలం, ఏలూరు జిల్లా – 521207. 7. శ్రీ ముల్పూరి నాగ వల్లేశ్వర రావు, తండ్రి : శ్రీ శ్రీరాములు, డి.నెం.25/173ఇ, నూజివీడు టౌన్ & మండలం, ఏలూరు జిల్లా – 521201. 8. శ్రీమతి కన్నెబోయిన విజయలక్ష్మి, భర్త : శ్రీ సుబ్బారావు, డి.నెం.12-28, పొన్నెకల్లు గ్రామం, తాడికొండ, గుంటూరు జిల్లా – 522018. 9. మెస్సర్స్ ముల్పూరి పౌల్ట్రీస్, డి.నెం. 12-136, రామనగరం, చల్లపల్లి మండలం, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్ – 521126.

సర్ / మేడమ్

మెస్సర్స్ ముల్పూరి ఫుడ్స్ & ఫీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారి ఎన్‌పిఎ అకౌంట్ నెం. 106702000003999 - తేది.31.10.2024 నాటికి రూ.111,51,67,664.13 పై మెస్సర్స్ ముల్పూరి ఫిషరీస్ ప్రైవేట్ లిమిటెడ్ వారి ఎన్‌పిఎ అకౌంట్ నెం. 106702000009939 - తేది.31.10.2024 నాటికి రూ.119,29,30,343/- గురించి

1. SARFAESI ACT-2002 లోని నిబంధనల ప్రకారం మీపై ప్రారంభించబడిన రికవరీ చర్యల గురించి తెలియజేస్తూ.
2. ఈ దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము తేది.13-08-2020 & 25.08.2020న దిగువ షెడ్యూలులో పేర్కొన్న సెక్యూర్డు ఆస్తులను స్వాధీనత తీసుకోవడమైనది. సదరు స్వాధీనతా ప్రకటనను ప్రజాశక్తి (తెలుగు దినపత్రిక) మరియు ది హన్స్ ఇండియా (ఇంగ్లీషు దినపత్రిక) లలో తేది.19.08.2020 మరియు 27.08.2020న ప్రచురించబడినది. ఈరోజు వరకు మీరు బ్యాంకునకు చెల్లించవలసిన బకాయిలు చెల్లించలేదు.
3. మీరు అనగా పైన తెలిపిన ఋణగ్రహీతలు/తనఖాదారులు/హామీదారులు తేది.19.05.2020 నాటి డిమాండ్ నోటీసు మరియు తేది.13-08-2020 & 25.08.2020 నాటి స్వాధీనతా నోటీసు జారీ చేసిన తరువాత పూర్తి బకాయి చెల్లించడంలో విఫలమైనారు. అందువలన దిగువ షెడ్యూలులో తెలిపిన సెక్యూర్డు ఆస్తులను సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్స్ 8 & 9తో చదువబడే ...
4. లోను ఖాతా యొక్క బకాయి తేది.31.10.2024 నాటికి రూ.230,80,98,007.13 పై ...
5. బ్యాంకుకు చెల్లించవలసిన బకాయి తేది.31.10.2024 నాటికి రూ.230,80,98,007.13 పై ...

**ఆస్తి షెడ్యూలు**

తేది : 04-12-2024, ప్రదేశం: విజయవాడ | అధీకృత అధికారి, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్

# వీరారాధనోత్సవాలకు ఉత్సాహాన్ని నింపిన ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి

**- ఉత్సవాలకు వివిధ నియోజకవర్గాల మంత్రి, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యేల - స్థానిక తెదేపా నేతల్లో ఆనందోత్సవాలు**





**కారంపూడి, డిసెంబరు 4 ప్రభాతవార్త:** చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ఈ ఏడాది కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం పల్నాటి వీరారాధనోత్సవాలకు జోష్ నింపింది. నవంబరు 30న ప్రారంభమైన ఉత్సవాలు డిసెంబరు 4 వరకు ఘనంగా జరిగాయి. మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి స్థానిక పార్టీ నేతలు పంగులూరు అంజయ్య, చప్పిడి రాము, పంగులూరు పుల్లయ్య, బొల్లేడి శ్రీనివాసరావు, ముసుగోటి సత్యం, గోళ్ళ సురేష్‌యాదవ్, గోరంట్ల నాగేశ్వరరావు, కటికల బాలకృష్ణ, తండా మస్తాన్‌వాలి, తదితర పార్టీ నేతలతో కలిసి శాసనసభలో పలువురు ఎమ్మెల్యేలకు ఆహ్వానం అందించారు. నేతల ఆహ్వానాన్ని గౌరవించి కారంపూడిలో జరిగిన పల్నాటి వీరారాధనోత్సవాల్లో, రాష్ట్రస్థాయి ఎడ్ల పందేలలో పాల్గొన్నారు. ఉత్సవాలకు నేతలు ఇచ్చిన సందేశాలు పల్నాటి ప్రాంత ప్రజలకు అభివృద్ధి బాటలు వేసేవిధంగా ఉన్నాయని పల్నాటి ప్రశాంత ప్రజలు ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆహ్వానం మేరకు ఎమ్మెల్యేలు, ఎంపీ, మంత్రులు రావడం, పల్నాటి వీరారాధనోత్సవాలు విజయవంతంగా జరగడం పార్టీ శ్రేణుల్లో ఆనందోత్సాహాలతో జోష్ నింపింది.

## ఉమ్మడి ఏపీ రాజకీయాల్లో రోశయ్యది చెరగని ముద్ర

**–ప్రభుత్వ చీఫ్‌విప్, ఎమ్మెల్యే జీవీ, మాజీ ఎమ్మెల్యే మక్కెన**



**వినుకొండ, డిసెంబర్4,ప్రభాతవార్త:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దివంగత మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య వర్ధంతి సందర్భంగా పట్టణంలో నర్సరావుపేట రోడ్డు నందు గల రోశయ్య కాంస్య విగ్రహానికి ఏపీ ప్రభుత్వ చీఫ్‌విప్, ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోశయ్య రాష్ట్రానికి చేసిన సేవలను కొనియాడారు. సుదీర్ఘకాలం రాజకీయాల్లో ఉండి ఎటువంటి వివాదాస్పదం కాని వ్యక్తిగా రోశయ్యకు మంచి పేరు ఉందని చెప్పారు. కార్యక్రమంలో నియోజకవర్గ, మండల, పట్టణ తెదేపా నాయకులు గురునాథం, పి.వి సురేష్‌బాబు, ఆయూబ్‌ఖాన్, బీజేపీ నాయకులు మేడం రమేష్, నరసింహారావు, గోరంట్ల హనుమంతరావు, ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు.


## 6నుండి రెవెన్యూ సదస్సులు

**-తహశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్**



**పొన్నూరు, డిసెంబర్ 4,ప్రభాతవార్త:** గ్రామ స్థాయిలో భూములకు సంబంధించిన అన్ని సమస్యలను పరిష్కరించేందుకే ప్రభుత్వం ఈ నెల 6వ తేదీ నుంచి జనవరి 8వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తుందని తహశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్ చెప్పారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ సదస్సులకు సంబంధించిన షెడ్యూలును విడుదల చేశారు. ప్రతి రోజు ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు నిర్దేశించిన గ్రామంలో అధికారులుంటారన్నారు. ఈ రెవెన్యూ సదస్సుల్లో మ్యుటేషన్లు, ఎల్ఈసికార్డుల మంజూరు, భూ తగాదాలు, ప్రభుత్వ భూముల ఆక్రమణ, సెక్షన్–22ఎ తారుమారు మొదలైన భూ సమస్యలకు సంబంధించి, ముందస్తు సమాచారం ద్వారా అవగాహన కల్పించి సంబంధిత వ్యక్తులందరి వద్ద నుండి పిర్యాదులను స్వీకరించి, సంబందిత అర్జీలను ఆర్‌టిజిఎస్ పోర్టల్‌లో నమోదు చేసి త్వరితగతిన పిర్యాదులను నిర్దేశిత నిబంధనలకు అనుగుణంగా పరిష్కరించడం జరుగుతుంద న్నారు. ఈ రెవెన్యూ సదస్సుల్లో తహశీల్దార్, మండల సర్వేయర్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్, గ్రామ రెవెన్యూ అధికారి, గ్రామ సర్వేయర్, గ్రామ రెవెన్యూ సహాయకులు, అవసరమైన చోట దేవాదాయశాఖ ఇన్స్పెక్టర్, వక్ఫ్‌బోర్డు ఇన్స్పెక్టర్, రిజిస్ట్రేషన్‌శాఖ ప్రతినిధి పాల్గొంటారన్నారు. ఈ నెల 6వ తేదీన మామిళ్ళపల్లి, 7న బ్రాహ్మణకోడూరు, 10న జూపూడి, 11న వెల్లలూరు, 12న ఉదయం దండమూడి, మధ్యాహ్నం కట్టెంపూడి, 13న ఆరెమండ, 17న మునిపల్లె, 18న పచ్చలతాడిపర్రు, 19న దొప్పలపూడి, 20న మన్నవ, 21న ఉప్పరపాలెం(ఉదయం 10నుంచి మధ్యాహ్నం 1గంట వరకు), సీతారామపురం (మధ్యాహ్నం 2నుండి 5గంటల వరకు), 24న ఉదయం కసుకర్రు, 26న చింతలపూడి, 27ఉదయం వల్లభరావుపాలెం, మధ్యాహ్నం పెదపాలెం, 28న నండూరు, 31న ములుకుదురు, జనవరి 2న మాచవరం, 3న కొండముది, 4న ఉదయం జడవల్లి, మధ్యాహ్నం వడ్డిముక్కల, 7న నిడుబ్రోలు, 8న పొన్నూరులో రెవెన్యూ సదస్సుల గ్రామ సభలు జరుగుతాయన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతులు మస్యలను పరిష్కరించుకోవచ్చని తహశీల్దార్ కోరారు. ప్రతి గ్రామంలోని గ్రామ సచివాలయంలో ఈ సదస్సులు జరుగుతాయన్నారు.

## మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్యకు నివాళి



**సత్తెనపల్లి, డిసెంబర్ 4 ప్రభాతవార్త :** రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య వర్ధంతిని బుధవారం పట్టణంలో నిర్వహించారు. స్థానికంగా ఉన్న ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రానికి రోశయ్య అందించిన సేవలు మరువలేనివన్నారు. ఆయన చూపిన మార్గంలో ముందుకు వెళ్తామన్నారు. వ్యక్తిగతంగా తనకు ఆయనతో ఎంతో అనుబంధం ఉందని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలలో ఉన్న రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ నాయకులు ఉన్నారు.

## పాస్టర్లకు పెండింగ్ వేతనాలు చెల్లించేలా చర్యలు : ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్



**అమరావతి, డిసెంబర్ 4 ప్రభాతవార్త :** ఏడు నెలలుగా పాస్టర్లకు వేతనాలు లేక ఇబ్బందులు పడుతున్నారని పాస్టర్స్ ఫెలోషిప్ ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ కు బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రవీణ్ మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న పాస్టర్ల వేతనాలను చెల్లించేలా సిఎంతో మాట్లాడుతానని వారికి హామీ ఇచ్చారు. ఎన్నికల ముందు పాస్టర్లకు ఇల్లు లేని వారికి ప్రభుత్వం ద్వారా ఇప్పిస్తామన్న హామీలు నెరవేర్చేందుకు కృషి చేస్తానన్నారు. అనంతరం క్రిస్మస్ కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఫాదర్ ఇన్నయ్య స్వామి పాల్గొని ప్రభువైన యేసు జననం గురించి ఉపదేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ ఫెలోషిప్ నియోజకవర్గ అధ్యక్షులు వడ్లమూడి శ్రీనివాసరావు, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు మల్లాది విష్ణు, టిడిపి నాయకులు జానీ, పాస్టర్ ఏలియా, పాస్టర్ ప్రకాష్, కోట నెహెమియా, నియోజకవర్గ వ్యాప్తంగా క్రైస్తవ సేవ చేసే పాస్టర్లు, సేవకులు పాల్గొన్నారు.

## పండగ వాతావరణంలో ప్రభుత్వ పాఠశాలల్లో మెగా సమావేశాలు



**నూజెండ్ల, డిసెంబర్4, ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాల నందు ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల మెగా సమావేశాలు ఈ నెల 7న ఆహ్లాదకంగా నిర్వహించనున్నట్లు ఎంఈవో రవీంద్ర తెలిపారు. విద్యార్థులు వారి తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు, దాతలు, ప్రజాప్రతినిధులు పాల్గొంటారని చెప్పారు. విద్యార్థులకు సంబంధించిన సమగ్ర హోలిస్టిక్ ప్రోగ్రెస్ రిపోర్టును పంపిణీ చేసి తల్లిదండ్రులకు వివరిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

## సాయిబాబా మందిరానికి పఠాన్ చినసత్తార్ ఖాన్ ట్రస్ట్ లక్ష రూపాయిలు విరాళం



**చిలకలూరిపేట, డిసెంబర్3, ప్రభాతవార్త:** మండలంలోని కావూరు గ్రామంలో నిర్మాణమవుతున్న షిర్డి సాయిబాబా మందిర నిర్మాణ నిమిత్తం పట్టణానికి చెందిన పఠాన్ జువెలరీస్ అధినేత పఠాన్ యూసూఫ్ రూ1,01,116 లను విరాళంగా ఇచ్చారు. బుధవారం యూసుఫ్ ఇంటి వద్ద జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన ఈ విరాళాన్ని మందిర నిర్మాణ నిర్వాహకులకు అందచేశారు. ఈ సందర్భంగా యూసూఫ్ మాట్లాడుతూ తనకు మాతృ సమానులైన స్వర్గీయ గింజుపల్లి సుశీలమ్మ జ్ఞాపకార్థం ఈ విరాళాన్ని అందచేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మందిర నిర్మాణ కమిటి సభ్యులతో పాటు రావిపాటి నాగరాజకుమారి, సిపిఐ నాయకులు ఆరాధ్యుల రామకృష్ణ తదితరులు పాల్గొని యూసుఫ్‌ను అభినందించారు.

## సిపిఐ నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలి

**- సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతీ వరప్రసాద్**



**చిలకలూరిపేట, డిసెంబర్4, ప్రభాతవార్త:** భారత కమ్యూనిస్ట్ పార్టీ రాష్ట్ర వ్యాప్త పిలుపుమేరకు ఈనెల 9,10 తేదిలలో కేంద్ర ప్రభుత్వ విధానాలపై నిరసన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు పల్నాడు జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్ తెలిపారు. బుధవారం పట్టణంలోని నరసరావుపేట సెంటర్ గల సిపిఐ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 26వ తేదిన సిపిఐ శతవార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని అదే విధంగా పార్టీ రాష్ట్ర వ్యాప్త పిలుపుమేరకు ఈనెల 10 వతేదిన డిమాండ్స్ డే ప్రకటిస్తున్నట్లు వెల్లడించారు. ఆదాని గ్రూప్ కంపెనీల అవినీతి, తప్పిదాలు, ఆశ్రిత పక్షపా ధోరణిని కేంద్ర ప్రభుత్వం ప్రోత్స హించడంలో కేంద్ర ప్రభుత్వ పాత్రపై దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. పేదలకు పట్టణాలలో 2 సెంట్లు, గ్రామాలలో 3 సెంట్లు ఖాళీ నివేశనా స్థలాలను ఇవ్వాలని, ఇంటి నిర్మాణానికి రూ 5లక్షలు మంజూరు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా కార్యదర్శి కాసా రాంబాబు, సిపిఐ ఏరియా ఇన్‌చార్జి తాళ్లూరి బాబూరావు, ఏఐటియుసి ఏరియా కార్యదర్శి దాసరి వరహాలు, మహిళా సమాఖ్య కార్యదర్శి చెరుకుపల్లి నిర్మల, ఏఐవైఎఫ్ నాయకులు సుభాని, కందిమళ్ల నాగేశ్వరరావు, చౌటుపల్లి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## సుదీర్ఘకాలం ఆర్థికశాఖ నిర్వహించిన ఘనత కొణిజేటిదే

**-జిల్లా ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షుడు బాపనపల్లి**



**పొన్నూరు, డిసెంబర్ 4,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ శాసనసభలో సుదీర్ఘకాలం పాటు ఆర్థిశాఖను నిర్వహించిన ఘనత స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి, మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్యకే దక్కుతుందని జిల్లా ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షుడు బాపనపల్లి ప్రభాకర లక్ష్మీప్రసాదరావు అన్నారు. కొణిజేటి రోశయ్య మూడవ వర్ధంతిని పురస్కరించుకొని పలు వృద్ధాశ్రమాలలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాపనపల్లి మాట్లాడుతూ నిబద్ధతకు, విశ్వసనీయతకు మారుపేరు కొణిజేటి రోశయ్య అని చెప్పారు. అంకితభావంతో కాంగ్రెస్ పార్టీకి సేవలు అందించడం ద్వారానే సుదీర్ఘకాలం రాజకీయంగా ఉన్నత పదవులు అలంకరించేవరకు ఎదిగారన్నారు. ముఖ్యమంత్రిగా పనిచేశాక, ఆయన నిబద్ధతను గుర్తించే తమిళనాడు గవర్నర్‌గా నియమించడం జరిగిందన్నారు. ఆర్యవైశ్యులలో, తెలుగువారిలో చెప్పుకోదగిన నాయకుడు కొణిజేటి రోశయ్య అని చెప్పారు. పొన్నూరు పట్టణంలో ఆర్యవైశ్యుల చిరకాల కోరిక అయిన అపరకర్మశాల నిర్మాణం కూడా రోశయ్య చలవేనన్నారు. తొలుత రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముఖ్య మంత్రిగా, గవర్నర్‌గా ఆయన అందించిన సేవలను గుర్తించి రోశయ్యకు భారతరత్న అవార్డు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోట రవిశంకర్, అవ్వారు వెంకటేశ్వరరావు, లింగమల్లు మోహన్‌కృష్ణ, పలువురు ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు.

## అజాతశత్రువు కొణిజేటి రోశయ్య

**- మునిసిపల్ ఛైర్మన్ పోలూరి నరసింహారావు**



**మాచర్ల, డిసెంబరు 4 ప్రభాతవార్త:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో చెరగని ముద్ర వేసిన అరుదైన వ్యక్తి మాజీ ముఖ్యమంత్రి దివంగత కొణిజేటి రోశయ్య అని మాచర్ల మున్సిపల్ ఛైర్మన్ పోలూరి నరసింహారావు అన్నారు. రోశయ్య 3వ వర్ధంతి సందర్భంగా బుధవారం ఆయన విగ్రహానికి పూజమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు ఆర్యవైశ్య సంఘం నేతలు మాట్లాడుతూ రోశయ్య తన విలక్షణ శైలితో అజాతశత్రువుగా పేరు తెచ్చుకున్నారన్నారు. ఉమ్మడి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా తర్వాత తమిళనాడు గవర్నర్‌గానూ సేవలు అందించారని కొనియాడారు. మంత్రిగా, సీఎంగా, గవర్నర్‌గా కొణిజేటి రోశయ్య ఎనలేని సేవలు చేశారని స్మరించుకున్నారు. ఆయన ఆశయాలను నేటి యువత ముందుకు తీసుకెళ్లాలన్నారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కజ్జం సైదయ్య మాట్లాడుతూ రోశయ్య అపార అనుభవశాలి అన్నారు. ఈ రాష్ట్రంలో రోశయ్యకు తర్వాత ఆ స్థాయి అనుభవం ఉన్న వ్యక్తి ముఖ్యమంత్రి చంద్రబాబు అని అన్నారు. ఎమ్మెల్సీగా, ఎమ్మెల్యేగా, ఎంపీగా దాదాపు 40 ఏళ్లకుపైగా ఆయన ప్రాతినిధ్యం వహించారన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు సూరె యలమంద, కజ్జం గురవయ్య, వాసవీ కన్యకా పరమేశ్వరి దేవాలయ అధ్యక్షులు భవనాశి వెంకటేశ్వర్లు, పలువురు ఆర్యవైశ్య నాయకులు పాల్గొన్నారు.

## నేటి నుంచి నాదెండ్ల మండలంలో రెవెన్యూ సదస్సులు : తహసిల్దార్ ఎవి రమణ

**నాదెండ్ల, డిసెంబర్4, ప్రభాతవార్త:** పల్నాడు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు తహసిల్దార్ ఎవి రమణ తెలిపారు. మండలంలోని సాతులూరులో 6వతేది, 7వ తేదిన చందవరం, 10వ తేదిన చిరుమామిళ్ళ, 12వ తేదిన సంకురాత్రిపాడు, 13వ తేదిన గొరిజవోలు, 17వ తేదిన తూబాడు, 19వ తేదిన కనపర్రు, 21వతేదిన ఇర్లపాడు, 24వ తేదిన ఎండుగుంపాలెం, 26వ తేదిన నాదెండ్ల, 28వ తేదిన గణపవరం గ్రామాలలో ఆయా గ్రామాలలో గల సచివాలయాలలో ఉదయం10.30నుండి రెవెన్యూ సదస్సులు జరుగుతాయని ఆమె తెలిపారు. ఈ సదస్సులలో భూములకు సంబందించిన అన్ని సమస్యలను పరిష్కరించాలనే ప్రాధమిక లక్ష్యంతో ఈనెల5వ తేదినుండి 31 వతేదిరకు సదస్సులు నిర్వహిస్తామని ఆమె తెలిపారు. రెవెన్యూ సంబందిత అంశములైన మ్యూటేషన్, ఎన్ఈసి కార్డుల మంజూరు, భూతగాదాలు, ప్రభుత్వ భూముల ఆక్రమణ, మరియు సెక్షన్ 22ఎ తారుమారు వంటి అంశములపై విచారణ చేసి పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ఈ రెవెన్యూ సదస్సులకు తహసిల్దార్, మండల సర్వేయర్, గ్రామ రెవెన్యూ అధికారి, గ్రామ రెవెన్యూ సహాయకులు, ఇన్‌స్పెక్టర్ దేవాదాయధర్మాదాయశాఖ, ఇన్‌స్పెక్టర్ వక్ఫ్ బోర్డు, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు, నరసరావుపేట, చిలకలూరిపేట, ఫిరంగిపురంకు సంబందించిన ప్రజా ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. కావున భూ సమస్యలు ఉన్నవారు ఆ అవకాశాన్ని తప్పక ఉపయోగించుకోవాలని తహసిల్దార్ కోరారు.

## 10న ప్రపంచ వికలాంగుల దినోత్సవం



**పొన్నూరు, డిసెంబర్ 4,ప్రభాతవార్త:** ఈ నెల 10వ తేదీన జరిగే ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా నియోజకవర్గ వికలాంగుల సంక్షేమ సంఘం నాయకులు బుధవారం అందుకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవానికి మండలం, పట్టణంలోని వికలాంగులందరూ పాల్గొనాని వారు పిలుపునిచ్చారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో జరిగే ఈ కార్యక్రమానికి అందరూ పాల్గొనాలని కోరారు. వికలాంగుల సమస్యలను తెలుసుకొని పరిష్కారం కోసం కృషి చేద్దామని పిలుపునిచ్చారు. వికలాంగులకు జీవనోపాధి కోసం పెన్షన్‌ను లింకు చేసి రూ.2లక్షల వరకు రుణ సదుపాయాన్ని కల్పించాలని కోరారు. శారీరక దివ్యాంగులందరికీ 20సంవత్సరాలు నిండినవారికి 4వాకర్స్ స్కూటీని అందించాలన్నారు. 21సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇవ్వాలన్నారు. ప్రభుత్వ భవనాల ముందు దివ్యాంగుల జీవనోపాధికి షాపుల నిర్వహణకు ఖాళీస్థలాన్ని కేటాయించాలన్నారు. అంత్యోదయ కార్డులను ప్రతి వికలాండుగికి ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు మురుగుల సాంబశివరావు, కార్యదర్శి మూడవత్ రాంబాబునాయక్, దారా రామారావు, కందుల బుల్లి వెంకటేశ్వర్లు, షేక్ సుబాని, సిహెచ్ శ్రీనివాసరావు, కత్తి గోపి, పోల్‌రాజు, కాట్రగడ్డ విజయకుమార్ తదితరులున్నారు.

## డిసెంబర్ 7న సామాజిక తనిఖీ పై ప్రజావేదిక



**పెదకూరపాడు, డిసెంబర్ 4 ప్రభాతవార్త :** మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో భాగంగా పెదకూరపాడు మండలంలోని 20 గ్రామ పంచాయితీలలో సామాజిక తనిఖీలు నిర్వహించనున్నారని ఏపీవో కోటేశ్వరరావు తెలిపారు. డిసెంబర్ 1వతేదీ నుండి 31వతేదీ వరకు జరిగిన పనులపై సామాజిక తనిఖీ చేపట్టారని తెలిపారు. నవంబర్ 25 నుండి డిసెంబర్ 6 వరకు గ్రామాల్లో తనిఖీలు నిర్వహిస్తారన్నారు. 7వ తేదీన మండల అభివృద్ధి కార్యాలయంలో ఉదయం 10 గంటలకు ప్రజావేదిక జరుగునన్నారు.

## క్రీస్తుని కలిగివుండడమే నిజమైన క్రిస్మస్


**యడ్లపాడు, డిసెంబర్ 4, ప్రభాతవార్త :** క్రీస్తుని కలిగివుండటమే నిజమైన క్రిస్మస్ అని పల్నాడు జిల్లా పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షులు, స్థానిక శాంతినిలయం పాస్టర్ బ్రదర్ కృపార్ పేర్కొన్నారు. మండల పరిధిలోని గుడ్‌షెఫర్డ్ యునైటెడ్ ఫెలోషిప్ అధ్వర్యంలో బుధవారం తిమ్మాపురం గ్రామంలోఉన్న యోహెూవా యీరే ప్రార్ధన మందిరంలో సెమీ క్రిస్మస్ నిర్వహించిన కార్యక్రమానికి అయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. తొలుత క్రిస్మస్ కేక్ కట్‌చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ సందర్భంగా గుంటూరుకు చెందిన బూసి ప్రసాదరావు దంపతులను సత్కరించారు. కార్యక్రమంలో ఫులోషిప్ అధ్యక్షులు ప్రత్తిపాటి ఎలీషా, కార్యదర్శి కొమ్ము ఇమ్మనియేల్, ప్రతిపాటి హెూహాన్, ట్రెజరర్ అల్లడికరుణానిధి, జీవన్ పాల్, పరిసర గ్రామాల నుండి పాస్టర్లు, విశ్వాసులు తదితరులు పాల్గొన్నారు.

## కోరిన కోర్కెలు తీర్చే వెలవేల్పు బలుసులమ్మ తల్లి



**అమరావతి, డిసెంబర్ 4 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ధరణికోట గ్రామంలో వేంచేసియున్న బలుసులమ్మ తల్లి ని పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ బుధవారం దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయానికి తనవంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు మాట్లాడుతూ జిల్లా నలుమూలల నుంచి అమ్మవారిని దర్శించుకునేందుకు మొక్కులు తీర్చుకునేందుకు ప్రతి ఆదివారం భక్తులు వస్తుంటారని తెలిపారు. కోరిన కోరికలు తీర్చే వెలవేల్పుగా నిలిచిన బలుసులమ్మ తల్ల ధరణికోట గ్రామస్తులకు ప్రత్యేకత అని పూజారి సాంబయ్య తెలిపారు. ప్రతి ఆదివారం ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజలు, పొంగళ్ళు నిర్వహిస్తారని పూజారి తెలిపారు.

## కోర్టు విధులను బహిష్కరించిన న్యాయవాదులు




**సత్తెనపల్లి, డిసెంబర్ 4 ప్రభాతవార్త :** మండలంలోని చిగురుపాడు గ్రామంలో కొంత మంది వ్యక్తులు న్యాయవాది అనీల్‌కుమార్ కారును అడ్డగించి దాడి చేయడంపై న్యాయవాదులు కోర్టు విధులను బుధవారం బహిష్కరించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయనను బార్ అసోసియేషన్ అధ్యక్షులు కె.అనీల్‌కుమార్, న్యాయవాదులు పరామర్శించారు. దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో న్యాయవాదులు అబ్దుల్ రహీం, మార్క్‌రావు, బాబూ రావు, మణిబాబు, జొన్నలగడ్డ విజయ్‌కుమార్, గుమస్తాల సంఘం అధ్యక్షులు అంగులూరి సుబ్బారావు, ఎం.నరసింహారావు, కోటిరత్నం తదితరులు పరామర్శించిన వారిలో ఉన్నారు.

## ఆల్ ఇండియా పోటీలకు పిబిఎన్ కళాశాల విద్యార్థులు ఎంపిక





**పొన్నూరు, డిసెంబర్ 4,ప్రభాతవార్త:** ఆల్ ఇండియా వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు నిడుబ్రోలు పిబిఎన్ కళాశాల విద్యార్థులు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.శివకుమారి తెలిపారు. పిబిఎన్ కళాశాలలో బికామ్ చదువుతున్న ముగ్గురు విద్యార్థులు ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో గత నెల 30వ తేదీ నుంచి ఈనెల 3వ తేదీ వరకు జరిగిన సౌత్, వెస్ట్ ఇంటర్ యూనివర్సిటీ పోటీలలో పాల్గొన్నారు. వీరిలో డి.మౌలాలి 61కేటగిరిలో 255కిలోల బరువు ఎత్తి సిల్వర్ మెడల్ సాధించాడు. 89కేటగిరిలో కె.శ్రీను 280, సిహెచ్ వంశీ 109కేటగిరిలో 275కిలోల బరువు ఎత్తి పంజాబ్ రాష్ట్రంలోని లవ్లీ యూనివర్సిటీలో జనవరిలో జరగబోయే ఆల్ ఇండియా వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు ఎంపికయినట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను కళాశాల ప్రెసిడెంట్ కెప్టెన్ ఎన్.అంకప్పచౌదరి, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ ఎన్.అన్నారావు, ఫిజికల్ డైరెక్టర్ కె.భానుప్రసాద్, అధ్యాపకులు, సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు అభినందించారు.

## బాల్య వివాహాలు సాంఘిక దురాచారం




**దుర్గి, డిసెంబర్ 4, ప్రభాతవార్త :** బాల్య వివాహాలు ఒక సాంఘిక దురాచారమని డిసిపియు శ్రీనివాసరావు అన్నారు. బుధవారం మండలపరిషత్ కార్యాలయంలో బాల్య వివాహాల నివారణ, బాలల హక్కులపై అంగన్‌వాడి, వైద్యఆరోగ్యశాఖ, సచివాలయ సిబ్బంది పంచాయితీ కార్యదర్శులకు జరిగిన శిక్షణా కార్యక్రమంలో ఆయన పాల్గొని పలు చట్టాలపై అవగాహన కల్పించారు. బాల్య వివాహాల నివారణ మన అందరి బాధ్యత అన్నారు. బాలల హక్కులపై అవగాహన కలిగి ఉండాలని, పిల్లలతో సమానంగా తల్లిదండ్రులను కూడా ప్రేమించాలని ఆదరణ, సంరక్షణ యాక్ట్ కమిటీలను ఏర్పాటు చేయాలని, బాలల విద్య భద్రత కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. బాల్య వివాహాల నివారణకు ప్రత్యేక చట్టాలున్నాయని వాటిని అమలు పరిచి బాల్య వివాహాలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. స్త్రీకి 18 సంవత్సరాలు, పురుషుని 21 సంవత్సరం నిండినవారే వివాహాలు చేసుకునే అవకాశం ఉందని, అంతకన్న తక్కువ వయస్సువున్నవారు వివాహాలకు అనర్హులన్నారు. బాల్య వివాహాల సమాచారాన్ని 1098 నెంబరుకు ఫోన్ చేసి సమాచారం అందించవచ్చన్నారు. బాల వివాహ వ్యతిరేక ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో సిడిపిఒ సరళ, ఎంపిడిఒ శివ ప్రసాద్, ఈఒపిఆర్‌డి సత్యప్రసాద్, అంగన్‌వాడి, సచివాలయ, ఆరోగ్య సిబ్బంది, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## సమయపాలన పాటించి సకాలంలో పనులు చేయండి



**దుర్గి, డిసెంబర్ 0, ప్రభాతవార్త :** సమయపాలన పాటించి సకాలంలో పనులు పూర్తి చేయాలని మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారి శివ ప్రసాద్, ఈఒపిఆర్‌డి సత్య ప్రసాద్‌లు అన్నారు. బుధవారం పంచాయితీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పనితీరుపై వారు అసహనం వ్యక్తం చేశారు. ప్రభుత్వం చేపట్టిన సర్వేలను సకాలంలో పూర్తిచేసి ఉద్యోగ బాధ్యతలు సక్రమంగా నిర్వర్తించాలన్నారు. కార్యాలయానికి వచ్చినప్పుడు కొందరు హాజరు కూడా సక్రమంగా వేయటం లేదని పద్ధతులు మార్చుకోవాలన్నారు. సచివాలయ సిబ్బందితో పనిచేసుకోవాల్సిన బాధ్యత పంచాయితీ కార్యదర్శులదేనన్నారు. యుగోలకు పోయి పనుల పట్ల అశ్రద్ధ చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. దుర్గి మండలం గతంలో మొదటి స్థానంలో ఉండగా ప్రస్తుతం చివరి స్థానానికి వచ్చిందన్నారు. పని పట్ల నిర్లక్ష్యం వహించకుండా చెప్పిన పనిని సకాలంలో పూర్తి చేయాలన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## 10న కీడాకారుల ఎంపిక

**గుంటూరు స్పోర్ట్స్, డిసెంబర్ 4,ప్రభాతవార్త :** అథ్లెటిక్ అసోసియేషన్ ఆఫ్ గుంటూరు జిల్లా ఆధ్వర్యంలో ఈనెల 10న స్థానిక బి.ఆర్.స్టేడియంలో జిల్లా క్రాస్ కంట్రీ ఎంపికలు నిర్వహిస్తామని సంఘం కార్యదర్శి జివిఎస్ ప్రసాద్ తెలిపారు. ఈ ఎంపికలు అండర్ 16,18,20బాల బాలికల విభాగంలో పురుషులు,మహిళల విభాగంలో పోటీలు జరుగుతాయన్నారు. ఎంపికైన క్రీడాకారులు ఈనెల చివరి వారంలో విశాఖపట్నంలో జరిగే రాష్ట్రస్థాయి క్రాస్‌కంట్రీలో పాల్గొంటారని తెలిపారు. జిల్లా ఎంపికల్లో పాల్గొనే క్రీడాకారులు తమ ఆధార్‌కార్డు, వయస్సు ధృవీకరణ పత్రంతోపాటు, రెండు ఫోటోలు తీస్కొని ఈనెల 10వ తేది ఉదయం 8గంటలకు బి.ఆర్.స్టేడియంలోని అథ్లెటిక్ సంఘం కార్యాలయంలో రిపోర్టు చేయాలన్నారు.

## భోపాల్ దుర్ఘటన నుండి పాఠాలు నేర్చుకోని పాలకులు

**గుంటూరు కల్చరల్, డిసెంబర్ 4,ప్రభాతవార్త :** దేశ పారిశ్రామిక చరిత్రలో మరచిపోలేని విషాద సంఘటనగా మిగిలిన భోపాల్ దుర్ఘటన నుండి పాలకులు పాఠాలునేర్చుకోలేదని విశాఖ లాంటి ప్రాంతాల్లో అలాంటి ప్రమాదాలే చోటుచేసుకుంటున్నాయని అవగాహన సంస్థ నిర్వహించిన చర్చా కార్యక్రమంలో పాల్గొన వక్తలు పేర్కొన్నారు. సంస్థ కార్యాలయంలో భోపాల్ మృత్యునగరంగా మారి 40ఏళ్ళు పూర్తయిన సందర్భంగా చర్చా కార్యక్రమం జరిగింది. చర్చలో విద్యావేత్త ఎస్.రవిబాబు మాట్లాడుతూ యూనియన్ కార్బైడ్ ఫ్యాక్టరీ కక్కిన విషంతో భోపాల్ మృత్యునగరంగా మారి 40ఏళ్ళు గడిచిపోయాయని, ఇప్పటికీ దాని దుష్ప్రభావాలు నగర వాసులను వెంటాడుతున్న నేపథ్యంలో అలాంటి దారుణాలు జరగకుండా చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయన్నారు. భోపాల్ దుర్ఘటన పై ప్రభుత్వాలు కళ్ళు తెరవాలన్నారు.

భూకబ్జాదారుల భరతం పట్టేందుకు

# కూటమి ప్రభుత్వం పటిష్ట చర్యలు

-ప్రభుత్వ చీఫ్‌విప్, ఎమ్మెల్యే జీవీ,మాజీ ఎమ్మెల్యే మక్కెన




**వినుకొండ,డిసెంబర్4,ప్రభాతవార్త:** కూటమి ప్రభుత్వం ప్రజల ఆస్తుల రక్షణకు ప్రాధాన్యత ఇస్తూ భూ కబ్జాదారుల భరతం పట్టేందుకు కఠిన చట్టాలు అమలు చేస్తుందని ప్రభుత్వ చీఫ్‌విప్, ఎమ్మెల్యే జీ.వీ ఆంజనే యులు అన్నారు. బుధవారం మాజీ ఎమ్మెల్యే మక్కెనతో కలసి విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భూహక్కుల సమస్యలు లేని రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దేందుకు ఈ నెల 6 నుంచి రెవిన్యూ సదస్సులు ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. 45 రోజుల్లోనే అధికారులు భూ సమస్యలు పరిష్కరించేలా ప్రభుత్వం కార్యాచరణ రూపొందించిందని పేర్కొన్నారు. తెదేపా సభ్యుత్వ నమోదులో వినుకొండ 4వ స్థానంలో నిలిచిందని అందుకు కృషి చేసిన ప్రతి నాయకుడు, కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని అభినందించారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికారు ్జనరావు, పారా లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్ల ఖాళీల భర్తీకి నోటిఫికేషన్

**నరసరావుపేట, డిసెంబర్ 4 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లాలోని తొమ్మిది ఐసిడిఎస్ కార్యాలయాల పరిధిలో 22 అంగన్‌వాడీ కార్యకర్తలు, ఒక మినీ అంగన్‌వాడీ కార్యకర్త, 114 అంగన్‌వాడీ హెల్పర్ల ఖాళీల భర్తీకి నోఫికేషన్ విడుదల చేశారు. జిల్లా ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ పీడి ఉమారాణి బుధవారం తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవ తరగతి ఉత్తీర్ణత సాధించిన వారు వివాహిత మహిళలు అర్హులని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ నెల 6వతేదీ నుండి 18వతేదీ లోపు కార్యాలయ పనివేళల్లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

## నేరాల నియంత్రణకు డ్రోన్లతో నిఘా

**నరసరావుపేట క్రైం, డిసెంబర్ 4 ప్రభాతవార్త :** నేరాల నియంత్రణకు డ్రోన్లతో నిఘా పెడుతున్నట్లు జిల్లా ఎస్పీ కె.శ్రీనివాసరావు తెలియజేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ప్రత్యేక కార్యాచరణతో పటిష్ఠమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. డ్రోన్ కెమేరాలతో గంజాయి, నేరాల కట్టడికి నిఘా ఏర్పాటు చేశామన్నారు. పట్టణంలోని చిత్రాలయ సెంటర్, రైల్వేస్టేషన్, ఎన్‌ఆర్‌టి బస్టాండ్, హార్డ్ కళాశాల, బిసి కాలనీ ప్రాంతాలలో సాంకేతిక పరిజ్ఞానంతో డ్రోన్ కెమేరాలతో నిఘా ఏర్పాటు చేశామన్నారు. ప్రతి పోలీస్‌స్టేషన్ పరిధిలో గంజాయి వినియోగం, విక్రయాలు, అక్రమ రవాణా పై నిఘా పెట్టామని ఎస్పీ కె.శ్రీనివాసరావు తెలియజేశారు.

## సూక్ష్మ చిన్న సంస్థల వ్యాపారాల సర్వే

**నకరికల్లు, డిసెంబర్ 4 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సూక్ష్మ, చిన్న, మధ్యతరహా సంస్థల వ్యాపారాల సర్వేను బుధవారం నిర్వహించారు. మండల కేంద్రమైన నకరికల్లు, చల్లగుండ్ల గ్రామాలలో ఈ కార్యక్రమం జరిగింది. సచివాలయ సిబ్బంది, కె.వి.శివప్రసాద్, ఎంపిడిఓ జి.కాశయ్యలు కార్యక్రమాలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు కార్యక్రమం జరుగుతుందని తెలియజేశారు.



## ఘంటసాల 102వ జయంతి

**నరసరావుపేట, డిసెంబర్ 4 ప్రభాతవార్త :** ఘంటసాల 102వ జయంతి సందర్భంగా స్థానిక కళా సంస్థల నిర్వాహకులు పొన్నపాటి ఈశ్వరరెడ్డి, డి.వి.చంద్రశేఖరరావు, రంజిత్‌కుమార్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాయకుడు ఘంటసాల, బాలు తెలుగుజాతికి ఎంతో వన్నె తెచ్చారన్నారు. వారి సేవలు తెలుగు చలనచిత్ర రంగానికి చరిత్రలో గొప్ప పేరును నిలిపాయన్నారు. కార్యక్రమంలో ఓగూరి నాగేశ్వరరావు, ఓ.ఎస్.ఆర్, మోహన్‌రావు, విద్యాసాగర్, చేగు వెంకటేశ్వరరావు, చిన్నరామిరెడ్డి పాల్గొన్నారు.



## అన్ని శాఖలు అభివృద్ధిపై దృష్టి పెట్టాలి

-మండల ప్రత్యేకాధికారి నరసింహారావు

**పొన్నూరు, డిసెంబర్ 4,ప్రభాతవార్త:** మండలంలోని అన్ని శాఖల అధికారులు వారివారి శాఖల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి



పెట్టాలని మండల ప్రత్యేకాధికారి, జిల్లా పశుసంవర్ధకశాఖాధికారి ఓ నరసింహారావు ఆదేశించారు. మండల పరిధిలోని దొప్పలపూడి గ్రామంలో బుధవారం ఆయన పర్యటించారు. గ్రామ పంచాయితీలో జరుగుతున్న అభివృద్ధి పనులను అడిగి తెలుసుకొన్నారు. అదేవిధంగా పాఠశాలను సందర్శించి అపార్‌కు సంబంధించి ఏ మేరకు వివరాలు నమోదు చేయడం జరిగిందనే విషయాలను అడిగి తెలుసుకొన్నారు. అపార్ వివరాలను నమోదు చేయడం వేగవంతం చేయాలన్నారు. గృహనిర్మాణాలకు సంబంధించిన లే అవుట్‌ను సందర్శించి అక్కడ జరుగుతున్న నిర్మాణాలను పరిశీలించారు. అసలు నిర్మాణాలు ప్రారంభించనివారు కూడా త్వరగా నిర్మాణాలను ప్రారంభించే విధంగా టెక్నికల్ అసిస్టెంట్లు, పంచాయితీ కార్యదర్శులు శ్రద్ధ పెట్టాలన్నారు. అంగన్‌వాడీ సెంటర్‌ను సందర్శించి అంగన్‌వాడీ కేంద్రం యొక్క నిర్వహణను పరిశీలించారు. ఎంత మంది పిల్లలు ఉన్నారు. వారికి అందిస్తున్న పౌష్టికాహారం యొక్క వివరాలను అడిగి తెలుసుకొన్నారు. ప్రత్యేకాధికారి వెంట మండల పరిషత్ అభివృద్ధి అధికారి గుమ్మా చంద్రశేఖరరావు, మండల విద్యాశాఖాధికారి కె.శ్రీనివాసరెడ్డి, ఉపాధిహామీ పథకం టెక్నికల్ అసిస్టెంట్లు రామకృష్ణ, కృష్ణారావు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులున్నారు.

## శాఖాపరమైన విచారణకు వినతి

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,డిసెంబర్ 4,ప్రభాతవార్త :** తనపై వచ్చిన నిరాధార ఆరోపణలపై విచారణ చేసిన్యాయం చేయాలని కోరుతూ ఏఎన్‌యులోని వ్యాయామ విద్య డైరెక్టర్ ఆచార్య పిపిఎస్ పాల్‌కుమార్,విసి ఆచార్య కె.గంగాధరరావుకు లిఖిత పూర్వకంగా ఫిరా ్యదు చేశారు.తనపై అసత్య ఆరోపణలు చేస్తూ తన పరువతోపాటు వరి ్సటీ ప్రతిష్టకు భంగం కలిగించేలా ఒక పరిశోధకురాలు ఫిర్యాదు చేశారని పేర్కొన్నారు.తాను కారుతో గుద్ది ఆమెను ప్రమాదానికి గురిచేసినట్లు ఆరోపించిందని లేఖలో పేర్కొన్నారు.విచారణచేసి తగు నిర్ణయం తీసుకోవాలన్నారు.ఈ నేపథ్యంలో జరిగిన సంఘటన పై శాఖాపరమైన విచారణకు యూనివర్సిటీ యాజమాన్యం ఆదేశించింది.యూనివర్సిటీలోని ఉద్యోగులు,పరిశోధకులు,విద్యార్థులు ఏదైనా సమస్యలుంటే ముందుగా యూనివర్సిటీ లోని సంబంధిత అధికారులకు తెలియజేయాలని సూచించారు.దుర్గాలక్ష్మి అనే వ్యాయామ కళాశాల పరిశోధకురాలు పాల్‌కుమార్ కారుతో గుద్ది ప్రమాదానికి గురి చేశారని నేరుగా గుంటూరు జిల్లా ఎస్పీకి మంగళవారం ఫిర్యాదు చేశారు.

## రుణాలు పంపిణీ

**గుంటూరు విద్య,డిసెంబర్ 4,ప్రభాతవార్త :** చిరువ్యాపారుల అభివృద్ధికి వడ్డీ రహిత రుణాలు బ్యాంక్‌లు ఏర్పాటుకు కృషిచేస్తానని రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ముస్తాక్ అహ్మద్ పేర్కొన్నారు.సా ్థనిక చిన్నబజార్‌లోని గుంటూరు వన్‌టౌన్ బ్రాంచ్ ఖిద్మత్ మ్యూచువల్లి లీడర్ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ ఆధ్వర్యంలో రుణాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ముఖ్యఅతిథిగా పాల్గొన్న ముస్తాక్ అహ్మద్‌మాట్లాడుతూ ఖిద్మత్ బ్యాంక్ వడ్డీరహిత మెట్రో ఫైనాన్స్ సొసైటీ చిరు వ్యాపారులు,బడుగు,బలహీన వర్గాల ప్రజలు,చేతివృత్తుల వారు వడ్డీ వ్యాపారుల బారిన పడకుండా వినియోగించుకోవాలన్నారు.కాల్‌మనీ వంటి వ్యాపారి నుంచి చిరు వ్యాపారులను రక్షిస్తున్న ఖిద్మత్ సేవలు అభినందనీయమన్నారు.ప్రభుత్వం నుంచి మరింత సహకారం అందించేందుకు కృషిచేస్తానన్నారు.ఖిద్మత్ సొసైటీ జిల్లా అధ్యక్షులు ఎండి జావేద్ మాట్లాడుతూ సొసైటీ సేవలను కులమతాలకు అతీతంగా ప్రతిఒక్కరూ వినియోగించుకుంటున్నారన్నారు.తమ సేవలు గుంటూరు వన్‌టౌన్,టూ టౌన్,మంగళగిరి బ్రాంచ్‌లకే పరిమితం కాకుండా రాష్ట్రమంతటా దశలవారీగా 13బ్రాంచ్‌లను ఏరా ్పటు చేశామన్నారు.సొసైటీలో ప్రతి ఒక్కరూ సభ్యులుగా చేరి వడ్డీ రహిత సమాజ ఉద్యమానికి తోడ్పాటు అందించాలని కోరారు.కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు,బ్రాంచ్ మేనేజింగ్ కమిటీ సభ్యులు,సొసైటీ ఖాతాదారులు సంఘ పెద్దలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా 15మంది ఖాతాదారులకు ఒక్కొక్కరికి లక్ష చొప్పున రూ.15లక్షలు పంపిణీ చేశారు.

# సమస్యలు పరిష్కరించి అండగా నిలుస్తాం

-49వ రోజు ప్రజాదర్బార్‌లో మంత్రి నారా లోకేష్ భరోసా



**మంగళగిరి,డిసెంబర్ 4,ప్రభాతవార్త :** ప్రజాదర్బార్‌లో వచ్చే సమస్యలు పరిష్కరించి బాధితులకు అండగా నిలుస్తామని విద్య,ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.ఉండవల్లిలోని నివాసంలో 49వ రోజు ప్రజాదర్బార్ కు రాష్ట్రవ్యాప ్తంగా ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చారు.మంత్రిని కలిసి తాము ఎదుర్కొంటున్న కష్టాలు,సమస్యలను విన్నవించారు. ప్రజల నుంచి విజ్ఞప్తులు స్వీకరించిన మంత్రి నారా లోకేష్ పలు సమస్యల పరిష్కారానికి అప్పటికప్పుడే సిబ్బందికి ఆదేశాలు జారీచేశారు.బాధితులకు అన్నివిధాల అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు.

**-విడదల రజినీ అండతో అక్రమంగా సస్పెండ్ చేశారు:** వైసీపీ పాలనలో అప్పటి మంత్రి విడదల రజినీ అండతో నాడు-నేడు పనుల్లో అవినీతికి బాదు ్యడిని చేసి అక్రమంగా సస్పెండ్‌చేశారని,తన సస్పెన్షన్ కాలాన్ని క్రమబద్ధీకరించాలని పల్నాడు జిల్లా చిలకలూరిపేటకు చెందిన స్కూల్ అసిస్టెంట్ వి.వీరయ్య మంత్రి నారా లోకేష్‌ను కలిసి విజ ్ఞప్తి చేశారు.

మంగళగిరి నియోజకవర్గంలోని కెఎల్ యూనివర్సిటీ నుంచి రేవేంద్రపాడు వరకు ఉన్న రోడ్డు పూర్తిగా ధ్వంసమైందని, మరమ్మత్తులకు చర్యలు తీసుకోవాలని గుండిమెడకు చెందిన సరిత విజ్ఞప్తి చేశారు.వారం క్రితం కెఎల్ యూనివర్సిటీ వరకు రోడ్డు మరమ్మత్తులు చేసి అనంతరం పనులు నిలిపివేశారన్నారు.ఈ మార్గంలో ప్రయాణీకులు నిత్యం ప్రమాదాల బారిన పడుతునా ్నరని,రాత్రివేళల్లో ఎలాంటి రవాణా సౌకర్యం ఉండడం లేదని మంత్రి దృష్టికి తీసుకొచ్చారు.వీధి లైట్లు కూడా ఏర్పాటుచేయకపోవడంతో అసాంఘీక కార్యకలాపాలకు అడ్డాగా మారిందని వివరించారు. గుండిమెడ పంచాయితీలో వీధిలైట్లు ఏర్పాటుచేయడంతో పాటు రోడ్డుపై ప్రమాదకరంగా మారిన గుంతలనుపూడ్చాలని కోరారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

## గంజాయితో పట్టుబడ్డ 8మందిపై కేసు నమోదు

**కొల్లిపర,డిసెంబరు 4 ప్రభాతవార్త:** గంజాయి అమ్ముతున్న 8 మంది యువకులు పట్టుబడ్డారని తెనాలి రూరల్ సిఐ బెల్లంకొండ శ్రీనివాసరావు తెలిపారు.బుధవారం మండల కేంద్రం కొల్లిపర పోలీస్‌స్టేషనులో జరిగిన విలేఖరుల సమావేశంలో శ్రీనివాసరావు మాట్లాడుతూ మండల పరిధిలోని పిడపర్తిపాలెం లాకుల సమీపంలో ఉన్న పుష్కరఘాట్ వద్ద ఎనిమిది మంది యువకులు గంజాయి త్రాగటంతో పాటు అమ్ముతున్నారన్న సమాచారం రావటంతో కొల్లిపర ఎస్ఐ పి.కోటేశ్వరరావు మరియు సిబ్బంది ఆ ప్రదేశానికి వెళ్ళి వారిని అదుపులోకి తీసుకోవటం జరిగిందన్నారు.గంజాయి త్రాగటం..అమ్మటం చేస్తున్న 8 మందిని అరెస్టు చేసి వారి వద్ద నుండి 2.27 కిలోల గంజాయిని,రూ.3 వేల నగదును,ఒక బైక్‌ను స్వాదీనం చేసుకున్నట్లు చెప్పారు.పట్టుబడిన 8 మంది యువకులలో ఒడిసా రాష్ట్రానికి చెందిన అప్పారావు,విజయవాడకు చెందిన గౌతమ్,దీపక్,కొల్లిపర మండలం తూములూరు గ్రామానికి చెందిన 5 గురును గుర్తించటం జరిగిందని వీరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ శ్రీనివాసరావు తెలిపారు.



## పండించిన పంటకు ప్రభుత్వం నుండే గిట్టుబాటు ధర పొందండి : జెసి భార్గవ్‌తేజ

**తెనాలి, డిసెంబర్ 4 (ప్రభాతవార్త) :** రైతులు పండించిన పంటకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన రైతు సేవా కేంద్రాలలో విక్రయించండి, దళారులను నమ్మి మోసపోవద్దని జిల్లా జాయింట్ కలెక్టర్ భార్గవ్‌తేజ పేర్కొన్నారు. బుధవారం తెనాలిలో రైతు సేవా కేంద్రాలలోని ధాన్యం కొనుగోలు తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా జెసి భార్గవ్‌తేజ మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో 156రైతు సేవా కేంద్రాల ద్వారా రైతల నుండి ధ్యాం కొనుగోలు చేసేందుకు చర్యలు చేపట్టినట్లు భార్గవ్‌తేజ తెలిపారు. వాతావరణ పరిస్థితుల దృష్ట్యా పంట కోత చేసిన రైతు సోదరులు ప్రభుత్వం ప్రకటించిన 1740రూపాయల మద్దతు ధరకు ధాన్యమును విక్రయించుకోవాలని సూచించారు. ఇప్పటి వరకు జిల్లాలో 3500టన్నుల ధాన్యం కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. రైతు సోదరులు ఏటువంటి ఆందోళన చెందకుండా దళారులను ఆశ్రయించకుండా పండించిన పంటకు తగు లబ్ధి పొందాలని సూచించారు. కార్యక్రమంలో సబ్ కలెక్టర్ సంజనా సిన్హా, డీఎస్ఓ పి.కోమరి పద్మ, తహశీల్దార్ కె.వి.గోపాలకృష్ణ, డి.ఎం. సివిల్ సప్లయిర్స్ జి.లక్ష్మీ, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా ప్రెసిడెంట్ బి.వెంకయ్యచౌదరి, సెక్రటీ పి.రాంబాబు, వైస్ ప్రెసిడెంట్ చేకూరు సాంబశివరావు, చేకూరు వేదమూర్తి, పలువురు అధికారులు, రైతులు, మిల్లర్లు పాల్గొన్నారు.



## బంగ్లాదేశ్‌లో హిందువులకు రక్షణ కల్పించాలి : హిందూ చైతన్య వేదిక

**తెనాలి, డిసెంబర్ 4 (ప్రభాతవార్త) :** మానవత్వం మరచి హిందువులపై దారుణ మారణకాండను సృష్టిస్తున్న బంగ్లాదేశ్ ప్రభుత్వంపై భారత్ ప్రభుత్వం ఒత్తిడి తీసుకువచ్చి హిందువులకు రక్షణ కల్పించాలని హిందూ చైతన్య వేదిక బుధవారం పట్టణంలో నిరసన ర్యాలీ నిర్వహించింది. స్థానిక నెహ్రూరోడ్డులోని గోవర్ధన స్వామి ఆలయం నుండి గాంధీచౌక్ బోసురోడ్డు మీదుగా, సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు హిందూ సంఘాలు, బంగ్లాదేశ్ మారణ కాండను నిరశిస్తూ ర్యాలీలో నినాదాలు చేశారు. అనంతరం సబ్ కలెక్టర్ సంజన సిన్హాకు హిందూ సంఘాల నాయకులు తమ డిమాండ్స్‌తో కూడిన వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఎస్‌ఎస్, విశ్వహిందూ పరిషత్, భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు సంఘాల మిత్రులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్ధులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

-ప్రభ్వు చీఫ్‌విప్, ఎమ్మెల్యే జీవీ, మాజీ ఎమ్మెల్యే మక్కెన పిలుపు

**వినుకొండ,డిసెంబర్4,ప్రభాతవార్త:** ఉమ్మడి కృష్ణ, గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థిగా పోటీ చేయనున్న మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఏపీ ప్రభుత్వ చీఫ్‌విప్ జీ.వీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెనలు పిలుపు నిచ్చారు. కూటమి ప్రభుత్వం యువతకు ఉపాధి, ఉద్యోగ కల్పనే లక్ష్యంగా పని చేస్తుందని పట్టభద్రులు కూటమి అభ్యర్థులను బలపర్చాలని చెప్పారు. నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల పరిశీలకులు భూపతిరావు మాట్లాడుతూ ఆలపాటి రాజా గెలుపు నియోజవర్గం అభివృద్ధికి ఎంతో కీలకంగా మారనుందని ఎన్నో సేవా కార్యక్రమాలు చేసిన ఆలపాటి రాజాను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## తెలుగుదేశంపార్టీ సభ్యత్వ నమోదులో పాల్గొన్న ఎమ్మెల్యే కన్నా

**సత్తెనపల్లి, డిసెంబర్ 4 ప్రభాతవార్త :** తెలుగుదేశంపార్టీ సభ్యత్వ నమోదులో బుధవారం ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. పట్టణంలోని 4వ వార్డులో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ నాయకులు మన్నెం శివనాగ మల్లేశ్వరరావును కన్నా కన్నా లక్ష్మీనారాయణ అభినందించారు. ప్రతి కార్యకర్త పార్టీ సభ్యత్వ నమోదును తీసుకోవాలన్నారు. రూ.100లు చెల్లించి సభ్యత్వం తీసుకుంటే రూ.5 లక్షల వరకు ప్రమాద భీమా లభిస్తుందన్నారు. విద్య, ఉద్యోగ, వైద్య సహాయం అందుతుందన్నారు. కోట్ల రూపాయలను తెలుగుదేశంపార్టీ కార్యకర్తల సంక్షేమం కోసం ఖర్చు పెట్టిందని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## బాధ్యతలు స్వీకరించిన వికాస కార్యవర్గం

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,డిసెంబర్ 4,ప్రభాతవార్త :** వర్సిటీలోని ఉద్యోగ సంఘం (వికాస) బుధవారం బాధ్యతలు స్వీకరించింది.వికాస భవన్‌లో జరిగిన కార్యక్రమంలో పూర్వకార్యవర్గం నుంచి బాధ్యతలు తీసుకున్నారు.అనంతరం కార్యవర్గ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో అజెండాపై చర్చించారు.మధ్యాహ్నం విసి ఆచార్య కె.గంగాధరరావు,రెక్టార్ ఆచార్య రత్నషీలా మణి,రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం లను మర్యాదపూర ్వకంగా కలిశారు.ఈ సందర్భంగా అధికారులను సన్మానించారు.అనంతరం వర్సిటీ అభివృద్ధికి అవసరమైన మార్గదర్శకాలను అనుసరించాలని వికాస కార్యవర్గానికి విసి సూచించారు.కార ్యక్రమంలో అధ్యక్షులు ఎన్.ప్రసాద్, ఉపాధ్యక్షుడు డి.విజయ్ ప్రకాష్,కార్యదర్శి జవ్వాజి శ్రీనివాసరావు,కోశాధికారి కె.యేసయా,సంయుక్త కార్యదర్శులు నేలపాటి నాగేశ్వరరావు,తోట వెంకటేష్,కార్యవర్గ సభ్యులు జి.శ్రీను,కె.శశిధర్, పి.నాగరాజు, ఎన్.వేంకటేశ్వర్లు,ఈ .శ్రీనివాసరెడ్డి,ఎన్.శ్రీనివాసరావు,టంకసాల వేంకటేశ్వరరావు, సిహెచ్ సాంబశివరావు,చిమట ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.



## రైల్వే సమస్యలను పరిష్కరించండి : టిడిపి ఫ్లోర్ లీడర్ లావు శ్రీకృష్ణదేవరాయలు

**గుంటూరు కార్పోరేషన్, డిసెంబర్ 4 ప్రభాతవార్త :** రైల్వే సవరణ బిల్లు - 2024 పై జరిగిన చర్చలో టిడిపి ఫ్లోర్‌లీడర్, నరసరావుపేట ఎం.పి. లావు శ్రీకృష్ణదేవరాయలు పాల్గొని బిల్లును స్వాగతించారు. అదే విధంగా రాష్ట్ర రాజధాని ప్రాంతాన్ని మెట్రో పాలిటన్ నగరాలకు అనుసంధానం చేసే అమరావతి రైల్వేలైన్ ప్రాజెక్ట్‌కు రూ.2245 కోట్లతో ఆమోదం తెలిపినందుకు కేంద్రానికి ఎం.పి.లావు శ్రీకృష్ణదేవరాయలు కృతజ్ఞతలు తెలిపారు. పల్నాడులో ఆరు రైల్వేస్టేషన్‌లను అమృత భారత స్టేషన్ పథకంలో చేర్చడాన్ని ఎం.పి.శ్రీకృష్ణదేవరాయలు అభినందించారు.

## పన్నులు సకాలంలో చెల్లించాలి : కమిషనర్ పులి శ్రీనివాసులు

**గుంటూరు కార్పోరేషన్, డిసెంబర్ 4 ప్రభాతవార్త :** పన్నులు సకాలంలో చెల్లించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశాలిచ్చారు. బుధవారం ఆయన మాట్లాడుతూ వార్డు సచివాలయాల్లో పని చేస్తున్న ఉద్యోగులు బయోమెట్రిక్ ద్వారా హాజరు నమోదు చేయాలన్నారు. నమోదు చేయని 188 సచివాలయ కార్యదర్శులకు షోకాజు నోటీసులను జారీ చేశారు. బయోమెట్రిక్‌ను విధిగా నమోదు చేయాలన్నారు. వరుసగా 13 రోజుల పాటు బయోమెట్రిక్ హాజరు నమోదు చేయనివారికి షోకాజు నోటీసులు ఇచ్చామన్నారు. ఉమెన్ ప్రొటెక్షన్ కార్యదర్శులు, 13వ వెల్ఫేర్, 35 మంది ఎడ్యుకేషన్, 26 మంది అడ్మినిస్ట్రేషన్, 46 మంది ఎమినిటీస్‌కు షోకాజు నోటీసులు అందాయన్నారు.



## మండలంలో పొలం పిలుస్తోంది

**నకరికల్లు, డిసెంబర్ 4 ప్రభాతవార్త :** మండలంలోని నర్సింగపాడు, త్రిపురాపురం గ్రామాలలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కె.దేవదాసు మాట్లాడుతూ ప్రస్తుతం రబీలోసాగు చేస్తున్న అన్ని పంటలను రైతు సేవా కేంద్రాల సిబ్బందిని సంప్రదించి ఈ నమోదు చేయించుకోవాలన్నారు. రబీలో గొట్టపు బావులు, నీటి బావుల ద్వారా సాగు చేస్తున్న రైతులు వరి పంటకు సంబంధించి ప్రధానమంత్రి ఫసల్‌బీమా యోజన పథకంలో చేరాలన్నారు. ఎకరా వరి పంటకు పంటల భీమా రూ.42 వేలుగా నిర్ణయించడం జరిగిందన్నారు. ఎకరాకు రూ.630లు చెల్లించాలన్నారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ఎం.డి. జాన్ అహ్మద్, విఆర్ఓ జె.మౌలాలి, పంచాయితీ సెక్రటరీ కె.అప్పారావు, గ్రామ నాయకులు, రైతులు పాల్గొన్నారు.



## 100 రోజుల యాక్షన్‌ప్లాన్ పేరుతో ఉపాధ్యాయులను ఒత్తిడికి గురిచేయవద్దు

-యూటిఎఫ్ జిల్లాకార్యదర్శి కుర్రా కేధార్‌నాథ్

**కొల్లిపర,డిసెంబరు 4 ప్రభాతవార్త:** ఉపాధ్యాయ సమస్యలపై 11 వ తేదీన జిల్లా డిఈవో కార్యాలయం ఎదుట,16 న రాష్ట్ర విద్యాకార్యాలయం ఎదుట నిరసన ప్రదర్శన చేయటం జరుగుతుందని యూటిఎఫ్ జిల్లా కార్యదర్శి కుర్రా కేధార్‌నాద్ అన్నారు.బుధవారం మండల కేంద్రం కొల్లిపర విద్యావనరుల కేంద్రం వద్ద మండల యూటిఎఫ్ అధ్యక్షుడు వరప్రతాప్‌కుమార్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ, యూటిఎఫ్ సంఘ నాయకులు విద్యాశాఖాధికారులు కలసి అసంబద్ధ నిర్ణయాలను రద్దు చేయాలంటూ నిరసన వ్యక్తం చేసారు.ఈ సందర్భంగా కేధార్‌నాధ్ మాట్లాడుతూ పదోతరగతి పరీక్షల 100 రోజుల యాక్షన్‌ప్లాన్ పేరుతో ఉపాధ్యాయులను ఒత్తిడికి గురిచేయవద్దన్నారు.అనంతరం ఉపాధ్యాయ సంఘనాయకులు ఎంఈవో సాల్మన్‌రాజుకు వినతి పత్రం అందజేసారు .కార్యక్రమంలో యూటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి వాహబ్,మండల కోశాధికారి కాలేషావలి, ఉపాధ్యక్షురాలు శ్యామల, సుగుణకుమారి, సూర్యకుమారి,నాగమల్లీశ్వరి,శ్రీరామ్ పాల్గొన్నారు.



## ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలి : డీఎంహెచ్‌ఓ విజయలక్ష్మీ

**కొల్లిపర,డిసెంబరు 4 ప్రభాతవార్త:** నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్యసేవలు అందించాలని డీఎంహెచ్‌ఓ విజయలక్ష్మీ అన్నారు.బుధవారం మండల పరిధిలోని మున్నంగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆమె ఆకస్మిక తనిఖీ చేసారు.ఈ సందర్భంగా విజయలక్ష్మీ మాట్లాడుతూ గర్భిణీలు,బాలింతలు,చిన్నారులకు వైద్యం అందించే విషయంలో తగిన జాగ్రత్త వహించాలన్నారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి లక్ష్మీసుధ,వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యుల పెద్దాయన రోశయ్యకు ఘన నివాళి

**తెనాలి, డిసెంబర్ 4 (ప్రభాతవార్త) :** దివంగత మాజీ గవర్నర్ డాక్టర్ కొణిజేటి రోశయ్య మూడవ వర్ధంతిని ఆర్యవైశ్య సంఘాల ఆధ్వర్యంలో బుధవారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక బోస్ రోడ్డులోని స్వర్గీయ రోశయ్య విగ్రహానికి ఆర్యవైశ్య నేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘాల ప్రతినిధులు మాట్లాడుతూ సామాన్య స్థాయి నుండి ముఖ్యమంత్రిగా గవర్నర్‌గా సేవలందించిన సి ్ధతప్రఘ్నుడు రోశయ్య అని, రాజకీయ వేత్తగా ఆర్యవైశ్య జాతికి ఆదర్శంగా నిలిచిన మహనీయులని ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య యువజన సంఘం జిల్లా అధ్యక్షులు కొప్పురావూరి హరికిషోర్, వాసవి యూత్ తెనాలి వ్యవస్థాపక అధ్యక్షులు నాళం రజనీకుమార్, ఆర్యవైశ్య సంఘాల నాయకులు హేమంత్, అమర్, నవీన , అచ్యుత సాంబశివరావు, భాస్కరుని ప్రసాద్, గుర్రం శ్రీను, పింక్ ప్రసాద్, అప్పల అనిల్, మద్దాలి సాయి యశ్వంత్, నాని, పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.



## ఘంటసాల స్వరం తెలుగువారికి లభించిన వరం

**గుంటూరు కల్చరల్,డిసెంబర్ 4,ప్రభాతవార్త :** ఎందరో సంగీతాభిమానుల్ని తన పాటలతో ఓలలాడించిన మహాగాయకుడు ఘంటసాల స్వరం తెలుగువారికి లభించినవరమని అవగాహన మనమూ పాడుదాం రండి బృంద సభ్యులు నివాళుర్పించారు.అవగాహన సంస ్థ కార్యాలయంలో గాయకుడు ఘంటసాల జయంతి కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో గాయకుడు,మేధావుల ఫోరం కన్వీనర్ పి.ఎస్.మూర్తి మాట్లాడుతూ తన అమరగానంతో తెలుగు సంగీతానికి అనంత మాధుర్యాన్ని అద్దిన మహనీయుడు పద మ్మశ్రీ ఘంటసాల వేంకటేశ్వరరావు అన్నారు.పుష్పవిలాపం పాడినా,సరస,శృంగార గీతం పాడినా ఘంటసాల గానం ప్రజల్ని పరవశుల్ని చేసిందన్నారు.తెలుగుజాతి ఉన్నంతవరకు శాశ్వతంగా ప్రతిఒక్కరి చెవుల్లో ఘంటసాల ఆలాపించిన భగవద్గీత,వెంకటేశ్వస్వామి సుప్రభాతం మారుమ్రోగుతూనే ఉంటాయన్నారు.కార్య క్రమంలో రంగస్థల నటుడు ఘనశ్యామాచార్యులు,సంగీత దర్శకుడు మల్లేశ్వరరావు,సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో అంగన్‌వాడీ కార్యకర్త, సహాయకుల పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

**నరసరావుపేట టౌన్, డిసెంబర్ 4 ప్రభాతవార్త :** నరసరావుపేట నియోజకవర్గంలో అంగన్‌వాడీ కార్యకర్త, సహాయకుల పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు సిడిపిఓ సి.హెచ్.ఉమామహేశ్వరి బుధవారం తెలిపారు. అంగన్‌వాడీ కార్యకర్తలకు సంబంధించి రొంపిచర్ల మండలంలోని సుబ్బయ్యపాలెం, తురుమెళ్ళ, గోగులపాడు ఖాళీలు ఉన్నాయన్నారు. అంగన్‌వాడీ సహాయకురాలుకు సంబంధించి యక్కలవారిపాలెం, ఇక్కుర్రు, సుబ్బయ్యపాలెం, ప్రకాష్‌నగర్, తురుమెళ్ళ, అరవపల్లి, ఇక్కుర్రు, పరగటిచర్ల, చిన్నతురకపాలెం, రెహంతుల్లానగర్, కేసానుపల్లి, యల్లమంద, కాకాని గ్రామాలలో ఖాళీలు ఉన్నాయన్నారు. వివాహిత మహిళలు అర్హులని, 35 సంవత్సరాలలోపు వయస్సు ఉండాలని, 10వ తరగతి ఉత్తీర్ణత సాధించి ఉండాలన్నారు. డిసెంబర్ 6వతేదీ నుండి 18వతేదీ వరకు దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు.

## విద్యుత్ ఛార్జీల పెంపును వ్యతిరేకిస్తూ ట్రాన్స్‌కో సబ్‌స్టేషన్ వద్ద వైఎస్ఆర్‌సిపి ధర్నా

**జగ్గయ్యపేట, డిసెంబర్ 4, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలను పెంచుబూనటాన్ని వ్యతిరేకిస్తూ జగ్గయ్యపేట మండల కేంద్రమైన చిల్లకల్లు ట్రాన్స్‌కో సబ్‌స్టేషన్ వద్ద వైఎస్ఆర్‌సిపి నియోజకవర్గ సమన్వయకర్త తన్నీరు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో బుధవారం వైఎస్ఆర్‌సిపి శ్రేణులు ధర్నా నిర్వహించాయి. ఈసందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ తాము అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు పెంచమని ఎన్నికల ముందు ప్రజలకు వాగ్దానాలిచ్చి గద్దెనెక్కిన కూటమి ప్రభుత్వం నేడు ట్రూ అప్ ఛార్జీల పేరుతో సామాన్యుల, పేద ప్రజల నడ్డివిరుస్తూ ప్రజా వ్యతిరేక విధానాలను చేస్తుందని విమర్శించారు. ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిన చంద్రబాబునాయుడు ఆరు నెలల్లో రూ.15,485.36 కోట్ల భారాన్ని ప్రజలపై మోపటం ఆయన చేసే మోసం బాబు బ్రాండ్ అంబాసిడర్‌గా నిలుస్తున్నారని హేళన చేశారు. వైఎస్ జగన్మోహనరెడ్డి గత ఐదేండ్లుగా ఎస్‌సి, ఎస్‌టి వారికి అందించిన ఉచిత విద్యుత్‌ను ఇప్పుడు పాత బకాయిలుగా బలవంతంగా వసూలు చేస్తున్నారని ఆరోపించారు. పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించకుంటే ప్రజల పక్షాన ఎలాంటి పోరాటాలకైనా తమ పార్టీ సిద్ధంగా ఉందని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎన్‌టిఆర్ జిల్లా వైఎస్ఆర్‌సిపి మహిళా విభాగం అధ్యక్షురాలు సంపతి విజిత, వైఎస్ఆర్‌సిపి పట్టణ అధ్యక్షులు, కౌన్సిలర్ వట్టెం మనోహర్, పార్టీ నేతలు చౌడవరపు జగదీష్, చల్లా వెంకటరామారావు, మాతంగి నాగరాజు, వేముల మల్లేశ్వరరావు, బూదిద నరసింహారావు, లాహోరి బద్రునాయక్, ఎం శ్రీనివాస్‌గౌడ్, కన్నమాల శ్యామ్యూల్, పఠాన్ ఫిరోజ్‌ఖాన్, నంబూరి రవి, ఎ శ్రీనివాసరావు, ఎం దుర్గాప్రసాద్, జి వినోద్, డి జానకిరామయ్య, ఉపేంద్రరెడ్డి, మైల రామకృష్ణ, వెంకయ్య, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## డిశంబర్ 5 నుండి జనవరి 7వరకు రెవిన్యూ సదస్సులు : తహశీల్దారు ఆశయ్య

**ఎ కొండూరు, డిశంబరు 4, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ ఆదేశాల మేరకు తిరువూరు డివిజన్ ఎ కొండూరు మండలంలో ఈ నెల 2024 డిసెంబర్ 5 నుండి 2025 జనవరి 8వరకు రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు ఎ కొండూరు మండల తహశీల్దార్ బి ఆశయ్య బుధవారం మీడియాకు తెలిపారు. మండల కేంద్రమైన ఎ కొండూరు గ్రామ సచివాలయంలో ఈ నెల 6 ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహిస్తారని తహశీల్దార్ బి ఆశయ్య తెలిపారు. అలాగే 10న కంభంపాడు సచివాలయంలో 12న అట్లప్రగడ ఎంపిపి పాఠశాలలో 17న గొల్లమందల సచివాలయంలో 19న రేపూడి సచివాలయంలో 21న పోలిశెట్టిపాడు సచివాలయంలో 24న చీమలపాడు సచివాలయంలో 26న కోదూరు సచివాలయంలో 28న వెస్ట్ మాధవరం ఎంపిపి పాఠశాల సచివాలయంలో 31న వల్లంపట్ల సచివాలయంలో 2025 జనవరి 2న ఈస్ట్ మాధవరం గ్రామ సచివాలయంలో 4న మారేపల్లి గ్రామ పంచాయతీ ఆఫీసులో 7న కుమ్మరకుంట్ల సచివాలయంలో జరుగుతాయని తహశీల్దార్ ఆశయ్య తెలియజేశారు. ఎంపిడిఓ మైలవరం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్, తిరువూరు, విస్సన్నపేట మైలవరం సబ్ రిజిస్ట్రార్లు ఎ కొండూరు ఎస్సై మండల అగ్రికల్చర్ ఆఫీసర్, విజయవాడ వక్ఫ్ బోర్డు ఇన్స్పెక్టర్, ఎ కొండూరు ఎండోమెంట్ ఈఓ, ఎ కొండూరు మెడికల్ ఆఫీసర్ ఈ రెవెన్యూ సదస్సులకు హాజరు కావాలని తహశీల్దార్ బి ఆశయ్య తెలిపారు.

## అత్యంతవేగవంతమైన స్మార్ట్‌ఫోన్ ఐక్యూ13 ఆవిష్కారం

**అమరావతి, డిసెంబర్ 4, ప్రభాత'వార్త' :** అత్యంత వేగవంతమైన స్మార్ట్‌ఫోన్ ఐక్యూ13ను భారతదేశపు మార్కెట్లో ఆవిష్కరించినట్లు ఐక్యూ ఛీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నిపున్ మరియా తెలిపారు. క్వాల్కమ్ స్నాప్‌డ్రాగన్ 8 ఎలైట్ చిప్‌సెట్‌తో కూడిన ఈ మొట్టమొదటి స్మార్ట్‌ఫోన్ 12జిబితో 256 జిబి రు.54,999లకు, 16జిబి తో 512 జిబి రు.59,999లకు లెజెండ్, నార్డ్రోగ్రే రెండు రంగుల్లో లభిస్తుందన్నారు.

## సాంఘీక సంక్షేమ బాలికల వసతి గృహానికి ఎస్‌బిఐ 11ఫ్యాన్లు బహుకరణ

**తిరువూరు, డిశంబరు 4, ప్రభాతవార్త :** తిరువూరు మెయిన్ బ్రాంచ్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యాన తిరువూరులోని సాంఘీక సంక్షేమ బాలికల వసతి గృహానికి 11 సీలింగ్ ఫ్యాన్లను మంగళవారం



బహుకరించారు. కార్యక్రమంలో స్టేట్ బ్యాంక్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి (విజయవాడ) విజయశేఖర్, ఆఫీస్ బేరర్స్, విశ్రాంత ఉద్యోగి ఆనందరావు, తిరువూరు రాజుపేట మైలవరం కంభంపాడు బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు. ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం చాలా సంతోషాన్ని కలిగించిందని శాఖ చీఫ్ మేనేజర్ రవికుమార్ పేర్కొన్నారు.

## కోటక్ మహీంద్ర నుండి ఔట్‌లుక్2025 నివేదిక

**విజయవాడ, డిసెంబర్ 4, ప్రభాత'వార్త' :** కోటక్ మహీంద్ర అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ లిమిటెడ్ (కోటక్ మ్యూచువల్ ఫండ్) బుధవారం మార్కెట్ ఔట్‌లుక్ 2025 నివేదికను విడుదల చేసినట్లు కోటక్ మహీంద్రా ఏఎంసి ఎండి నీలేష్‌షా తెలిపారు. కోటక్ మ్యూచువల్‌ఫండ్, భారత ఆర్థికవ్యవస్థ, మూలధన మార్కెట్ల దిశలో స్థూల ఆర్థిక దృక్పథాన్ని పంచుకుంటూ రాబోయే సంవత్సరంలో పెట్టుబడిదారులు చూడగలిగే వివిధ పెట్టుబడి థీంలను హైలెట్ చేశామని, 2025లో మార్కెట్లకు సహాయపడే ఐదు కీలక థీమ్‌లు ఈ నివేదికలో హైలెట్ చేశామన్నారు. ఆదాయాలు, పిఎఫ్ వృద్ధికి తక్కువ అవకాశమున్న మార్కెట్ వృద్ధితో స్థిరమైన, దీర్ఘకాలిక రాబడిని లక్ష్యంగా చేసుకోవడం ముఖ్యమన్నారు.

## దేశవ్యాప్తంగా వెల్స్పన్ బలోపేతం

**విజయవాడ, డిసెంబర్ 4, ప్రభాత'వార్త' :** భారతదేశవ్యాప్తంగా బలోపేతం దిశగా ప్రథమ, ద్వితీయ శ్రేణి నగరాల్లో తమ ప్రత్యేక ఎఫ్ఓఎఫ్ఓ (ఫ్రాంచైజ్ ఓన్డ్ ఫ్రాంచైజ్ ఆపరేటెడ్) స్టోర్‌లతో తమ ఉనికిని బలోపేతం చేసుకుంటున్నామని వెల్స్పన్ ప్రతినిథులు తెలిపారు. వినూత్న హోం టెక్స్‌టైల్ ఉత్పాదనల్లో అంతర్జాతీయంగా అగ్రగామిగా వున్న తాము ఏపిలోని విజయవాడలో ఉన్న తమ స్టోర్ ప్రీమియం స్టోర్‌గా ఒక ప్రత్యేకస్థానం సాధించిందన్నారు. ఎఫ్ఓఎఫ్ఓ అనేది ఫ్రాంచైజీల యాజమాన్యంలో ఫ్రాంచైజీచే నిర్వహించే ప్రత్యేక సింగిల్-బ్రాండెడ్ స్టోర్ కలిగి వుంటుందన్నారు.

## శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయానికి మూడు స్టీల్ ట్రాలీలు సమర్పణ

**జగ్గయ్యపేట, డిసెంబర్ 4, ప్రభాతవార్త :** జగ్గయ్యపేట పట్టణంలోని శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయంలో ప్రతినిత్యం భోజనాలు వడ్డించేందుకు అవసరమైన మూడు స్టీల్ ట్రాలీలను బుధవారం భక్తులు దేవస్థానానికి సమర్పించారు. దాతలు పేరూరి నరసింహారావు, వనపులి వాహన అయ్యప్ప సేవా సమితి కోమ్రాజు భరద్వాజశర్మ, కార్తికేయ మెడికల్ అండ్ జనరల్ స్టోర్స్ కోలా గోపాల్ ముగ్గురు యువనేత శ్రీరాం ధనుంజయ చేతుల మీదుగా స్టీల్‌ట్రాలీలు అందజేశారు. కార్యక్రమంలో అయ్యప్ప దేవస్థాన కమిటి అధ్యక్షులు చౌడవరపు మల్లయ్య, పంతంగి వెంకటేశ్వరరావు, మారం శ్రీనివాసరావు, కర్లపాటి కొండ, చిన్నం సీతారామకృష్ణప్రసాదు, భక్తబృందం పాల్గొన్నారు.

## జీతాలు చెల్లించాలని మునిసిపల్ కార్మికుల నిరసన

**జగ్గయ్యపేట, డిసెంబర్ 4, ప్రభాతవార్త :** జగ్గయ్యపేట పురపాలక సంఘంలో పని చేస్తున్న కార్మికులు తమకు జీతాలు చెల్లించాలని నినాదాలుచేస్తూ ఎన్‌టిఆర్ విగ్రహ కూడలిలో బుధవారం నిరసన తెలిపారు. వారి ఆందోళనకు కౌన్సిలర్, వైఎస్ఆర్‌సిపి పట్టణ అధ్యక్షులు వట్టెం మనోహర్ సంఘీభావం తెలిపారు. ఇటీవల జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో ఈ సమస్యను తాను ప్రస్తావించిన సందర్భంలో ఒకటవ తేదీన చెల్లిస్తామని ప్రకటించిన కమిషనర్ రామ్మోహన్ ఇంత వరకు చెల్లించలేదని, పైగా నిరసన తెలుపుతున్న కార్మికుల



పట్ల కర్కశంగా మాట్లాడటం కమిషనర్‌కు తగదని ఆయన అన్నారు. వెంటనే కార్మికులకు చెల్లించాల్సిన రెండు నెలల జీతాలు ఏర్పాటు చేయాలని లేకుంటే పార్టీ తరపున కార్మికుల పక్షాన పోరాటం చేయవలసి వస్తుందని ఆయన హెచ్చరించారు.

## ఘనంగా దివంగత మాజీ సిఎం రోశయ్య వర్ధంతి

**జగ్గయ్యపేట, డిసెంబర్ 4, ప్రభాతవార్త :** జగ్గయ్యపేట శాసన సభ్యులు శ్రీరాం రాజగోపాల్ నివాసంలో బుధవారం ఏర్పాటుచేసిన దివంగత మాజీ సిఎం రోశయ్య వర్ధంతి సభను నిర్వహించారు. మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు రోశయ్య చిత్రపటానికి పూలమాలలు అలంకరించి నివాళులర్పించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నేతలు మేకా వెంకటేశ్వర్లు, కొత్తమాసు రామారావు, పేరూరి నరసింహారావు, బండారు రవికుమార్, పిఎంఎస్ఆర్ బాబ్జి, రాయపూడి శ్రీనివాసరావు, కర్లపాటి వెంకటేశ్వర్లు (కొండ),



గోనుగుంట్ల ధనుంజయ, చక్కా సత్యనారాయణ, వేద గిరి, దివ్వెల కేశవ, సురా సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## 37శాతం పెరిగిన ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ మొబైల్ యాప్ ఐప్రు

**విజయవాడ, డిసెంబర్ 4, ప్రభాత'వార్త' :** ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ తమ సలహాదారులకోసం ప్రత్యేకంగా అందించే మొబైల్ యాప్, ఐప్రు ఎడ్జ్ వారి ఉత్పాదకతలో 37శాతం పెరుగుదలకు దారితీసిందని సంస్థ ప్రతినిథులు తెలిపారు. ఫలితంగా వారికి అదిక ఆదాయము వచ్చిందని, ముఖ్యంగా ఐప్రు ఎడ్జ్ని ఉపయోగించే 98.1 శాతం ఏజంట్లకు అదేరోజు కమీషను చెల్లించామన్నారు. ఎంపిక చేయబడ్డ డిస్ట్రిబ్యూటర్లకు అదేరోజున కమీషన్లు చెల్లించిన మొదటి జీవితబీమా సంస్థగా ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ నిలిచిందన్నారు. కంపెనీ అగ్రసలహాదారుల్లో దాదాపు 61శాతం మంది తమ వ్యాపారాభివృద్ధికి యాప్‌ను చురుకుగా ఉపయోగిస్తున్నారన్నారు.

## మల్టీ అసెట్ అలొకేషన్ ఫండ్‌ను ఆవిష్కరించిన శామ్‌కో మ్యూచువల్ ఫండ్

విజయవాడ, డిసెంబర్ 4, ప్రభాత'వార్త' : తమ కొత్త ఫండ్ ఆఫర్ అయిన మల్టీ అసెట్ అలొకేషన్ ఫండ్‌ను 2024 డిసెంబర్4న ప్రారంభించినట్లు శామ్‌కో అసెట్ మేనేజ్‌మెంట్ ప్రైవేట్‌లిమిటెడ్ ఛీఫ్ ఇన్వెస్ట్‌మెంట్ ఆఫీసర్ ఉమేష్‌కుమార్ మెహతా ప్రకటించారు. డిసెంబర్ 18న ముగుస్తుందన్నారు. మెరుగైన రాబడులు అందించడానికి మరియు రిస్కులను తగ్గించడానికి ఈక్విటీలు,గోల్డ్ మరియు డెట్/ ఆర్బిట్రేజ్ మధ్య ఈ ఫండ్ వ్యూహాత్మకంగా కేటాయింపులను సవరిస్తుందని, ఈ స్కీంలో కనీస దరఖాస్తు మొత్తం రు.5వేలు వుంటుందన్నారు. సంస్థ యొక్క స్వంత ఆర్‌ఓటిఏటిఈ వ్యూహంపై ఆధారితమైన ఈఫండ్, ఈక్విటీలు బుల్ బుల్ మార్కెట్లో వున్నపుడు ప్రధానంగా ఈక్విటీ మోడ్‌లోకి మారుతుందన్నారు.

**ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్**
రింగ్‌రోడ్డు బ్రాంచ్, 40-9-27, రింగ్ రోడ్డు, క్రింద అంతస్తు, బెంజ్ సర్కిల్, విజయవాడ-520008,
ఫోన్:(866) 2475029, 2485260, E-Mail : iob1067@iob.in

**ముందస్తు అమ్మకం ప్రకటన**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8(6) ప్రకారం జారీ చేయడమైనది

వీరికి, తేది : 21.11.2024

శ్రీ మధిర రాము, తండ్రి : మోహన రావు మధిర,(డైరెక్టర్/ హామీదారు/తనఖాదారు) 10-265, SRI IPL గన్నవరం, కృష్ణా, ఆంధ్రప్రదేశ్ - 521101 (ఆధార్ కార్డు ప్రకారం)

సర్ / మేడమ్

మెస్సర్స్ నట్‌షెల్ డ్రై ఫ్రూట్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారి ఎన్‌పిఎ అకౌంట్ నెం. 106733000000100 - రూ.4,77,02,773/-గురించి

1. SARFAESI ACT-2002 లోని నిబంధనల ప్రకారం మీపై ప్రారంభించబడిన రికవరీ చర్యల గురించి తెలియజేస్తూ.
2. ఈ దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **తేది.08-05-2024**న దిగువ షెడ్యూలులో పేర్కొన్న సెక్యూర్డు ఆస్తులను స్వాధీనత తీసుకోవడమైనది. సదరు స్వాధీనతా ప్రకటనను **తేది.11.05.2024**న **ప్రజాశక్తి (తెలుగు దినపత్రిక) మరియు ది హన్స్ ఇండియా (ఇంగ్లీషు దినపత్రిక)** లలో ప్రచురించబడినది. ఈరోజు వరకు మీరు బ్యాంకునకు చెల్లించవలసిన బకాయిలు చెల్లించలేదు.
3. మీరు అనగా పైన తెలిపిన ఋణగ్రహీతలు/తనఖాదారులు/హామీదారులు **తేది.02.01.2024** నాటి డిమాండ్ నోటీసు మరియు **తేది.08.05.2024** నాటి స్వాధీనతా నోటీసు జారీ చేసిన తరువాత పూర్తి బకాయి చెల్లించడంలో విఫలమైనారు. అందువలన దిగువ షెడ్యూలులో తెలిపిన సెక్యూర్డు ఆస్తులను సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్స్ 8 & 9తో చదువబడే సెక్షన్ 13(4) చట్టం ప్రకారం **"ఎక్కడ ఎలా వున్నది అలానే" "ఏది ఎలా వుంటే అలానే"** పద్ధతిపై విక్రయించాలని ప్రతిపాదించబడినది.
4. లోను ఖాతా యొక్క బకాయి **తేది.31.10.2024** నాటికి **రూ.4,77,02,773/-** మరియు ఒప్పంద రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు/ఛార్జీలు మొ॥నవి, పూర్తిగా తిరిగి చెల్లించే తేదీ వరకు చెల్లించవలసి ఉంటుంది.
5. బ్యాంకుకు చెల్లించవలసిన బకాయి **తేది.31.10.2024** నాటికి **రూ.4,77,02,773/-** చెల్లించడానికి మీకు SARFEASI చట్టం ప్రకారం సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8(6) క్రింద మీకు 30 రోజుల నోటీసు ఇస్తున్నాము. తదుపరి, మీరు చట్టం సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) యొక్క నిబంధనల ప్రకారం సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.
6. మీరు పైన పేర్కొన్న విధంగా బ్యాంకుకు బకాయిలను చెల్లించడం ద్వారా ఆస్తులను విడిపించుకోవడంలో విఫలమైతే, SARFEASI చట్టం యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని నిబంధనల ప్రకారం బకాయిలను రాబట్టుకొనుటకు ఆస్తులు విక్రయానికి ఉంచబడతాయి.

**ఆస్తి షెడ్యూలు**

**ఆస్తి నెం.1 (వ్యవసాయేతర ఖాళీ భూమి) : ఆస్తి యజమాని : శ్రీ మధిర రాము, తండ్రి : మోహన రావు మధిర:** ఆంధ్రప్రదేశ్ - 522403, గుంటూరు జిల్లా, సత్తెనపల్లి మున్సిపాలిటీ, వడ్డవల్లి గ్రామం వద్ద సమీప డోర్ నెం.11-5-42, సర్వే నెం.102 (డాక్యుమెంట్ నెం.1616/2021, తేది.17.02.2021) లోని ఎ.1.00 సెంట్ల విస్తీర్ణం గల వ్యవసాయేతర భూమి మోహన రావు గారి కుమారుడు అయిన మధిర రాము గారి పేరున కలదు. **హద్దులు : తూర్పు :** యజమానుల భూమి ఎ.1.00 సెంట్లు, **దక్షిణం :** మండాది శ్రీనివాసరావు గారికి చెందిన భూమి, **పడమర :** యజమానుల భూమి ఎ.1.00 సెంట్లు, **ఉత్తరం :** రోడ్డు. **విస్తీర్ణం : ఎ.1.00 సెంట్లు (4840.00 చ॥గ॥లు)**

**ఆస్తి నెం.2 (నివాస ఫ్లాట్) : ఆస్తి యజమాని : శ్రీ మధిర రాము, తండ్రి : మోహన రావు మధిర:** ఆంధ్రప్రదేశ్ - 522101, కృష్ణాజిల్లా, గన్నవరం మండలం, చిన్న అవుటపల్లి గ్రామం వద్ద సర్వే నెం.151/2 లోని 5178.80 చ॥గ॥ల మొత్తం విస్తీర్ణంలో 40 చ॥గ॥ల అవిభాజ్యపు వాటా విస్తీర్ణంతో గల శ్రీరామ్స్ గోల్డెన్ నెస్ట్ అపార్ట్‌మెంట్ లోని చైత్రి బ్లాక్ క్రింది అంతస్తు నందు 1360 చ॥అ॥ల ప్లింత్ ఏరియాతో, సమీప డోర్ నెం.7-134తో గల నివాస ఫ్లాట్ నెం. జెఎ-1 (విస్తీర్ణం 40.00 చ॥గ॥లు మరియు ఫ్లాట్ ఏరియా 896.51 చ॥అ॥లు) యావత్తు ఆస్తి మోహన రావు గారి కుమారుడు అయిన మధిర రాము గారి పేరున కలదు. **హద్దులు : తూర్పు:** మద్దినేని వెంకయ్య గారికి చెందిన ఆస్తి, **దక్షిణం :** మధిర రాము, **పడమర :** మధిర రాము మరియు పంచాయితీ రోడ్డు, **ఉత్తరం :** మద్దినేని వెంకయ్య గారికి చెందిన ఆస్తి. **విస్తీర్ణం : 40.00 చ॥గ॥లు మరియు ఫ్లాట్ ఏరియా 896.51 చ॥అ॥లు.,**

తేది : 04-12-2024, ప్రదేశం: విజయవాడ — అధీకృత అధికారి, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్

**ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్**
రింగ్‌రోడ్డు బ్రాంచ్, 40-9-27, రింగ్ రోడ్డు, క్రింద అంతస్తు, బెంజ్ సర్కిల్, విజయవాడ-520008,
ఫోన్:(866) 2475029, 2485260, E-Mail : iob1067@iob.in

**ముందస్తు అమ్మకం ప్రకటన**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8(6) ప్రకారం జారీ చేయడమైనది

వీరికి, తేది : 28.11.2024

శ్రీ కుర్రా సురేష్ (తండ్రి : కుర్రా రాఘవ్) (ప్రొప్రయిటర్ / ఋణగ్రహీత) ప్రొప్రయిటర్ నివాస చిరునామా: తండ్రి : కుర్రా రాఘవ, డి.నెం.17-4-4/ఎ, పూర్ణానంద పేట, డేవిడ్ వీధి, 3వ టౌన్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ -520003. **శ్రీ కోన ఇమ్మానియేల్ (తండ్రి : బాబురావు కోన) (హామీదారు / తనఖాదారు)**, డి.నెం.20-8/2-4ఎ/1, ఆదినారాయణ వీధి, 6వ లైన్, అయోధ్య నగర్, విజయవాడ - 520003 (ఆధార్ కార్డు ప్రకారం). **శ్రీ కోన సూర్య ప్రకాష్ రావు (తండ్రి : బాబురావు కోన) (హామీదారు / తనఖాదారు)**, డి.నెం.20-8/2-4ఎ/1, ఆదినారాయణ వీధి, 6వ లైన్, అయోధ్య నగర్, విజయవాడ - 520003.

సర్ / మేడమ్

మెస్సర్స్ లియో అగ్రో ఫుడ్స్ వారి ఎన్‌పిఎ అకౌంట్ నెం. 106703707000011 - రూ.41,43,312.82 పై, అకౌంట్ నెం. 106703510000032 - రూ.9,44,940/-, అకౌంట్ నెం. 106733000000027 - రూ.33,92,608.63 పై గురించి

1. SARFAESI ACT-2002 లోని నిబంధనల ప్రకారం మీపై ప్రారంభించబడిన రికవరీ చర్యల గురించి తెలియజేస్తూ.
2. ఈ దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **తేది.16-07-2024**న దిగువ షెడ్యూలులో పేర్కొన్న సెక్యూర్డు ఆస్తులను స్వాధీనత తీసుకోవడమైనది. సదరు స్వాధీనతా ప్రకటనను **తేది.21.07.2024**న **ఆంధ్రప్రభ (తెలుగు దినపత్రిక) మరియు ది హన్స్ ఇండియా (ఇంగ్లీషు దినపత్రిక)** లలో ప్రచురించబడినది. ఈరోజు వరకు మీరు బ్యాంకునకు చెల్లించవలసిన బకాయిలు చెల్లించలేదు.
3. మీరు అనగా పైన తెలిపిన ఋణగ్రహీతలు/తనఖాదారులు/హామీదారులు **తేది.07.06.2023** నాటి డిమాండ్ నోటీసు మరియు **తేది.16.07.2024** నాటి స్వాధీనతా నోటీసు జారీ చేసిన తరువాత పూర్తి బకాయి చెల్లించడంలో విఫలమైనారు. అందువలన దిగువ షెడ్యూలులో తెలిపిన సెక్యూర్డు ఆస్తులను సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్స్ 8 & 9తో చదువబడే సెక్షన్ 13(4) చట్టం ప్రకారం **"ఎక్కడ ఎలా వున్నది అలానే" "ఏది ఎలా వుంటే అలానే"** పద్ధతిపై విక్రయించాలని ప్రతిపాదించబడినది.
4. లోను ఖాతా యొక్క బకాయి **తేది.31.10.2024** నాటికి **రూ.84,80,861.45 పై** మరియు ఒప్పంద రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు/ఛార్జీలు మొ॥నవి, పూర్తిగా తిరిగి చెల్లించే తేదీ వరకు చెల్లించవలసి ఉంటుంది.
5. బ్యాంకుకు చెల్లించవలసిన బకాయి **తేది.31.10.2024** నాటికి **రూ.84,80,861.45 పై** చెల్లించడానికి మీకు SARFEASI చట్టం ప్రకారం సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8(6) క్రింద మీకు 30 రోజుల నోటీసు ఇస్తున్నాము. తదుపరి, మీరు చట్టం సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) యొక్క నిబంధనల ప్రకారం సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.
6. మీరు పైన పేర్కొన్న విధంగా బ్యాంకుకు బకాయిలను చెల్లించడం ద్వారా ఆస్తులను విడిపించుకోవడంలో విఫలమైతే, SARFEASI చట్టం యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని నిబంధనల ప్రకారం బకాయిలను రాబట్టుకొనుటకు ఆస్తులు విక్రయానికి ఉంచబడతాయి.

**ఆస్తి షెడ్యూలు**

**ఆస్తి నెం.1 : ఆస్తి యజమాని : 1. కోన ఇమ్మానుయేల్, తండ్రి : బాబురావు కోన:** ఆంధ్రప్రదేశ్, ప్రస్తుతం ఏలూరు జిల్లా, పూర్వపు కృష్ణాజిల్లా, గన్నవరం సబ్ రిజిస్ట్రీ పరిధి, ఆగిరిపల్లి మండలం, అడవి నెక్కలం గ్రామం & గ్రామ పంచాయితీ, ఆర్.ఎస్.నెం.527/1 వద్ద ఎ.1.50 సెంట్ల మొత్తంలో ఎ.0.75 సెంట్ల విస్తీర్ణం గల మాగాణి భూమి యావత్తు ఆస్తి రిజిష్టర్డు సేల్ డీడ్ నెం. 8454/2015, తేది.19.11.2015 ప్రకారం కలదు. **ఆస్తి హద్దులు: ఐటమ్ నెం.1 - ఎ.0.75 సెంట్లు : తూర్పు :** వాగు, **దక్షిణం :** కిలారు సాంబశివరావు గారి ఆస్తి, **పడమర :** అమ్మకందారు కొనుగోలుదారునికి అమ్మిన ఆస్తి, **ఉత్తరం :** అమ్మకందారు కోన సూర్యప్రకాష్‌రావు గారికి అమ్మిన ఆస్తి (దిగువ తెలిపిన ఐటమ్ నెం.2 ఆస్తి). **విస్తీర్ణం : 0.75 సెంట్లు లేదా 0.303 హెక్టార్లు.**

**ఆస్తి నెం.2 : ఆస్తి యజమాని : 2. కోన సూర్య ప్రకాశరావు, తండ్రి : బాబురావు కోన:** ఆంధ్రప్రదేశ్, ప్రస్తుతం ఏలూరు జిల్లా, పూర్వపు కృష్ణాజిల్లా, గన్నవరం సబ్ రిజిస్ట్రీ పరిధి, ఆగిరిపల్లి మండలం, అడవి నెక్కలం గ్రామం & గ్రామ పంచాయితీ, ఆర్.ఎస్.నెం.527/1 వద్ద ఎ.1.50 సెంట్ల మొత్తంలో ఎ.0.75 సెంట్ల విస్తీర్ణం గల మాగాణి భూమి యావత్తు ఆస్తి రిజిష్టర్డు సేల్ డీడ్ నెం. 8455/2015, తేది.19.11.2015 ప్రకారం కలదు. **ఆస్తి హద్దులు: ఐటమ్ నెం.2 - ఎ.0.75 సెంట్లు : తూర్పు :** వాగు, **దక్షిణం :** అమ్మకందారు కోన ఇమ్మానుయేల్ గారికి అమ్మిన ఆస్తి (పైన తెలిపిన ఐటమ్ నెం.1 ఆస్తి), **పడమర :** కోన ఇమ్మానుయేల్ గారి ఆస్తి, **ఉత్తరం :** నల్లమోతు వీరాస్వామి గారి ఆస్తి. **విస్తీర్ణం : 0.75 సెంట్లు లేదా 0.303 హెక్టార్లు.**

తేది : 04-12-2024, ప్రదేశం: విజయవాడ — అధీకృత అధికారి, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్

**ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్**
రింగ్‌రోడ్డు బ్రాంచ్, 40-9-27, రింగ్ రోడ్డు, క్రింద అంతస్తు, బెంజ్ సర్కిల్, విజయవాడ-520008,
ఫోన్:(866) 2475029, 2485260, E-Mail : iob1067@iob.in

**ముందస్తు అమ్మకం ప్రకటన**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8(6) ప్రకారం జారీ చేయడమైనది

వీరికి, తేది : 21.11.2024

**శ్రీ కోగంటి సాంబశివరావు, తండ్రి: రామయ్య (మేనేజింగ్ డైరెక్టర్ & హామీదారు)**, 40-25-19/6, కోగంటి వీధి, పటమటలంక, విజయవాడ. **శ్రీ వేద ప్రకాష్ (డైరెక్టర్)**, 25/22/2, ఆశ్రమ్ రోడ్డు, పటమట, విజయవాడ. **కుమారి కోగంటి సరిత**, తండ్రి : కె. సాంబశివరావు **(తనఖాదారు & హామీదారు)**, 40-25-19/6, కోగంటి వీధి, పటమటలంక, విజయవాడ. **శ్రీమతి కోగంటి శివ లీల (మరణించినారు), (తనఖాదారు & హామీదారు)**, 40-25-19/6, కోగంటి వీధి, పటమటలంక, విజయవాడ. **ప్రాతినిధ్యం వహిస్తున్న ఆమె యొక్క చట్టరీత్యా వారసులు : ఎ) శ్రీ కోగంటి సాంబశివరావు**, తండ్రి : రామయ్య, **(బి) శ్రీమతి కోగంటి సరిత**, తండ్రి : కె. సాంబశివరావు, **(సి)** కోగంటి నీలిమ, భర్త : సత్య ఆదిత్య, **(డి)** కోగంటి తులసి, భర్త : సిహెచ్. పవన్ కుమార్.

సర్ / మేడమ్

మెస్సర్స్ కోగంటి పవర్ లిమిటెడ్ వారి ఎన్‌పిఎ అకౌంట్ నెం. 106702000002163, రూ.11,78,31,042/- గురించి

1. SARFAESI ACT-2002 లోని నిబంధనల ప్రకారం మీపై ప్రారంభించబడిన రికవరీ చర్యల గురించి తెలియజేస్తూ.
2. ఈ దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **తేది.12-04-2019**న దిగువ షెడ్యూలులో పేర్కొన్న సెక్యూర్డు ఆస్తులను స్వాధీనత తీసుకోవడమైనది. సదరు స్వాధీనతా ప్రకటనను **తేది.14.04.2019**న **విశాలాంధ్ర (తెలుగు దినపత్రిక) మరియు ది ఫైనాన్షియల్ ఎక్స్‌ప్రెస్ (ఇంగ్లీషు దినపత్రిక)** లలో ప్రచురించబడినది. ఈరోజు వరకు మీరు బ్యాంకునకు చెల్లించవలసిన బకాయిలు చెల్లించలేదు.
3. మీరు అనగా పైన తెలిపిన ఋణగ్రహీతలు/తనఖాదారులు/హామీదారులు **తేది.06.06.2018** నాటి డిమాండ్ నోటీసు మరియు **తేది.12.04.2019** నాటి స్వాధీనతా నోటీసు జారీ చేసిన తరువాత పూర్తి బకాయి చెల్లించడంలో విఫలమైనారు. అందువలన దిగువ షెడ్యూలులో తెలిపిన సెక్యూర్డు ఆస్తులను సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్స్ 8 & 9తో చదువబడే సెక్షన్ 13(4) చట్టం ప్రకారం **"ఎక్కడ ఎలా వున్నది అలానే" "ఏది ఎలా వుంటే అలానే"** పద్ధతిపై విక్రయించాలని ప్రతిపాదించబడినది.
4. లోను ఖాతా యొక్క బకాయి **తేది.31.10.2024** నాటికి **రూ.11,78,31,042/-** మరియు ఒప్పంద రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు/ఛార్జీలు మొ॥నవి, పూర్తిగా తిరిగి చెల్లించే తేదీ వరకు చెల్లించవలసి ఉంటుంది.
5. బ్యాంకుకు చెల్లించవలసిన బకాయి **తేది.31.10.2024** నాటికి **రూ.11,78,31,042/-** చెల్లించడానికి మీకు SARFEASI చట్టం ప్రకారం సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8(6) క్రింద మీకు 30 రోజుల నోటీసు ఇస్తున్నాము. తదుపరి, మీరు చట్టం సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) యొక్క నిబంధనల ప్రకారం సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.
6. మీరు పైన పేర్కొన్న విధంగా బ్యాంకుకు బకాయిలను చెల్లించడం ద్వారా ఆస్తులను విడిపించుకోవడంలో విఫలమైతే, SARFEASI చట్టం యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని నిబంధనల ప్రకారం బకాయిలను రాబట్టుకొనుటకు ఆస్తులు విక్రయానికి ఉంచబడతాయి.

**ఆస్తి షెడ్యూలు**

**ఆస్తి నెం-1: (క్రింది, మొదటి అంతస్తు & రెండవ అంతస్తులతో గల నివాస భవనం): షెడ్యూలు-నెం.1:** విజయవాడ, పటమట, కోగంటి వీధి, మున్సిపల్ వార్డు నెం.28/3, ఆర్.ఎస్.నెం.71/1 వద్ద 657.00 చ॥గ॥ల విస్తీర్ణంతో క్రింది, మొదటి & రెండవ అంతస్తులతో కూడిన నివాస భవనం & భూమి యావత్తు ఆస్తి రిజిష్టర్డు డాక్యుమెంట్ నెం.888, తేది.17.02.1993 ప్రకారం శ్రీమతి కోగంటి శివ లీల గారి పేరున కలదు. **హద్దులు : తూర్పు :** 30-0 అ॥ల వెడల్పు రోడ్డు, **దక్షిణం :** బొప్పన నాగేశ్వరరావు గారి ఆస్తి, **పడమర :** వల్లూరి వెంకట సుబ్బారావు గారి ఆస్తి, **ఉత్తరం :** కోగంటి సరిత గారి ఆస్తి.

**షెడ్యూలు-నెం.2:** విజయవాడ, పటమట, కోగంటి వీధి, మున్సిపల్ వార్డు నెం.28/3, ఆర్.ఎస్.నెం.71/1 వద్ద 662.50 చ॥గ॥ల విస్తీర్ణంతో క్రింది, మొదటి & రెండవ అంతస్తులతో కూడిన నివాస భవనం & భూమి యావత్తు ఆస్తి రిజిష్టర్డు డాక్యుమెంట్ నెం.1055, తేది.18.02.1993 ప్రకారం కుమారి కోగంటి సరిత గారి పేరున కలదు. **హద్దులు : తూర్పు :** 30-0 అ॥ల వెడల్పు రోడ్డు, **దక్షిణం:** కోగంటి శివ లీల గారి ఆస్తి, **పడమర :** వల్లూరి వెంకట సుబ్బారావు గారి ఆస్తి, **ఉత్తరం :** కొంకా రామ మోహనరావు గారి ఆస్తి.

తేది : 04-12-2024, ప్రదేశం: విజయవాడ — అధీకృత అధికారి, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్

**ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్**
రింగ్‌రోడ్డు బ్రాంచ్, 40-9-27, రింగ్ రోడ్డు, క్రింద అంతస్తు, బెంజ్ సర్కిల్, విజయవాడ-520008,
ఫోన్:(866) 2475029, 2485260, E-Mail : iob1067@iob.in

**ముందస్తు అమ్మకం ప్రకటన**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8(6) ప్రకారం జారీ చేయడమైనది

వీరికి, తేది : 21.11.2024

**తనఖాదారులు/ హామీదారులు: 1) ముల్పూరి రఘునాథ్ చౌదరి**, తండ్రి: శ్రీ ధర్మారావు, **చిరునామా-1:** డి.నెం.59-14-17, రామచంద్రానగర్, విజయవాడ-520008. **చిరునామా-2:** విజయం-514, శైలేశ్వరి విహార్, డిఏవి స్కూల్ దగ్గర, సి.యస్.పూర్, భువనేశ్వర్. **2) కొల్లూరు రమేష్**, తండ్రి: శ్రీ కోటేశ్వర రావు, **చిరునామా:** డి.నెం.59-6-16, ఫ్లాట్ నెం.102, కంచుకోట, ఎస్‌కె హెబిటేట్, రామచంద్ర నగర్, విజయవాడ-520008. **3) దీవి రత్నాకర్ బాబు**, తండ్రి: శ్రీ శివరామయ్య, **చిరునామా:** డి.నెం.54-16-3, సెంట్రల్ ఎక్సైజ్ కాలనీ, రోడ్డు నెం.1, విజయవాడ-520008. **హామీదారు: (వ్యక్తిగత హామీ మాత్రమే) 4) కొల్లూరు సురేష్, చిరునామా:** డి.నెం.48-19/3/1, శ్రీ రామచంద్ర నగర్, విజయవాడ-520008.

సర్ / మేడమ్

మెస్సర్స్ సాయి ఫార్మ మార్కెటింగ్ ప్రైవేట్ లిమిటెడ్ వారి ఎన్‌పిఎ అకౌంట్ నెం. 106702000001345 - రూ.4,45,40,786.18 పై. గురించి

1. SARFAESI ACT-2002 లోని నిబంధనల ప్రకారం మీపై ప్రారంభించబడిన రికవరీ చర్యల గురించి తెలియజేస్తూ.
2. ఈ దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **తేది.03-05-2018**న దిగువ షెడ్యూలులో పేర్కొన్న సెక్యూర్డు ఆస్తులను స్వాధీనత తీసుకోవడమైనది. సదరు స్వాధీనతా ప్రకటనను **తేది.09.05.2018**న **ప్రజాశక్తి (తెలుగు దినపత్రిక) మరియు ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ (ఇంగ్లీషు దినపత్రిక)** లలో ప్రచురించబడినది. ఈరోజు వరకు మీరు బ్యాంకునకు చెల్లించవలసిన బకాయిలు చెల్లించలేదు.
3. మీరు అనగా పైన తెలిపిన ఋణగ్రహీతలు/తనఖాదారులు/హామీదారులు **తేది.18.01.2018** నాటి డిమాండ్ నోటీసు మరియు **తేది.03.05.2018** నాటి స్వాధీనతా నోటీసు జారీ చేసిన తరువాత పూర్తి బకాయి చెల్లించడంలో విఫలమైనారు. అందువలన దిగువ షెడ్యూలులో తెలిపిన సెక్యూర్డు ఆస్తులను సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్స్ 8 & 9తో చదువబడే సెక్షన్ 13(4) చట్టం ప్రకారం **"ఎక్కడ ఎలా వున్నది అలానే" "ఏది ఎలా వుంటే అలానే"** పద్ధతిపై విక్రయించాలని ప్రతిపాదించబడినది.
4. లోను ఖాతా యొక్క బకాయి **తేది.31.10.2024** నాటికి **రూ.4,45,40,786.18 పై.** మరియు ఒప్పంద రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు/ఛార్జీలు మొ॥నవి, పూర్తిగా తిరిగి చెల్లించే తేదీ వరకు చెల్లించవలసి ఉంటుంది.
5. బ్యాంకుకు చెల్లించవలసిన బకాయి **తేది.31.10.2024** నాటికి **రూ.4,45,40,786.18 పై.** చెల్లించడానికి మీకు SARFEASI చట్టం ప్రకారం సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8(6) క్రింద మీకు 30 రోజుల నోటీసు ఇస్తున్నాము. తదుపరి, మీరు చట్టం సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) యొక్క నిబంధనల ప్రకారం సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.
6. మీరు పైన పేర్కొన్న విధంగా బ్యాంకుకు బకాయిలను చెల్లించడం ద్వారా ఆస్తులను విడిపించుకోవడంలో విఫలమైతే, SARFEASI చట్టం యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని నిబంధనల ప్రకారం బకాయిలను రాబట్టుకొనుటకు ఆస్తులు విక్రయానికి ఉంచబడతాయి.

**ఆస్తి షెడ్యూలు**

**1) శ్రీ దీవి రత్నాకర్ బాబు గారికి చెందిన ఆస్తి (హామీదారు):** కృష్ణా జిల్లా, బాపులపాడు మండలం, బొమ్ములూరు గ్రామం & పంచాయితీ, ఆర్‌యస్ నెం.136/5లోని 2371.60 చ॥గ॥ల ఖాళీ భూమి శ్రీ దేవి రత్నాకర్ బాబు (హామీదారు), తండ్రి: శ్రీ శివరామయ్య గారి పేరున కలదు. **ఆస్తినకు హద్దులు: తూర్పు:** కొల్లూరు రమేష్ గారి భూమి, **పడమర:** రోడ్డు, **ఉత్తరం:** కొల్లూరు రమేష్ గారి భూమి, **దక్షిణం:** యం.రఘునాథ్ గారి భూమి. **విస్తీర్ణం : 2371.60 చ॥గ॥లు.**

**2) శ్రీ కొల్లూరు రమేష్ గారికి చెందిన ఆస్తి (హామీదారు):** కృష్ణా జిల్లా, బాపులపాడు మండలం, బొమ్ములూరు గ్రామం & పంచాయితీ, ఆర్‌యస్ నెం.136/4, సబ్ డివిజన్ నెం.136/4ఎ లోని 2710.40 చ॥గ॥ల ఖాళీ భూమి శ్రీ కొల్లూరు రమేష్ (హామీదారు), తండ్రి: కె.కోటేశ్వరరావు గారి పేరున కలదు. **ఆస్తినకు హద్దులు: తూర్పు:** టి.రాధ కృష్ణ మూర్తి గారి భూమి, **పడమర:** రోడ్డు, **ఉత్తరం:** అనుశ్రీ గారు యం.రఘునాథ్ గారికి అమ్మిన భూమి, **దక్షిణం:** కె.రమేష్ గారి భూమి. **విస్తీర్ణం : 2710.40 చ॥గ॥లు.**

**3) శ్రీ ముల్పూరి రఘునాథ్ చౌదరి గారికి చెందిన ఆస్తి (హామీదారు):** కృష్ణా జిల్లా, బాపులపాడు మండలం, బొమ్ములూరు గ్రామం & పంచాయితీ, ఆర్‌యస్ నెం.136/4, సబ్ డివిజన్ నెం.136/4బి లోని 2420.00 చ॥గ॥ల ఖాళీ భూమి శ్రీ ముల్పూరి రఘునాథ్ చౌదరి (హామీదారు), తండ్రి: యం.ధర్మారావు గారి పేరున కలదు. **ఆస్తినకు హద్దులు: తూర్పు:** కొల్లూరు రమేష్ గారి భూమి, **పడమర:** రోడ్డు, **ఉత్తరం:** రత్నాకర్ బాబు గారి భూమి (భౌతికంగా కె.రమేష్), **దక్షిణం:** కొల్లూరు రమేష్ గారి భూమి ఆర్.నేహశ్రీ గారికి అమ్మిన భూమి. **విస్తీర్ణం : 2420.00 చ॥గ॥లు.**

**4) శ్రీ ముల్పూరి రఘునాథ్ చౌదరి గారికి చెందిన ఆస్తి (హామీదారు):** కృష్ణా జిల్లా, బాపులపాడు మండలం, బొమ్ములూరు గ్రామం & పంచాయితీ, ఆర్‌యస్ నెం.86/3లోని సమీప డోర్ నెం.2-104తోగల 4840.00 చ॥గ॥ల ఖాళీ భూమి శ్రీ ముల్పూరి రఘునాథ్ చౌదరి (హామీదారు), తండ్రి: యం.ధర్మారావు గారి పేరున కలదు, **ఆస్తినకు హద్దులు: తూర్పు:** గారపాటి సాంబశివ రావు గారి ఆస్తి, **పడమర:** యం.సత్యనారాయణ గారి ఆస్తి, **ఉత్తరం:** యం.సత్యనారాయణ గారి ఆస్తి, **దక్షిణం:** ముల్పూరి హరి ప్రసాద్ గారి భూమి. **విస్తీర్ణం : 4840.00 చ॥గ॥లు.**

తేది : 04-12-2024, ప్రదేశం: విజయవాడ — అధీకృత అధికారి, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్

**ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్**
రింగ్‌రోడ్డు బ్రాంచ్, 40-9-27, రింగ్ రోడ్డు, క్రింద అంతస్తు, బెంజ్ సర్కిల్, విజయవాడ-520008,
ఫోన్:(866) 2475029, 2485260, E-Mail : iob1067@iob.in

**ముందస్తు అమ్మకం ప్రకటన**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8(6) ప్రకారం జారీ చేయడమైనది

వీరికి, తేది : 21.11.2024

**ఋణగ్రహీత: 1. మెస్సర్స్ ఎస్.ఎల్.ఎస్ ప్యాకేజెస్ (ఋణగ్రహీత) (భాగస్వామ్య సంస్థ), ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్ట్‌నర్ : 1. శ్రీమతి కలవందల లక్ష్మి స్రవంతి, 2. శ్రీ కె. రాజారాం, చిరునామా :** ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ ఏరియా, ఆర్.ఎస్.నెం.213/8, టెంపల్లి గ్రామం & గ్రామ పంచాయితీ, గన్నవరం మండలం & సబ్ రిజిస్ట్రీ, కృష్ణాజిల్లా., **2. మెస్సర్స్ ఎస్.ఎల్.ఎస్ ప్యాకేజింగ్ (ఋణగ్రహీత) ప్రొప్రయిటర్ : శ్రీమతి కలవందల లక్ష్మి స్రవంతి, చిరునామా -1 :** ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ ఏరియా, ఆర్.ఎస్.నెం.213/8, టెంపల్లి గ్రామం & గ్రామ పంచాయితీ, గన్నవరం మండలం & సబ్ రిజిస్ట్రీ, కృష్ణాజిల్లా., **3. మెస్సర్స్ ఎస్.ఎల్.ఎస్ పేపర్ మార్ట్ (ఋణగ్రహీత) ప్రొప్రయిటర్ : శ్రీమతి కలవందల లక్ష్మి స్రవంతి, చిరునామా -1 :** ఎస్ఎఫ్-1, శ్రీ వైష్ణవి అపార్ట్‌మెంట్స్, ఆచార్య రంగా నగర్, ఎస్‌బిఐ ఆఫీసర్స్ కాలనీ, విజయవాడ - 520010, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్., **1. శ్రీమతి కలవందల లక్ష్మి స్రవంతి, భర్త: శ్రీ కలవందల రాజారాం, (హామీదారు / తనఖాదారు), చిరునామా -1 :** ఫ్లాట్ నెం.404, వసంత్ టవర్స్, సీతారామ్‌నగర్, పటమటలంక, విజయవాడ - 520010, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్., **చిరునామా -2 :** 40-12-3/6, సీతారామ నగర్, పటమట, విజయవాడ, వెంకటేశ్వరపురం, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్ - 520010.

సర్ / మేడమ్

మెస్సర్స్ ఎస్.ఎల్.ఎస్. ప్యాకేజెస్ వారి ఎన్‌పిఎ అకౌంట్ నెం.106733000000099 - రూ.66,93,969.75 పై
మెస్సర్స్ ఎస్.ఎల్.ఎస్. ప్యాకేజింగ్ వారి ఎన్‌పిఎ అకౌంట్ నెం.106702000000189 - రూ.17,45,310.58 పై
మెస్సర్స్ ఎస్.ఎల్.ఎస్. పేపర్ మార్ట్ వారి ఎన్‌పిఎ అకౌంట్ నెం.106703271500001 - రూ.59,02,044.89 పై గురించి

1. SARFAESI ACT-2002 లోని నిబంధనల ప్రకారం మీపై ప్రారంభించబడిన రికవరీ చర్యల గురించి తెలియజేస్తూ.
2. ఈ దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ప్రకారము **తేది.10-03-2023**న దిగువ షెడ్యూలులో పేర్కొన్న సెక్యూర్డు ఆస్తులను స్వాధీనత తీసుకోవడమైనది. సదరు స్వాధీనతా ప్రకటనను **తేది.16.03.2023**న **ప్రజాశక్తి (తెలుగు దినపత్రిక), మన తెలంగాణ(తెలుగు దినపత్రిక) మరియు బిజినెస్ స్టాండర్డ్ (ఇంగ్లీషు దినపత్రిక)** లలో ప్రచురించబడినది. ఈరోజు వరకు మీరు బ్యాంకునకు చెల్లించవలసిన బకాయిలు చెల్లించలేదు.
3. మీరు అనగా పైన తెలిపిన ఋణగ్రహీతలు/తనఖాదారులు/హామీదారులు **తేది.07.06.2021** నాటి డిమాండ్ నోటీసు మరియు **తేది.10.03.2023** నాటి స్వాధీనతా నోటీసు జారీ చేసిన తరువాత పూర్తి బకాయి చెల్లించడంలో విఫలమైనారు. అందువలన దిగువ షెడ్యూలులో తెలిపిన సెక్యూర్డు ఆస్తులను సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్స్ 8 & 9తో చదువబడే సెక్షన్ 13(4) చట్టం ప్రకారం **"ఎక్కడ ఎలా వున్నది అలానే" "ఏది ఎలా వుంటే అలానే"** పద్ధతిపై విక్రయించాలని ప్రతిపాదించబడినది.
4. లోను ఖాతా యొక్క బకాయి **తేది.31.10.2024** నాటికి **రూ.1,43,41,325.22 పై** మరియు ఒప్పంద రేటు ప్రకారం తదుపరి వడ్డీ మరియు ఇతర ఖర్చులు/ఛార్జీలు మొ॥నవి, పూర్తిగా తిరిగి చెల్లించే తేదీ వరకు చెల్లించవలసి ఉంటుంది.
5. బ్యాంకుకు చెల్లించవలసిన బకాయి **తేది.31.10.2024** నాటికి **రూ.1,43,41,325.22 పై** చెల్లించడానికి మీకు SARFEASI చట్టం ప్రకారం సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8(6) క్రింద మీకు 30 రోజుల నోటీసు ఇస్తున్నాము. తదుపరి, మీరు చట్టం సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) యొక్క నిబంధనల ప్రకారం సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకోవడానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.
6. మీరు పైన పేర్కొన్న విధంగా బ్యాంకుకు బకాయిలను చెల్లించడం ద్వారా ఆస్తులను విడిపించుకోవడంలో విఫలమైతే, SARFEASI చట్టం యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని నిబంధనల ప్రకారం బకాయిలను రాబట్టుకొనుటకు ఆస్తులు విక్రయానికి ఉంచబడతాయి.

**ఆస్తి షెడ్యూలు**

**ఆస్తి నెం.1: ఆస్తి యజమాని : శ్రీమతి కలవందల లక్ష్మి స్రవంతి :** కృష్ణాజిల్లా, గన్నవరం మండలం & సబ్ రిజిస్ట్రీ, టెంపల్లి గ్రామం & గ్రామ పంచాయితీ, ఆర్.ఎస్.నెం.213/8 వద్ద ఎ.1.10 సెంట్లు (0.445 హెక్టార్లు) విస్తీర్ణం గల భూమి & ఫ్యాక్టరీ భవనం యావత్తు ఆస్తి శ్రీమతి కలవందల లక్ష్మి స్రవంతి గారి పేరున కలదు. **(సేల్ డీడ్ నెం.6652/07, తేది.05.10.2007 ప్రకారం) హద్దులు : తూర్పు :** కలవందల లక్ష్మి స్రవంతి గారి ఆస్తి, **దక్షిణం :** కలవందల లక్ష్మి స్రవంతి గారి ఆస్తి, **పడమర :** కొలుసు మునెయ్య, **ఉత్తరం :** డొంక. **విస్తీర్ణం : ఎ.1.10 సెంట్లకు సమానమైన 0.445 హెక్టార్లు.**

**ఆస్తి నెం.2: ఆస్తి యజమాని : శ్రీమతి కలవందల లక్ష్మి స్రవంతి : ఐటమ్ నెం.1:-** కృష్ణాజిల్లా, గన్నవరం మండలం & సబ్ రిజిస్ట్రీ, టెంపల్లి గ్రామం & గ్రామ పంచాయితీ, ఆర్.ఎస్.నెం.211 లోని ఎ.1.00 సెంట్లు (0.405 హెక్టార్లు) విస్తీర్ణం గల యావత్తు ఆస్తి శ్రీమతి కలవందల లక్ష్మి స్రవంతి గారి పేరున కలదు. **(సేల్ డీడ్ నెం.6076/2006, తేది.16.10.2006 ప్రకారం) హద్దులు : తూర్పు:** డొంక, **దక్షిణం :** యేలేశ్వరపు నాగ శ్రీవాణి, **పడమర :** కొల్లూరి రమేష్ బాబు, **ఉత్తరం :** ఇంటి వెంకట సత్యనారాయణ. **విస్తీర్ణం : ఎ.1.00 సెంట్లకు సమానమైన 0.405 హెక్టార్లు.**

**ఐటమ్ నెం.2:-** కృష్ణాజిల్లా, గన్నవరం మండలం & సబ్ రిజిస్ట్రీ, టెంపల్లి గ్రామం & గ్రామ పంచాయితీ, ఆర్.ఎస్.నెం.213/9 లోని ఎ.0.63 సెంట్లు (0.225 హెక్టార్లు) విస్తీర్ణం గల యావత్తు ఆస్తి శ్రీమతి కలవందల లక్ష్మి స్రవంతి గారి పేరున కలదు. **(సేల్ డీడ్ నెం.6370/2006, తేది.01.11.2006 ప్రకారం) హద్దులు : తూర్పు :** డొంక, **దక్షిణం :** కలవందల లక్ష్మి స్రవంతి గారి ఆస్తి, **పడమర:** కొలుసు శ్రీమన్నారాయణ మొ॥, **ఉత్తరం :** డొంక. **విస్తీర్ణం : ఎ.0.63 సెంట్లకు సమానమైన 0.225 హెక్టార్లు.**

**ఐటమ్ నెం.3:-** కృష్ణాజిల్లా, గన్నవరం మండలం & సబ్ రిజిస్ట్రీ, టెంపల్లి గ్రామం & గ్రామ పంచాయితీ, ఆర్.ఎస్.నెం.211 లోని ఎ.0.51 సెంట్లు (0.206 హెక్టార్లు) విస్తీర్ణం గల యావత్తు ఆస్తి శ్రీమతి కలవందల లక్ష్మి స్రవంతి గారి పేరున కలదు. **(సేల్ డీడ్ నెం.6369/2006, తేది.01.11.2006 ప్రకారం) హద్దులు : తూర్పు :** కలవందల లక్ష్మి స్రవంతి గారి ఆస్తి, **దక్షిణం :** పొట్లూరి జయనాగ భారతి గారికి యేలేశ్వరపు నాగ శ్రీవాణి గారు అమ్మిన ఆస్తి, **పడమర :** కొలుసు శ్రీమన్నారాయణ, **ఉత్తరం :** జొన్నలగడ్డ గోపాలం. **విస్తీర్ణం : ఎ.0.51 సెంట్లకు సమానమైన 0.206 హెక్టార్లు.**

**మొత్తం ఐటమ్ నెం.1 నుండి ఐటమ్ నెం.3 వరకు ఎ.2.14 సెంట్లు విస్తీర్ణం గల ఇండస్ట్రియల్ భూమి & భవనం.**

తేది : 04-12-2024, ప్రదేశం: విజయవాడ — అధీకృత అధికారి, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్

5-12Pg5exN.qxd:5-12Pg5exN.qxd 01/01/01 7:18 AM Page 1



# పిఎస్ఎల్వి-సి59 ప్రయోగం వాయిదా

## • సాంకేతిక వైఫల్యమే కారణం • నేటి సాయంత్రం 4.12 గంటలకు ప్రయోగిస్తాం: ఇస్రో • ఉపగ్రహ శ్రేణి ప్రోబా3లోనే సమస్య?



**శ్రీహరికోట (తడ), డిసెంబరు 4 ప్రభాతవార్త:** శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రం నుంచి బుధవారం సాయంత్రం 4.08 గంటలకు జరగాల్సిన పిఎస్ఎల్వి-సి59 రాకెట్ ప్రయోగం వాయిదా పడింది. యూరోపియన్ స్పేస్ ఏజన్సీకి చెందిన ఉపగ్రహాలను ఈ రాకెట్ ద్వారా అంతరిక్షంలోకి ప్రవేశపెట్టాల్సి ఉంది. అయితే ఈసా ఉపగ్రహ శ్రేణి ప్రోబా3లో సాంకేతిక లోపం తలెత్తడంతో ప్రయోగాన్ని 28 నిమిషాల ముందు నిలిపివేశారు. పిఎస్ఎల్వి-సి59 కౌంట్ డౌన్‌ను కూడా శాస్త్రవేత్తలు ఆపేశారు. ఈసా శాస్త్రవేత్తలు తమ ఉపగ్రహంలో సాంకేతిక లోపాన్ని గుర్తించి సకాలంలో ప్రయోగాన్ని వాయిదా వేయడం వల్ల ఇస్రోకు కూడా ఎంతో మేలయింది. పిఎస్ఎల్వి-సి59 రాకెట్ ప్రయోగానికి సంబంధించి మంగళవారం మధ్యాహ్నం నుంచి కౌంట్‌డౌన్‌ను ప్రారంభించారు. రెండు, నాలుగు దశలలో ద్రవ ఇంధనాన్ని దాదాపు నింపేశారు. అనంతరం ఈ ప్రయోగ వీక్షణకు మిషన్ కంట్రోల్ సెంటర్లో శాస్త్రవేత్తలు సిద్ధమయ్యారు. ఇస్రో పిలుపు మేరకు దూర ప్రాంతాల నుంచి సైతం వచ్చిన సందర్శకులు వీక్షకుల గ్యాలరీలో ఆకాశం వైపు చూస్తున్నారు. అదే సమయాన ప్రయోగం వాయిదా పడినట్లు అధికారికంగా ప్రకటించారు. ఈ ప్రయోగాన్ని తిరిగి గురువారం సాయంత్రం 4.12 గంటలకు జరుపుతామని ఇస్రో ప్రకటించింది. వాస్తవానికి బుధవారం ఉదయం నుంచే ఇక్కడ చిరు జల్లులతో మొదలై ఒక దశలో భారీ వర్షం కూడా కురిసింది. ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ ఆన వాయితీగా శ్రీహరికోట సమీపంలోని సూళ్లూరు పేట చెంగాళమ్మ ఆలయానికి దర్శనం కోసం వచ్చినప్పుడుకూడా గొడుగులతోనే ఆయన ప్రవేశించారు. ఈ వర్షం కారణంగా ప్రయోగం ఆపేది లేదని కూడా ఛైర్మన్ స్పష్టం చేశారు. అయితే అనంతరం వర్షం కారణం కాకుండా సాంకేతిక లోపంవలన పిఎస్ఎల్వి-సి59 వాయిదా పడింది. దీనితో అటు యూరోపియన్ శాస్త్రవేత్తలు, ఇటు ఇస్రో శాస్త్రవేత్తలు, సందర్శకులు సైతం నిరాశ చెందారు. వర్షాన్ని తట్టుకొని ఎంతో దూరం నుంచి తరలివచ్చిన విద్యార్థులు చివరికి ఉసూరుమంటూ వెనుతిరగక తప్పలేదు.

**రాకెట్ ప్రయోగాలు వాయిదాలు కొత్త కాదు**

శ్రీహరికోట నుంచి గతంలో కూడా కొన్ని రాకెట్ ప్రయోగాలు చివరి నిమిషంలో వాయిదా పడ్డాయి. అయితే విదేశీ ఉపగ్రహంలో సాంకేతిక లోపం కారణంగా చివరి క్షణాల్లో వాయిదా పడిన సంఘటన ఇదే కావడం విశేషం. గతంలో కౌంట్‌డౌన్ సమయంలో తలెత్తిన అవరోధాలు, కొన్ని కీలక సమయాల్లో లీకేజిలు వంటివి గుర్తించి ప్రయోగాలు వాయిదా వేశారు. 2001లోజిఎస్ఎల్వి తొలిప్రయోగం ఇదేవిధంగా వాయిదా పడింది. ఆఖరు క్షణాల్లో రాకెట్లో ఏర్పాటు చేసి ఉన్న సూపర్ కంప్యూటర్ గుర్తించి ఆ ప్రయోగాన్ని నిలిపివేసింది. అప్పట్లో అంతరిక్ష శాస్త్రవేత్త, మాజీ రాష్ట్రపతి అబ్దుల్‌కలాం షార్‌ను చేరుకుని స్వయంగా సాంకేతిక లోపాన్ని సరిదిద్ది మూడువారాల్లో తిరిగి విజయవంతంగా ప్రయోగించేలా చేశారు. అనంతరం కూడా కొన్ని పిఎస్ఎల్వి రాకెట్ ప్రయోగాలు కూడా శాస్త్రవేత్తలు వాయిదాలు వేసి మళ్లీ విజయవంతం చేశారు. ఈ ప్రయోగం సైతం గురువారం సాయంత్రం సక్సెస్ చేసి తీరుతామని శాస్త్రవేత్తలు గట్టి ధీమాతో ఉన్నారు.





# బిబిసి ప్రభావశీలుర మహిళల్లో పూజాశర్మ

**న్యూఢిల్లీ, డిసెంబరు 4:** ప్రపంచ ప్రసిద్ధ టివి బిబిసి ఈ ఏడాది విడుదల చేసిన వందమంది స్ఫూర్తిదాయక, ప్రభావశీలుర మహిళల జాబితాలో పూజా శర్మ అనే మహిళస్థానం సాధించింది. మూడేళ్లలో ఇప్పటివరకూ ఆమె నాలుగువేలకుపైగా మృతదేహాలకు అంత్యక్రియలు నిర్వహించారు. భారత సంతతి వ్యోమగామి సునీతా విలియమ్స్, ఒలింపిక్ అథ్లెట్లు రెబెకా ఆండ్రేడ్, అల్లిసన్ ఫెలిక్స్, భారత స్టార్ రెజ్లర్ వినేశ్‌ఫొగట్ వంటి వారు ఈ జాబితాలో ఉన్నారు. పూజా శర్మ 1996 జులై ఏడున ఢిల్లీలోని ఒక మధ్యతరగతి కుటుంబంలో జన్మించింది. 2022లో వారి కుటుంబంలో అనూహ్య ఘటన జరిగింది. అనారోగ్యం బారినపడి తన తల్లి ప్రాణాలు విడిచింది. దీనికితోడు తన అన్నను పాతకక్షలతో ఆమె కళ్లముందే దారుణంగా హత్యచేసారు. ఆ షాక్‌లో ఆమె తండ్రి కోమాలోకి వెళ్లిపోయారు. తన సోదరుడి అంత్యక్రియలు చేయడానికి ఎవరిని అడిగినా ముందుకురాలేదు. దీనితో ఆమే స్వయంగా అంత్యక్రియలు నిర్వహించింది. అప్పటినుంచి ఎవ్వరయినాసరే వారికి అంత్యక్రియలు తానే నిర్వహించాలని ధృఢ నిర్ణయం తీసుకుంది. మృతులు ఏమతానికి చెదినవారైతే ఆ సాంప్రదాయం ప్రకారమే దహన సంస్కారాలు నిర్వహిస్తోంది. బ్రైట్‌ది సోల్ ఫౌండేషన్‌పేరిట ఎన్జీవో స్థాపించింది.

పర్యావరణ సంక్షేమం, వృద్ధాప్య సంరక్షణ, అనాథ పిల్లలకు నివాసం విద్య వంటి వాటికోసం ఈఎన్జీవో కృషిచేస్తోంది. హెచ్ఐవి కౌన్సిలర్ ఉద్యోగం త్యజించింది. తాతయ్య సైనికుడి విదులు నిర్వహించారు. ఆమె అమ్మమ్మకు పింఛన్‌వస్తుంది. ఆసొమ్ము మరికొందరి ఆర్థిక సాయంతో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తోంది. పూజకు ఇన్‌స్టాలో 3.50 లక్షలమంది ఫాలోవర్లు ఉన్నారు.



## హెచ్1బి వీసాలపై
# ఇమిగ్రేషన్ తాజా అప్‌డేట్

**న్యూఢిల్లీ,డిసెంబరు 4:** భారతీయులంతా ఎంతో ఉత్కంఠతో ఎదురుచూసే హెచ్‌వన్‌బీ వీసాలకు సంబంధించిన అప్‌డేట్ అమెరికా ఇమిగ్రేషన్‌శాఖ విడుదలచేసింది. హెచ్‌వన్‌బికి ఎంపిక కానివారికి మరికొన్ని రోజుల్లో ఆన్‌లైన్‌లో సమాచారం అందిస్తామని తెలిపింది. వీటిని పంపించడం పూర్తయిన తర్వాత ఎంపికకానివారికి స్టేటస్ సందేశాలు ఆన్‌లైన్‌లో కూడా అందుబాటులో ఉంచుతామని వెల్లడించింది. హెచ్‌వన్‌బి వీసా పిటిషన్ దాఖలుప్రక్రియ ఈ ఏడాది జూన్30తో ముగిసింది. అయితే 30వ తేదీ ఆదివారం కావడంతో జులై ఒకటిన దాఖలయిన పిటిషన్లను కూడా గడువులోగా దరఖాస్తు చేసినట్లుగానే పరిగణిస్తామనియుఎస్‌సిఐఎస్ వెల్లడించింది. వీసాపరిమితినుంచి మినహాయింపు కలిగిన పిటిషన్ల స్వీకరణ పరిశీలన కొనసాగుతుందని స్పష్టంచేసింది. ముఖ్యంగా హెచ్‌వన్‌బి వీసాతో అమెరికాలోపనిచేస్తున్న నిపుణుల ఉద్యోగ నిబంధనలు సంస్థ మార్పువంటి తదితర కారణాలతో దాఖలుచేసే పిటిషన్లను అనుమతిస్తామని తెలిపింది. వివిధ దేశాలకు చెందిన వృత్తినిపుణులసేవలు వినియోగించుకోవాలని భావించే అమెరికా సంస్థలు వీసాలను స్పాన్సర్‌చేస్తాయి. ఇందుకోసం ప్రతి ఏటా 85 వేల హెచ్‌వన్‌బి వీసాలను అమెరికా జారీ చేస్తోంది. వీటిలో 65 వేల వీసాలు రెగ్యులర్ పరిమితికిందకాగా మరో 20 వేల వీసాలను తమ దేశంలో అడ్వాన్స్ డిగ్రీలుచేసినవారికి మాత్రమే ఇస్తుంది. అయితే గూగుల్, ఇన్ఫోసిస్, అమెజాన్, ఐబిఎం వంటి సంస్థలు దిగ్గజ అమెరికన్ సంస్థలు ఈ వీసాల సంఖ్యను ఇటీవల తగ్గించుకుంటున్నట్లు డేటా వివరాలు స్పష్టంచేస్తున్నాయి.

# సంభాల్ సరిహద్దుల్లో రాహుల్ నిలిపివేత



**ఘజియాబాద్, డిసెంబరు 4:** పురావస్తుశాఖ సర్వేచేస్తున్న సంభాల్ మసీదు ప్రాంతంలో పర్యటించేందుకు వెళుతున్న ఎఐసిసి నాయకుడు లోక్‌సభలో ఇండియా కూటమి నాయకుడు రాహుల్‌గాంధీని పోలీసులు నిలువరించారు. శాంతిభద్రతల సమస్య ఉత్పన్నం అవుతుందని అందువల్లనిషేధిత ప్రాంతంలోనికి అనుమతులు ఇవ్వడంలేదని పోలీసులు తెలిపారు. ఘాజిపూర్ సరిహద్దుల్లోనే బుధవారం రాహుల్‌ను అడ్డగించారు. తాను ఒక్కడినే సంభాల్‌కు వెళతానన్నా కూడా పోలీసులు అనుమతించలేదని ఆరోపించారు. ఒక విపక్ష నాయకుడిగా తనను అనుమతించాలని, ఆప్రాంతంలో పర్యటించేందుకు తనకు రాజ్యాంగపరమైన హక్కు ఉందని అన్నారు. రాహుల్‌తోపాటు వయనాడ్ ఎంపి ఆయన సోదరి ప్రియాంక గాంధీ వాద్రా కూడా ఆయన వెంట సంభాల్‌కు బయలుదేరితే ఘాజిపూర్ సరిహద్దుల్లోనే అడ్డుకున్నారు. ప్రియాంకమాట్లాడుతూ రాహుల్‌గాంధీ రాజ్యాంగ బద్ధమైన పదవిలో ఉన్నారని, ఆయనకు ఆప్రాంతం సందర్శించే హక్కు రాజ్యాంగపరంగా సంక్రమించిందేనని, బాధిత కుటుంబాలను కలుసుకునేందుకు ఆయను అనుమతించాలని అన్నారు. సంభాల్‌లో నిషేధాజ్ఞలు ఉన్నాయని అందువల్లనే ఆయన్ను నియంత్రించామని జిల్లా పోలీస్ అధికారులు చెపుతున్నారు. తాను ఒక్కడినే సంభాల్‌కువెళ్లేందుకు సిద్ధమేనని అయినా కూడా తనను అడ్డగించారని రాహుల్ ధ్వజమెత్తారు.

ప్రియాంకతో పాటు ఇతర సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఘాజీపూర్ సరిహద్దులకు బుధవారం ఉదయమే చేరుకున్నారు. అప్పటికే అక్కడ భారీ ఎత్తున పోలీసులు మోహరించారు. బారికేడ్లు ఏర్పాటుచేసి వీరి కాన్వాయ్‌ను ముందుకు పోకుండా అడ్డుకున్నారు. భారతీయ నాగరిక్ సురక్షా సంహిత బిఎన్ఎస్ఎస్ పరిధిలోసెక్షన్ 163 ప్రకారం నిషేధిత ఆంక్షలున్నాయని, అందువల్ల ఆయన్ను అనుమతించలేమని అధికారులు వెల్లడించారు. సంభాల్ జిల్లా మేజిస్ట్రేట్ రాజేంద్ర పెన్సియా ముందురోజే గౌతమ్‌బుద్ధనగర్, ఘజియాబాద్ ఎస్పీలకు లేఖరాసారు.

అమ్రోహా, బులంద్‌షహర్‌జిల్లాల్లో నిషేధిత ఆంక్షలు ప్రవేశపెట్టాలనికోరారు. కలెక్టర్‌జారీ చేసిన నిషేధిత ఉత్తర్వులతోనే తాము రాహుల్ గాంధీ బృందాన్ని యుపి గేట్‌వద్ద అడ్డగించినట్లు ఘజియాబాద్ పోలీస్ కమిషనర్ అజయ్‌మిశ్రా తెలిపారు. గతనెల 19వ తేదీ నుంచి సంభాల్ మసీదువద్ద ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ముఘల్‌ప్రాంత మసీదును సర్వేచేయాలని కోర్టు ఉత్తర్వులు జారీచేయడంతో ఈ ఘర్షణ ప్రనారంభం అయింది. హరిహర్ దేవాలయాన్ని కూల్చివేసి మసీదునిర్మించారని ఆరోపణలున్నాయి. షాహి జమ ఆ మసీదులో రెండోసారి సర్వేజరుగుతున్న సందర్భంగానే ఘర్షణలు చెలరేగాయి. నలుగురు చనిపోయారు. అనేక మంది తీవ్ర గాయాలపాలయ్యారు.

# 2025లో వ్యోమగాములు లేని గగన్‌యాన్
## షార్ నుంచే రోబోతో అంతరిక్ష యానం: ఇస్రో ఛైర్మన్ సోమనాథ్

**శ్రీహరికోట (తడ), డిసెంబరు 4 ప్రభాతవార్త:** వచ్చే ఏడాది మొదటి భాగంలోనే వ్యోమగాములు లేని గగన్‌యాన్ ప్రయోగం శ్రీహరికోట నుంచి జరుపుతున్నట్లు ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ పేర్కొన్నారు. బుధవారం ఉదయం ఆయన సూళ్లూరుపేటలో మీడియాతో మాట్లాడారు. పిఎస్ఎల్వి-సి59 రాకెట్ ప్రయోగం ఒక భిన్నమైనదని ఆయన చెప్పారు. గతంలో సూర్య పరిశోధనల కోసం ఆదిత్య-ఎల్1ను ఇస్రో స్వయంగా రూపొందించి ప్రయోగించిందని, లాగ్రాంజ్ పాయింట్ వద్ద ఆదిత్య ఇప్పటికీ సూర్య పరిశోధనలు చేస్తోందన్నారు. ప్రస్తుతం పూర్తి కమర్షియల్ ఉపగ్రహాలు యూరోపియన్ స్పేస్ ఏజన్సీకి చెందిన ప్రోబా3ని శ్రీహరికోట నుంచి ప్రయోగిస్తున్నామని, ఇది కూడా సూర్యుని రహస్యాలు తెలుసుకునేందుకు ఉపయోగపడుతుందన్నారు. ఎన్ఎస్ఐఎల్ సహకారంతో ఈ ఒప్పందం కుదిరి విదేశీ ఉపగ్రహాలను ప్రయోగిస్తున్నామని సోమనాథ్ చెప్పారు. ఈ ప్రయోగం ప్రత్యేకమైనదని, భూమికి 60వేల కిలోమీటర్ల దూరంలోని అంతరిక్ష కక్ష్యలో మొట్టమొదటిసారి ప్రవేశిస్తుందన్నారు. అంతదూరం నుంచి కూడా శాస్త్రవేత్తలకు విలువైన సమాచారాన్ని అందించే ఉపగ్రహం ప్రయోగిస్తున్నట్లు చెప్పారు. త్వరలోనే షార్ నుంచి పిఎస్ఎల్వి-సి60 రాకెట్‌ను ప్రయోగిస్తున్నామన్నారు. ఇందుకు సంబంధించి శాటిలైట్ తయారవుతుందన్నారు. అంతరిక్షంలో స్పేస్ స్టేషన్‌ను ఇస్రో స్వయంగా రూపొందిస్తోందని, భవిష్యత్‌లో చంద్రయాన్‌కు సంబంధించి మరిన్ని ప్రయోగాలు ఉంటాయని కూడా ఛైర్మన్ ఈ సందర్భంగా చెప్పారు.

# 36 యేళ్ల జైలుజీవితం నుంచి 104 యేళ్ల వృద్ధుడికి విముక్తి



**కోల్‌కత్తా, డిసెంబరు 4:** సుదీర్ఘకాలం జైలుశిక్ష అనుభవించిన శతాధిక వృద్ధుడికి విముక్తి లభించింది. పశ్చిమబెంగాల్‌లోని మాల్డా కరెక్షనల్ హోంనుంచి 104 ఏళ్ల ఖైదీకి జైలుజీవితంనుంచి విముక్తి లభించింది. ఇపుడు తన కుటుంబంతో కలిసి తోటమాలిపనులు చేసుకుంటానని చెపుతున్నాడు. రస్కిత్ మోండల్ 36 యేళ్లక్రితం అంటే 1988లో ఒక భూవివాదంలో తనసోదరుడిని హత్య చేసిందుకుగాను జైలుశిక్ష పడింది. ఏడాది పాటు బెయిల్‌పై ఉన్నప్పటికీ తిరిగి మళ్లీ జైలుకు వెళ్లాడు. సెషన్స్‌కోర్టు, హైకోర్టు ఆతని అభ్యర్థనలను తిరస్కరించడంతో మళ్లీ జైలుకే వెళ్లాల్సి వచ్చింది. మాల్డాజిల్లాలోని మానిక్‌చక్‌ప్రాంతానికి చెందిన మోండల్ జైలుబయట మీడియాతో మాట్లాడుతూ ఇక తన పూర్తికాలాన్ని తోటమాలిపనికి మొక్కలు పెంచడానికి కుటుంబసభ్యులతో గడిపేందుకు వెచ్చిస్తానని చెప్పాడు. తనకు ఇపుడు 108 ఏళ్లని చెపితే ఆయన కుమారుడు మాత్రం 104 ఏళ్లని చెప్పాడు. జైలు అధికారులు కూడా 104 ఏళ్లు అని నిర్ధారించారు. అయితే తనకు ఎన్నేళ్లు జైలులో ఉన్నానన్నది చెప్పలేనని వృధాప్యం వల్ల గుర్తులేదన్నారు. సుప్రీంకోర్టు ఉత్తర్వులతో తన తండ్రి విడుదలయ్యారని మోడల్‌కుమారుడు చెప్పాడు. కొన్నేళ్ల జైలుశిక్ష తర్వాత ప్రతి ఖైదీకి విముక్తి పొందే హక్కు ఉందని జైలుజీవితంలో మంచి రిమార్కులు సాధిస్తే సత్వర విడుదలకు వీలవుతుందన్నారు. అందువల్లనే సుప్రీం తన తండ్రిని విడుదలచేసిందన్నారు. శతాధికవృద్ధులు అత్యంత అరుదుగా మాత్రమే జైలులో ఉంటారని ఈసందర్భంగాజైలు అధికారులు తెలిపారు.

# ఇజ్రాయెల్ దళాలు పాలస్తీనా నుండి వైదొలగాలి



## ఐరాస సర్వసభ్య సమావేశంలో తీర్మానం

**న్యూయార్క్, డిసెంబరు 4:** తమ భూభాగాలను ఇజ్రాయెల్ ఆక్రమించుకోవడం చట్టవిరుద్ధమని ప్రకటించాలని అంతర్జాతీయ న్యాయస్థానాన్ని పాలస్తీనా కోరుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పాలస్తీనా భూభాగాన్ని ఇజ్రాయెల్ దళాలు వీడాలంటూ ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో తీర్మానం ప్రవేశపెట్టారు. 1967 నుంచి తూర్పు జెరూసలెం సహా పలు ప్రాంతాలను ఇజ్రాయెల్ ఆక్రమించడంపై శాంతియుత పరిష్కారం కోరుతూ ప్రవేశపెట్టిన ముసాయిదా తీర్మానంపై ఐక్యరాజ్యసమితిలో ఓటింగ్ నిర్వహించారు. కాగా దీనికి అనుకూలంగా భారత్‌తో సహా 157 దేశాలు ఓటు వేశాయి. అమెరికా, ఇజ్రాయెల్, అర్జెంటీనా సహా ఇతర 8 దేశాలు ఈ తీర్మానానికి వ్యతిరేకంగా ఓటేశాయి. కాగా ఉక్రెయిన్, ఉరుగ్వే, పరాగ్వే, జార్జియా, ఈక్వెడార్, చెకియా, కామెరూన్ వంటి దేశాలు ఓటింగ్‌కు దూరంగా ఉన్నాయి. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలకు ముగింపు పలికి, శాశ్వత శాంతిని నెలకొల్పాలని ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో భారత్ పునరుద్ఘాటించింది. ఇజ్రాయెల్ ఆక్రమిత పాలస్తీనా భూభాగాల్లో సైనిక దాడులు, విధ్వంసం, ఉగ్రవాద, హింసాత్మక చర్యలను తక్షణమే నిలిపివేయాలని ఈ తీర్మానం స్పష్టం చేసింది. ఆ ప్రాంతాల నుంచి వైదొలగాలని ఇజ్రాయెల్‌ను డిమాండ్ చేసింది. 1947లో అప్పటికి బ్రిటిష్ పాలనలో ఉన్న పాలస్తీనాకు రెండుగా విభజించి అరబ్బులకు పాలస్తీనా, యూదులకు ఇజ్రాయెల్ ఏర్పాటు చేయాలని ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ తీర్మానించింది. అప్పటికి బ్రిటిషర్ల అధీనంలో ఉన్న భూభాగంలో 55 శాతం ఇజ్రాయెల్‌కు, 45 శాతం పాలస్తీనాకు ఇవ్వాలని నిర్ణయించారు. యూదులు ఈ ప్రతిపాదనకు అంగీకరించగా, పాలస్తీనావాసులు ససేమిరా అన్నారు. దీంతో ఐక్యరాజ్యసమితి ప్రతిపాదన అమలుకు నోచుకోలేదు.

ఇంతలో ఇజ్రాయెల్ యూదులు అధికంగా ఉండే ప్రాంతాన్ని స్వతంత్ర దేశంగా ప్రకటించుకుంది. వెంటనే చుట్టూ ఉన్న ఇతర అరబ్ దేశాలతోపాటు పాలస్తీనీయులు ఇజ్రాయెల్‌పై యుద్ధం ప్రకటించారు. ఆ యుద్ధంలో ఇజ్రాయెల్ నెగ్గి మరింత భూభాగాన్ని సొంతం చేసుకుంది. తర్వాత జరిగిన అరబ్ యుద్ధాల్లోనూ విజయం సాధించడంతో ఇజ్రాయెల్ భూభాగం పెరుగుతూ పోయింది. పాలస్తీనీయులు ఇజ్రాయెల్‌లో వెస్ట్ బ్యాంక్, గాజాలాంటి కొన్ని ప్రాంతాలకే పరిమితం కావాల్సి వచ్చింది. పాలస్తీనా, ఇజ్రాయెల్‌ల మధ్య సరిహద్దుల విషయంలో ఘర్షణలు చెలరేగాయి.

దీంతో 57 ఏళ్ల క్రితం ఇజ్రాయెల్ ఆక్రమణలో ఉన్న తమ భూభాగాలను తిరిగి అప్పగించి ప్రత్యేక దేశంగా పాలస్తీనాను ఏర్పాటు చేయాలని ఆ దేశం కోరుతోంది. కాగా ప్రస్తుతం ఇరుదేశాల మధ్య యుద్ధం కొనసాగుతోంది.





## భారత్ విదేశీరుణం
# 647 బిలియన్ డాలర్లు!

**న్యూఢిల్లీ, డిసెంబరు 4:** భారత దేశ విదేశీ రుణం 31 బిలియన్‌డాలర్లుపెరిగి మొత్తం రుణం 646.79 బిలియన్ డాలర్లకు చేరిందని ప్రపంచ బ్యాంకు వెల్లడించింది. 2022లో వడ్డీచెల్లింపులు 15.08 బిలియన్ డాలర్లనుంచి పెరిగి 2023లో అదికాస్తా 22.54 బిలియన్ డాలర్లకు పెరిగిందని బ్యాంకు వివరించింది. 2023లో దీర్ఘకాలిక రుణస్టాక్‌లు ఏడుశాతం పెరిగి 498 బిలియన్ డాలర్లకు చేరుకోగా 2023లో స్వల్పకాలిక రుణస్టాక్‌లు స్వల్పంగా క్షీణించి 126.32 బిలియన్ డాలర్లకు చేరినట్లు ప్రపంచ బ్యాంకు వెల్లడించింది.

ఈ నివేదికలోనే ఎగుమతుల్లో బాహ్యరుణ స్టాక్ 80శాతం వరకూ ఉంది. 2023 ఎగుమతుల్లో రుణసర్వీసింగ్‌కింద చూస్తే పదిశాతం వరకూ మాత్రమే ఉన్నట్లు ప్రపంచ బ్యాంకు సంతృప్తి వ్యక్తంచేసింది. ప్రపంచ బ్యాంకు విడుదలచేసిన అంతర్జాతీయ రుణనివేదికలో నికర రుణాలు 33.42 బిలియన్ డాలర్లు ఒక్క ఏడాదిలోనే ఉన్నాయి. 2023లో నిరకంగా ఈక్విటీల్లోకి విదేశీ రుణాలు 46.94 బిలియన్ డాలర్లకు చేరినట్లు బ్యాంకు తన నివేదికలో స్పష్టంచేసింది.

# దక్షిణకొరియా అధ్యక్షుడిపై అభిశంసన తీర్మానం



**సియోల్, డిసెంబరు 4:** దక్షిణకొరియా అధ్యక్షుడు యూన్‌సుక్ యోల్‌పై ఆదేశ పార్లమెంటులో ప్రతిపక్ష పార్టీలు అభిశంసన తీర్మానం ప్రవేశపెట్టాయి. పార్లమెంటులో మూడింటరెండు వంతుల సభ్యుల మద్దతు ఉంటేనే ఈ తీర్మానంనుంచి అధ్యక్షుడు గట్టెక్కుతారు. కనీసం ఆరుగురు రాజ్యాంగ న్యాయమూర్తులు ఇందుకు అనుకూలంగా ఓటువేయాల్సి ఉంటుంది. దక్షిణ కొరియా పార్లమెంట్‌లో 300 మంది సభ్యులున్నారు. అధనయక్షుడు అభిశంసన గట్టెక్కేందుకు 200మంది సభ్యుల కనీస మద్దతు అవసరం ఈ తీర్మానం శుక్రవారంలోపే ఓటింగ్‌కు తెస్తారని డెమొక్రటిక్‌పార్టీ సభ్యుడు కిమ్‌యోంగ్‌మిన్ అన్నారు. ప్రతిపక్షాలు దేశవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నాయనిఆరోపిస్తూ దక్షిణకొరియా అధ్యక్షుడు యూన్‌సుక్‌యోల్ ముందురోజే ఎమర్జెన్సీ మార్షల్‌లా విధించారు. దీనిపై తీవ్ర వ్యతిరేకత రావడంతోయూన్‌సుక్ తన ప్రకటన విరమించుకున్నా ఆయన తన పదవికీ రాజీనామాచేయాలని ప్రతిపక్షాలు డిమాండ్‌చేసాయి. ఈక్రమంలో మార్షల్‌లా అమలును వ్యతిరేకిస్తూ తీర్మానం తీసుకురాగా పార్లమెంట్ ఏకగ్రీవంగా ఆమోదించింది. అనంతరం మార్షల్‌లా అమలు చట్టవిరుద్ధం అంటూ స్పీకర్ ప్రకటించారు. తాజాగా ప్రతిపక్ష డెమొక్రటిక్‌పార్టీ దక్షిణకొరియా అధ్యక్షుడిపై పార్లమెంటులో అభిశంసన తీర్మానం ప్రవేశపెట్టారు. కాగా యూన్‌సుక్ యోల్ దక్షిణకొరియా అధ్యక్షపదవినుంచి వైదొలిగే యోచనలో ఉన్నట్లు సీనియర్ సలహాదారులు వెల్లడించారు.

# రైల్వే టికెట్లపై రూ.56,993 కోట్ల రాయితీ
## కేంద్రం భరిస్తుందన్న రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్



**న్యూఢిల్లీ, డిసెంబరు 4:** పార్లమెంట్ సమావేశాలు కొనసాగుతున్నాయి. తాజాగా జరిగిన లోక్‌సభ సమావేశాల్లో కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ కీలక విషయాలు వెల్లడించారు. అన్ని రకాల టికెట్లపై ఏటా రూ.56,993 కోట్ల రాయితీని కేంద్ర ప్రభుత్వం భరిస్తుందని తెలిపారు. ప్రశ్నోత్తరాల సమయంలో అశ్వినీ వైష్ణవ్ మాట్లాడుతూ ప్రతి రైల్వే టికెట్‌పై భారత రైల్వే 46 శాతం రాయితీ ఇస్తోంది. ఒక్కో ప్రయాణికుడు టికెట్‌పై రూ.100 వెచ్చించాల్సిన చోట రూ.54 మాత్రమే ఖర్చు పెట్టేలా చూస్తున్నాం. ఈ రాయితీ అన్ని తరగతుల ప్రయాణికులకు వర్తింపచేస్తున్నాం అని వివరించారు. అత్యంత వేగవంతమైన రైల్వే సేవలపై అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిచ్చారు. భుజ్, అహ్మదాబాద్‌ల మధ్య ఇప్పటికే నమో భారత్ రైలు సేవలను ప్రారంభించాం. ఈ రెండు ప్రాంతాల మధ్య 359 కిలోమీటర్లు ఉండగా కేవలం 5 గంటల 45 నిమిషాల్లో గమ్యస్థానాన్ని చేరుకోవచ్చు. భారత రైల్వే అందిస్తున్న సౌకర్యాలపై ప్రయాణికులు సంతృప్తి చెందుతున్నట్లు భావిస్తున్నాం అని కేంద్ర మంత్రి అన్నారు.

# ఇడి సమన్లపై హైకోర్టును ఆశ్రయించిన జార్ఖండ్ సిఎం సోరెన్



**రాంచి, డిసెంబరు 4:** ఇడి అధికారులు జారీచేసిన సమన్లను ఆదరించనందుకుగాను కోర్టులో స్వయంగా హాజరుకావాలని జారీచేసిన సమన్లపై జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్‌సోరెన్ హైకోర్టును ఆశ్రయించారు. స్థానిక కోర్టు బుధవారం స్వయంగా హాజరుకవాలని సమన్లు జారీచేసింది. ముఖ్యమంత్రిగా ప్రమాణంచేసిన సోరెన్ తనకు జారీ అయిన సమన్లను రద్దుచేయాలని లేదా స్టే విధించాలని కోరుతూ హైకోర్టును ఆశ్రయించారు. తమ విచారణకు హాజరుకావాలని వరుసగా ఎనిమిది సమన్లు జారీచేసినా స్పందించలేదని, అందువల్ల విచారణకు హాజరుకావాలని ఆదేశాలివ్వాలని స్పెషల్ ఎంపి ఎమ్మెల్యేకోర్టు గతనెల 25వ తేదీన ఇడి పిటిషన్‌వేసారు. దీనితో కోర్టు బుధవారం హాజరుకావాలని ఆదేశాలు జారీచేసింది. ఈ ఆదేశాలను సోరెన్ హైకోర్టులో సవాల్‌చేసారు. ఈ ఫిర్యాదు తొలుత చీఫ్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ కోర్టులో దాఖలుచేసారు. తదనంతరం ఎంపిఎమ్మెల్యే కోర్టుకు గత జూన్3వ తేదీ బదలాయించారు. వాస్తవానికి ఈ ఫిర్యాదును ఫిబ్రవరి 20న దాఖలుచేసారు. మనీలాండరింగ్‌నిరోధక చట్టం సెక్షన్ 63 నిఅనుసరించి ఐపిసి 174 ప్రకారం సోరెన్ ఇడి సమన్లను నిర్లక్ష్యంచేస్తున్నారని పిటిషన్ దాఖలుచేసింది.

# ఆర్మీపోస్ట్‌పై ఉగ్రవాదుల గ్రెనేడ్ల దాడి



**జమ్ము, డిసెంబరు 4:** జమ్ముకాశ్మీర్‌లోని పూంచ్ జిల్లాలోని ఆర్మీపోస్టుపై ఉగ్రవాదులు రెండు గ్రెనేడ్లను విసరడంతో ఉద్రిక్తత చోటుచేసుకుంది. రెండింటిలో ఒకటి పేలింది. అయితే ఎలాంటి హాని జరగలేదని ఆర్మీ వెల్లడించింది. దీనితో ఇపుడు భద్రతా దళాలు ఆప్రాంతంలో ముమ్మర గాలింపుచేపట్టారు. ఆర్మీక్యాంప్ వెనుకనే ఉన్న ఆర్మీపోస్ట్‌పై ఉగ్రవాదులు ఈగ్రనేడ్లు విసిరారు. వాటిలో ఒకటి పేలితే మరోటి పేలకుండా పక్కనపడిపోయింది. దీనితో వెంటనే నిపుణులు ఆ గ్రేనేడ్‌ను పేలకుండా నిర్వీర్యం చేసి గాలింపు చేపట్టారు. పేలిన గ్రేనేడ్ సేఫ్టీపిన్‌ను ఆర్మీ క్యాంప్ గోడపక్కన లభించింది. భారీ ఎత్తున గాలింపు వేగవంతంచేసారు. ఆర్మీ, పోలీసులు ఈప్రాంతంలో ఉగ్రవాదులను ఏరివేసేందుకు ప్రతి ప్రాంతాన్ని సునిశితంగా పరిశీలిస్తున్నారు.

5-12Pg6exHMNWJQE.qxd:5-12Pg6exHMNWJQE.qxd 01/01/01 8:51 AM Page 1



# 104 అంబులెన్స్‌లో రూ.175 కోట్లు దోపిడి, 108లో ఇంకెంత?

- సిబిఐ, సిఐడిలతో విచారణ చేయించాలి
- అరబిందో ఘోరమైన పాపాలు
- విజయ్‌సాయిరెడ్డి కుటుంబ సభ్యులకు ప్రత్యేక చట్టాలా?

ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి



**నెల్లూరు, డిసెంబర్ 4, ప్రభాతవార్త-వైద్యం** 1104, 108 అంబులెన్స్‌లను జీవీకే సంస్థ నుంచి 2019లో అరబిందో సంస్థ చేజిక్కించుకున్న నాటి నుండి ఆ సంస్థ కోట్లాది రూపాయలను దోచుకుందని తెలుగుదేశం పార్టీ సర్వేపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఆరోపించారు. బుధవారం నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి విలేకర్ల సమావేశం నిర్వహించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో సత్యం రామలింగరాజు, జీవీకే సంస్థలు 108 సర్వీసులను సమర్థవంతంగా దేశంలోనే రోల్ మోడల్‌గా నిలిచాయన్నారు. అరబిందో రంగంలోకి దిగినప్పటి నుంచి ప్రభుత్వం చెల్లించే నిర్వహణ ఖర్చులను అమాంతంగా రెట్టింపు చేశారని తెలియజేశారు. ట్రస్టు ఆధ్వర్యంలో వ్యాపారమయం చేసేసి, సేవను వదిలేసి దోపిడిలోకి వెళ్లిపోయిందన్నారు. 2019 వరకు ఒక్కో 108 అంబులెన్స్‌కు పాతదైనా, కొత్తదైనా నెలకు జీవీకేకి రూ.1.30లక్షలు చెల్లిస్తుంటే అరబిందో వచ్చిన తర్వాత పాత వాహనానికి రూ.2.28 లక్షలు, కొత్త వాహనానికి రూ.1.78 లక్షలకు పెంచారన్నారు. 104 అంబులెన్స్‌కు నెలకు రూ.1.80 లక్షలు చెల్లించేలా ప్రభుత్వం ఒప్పందం చేసుకుందని చెప్పారు. 104 అంబులెనన్స నిర్వహణకు సంబంధించి అరబిందో సంస్థ రూ.175 కోట్లు అదనంగా వసూళ్లు చేసిందని అధికారుల విచారణలో తేలిందని ఆయన వెల్లడించారు. ఒక్క 104 అంబులెన్స్‌లకు సంబంధించి రూ.175 కోట్లు దోచేస్తే.. ఇక 108 అంబులెన్స్‌ల విషయంలో ఎన్ని కోట్లు తిన్నారో లెక్క లేలడం లేదన్నారు. 108 సర్వీసులకు సంబందించి గోల్డెన్ అవర్ పాటించలేదని కూడా కాగ్ నివేదిక స్పష్టం చేసిందని సోమిరెడ్డి వివరించారు. రెండున్నరేళ్ల కాలంలో 34 లక్షలకు పైగా కేసులకు సంబంధించి 17.80 లక్షల మంది పేషెంట్ల విషయంలో గోల్డెన్ అవర్ పాటించలేదని వెల్లడించిందని చంద్రమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రమాదానికి గురైన బాధితుడు గంట లోపు ఆసుపత్రికి చేరితే గోల్డెన్ అవర్‌గా వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ పరిగణిస్తుందని తెలిపారు. అంబులెన్స్‌కు నెలకు రూ.లక్ష అదనంగా తీసుకుంటున్నా 67 శాతం కంటే ఎక్కువ కేసుల్లో గోల్డెన్ అవర్‌లో ఆసుపత్రికి చేర్పించడంలో నిర్లక్ష్యం చేశారని మండిపడ్డాడు. 108 సర్వీసులకు 731 అంబులెన్స్‌లు ఉంటే సరైన నిర్వహణ సరిగా లేక రోజుకు సుమారు 150 వాహనాలను ఐడిల్‌గా పెట్టి సేవలకు వినియోగించలేదు. ఒక్కో అంబులెన్స్ రోజుకు కనీసం 4 కేసులకు అటెండ్ కావాలి. ఈ లెక్కన 150 వాహనాలను నడపకపోతే ఎంత మందికి 108 సేవలు దూరమయ్యాయని ఆరోపించారు. ఒక వ్యక్తిని మరో వ్యక్తి చంపితే పాత ఐపీసీ సెక్షన్ 302 చట్టం ప్రకారం జైలుకు పంపి జీవితఖైదు విధిస్తారు. కొన్ని కేసుల్లో మరణశిక్షలు పడిన సందర్భాలు ఉన్నాయి. దర్యాప్తు సంస్థల నివేదికలన్నీ పరిశీలించిన తర్వాత 2.5 ఏళ్ల కాలంలో సుమారు 34 లక్షల కేసులకు సంబంధించి 17.80 లక్షల మందిని గోల్డెన్ అవర్‌లో ఆసుపత్రులకు తరలించలేకపోయారని విచారణలో తేలిందని వివరించాడు. ఆ 17.80 లక్షల మందిలో ఎన్ని ప్రాణాలు గాలిలో కలిసిపోయాయో తెలియడం లేదని సోమిరెడ్డి అన్నాడు. ట్రస్టు పేరుతో 104, 108 అంబులెన్స్ బాధ్యతలను అరబిందో చేపట్టి సుమారు రూ.400 కోట్లు వరకు దోచేయడంతో పాటు ఎందరో అమాయకుల ప్రాణాలు బలితీసుకుంది.

# చరిత్ర, సంస్కృతి, కళలు ప్రతిబింబించేలా 'కృష్ణవేణి సంగీత నీరాజనం'



మీడియా సమావేశంలో కందుల దుర్గేష్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పర్యాటక, సాంస్కృతిక శాఖల సంయుక్త ఆధ్వర్యంలో డిసెంబర్ 6,7,8 తేదీల్లో విజయవాడ తుమ్మల పల్లి క్షేత్రయ్య క్షేత్రంలో కార్యక్రమం: మంత్రి కందుల దుర్గేష్

**విజయవాడ, డిసెంబర్ 4 ప్రభాతవార్త ప్రతినిధి :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పర్యాటక, సాంస్కృతిక శాఖల సంయుక్త ఆధ్వర్యంలో భారతదేశ సాంస్కృతిని, చరిత్రను, ప్రాచుర్యంలో లేని ప్రాంతాలను, స్థానికంగా ప్రఖ్యాతి పొందిన సంగీతం, నృత్య ప్రతిభను ప్రపంచానికి తెలియజేయాలన్న ఉద్దేశంతో డిసెంబర్ 6,7,8 తేదీల్లో విజయవాడలో కృష్ణవేణి సంగీత నీరాజనం కార్యక్రమం చేపట్టబోతున్నామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. బుధవారం విజయవాడలోని ఘంటసాల వెంకటేశ్వరరావు ప్రభుత్వ సంగీత నృత్య కళాశాలలో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి కందుల దుర్గేష్ కృష్ణవేణి సంగీత నీరాజనం కార్యక్రమం వివరాలు వెల్లడించారు. విజయవాడలోని తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో పెద్ద ఎత్తున జరిగే కార్యక్రమానికి కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్, కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ హాజరవుతారని తెలిపారు. అదే విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి కళాకారులు కార్యక్రమానికి వస్తారని ఈ నేపథ్యంలో కృష్ణవేణి సంగీత నీరాజనం కార్యక్రమంలో రాష్ట్ర ప్రజలందరూ పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. గడిచిన ఐదేళ్లలో కుంటుపడిన రాష్ట్ర సంస్కృతి, కళలు, ఇతర కార్యక్రమాలను పునప్రారంభిద్దామన్నారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ కళలకు కాణాచి అయిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కళా, సాంస్కృతిక వైభవాన్ని పునరుజ్జీవింపజేసేందుకు నిర్వహిస్తున్న అద్భుతమైన కార్యక్రమంగా కృష్ణవేణి సంగీత నీరాజనం కార్యక్రమాన్ని అభివర్ణించారు. ప్రారంభోత్సవ కార్యక్రమం ఇప్పటికే రాష్ట్రంలోని రాజమండ్రి, కర్నూలు, మంగళగిరి, శ్రీకాకుళం లాంటి ప్రాంతాల్లో నిర్వహించడం జరిగిందని తెలిపారు. భారతదేశంలో అనాదిగా పరిఢవిల్లుతున్న కళలు, సంస్కృతిని ప్రజలందరికీ తెలియజేసి పునరుత్తేజం పొందాలన్న ఉద్దేశంతో రాష్ట్ర సహకారంతో కేంద్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పర్యాటక శాఖకు సంబంధించి ప్రాచుర్యంలో లేని ప్రాంతాలను ప్రపంచానికి తెలియపరుస్తామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల చొరవతో, పర్యాటక శాఖ కృషితో కేంద్ర ప్రభుత్వం సాస్కి(స్పెషల్ అసిస్టెన్స్ ఫర్ కేపిటల్ ఇన్వెస్ట్‌మెంట్) పథకం ద్వారా పర్యాటక రంగానికి దాదాపు రూ.177 కోట్లు కేటాయించిందన్నారు. ఆ నిధులతో అఖండ గోదావరి, గండికోట ప్రాంతాలను అభివృద్ధి చేయనున్నామన్నారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వానికి సమగ్ర నివేదిక (డీపీఆర్) పంపించగా సానుకూలత వ్యక్తమైందన్నారు. జనవరి నుండి పనులు ప్రారంభిస్తామన్నారు.

అఖండ గోదావరి ప్రాజెక్టులో భాగంగా రూ. 99 కోట్లతో శతాబ్దం చరిత్ర కలిగి నిరుపయోగంగా ఉన్న హేవలాక్ బ్రిడ్జిని అద్భుతమైన పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామన్నారు.


# 6 నుండి జనవరి 8 వరకు రెవెన్యూ సదస్సులు

## రాష్ట్ర రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్ పి సిసోడియా

**విజయవాడ, డిశంబరు 4,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 6వతేదీ నుండి వచ్చే జనవరి 8వ తేదీ వరకూ రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్టు రాష్ట్ర రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పి సిసోడియా తెలిపారు. ఇందుకు సంబంధించి ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు.గ్రామ స్థాయిలో భూములకు సంబంధించిన సమస్యలను పరిష్కరించే ప్రాథమిక ఉద్దేశ్యంతో ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తోందని పేర్కొన్నారు.ఈసదస్సుల సందర్భంగా సంబంధిత శాఖల అధికారుల బృందం ప్రతి రెవెన్యూ గ్రామాన్ని సందర్శించి ఫ్రీహోల్డ్ మరియు సెక్షన్ 22ఏ కు సంబంధించిన భూఆక్రమణ సమస్యలతో ప్రభావితమైన వారి నుండి ముందస్తు సమాచారంతో వినతులను స్వీకరించడం జరుగుతుందన్నారు.జిల్లా కలెక్టర్. జాయింట్ కలెక్టర్ జిల్లా షెడ్యూల్‌ను ఖరారు చేసి,గ్రామ,మండల స్థాయి పిటిషన్ల స్వీకరణ,పరిష్కార విధానాన్ని పర్యవేక్షించి సకాలంలో ఆయా ఫిర్యాదుల పరిష్కారానికి చర్యలు తీసుకుంటారని తెలిపారు. రెవెన్యూ సదస్సుల సందర్భంగా స్వీకరించే ఫిర్యాదులన్నిటినీ రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ రూపొందించిన గ్రీవెన్స్ రిడ్రెసల్ పోర్టల్లోని ప్రత్యేక విండోలో ఆన్‌లైన్లో పొందుపర్చి ఉంచడం జరుగుతుందని పేర్కొన్నారు.షెడ్యూల్ ప్రకారం,రెవెన్యూ సదస్సులు ప్రతి రోజు ఉదయం 9.00 గంటలకు రెవెన్యూ గ్రామంలో నిర్దేశించిన ప్రదేశంలో నిర్వహించాలని సిసోడియా తెలిపారు. ఈనెల 6వతేదీన రెవెన్యూ సదస్సుల ప్రారంభోత్సవ కార్యక్రమంతో మొదలై జనవరి 8వతేదీ వరకు నిర్వహించబడతాయని సిసోడియా వెల్లడించారు.ఈరెవెన్యూ సదస్సులకు జాయింట్ కలెక్టర్‌ను సమన్వయకర్తగా ఉంటారని,సబ్ కలెక్టర్లు,రెవెన్యూ డివిజనల్ అధికారులు, తహసీల్దార్లను వారి వారి డివిజన్లో ప్రతి గ్రామంలో రెవెన్యూ సదస్సుల నిర్వహణకు ఈనెల 5వతేదీ లోగా షెడ్యూల్ ఖరారు చేసే విధంగా జిల్లా కలక్టర్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.పెద్ద రెవెన్యూ గ్రామాల్లో రోజంతా చిన్న రెవెన్యూ గ్రామాలకు ఒకపూటలో రెవెన్యూ సదస్సుల నిర్వహణకు తగినంత కూర్చోగలిగే సామర్థ్యం ఉన్న సరైన ప్రదేశాలను ఎంపిక చేసుకోవాలని చెప్పారు.రెవెన్యూ సదస్సుల గురించి ప్రజలకు తెలియ జేయడానికి స్థానిక మీడియాను ఉపయోగించి విస్తృత అవగాహన కార్యక్రమాన్ని చేపట్టాలని తెలిపారు. ఈసమావేశాల ఉద్దేశ్యం,సదస్సులు జరిగే తేదీలు,వేదిక వివరాలతో కూడిన కరపత్రాలు మరియు పోస్టర్లను అన్ని గ్రామ పంచాయతీల్లో పంపిణీ చేయాలని కలక్టర్లను ఆదేశించారు.రెవెన్యూ సదస్సుల తేదీ మరియు స్థలాన్ని టాంటాం ద్వారా గ్రామస్తులకు తెలియజేయాలని గ్రామ పంచాయతీ కార్యాలయం,పాఠశాల,గ్రామ సంస్థ కార్యాలయం,ఐకెపి,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వంటి ముఖ్యమైన ప్రదేశాల్లో ప్రదర్శించాలని తెలిపారు. తహసీల్దార్,రెవెన్యూఇన్స్పెక్టర్,సంబంధిత గ్రామాల వి.ఆర్.ఓ,మండల సర్వేయర్,రిజిస్ట్రేషన్ శాఖప్రతినిధి,అవసరమైన చోట్ల అటవీ,దేవాదాయ శాఖ,వక్ఫ్ బోర్డు సిబ్బందితో కూడిన ఈఅధికార బృందాలు ఆయా గ్రామాల సందర్శన గురించి గ్రామస్తులకు ముందస్తుగా తెలియజేసి విస్తృత ప్రచారం చేయాలని సిసోడియా జిల్లా కలక్టర్లను ఆదేశించారు.జిల్లా స్థాయి అధికారులను మండల నోడల్ అధికారులుగా నియమించి వారి ఆధ్వర్యంలో ఈరెవెన్యూ సదస్సులు విజయవంతంగా నిర్వహించాలని రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పి సిసోడియా జిల్లా కలక్టర్లను ఆదేశించారు.

# కొణిజేటి రోశయ్య సేవలు మరువలేనివి: మాజీమంత్రి శిద్దా రాఘవరావు

**విజయవాడ, డిసెంబర్ 4, ప్రభాత'వార్త' :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మాజీ ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రిగా కొణిజేటి రోశయ్య అందించిన సేవలు మరువలేనివని మాజీ మంత్రి శిద్దా రాఘవరావు అన్నారు. హైదరాబాద్‌లో జరిగిన బుధవారం కొణిజేటి రోశయ్య వర్ధంతి సభలో ఆయన ప్రసంగించారు. కార్యక్రమంలో తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి, తెలంగాణ మంత్రులు భట్టి విక్రమార్క, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, డి శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, ఏపి మంత్రి టిజి భరత్, మాజీ రాజ్యసభ సభ్యులు టిజి వెంకటేష్, జిఎంఆర్‌గ్రూప్ చైర్మన్ గ్రంధి మల్లిఖార్జున్, రోశయ్య కుమారులు కొణిజేటి శివసుబ్బారావు, నారాయణ మూర్తి





కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి శిద్దారాఘవరావు

లతో పాటు పైడా కృష్ణ ప్రసాద్, అమరవాడి లక్ష్మినారాయణ, బెల్లి శ్రీధర్, వ్యాపార వాణిజ్య రంగాల ప్రముఖులు తదితరులు పాల్గొని ప్రసంగిస్తూ రోశయ్య సేవలను ప్రస్తుతించారు.

# దుర్గమ్మ సేవలో ఆనందసాయి



ఆనందసాయికి దుర్గమ్మవారి చిత్రపటం అందజేస్తున్న దృశ్యం

**ఇంద్రకీలాద్రి, డిసెంబర్ 4, ప్రభాత'వార్త' :** దుర్గమ్మను బుధవారం టిటిడి బోర్డ్ సభ్యులు ఆనంద సాయి దర్శించుకున్నారు. ఆయనకు దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేసిన తదుపరి దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమెంటోలు అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు. దుర్గమ్మకు బుధవారం డాక్టర్ ఆకురాతి కోదండ రామయ్య అందించిన గాత్ర నీరాజనం అలరించింది. వాతాపి గణపతి, జయజయదుర్గే, లింగాష్టకం, చేరి యశోదకు, పలుకే బంగారమాయేనా, వేంకటేశ నిలయం, బంటురీతి కొలువు, నగుమోము గనలేని, వేదాద్రి శిఖర, శివపంచాక్షరి, ఎందుకయా సాంబశివ అంటూ అద్భుతంగా కీర్తనలాలాపించగా వయోలిన్‌తో పాలపర్తి ఆంజనేయశాస్త్రి, మృదంగంతో జగన్మోహిని వాద్యసహకారం అందించారు.

# కర్నూలు హైకోర్టు బెంచ్ ఏర్పాటు ప్రక్రియ వేగవంతం

## -న్యాయ, మైనారిటీ సంక్షేమ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్



**విజయవాడ,డిసెంబరు 4,ప్రభాతవార్తప్రతినిధి:** కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేయడంలో భాగంగా కార్యాచరణకు శ్రీకారం చుట్టినట్లు రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ శాఖ విభాగం( లీగల్, లెజిస్లేటివ్ అఫైర్స్, జస్టిస్ ) కార్యదర్శిగా జి ప్రతిభా దేవి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. కర్నూలు ఫ్యామిలీ కోర్టు, నాలుగవ జిల్లా అదనపు సెషన్స్ జడ్జి గా పనిచేస్తున్న ప్రతిభా దేవిని గత నెల 22వ తేదీన రాష్ట్ర న్యాయ విభాగం కార్యదర్శి గా రాష్ట్ర ప్రభుత్వం నియమించడం జరిగింది. రెండేళ్ల పాటు డిప్యూటేషన్ పై ప్రతిభా దేవి న్యాయశాఖ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా న్యాయ విభాగం కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ను ఆమె మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా న్యాయశాఖ కార్యదర్శి ప్రతిభా దేవి, మైనారిటీ సంక్షేమ శాఖ కమిషనర్ సిహెచ్ శ్రీధర్ లతో మంత్రి ఫరూక్ న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖలకు సంబంధించి వివిధ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ ఇచ్చిన హామీ మేరకు కర్నూలులో హైకోర్టు శాశ్వత బెంచ్ ఏర్పాటు పై ప్రభుత్వం నిర్ణయం తీసుకోడమే కాకుండా, శాసనసభ,శాసనమండలిలో ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగిందని పేర్కొన్నారు. కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు విషయంపై పకడ్బందీగా కార్యాచరణ చర్యలు తీసుకోవాలని సూచించారు. గత ప్రభుత్వం కర్నూలు ను న్యాయ రాజధాని అంటూ ప్రజలను మభ్యపెట్టడం జరిగిందని అన్నారు. రాయలసీమలో హైకోర్టు బెంచ్ ఏర్పాటుతో న్యాయపరమైన సేవలు సీమ జిల్లాల ప్రజలకు అత్యంత చేరువ కానున్నాయని అన్నారు.మైనార్టీ సంక్షేమ శాఖ కమిషనర్ సిహెచ్ శ్రీధర్ తో రాష్ట్రంలో వక్ఫ్ బోర్డు పునర్నిర్మాణంపై మంత్రి ఫరూక్ చర్చించారు.

# రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

## - ప్రతి గింజా ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది :మంత్రి నాదెండ్ల మనోహర్



అవనిగడ్డ రైతులతో మాట్లాడుతున్న మంత్రి నాదెండ్ల మనోహర్

**విజయవాడ,డిసెంబరు 4, ప్రభాతవార్తప్రతినిధి:** రైతులెవరూ దళారులను నమ్మి మోసపోవద్దని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి శ్రీ నాదెండ్ల మనోహర్ అన్నారు. ధాన్యం తక్కువ ధరకు దళారులకు అమ్ముకోవద్దని, రైతు పండించిన ప్రతి గింజా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని భరోసా ఇచ్చారు. ధాన్యం సేకరించిన 24 గంటల్లోపే రైతుల ఖాతాల్లో సొమ్ము జమ చేస్తామని హామీ ఇచ్చారు. బుధవారం కృష్ణా జిల్లా అవనిగడ్డ నియోజకవర్గం పరిధిలోని చల్లపల్లి, ఘంటసాల మండలాల్లో స్థానిక శాసన సభ్యులు డాక్టర్ మండలి బుద్ధ ప్రసాద్ కలసి శ్రీ మనోహర్ గారు క్షేత్ర స్థాయి పరిశీలన చేపట్టారు. రైతులు రోడ్లపై ఆరబెట్టిన ధాన్యాన్ని పరిశీలించారు. ధాన్యం కొనుగోళ్లలో సమస్యలపై రైతులను ఆరా తీశారు. వాతావరణ పరిస్థితుల దృష్ట్యా తేమ శాతం అటూ ఇటూగా ఉన్నా ధాన్యం కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు. సాయంత్రంలోపు రైతులు సిద్ధం చేసిన ధాన్యం మొత్తం కొనుగోలు చేయాలని దిశానిర్దేశం చేశారు. చల్లపల్లి మండలం పాత మాజేరు, మంగళాపురం, చల్లపల్లి, కాసానగరం, పెదప్రోలు, ఘంటసాల మండలం లంకపల్లి తదితర గ్రామాల పరిధిలో మనోహర్ గారు క్షేత్ర స్థాయి పరిశీలన చేపట్టారు. రేషన్ బియ్యం అక్రమ రవాణా, కాకినాడ పోర్టులో వ్యవహారాలపై చర్చించిందన్నారు.దీనిపై కీలక చర్యలు తీసుకుంటుందన్నారు.కాకినాడ పోర్టులో భద్రత వ్యవస్థను బలోపేతం చేయాలన్నారు. ఇందులో భాగంగా కాకినాడ పోర్టు భద్రత కోసం ఛీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ ను నియమించాలని నిర్ణయం తీసుకున్న మన్నారు రేషన్ బియ్యం అక్రమ రవాణాను వ్యవస్థీకృత నేరంగా పరిగణిస్తున్నందున పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు తెలిపారు కాకినాడ పోర్టు, పరిసర ప్రాంతాల్లో రవాణా కార్యకలాపాలపై నిఘాను కట్టుదిట్టం చేయనున్నామన్నారు . కాకినాడ యాంకరేజ్ పోర్టులో బియ్యం ఎగుమతి చేస్తున్న స్టెల్లా నౌకపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నిర్ణయించామన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన తరువాత నిర్దేశించినట్లు డబ్బు చెల్లింపు ఉం టుం దన్నారు. రైతుల ఖాతాల్లో డబ్బు జమవు తుందన్నారు.

# అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం పెంచాలి : ముఖ్యమంత్రి చంద్రబాబు

## - పి4 ప్రాజెక్టులతో తగ్గనున్న పేదరికం, పెద్దల సాయంతో సమాజంలో సమానత్వం



అధికారులతో సిఎం సమీక్ష

**విజయవాడ,, డిసెంబర్ 4,ప్రభాతవార్తప్రతినిధి :..** రాష్ట్రంలో ఒక్కో కుటుంబాన్ని ఒక్కో యూనిట్‌గా తీసుకుని వారి కుటుంబ సభ్యుల ప్రొఫైల్‌కు తగ్గట్టు ప్రభుత్వ పథకాలు అందించడంపై సమగ్ర అధ్యయనం చేయాలని అధికారులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ప్రతి కుటుంబం నుంచి ఒక ఎంట్రప్రెన్యూర్ ఉండాలన్న ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. బుధవారం ఉండవల్లిలోని తన నివాసంలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన ముఖ్యమంత్రి, 1995 తర్వాత అనేక పరిపాలనా పరమైన సంస్కరణలు చేపట్టి ప్రభుత్వాన్ని ప్రజలకు మరింత చేరువ చేశామని చెప్పారు. ఇప్పుడు కూడా సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవడం ద్వారా అర్హులందరికీ పథకాలు అందించి, పేదరికం లేని సమాజాన్ని సాధించవచ్చన్నారు. ప్రతి కుటుంబానికి సామాజిక భద్రత, ఆరోగ్య భద్రత అందించే బాధ్యత ప్రభుత్వంపైనే ఉందన్నారు. అభివృద్ధిఆర్థిక రంగాల్లో ప్రజల్ని భాగస్వాములుగా చేస్తేనే రాష్ట్రంలో పేదరికం నిర్మూలన సాధ్యమవుతుందని ముఖ్యమంత్రి అన్నారు. పీపుల్, పబ్లిక్, ప్రైవేట్ పార్టనర్‌షిప్ కింద మరిన్ని ప్రాజెక్టులు ప్రవేశపెడితే పేదరికం లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ అవతరిస్తుందని ముఖ్యమంత్రి చెప్పారు. పీ4 ప్రాజెక్టుకు రాజధాని అమరావతి నిర్మాణం ఒక ఉత్తమ ఉదాహరణగా ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ప్రజలు రాజధాని కోసం భూములు ఇచ్చారని, రాజధాని నిర్మించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటే, ప్రైవేటు సంస్థలు ఇందులో భాగస్వాములు అయ్యాయని.. ఆ విధంగా ప్రజలు, ప్రభుత్వం, ప్రైవేటు సంస్థలకు ప్రయోజనం చేకూరుతుందని వివరించారు. అలాగే 'పీఎం సూర్య ఘర్ పథకం కింద ఇంటింటికీ సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు ద్వారా సౌర విద్యుత్ ఉత్పత్తి చేయడం కూడా ప్రజల భాగస్వామ్యంతోనే సాధ్యమైందన్నారు. ప్రతి గృహ వినియోగదారు తమ ఇంటిపై సోలార్ ప్యానల్స్ అమర్చుకోవడం, ఇందుకోసం ప్రభుత్వం రాయితీలు ఇవ్వడం, వాటికి సంబంధించి నిర్వహణ బాధ్యతలు ప్రైవేటు సంస్థలు చూసుకోవడం.. ఇలా సమిష్టి భాగస్వామ్యం ఉత్తమ ఫలితాలు తెస్తుందని చెప్పారు. ఈ తరహాలోనే మరిన్ని పీ4 ప్రాజెక్టులు రాష్ట్రంలో ప్రవేశ పెట్టాల్సిన అవసరం ఉందని అధికారులకు సూచించారు. రాష్ట్రంలో పేదరిక నిర్మూలన కోసం పీ4 వంటి కార్యక్రమాలు చేపడుతూనే, మరోవైపు సమాజంలో సంపన్నవర్గాల నుంచి సాయం కూడా తీసుకోవాలని ముఖ్యమంత్రి అన్నారు.

# 3 సమస్యలపై ఇక ఉద్యమం

>> అధికార పార్టీ బిజీ అయిందన్నారు. ప్రజలకు అండగా నిలబడాల్సిన సమయం ఇది అన్నారు. వారి తరపున అందరం పోరాటం చేయాలి. ఫీజులు కట్టలేని పిల్లలకు బాసటగా ఆందోళన చేబట్టాలన్నారు. మరోవైపు రాష్ట్రంలో వ్యవస్థలన్నీ నీరు గారిపోయాయి. నానాటికీ అవి దిగజారి పోతున్నాయి.ఫీజు రీయింబర్స్‌మెంట్ చూస్తే మన ప్రభుత్వ హయాంలో ప్రతి క్వార్టర్ అయిపోయిన వెంటనే అంటే.. జనవరి, ఫిబ్రవరి–మార్చి క్వార్టర్ ముగిసిన వెంటనే ఏప్రిల్‌లో వెరిఫికేషన్ చేసి మే నెలలో విడుదల చేసే వాళ్లం. అలాంటిది చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చిన తర్వాత జూన్‌లో ఇవ్వాల్సిన ఆ ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వలేదు సరి కదా.. ఏకంగా మూడు త్రైమాసికాల ఫీజు రీయింబర్స్‌మెంట్ పెండింగ్‌లో పెట్టారు. ఈ డిసెంబరు గడిస్తే నాలుగు క్వార్టర్లు పిల్లలకు ఇవ్వాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వని పరిస్థితి. జనవరి వస్తే ఏకంగా రూ.2800 కోట్లు, విద్యాదీవెన బకాయిలు కాగా.. వసతిదీవెనకూ రూ.1100 కోట్లు పెండింగ్ కలిపి, మొత్తం రూ.3,900 కోట్లు పెండింగ్ పెట్టారు.మరోవైపు పిల్లలు కాలేజీలకు వెళ్తుంటే, ఫీజులు కడితే తప్ప కాలేజీలకు రావొద్దని చెబుతున్నారు. దీంతో పిల్లలు చదువులు మానేసి పనులకు వెళ్తున్నారు. ఆరోగ్య శ్రీ బకాయిలు కూడా అలాగే ఉన్నాయి. మార్చి నుంచి ఇంత వరకు నెట్‌వర్క్ ఆస్పత్రులకు సంబంధించిన బకాయిలు ఇవ్వలేదు. మార్చి నుంచి నవంబరు వరకు దాదాపు 9 నెలలకు సుమారు రూ.2,400 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయి. నెట్‌వర్క్ ఆసుపత్రులు గొడవ చేస్తే ఏదో రూ.200 కోట్లు ఇచ్చారు. పేషెంట్లు ఆస్పత్రులకు వెళ్తే ఉచితంగా వైద్యం అందే పరిస్థితి లేదు. ఆరోగ్యశ్రీ పూర్తిగా నీరుగారిపోతుంది. ఇంకా 108, 104 ఉద్యోగులకు సంబంధించి నాలుగు నెలలకు పెండింగ్. వాళ్ల సర్వీసు అందించే పరిస్థితి లేదు. ఎక్కడా ఏ జిల్లాలో కూడా రైతులకు ధాన్యం సేకరణలో కనీస మద్దతు ధరలు లభించడం లేదన్నారు.

**జిల్లాల పర్యటన:**

సంక్రాంతి తర్వాత నా జిల్లాల పర్యటన కార్యక్రమం మొదలవుతుంది. ప్రతి బుధవారం, గురువారం పార్లమెంటు నియోజకవర్గాల వారీగా కార్యకర్తలతో సమావేశం అవుతాను. 'జగనన్న.. పార్టీ బలోపేతానికి దిశా నిర్దేశం' పేరుతో నేను పర్యటిస్తాను. నా పర్యటన వచ్చేసరికి మీరు జిల్లా, నియోజకవర్గ, మండల కమిటీల నియామకాలు పూర్తి చేయాలి. ప్రతి కార్యకర్తకు ఫేస్ బుక్ , ట్విట్టర్, యూట్యూబ్ అకౌంట్ ఉండాలి. జరుగుతున్న అన్యాయాన్ని ప్రతి కార్యకర్త ప్రశ్నించాలి. అప్పుడే గ్రామస్థాయిలో తెలుస్తుందన్నారు.

# కాజా టోల్ ప్లాజా వద్ద ఎర్రచందనం దుంగలు స్వాధీనం

–ఏ4 పేపర్ బండిల్స్ మధ్యన ఎర్ర చందనం

–అక్రమ రవాణాను అడ్డుకున్న పోలీసులు

**మంగళగిరి, డిసెంబరు4, ప్రభాతవార్త :** మంగళగిరి జాతీయ రహదారి కాజా టోల్ ప్లాజా వద్ద ఎర్రచందనం దుంగలు ఉన్నా లారీని మంగళగిరి గ్రామీణ పోలీసులు స్వాధీనం చేసుకొని పోలీసు స్టేషన్‌కు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఎర్రచందనం దుంగలను చెన్నై నుంచి






అస్సాం, అస్సాం నుండి చైనాకు తరలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. లారీ డ్రైవర్ పరారీ అయినట్లు పోలీసులు తెలిపారు. రాబడిన సమాచారం మేరకు కాజా టోల్‌ప్లాజా వద్ద ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. ఏఫోర్ సైజు పేపర్ బండిల్స్ మధ్యన ఎర్రచందనం దుంగలను పెట్టి అక్రమ రవాణా చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఇంకా వివరాలు తెలియాల్సి ఉంది. పుష్ప–2 సినిమా రిలీజ్ అవుతున్న నేపథ్యంలో ఎర్రచందనం పట్టుబడటం విశేషం.

# బియ్యం ఎక్స్‌పోర్టులో కస్టమ్స్ పాత్ర ఏమిలేదు

-ఏపి కస్టమ్స్ కమీషనర్ సాధు నరసింహారెడ్డి

గుంటూరు విద్య, డిసెంబర్ 4, ప్రభాతవార్త : కాకినాడ పోర్టులో ఇటీవల పట్టుబడిన బియ్యం అక్రమ రవాణాలో కస్టమ్స్ అధికారుల పాత్ర ఏమిలేదని ఏపి కస్టమ్స్ కమీషనర్ సాధు నరసింహారెడ్డి అన్నారు. కాకినాడ కస్టమ్‌హౌస్‌లో ఎగుమతి దారులు, ఏజెంట్లు, వ్యాపారులు, ట్రేడ్ యూనియన్లు, వివిధ అధికారులతో కమీషనర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ ఎగుమతి చేయడానికి ఉద్దేశించిన బియ్యం యొక్క మూలం, సేకరణ మూలాన్ని ధృవీకరించడంలో కస్టమ్స్ పాత్రలేదని తెలిపారు. కస్టమ్స్ నోటిఫైడ్ ఏరియాలోకి బియ్యం ప్రవేశించిన తర్వాత కస్టమ్స్ పాత్ర ప్రారంభమవుతుందని అది ఎంకరేజ్ పోర్ట్ లోపల ఉంటుందన్నారు.




కాంట్రాక్టు కాపీలో ప్రకటించిన వివరాల ప్రకారం నౌకల్లోకి ఎగుమతి మరింత లోడు చేయడానికి, బారేజ్‌ల్లోకి బియ్యాన్ని లోడు చేయడానికి అనుమతి మంజూరు చేయబడిందన్నారు. కానీ వాటిని తనిఖీ చేసేందుకు కస్టమ్స్ అధికారుల పాత్ర పరిమితమైందన్నారు. కస్టమ్స్ శాఖ పిడిఎస్ వస్తువుల మళ్ళింపుతో సహా ఏదైనామురుప్పును అరికట్టడంలో రాష్ట్ర ప్రభుత్వానికి తమ షరతుల్లేని పూర్తి మద్దతును అందించడానికి కట్టుబడి ఉందని కమీషనర్ వివరించారు. సమావేశంలో కొత్తగా అమలుచేయబడిన సీ కార్గో మానిఫెస్ట్ మరియు ట్రాన్స్‌షిప్‌మెంట్ రెగ్యులేషన్స్ అండ్ టెక్నికల్ సిబిఎల్ఎంఎస్ పోర్టల్ కు సంబంధించిన సమస్యలను వాణిజ్య సభ్యులు లేవనెత్తారు. ఎస్‌సిఎంటిఆర్ సంబంధించి వ్యాపారవేత్తలకు త్వరలో శిక్షణ ఏర్పాటుచేసామని కమీషనర్ తెలిపారు. అలాగే సిబిఎల్ఎంఎస్ పోర్టల్ సమస్యలను కూడా తీరుస్తామని కమీషనర్ తెలిపారు. పిడిఎస్ బియ్యాన్ని ఎగుమతి సమస్యకూడా కమీషనర్ దృష్టికి ఎగుమతి దారులు తీసుకెళ్ళారు. రైస్ ఎక్స్‌పోర్ట్సు సంఘం అధ్యక్షుడు బి.వి.కృష్ణారావు మాట్లాడుతూ.. తాము చట్టాన్ని గౌరవిస్తున్నామని, ఎగుమతి కోసం పిడిఎస్ బియ్యాన్ని మళ్ళించే ఎటువంటి కార్యకలాపాలకు తమ సంఘం మద్దతివ్వదని చట్టాన్ని అమలు చేసే ఏజెన్సీలతో పని చేయడానికి సిద్ధంగా ఉన్నామని కమీషనర్‌కి హామీ ఇచ్చారు. స్టీవ్ డోర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జి.చంద్రశేఖర్ మాట్లాడుతూ బియ్యం ఎగుమతిపై స్పష్టం వచ్చేవరకు తెల్లబియ్యం ఎగుమతి వాయిదా వేయాలని యోచిస్తున్నట్లు తెలిపారు. చీఫ్ కమీషనర్, కస్టమ్స్ అండ్ సంట్రల్ ట్యాక్స్, విశాఖపట్నం జోన్ త్వరలో విశాఖపట్నంలో ఆంధ్రప్రదేశ్ అంతటా ఉన్న అన్ని కస్టమ్స్ ఫార్మేషన్లు, వ్యాపారవేత్తలతో సమావేశం నిర్వహించనున్నట్లు కమీషనర్ వెల్లడించారు.

# కామన్‌వెల్త్ పోటీల్లో ఏ.కార్తిక్ రెడ్డికి నాలుగు పతకాలు

గుంటూరు విద్య, డిసెంబర్ 4, ప్రభాతవార్త : సౌత్ ఆఫ్రికాలోని దర్బన్ వేదికగా నవంబర్ 28నుండి డిసెంబర్ 1వరకు జరిగిన కామన్‌వెల్త్ కరాటే చాంపియన షిప్–2024పోటీల్లో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన అరబండి కార్తీక్‌రెడ్డి నాలుగు పతకాలు గెలుచుకొని, అంతర్జాతీయ వేదికలపై తెలుగువారి ఖ్యాతిని నిలబెట్టాడు. ఈ మెగా ఈవెంట్‌లో ఎలైట్, క్లబ్ కేటగిరిల్లో వేర్వేరు విభాగాల్లో పోటీపడిన కార్తీక్ రెడ్డి పసిడి, రజిత(రెండు), కాంస్య పతకాలు కైవశం చేసుకొని అందరి దృష్టిని ఆకర్షించాడు. తన ప్రతిభతో దేశాన్ని గర్వపడేలా చేసిన కార్తీక్‌రెడ్డి.. భారత కరాటేకు గొప్పపేరు తీసుకొచ్చాడని భారత కరాటే హెడ్ కోచ్ కొంద్రు కీర్తన్ ఈ సందర్భంగా ప్రశంసల వర్షం కురిపించాడు. అత్యుత్తమ నైపుణ్యాలతో పాటు క్రీడ పట్ల అంకితభావం కలిగి ఉన్నందుకే కార్తీక్‌రెడ్డికి విజయాలు సాధ్యమయ్యాయని ఆయన కొనియాడారు. ఈ కామన్ వెల్త్ కరాటే చాంపియన్ షిప్ 11వ ఎడిషన్‌లో భారత్‌కు ప్రాతినిధ్యం వహించి నాలుగు పతకాలతో మెరడం పట్ల నిర్వాహకులు, క్రీడాభిమానులు హర్షం వ్యక్తంచేశారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన మొత్తం 15 మంది క్రీడాకారులు ఈ కరాటే ఈవెంట్‌లో పాల్గొనగా, వారిలో కార్తీక్‌రెడ్డి కి మాత్రమే నాలుగు పతకాలు లభించడం విశేషం, తన కుమార్డు అంతర్జాతీయ వేదికలపై రాణించడం పట్ల తండ్రి సెంట్రల్ జిఎస్టీ కమిషనర్. ఏ.చంద్రశేఖరరెడ్డి సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# మెప్మా అక్రమాలపై ఉక్కుపాదం మోపుతాం : ఎమ్మెల్యే గళ్ళా మాధవి,

గుంటూరు క్రైమ్, డిసెంబర్ 4, ప్రభాతవార్త : స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఆర్థికచేయూత అందించడమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముఖ్య ఉద్దేశ్యమని పశ్చిమ ఎమ్మెల్యే మాధవి తెలిపారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఓలతో సమీక్షాసమావేశం నిర్వహించారు. మహిళలకు ఉపాధి కల్పించడమే మా లక్ష్యమని, మహిళా సంఘాల నిధులు విషయంలో ఇటీవల చాలా అక్రమాలు వెలుగు చూస్తున్నాయని, ఎమ్మెల్యే మాధవి మెప్మా అధికారుల అక్రమాలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. గత ఐదేళ్ళలో భారీగా అక్రమాలు జరిగాయని గుర్తిస్తున్నామని ఇందులో ఎవరెవరి పాత్ర ఉందో



గుర్తిస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు. పలు డివిజన్‌లలో 100డ్వాక్రా గ్రూపులు ఉన్నాయని చెబుతున్న సీఓలు 20మాత్రమే పేర్లు చూపిస్తున్నారని ఓ ఫిర్యాదు రావడంతో మిగిలినవి 80గ్రూపులు బోగస్ గ్రూపులు అని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ అక్రమాల అన్నిటిపై ఉక్కుపాదం మోపతునాన్నమని, నియోజకవర్గ పరిధిలో ఇలాంటివి ఎక్కడ కనిపించకూడదని ఎమ్మెల్యే హెచ్చరించారు. అర్పీలు డబ్బులు డిమాండ్ చేస్తే డ్వాక్రా మహిళలు తనను నేరుగా సంప్రదించాలని ఎమ్మెల్యే సూచించారు.

# సందేశాత్మకంగా సాగిన విముర్తి నాటిక

గుంటూరు కల్చరల్, డిసెంబర్ 4, ప్రభాతవార్త : స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలోని అన్నమయ్య కళావేదికపై కళావిపంచి, ఆరాధన ఆర్ట్స్ అకాడమీ, నటరత్న ఎన్టీఆర్ కళాపరిషత్ సౌజన్యంతో ఉషోదయ కళానికేతన్ 18వ వార్షికోత్సవం సందర్భంగా బుధవారం ప్రదర్శించిన విముక్తి సాంఘీక నాటిక సందేశాత్మకంగా సాగింది, గంజాయి, మత్తుపదార్థాల మత్తులో ఊగుతున్న యువతకు విముక్తి కలిగించడమే నాటక సారాంశంగా చెరుకూరి సాంబశివరవు రచన,



దర్శకత్వం వహించిన విముక్తి నాటికను ప్రదర్శించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు రామరాజు ఫౌండేషన్ అధ్యక్షులు డాక్టర్ రామరాజు శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. అతిథులుగా ఆంధ్రప్రదేశ్ స్టేట్ టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ మన్నవ మోహనకృష్ణ, ఆడిటర్ బొల్లేపల్లి శ్రీనివాసరావు, విద్యావేత్త నూతలపాటి తిరుపతయ్య, ఆలయ కమిటీ అధ్యక్షులు సిహెచ్ మస్తానయ్య, ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు లంకా విజయబాబు, ప్రధాన కార్యదర్శి బొర్రా ఉమామహేశ్వరరావు, సంయుక్త కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరావు, రంగస్థల సినీ నటుడు, రచయిత, దర్శకుడు వైఎస్ కృష్ణేశ్వరరావు, రంగస్థల సినీ, నటుడు, రచయిత, దర్శకుడు వరికూటి శివప్రసాద్, కళాసౌధ అధ్యక్షుడు, గాయకుడు భిళ్ళా అశోక్, ఆరాధన ఆర్ట్స్ అధ్యక్షుడు డి.తిరుమలేశ్వరరావు, జి.మల్లికార్జునరావు. గరికపాటి వెంకట రామారావు, సయ్యద్ జానీభాషా తదితరులు పాల్గొని ఉషోదయ కళానికేతన్ కళారంగానికి చేస్తున్న సేవలను అభినందించారు. కళాకారులను ఘనంగా సత్కరించారు.

# మహిళాభ్యున్నతితోనే సమాజ ప్రగతి

## గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

### చందానగర్‌లోని మహిళా దక్షత సమితి ఆధ్వర్యంలో ఘనంగా స్వాగత్ ఉత్సవ్

### పాల్గొన్న ప్రముఖులు, పారిశ్రామిక వేత్తలు




రాష్ట్రస్థాయి విద్యాప్రతిభ కనబరచిన విద్యార్థులకు బహుమతులను అందిస్తున్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

**హైదరాబాద్ (శేరిలింగంపల్లి), డిసెంబరు 4 ప్రభాతవార్త:** మహిళాభ్యున్నతితోనే సమాజం ప్రగతిపథంలో పయనిస్తుందని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. శేరిలిగంపల్లి నియోజక వర్గంలోని చందానగర్ గంగారంలోని మహిళా దక్షత సమితి విద్యాసంస్థలు, సుమన్ జూనియర్ కళాశాల, వీ.డీ బజాజ్ మహిళా డిగ్రీ కళాశాల, బన్సీలాల్ మలాని నర్సింగ్ కళాశాలల ప్రాంగణంలో స్వాగత్ ఉత్సవ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్త్రీలు ఎక్కడ గౌరవించబడతారో అక్కడ దేవతలు కొలువుంటారని, మహిళలు అభివృద్ధి పథంలో నడిచినపుడే సమాజం పురోగతి సాధిస్తుందన్నారు. నేటి బాలలు రేపటి పౌరులని, దేశం, ప్రపంచం బాగుండాలంటే మహిళలు ఉండాలని దాంతోనే దేశం బాగుంటుందని స్వామి వివేకానంద సూక్తిని ఆయన గుర్తుచేశారు. యువతరంగా కష్టపడితే దేశాభివృద్ధి జరుగుతుందన్నారు. సుమన్ కళాశాల పరిసరాలు, లాబ్స్‌లను పరిశీలించానని, ఎంతో బాగున్నాయని ప్రశంసించారు. మహిళా దక్షత సమితి అధ్యక్షురాలు సరోజ్ బజాజ్ మాత్రం ఆడపిల్లలకు ఉత్తమ విద్య, ఉన్నత అవకాశాలను కల్పించేందుకు ఏలాంటి ఫలితాలు ఆశించకుండా సేవలు అందించటం విశేషమన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ, మహిళా దక్షత సమితి ముఖ్య సలహాదారులు, వినోద్ కే అగర్వాల్ మాట్లాడుతూ గత రెండున్న దశాబ్దాలుగా మహిళా దక్షత సమితి చేస్తున్న సేవలను ఆయన గుర్తుచేశారు. స్వాగత్ ఉత్సవాలలో భాగంగా విద్యలో రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు గవర్నర్ చేతుల మీదుగా ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో యంబీజీ గ్రూప్ ఛైర్మన్ బిజయ్ మందాని, ప్రముఖ పారిశ్రామిక వేత్త, పిలాంతరపిస్ట్ ప్రకాశ్ గోయంకా, గూగుల్ మాప్స్ సీనియర్ ప్రొగ్రామ్ మేనేజర్ విజయ్ కుమార్‌స్వామి, మహిళా దక్షత సమితి ప్రధాన కార్యదర్శి జి.లక్ష్మి, కళాశాల ప్రిన్సిపల్ రమాకుమారి, సుశీల పాటిల్, మహిళా దక్షత సమితి సభ్యులు సుబాష్ గోయంక, కృష్ణకుమార్ మలాని, ప్రమోద్ కుమార్, కేడియా, బ్రిడ్జ్ మోహన్ సోని, పరాగ్ బజాజ్, సౌరభ్ కొఠారి, జీవీయుఎన్ మూర్తి, రాజశ్రీజైయిన్, డాక్టర్ పుష్పసంఘి, శంకుతల, జయ బెహతి, అనసూయ, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## పోలీసు శాఖలో ఇక ట్రాన్స్‌జెండర్ల సేవలు

# సిటీ ట్రాఫిక్ విభాగంలో సహాయకులుగా నియామకం



బుధవారం గోషామహల్‌లోని శివకుమార్ లాల్ పోలీసు స్టేడియంలో ట్రాఫిక్ విభాగంలో ట్రాన్స్‌జెండర్ల నియామకం కోసం జరిగిన సెలక్షన్‌లో పాల్గొన్న ట్రాన్స్‌జెండర్లతో భేటీ అయిన సిటీ కొత్వాల్ ఆనంద్

**హైదరాబాద్, (గోషామహల్) డిసెంబరు 4, ప్రభాతవార్త:** పోలీసు శాఖలో ట్రాన్స్‌జెండర్ల సేవలు మొదలుకానున్నాయి. సిటీ ట్రాఫిక్ విభాగంలో ట్రాన్స్‌జెండర్లను ట్రాఫిక్ అసిస్టంట్లుగా నియమించాలని సిఎం రేవంత్ రెడ్డి చేసిన సూచనల మేరకు బుధవారం నాడు గోషామహల్‌లోని శివకుమార్ లాల్ పోలీసు స్టేడియంలో సెలక్షన్లు జరిగాయి. సిటీ కొత్వాల్ సి.వి ఆనంద్ ఈ సెలక్షన్లను స్వయంగా పర్యవేక్షించారు. 18 ఏళ్ల పూర్తయి 40 ఏళ్ల లోబడి, పదవ తరగతి పాస్ అయిన వారు ఈ పోస్టుల కు అర్హులుగా నిర్ణయించారు. సంబంధిత మెజిస్ట్రేట్ నుంచి గుర్తింపు కార్డు కలిగి వుండాలి. మొదటి రోజు సెలక్షన్‌లో 58 మంది ట్రాన్స్‌జెండర్లు హాజరు కాగా ఇందు లో 44 మంది ఎంపికయ్యారు. అంతకు ముందు ట్రాన్స్‌జెండర్లకు నిబంధనల మేరకు ఎత్తు కొలతలు నిర్వహించారు. దీంతో పాటు 800 మీటర్ల పరుగు పందెం, షాట్ పుట్, లాంగ్ జంప్ పోటీలు నిర్వహించారు. వీటిలో ఉత్తీర్ణులైన వారిని ఎంపిక చేశారు. కాగా ఎంపికైన వారిలో 29 మంది వుమెన్ ట్రాన్స్‌జెండర్లు, 15 మంది మగ ట్రాన్స్‌జెండర్లు వున్నారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ అసిస్టంట్లుగా ఎంపికైన ట్రాన్స్‌జెండర్లను ఉద్దేశించి కొత్వాల్ ఆనంద్ మాట్లాడుతూ ట్రాన్స్‌జెండర్ల కమ్యూనిటీకీ మీరు రోల్‌మాడల్‌గా వుండాలని కోరారు. ట్రాఫిక్ అసిస్టంట్లుగా విధుల్లో చేరబోతున్న మీరు సిటీ ట్రాఫిక్ విభాగంతో పాటు రాష్ట్ర పోలీసు శాఖకు పేరు ప్రతిష్టలు తేవాలని ఆయన తెలిపారు. ఈ సెలక్షన్లలో సిటీ ట్రాఫిక్ చీఫ్ విశ్వప్రసాద్‌తో పాటు తూర్పు, పశ్చిమ మండల డిసిపి తదితరులు పాల్గొన్నారు. కాగా ట్రాఫిక్ విభాగంలో ట్రాఫిక్ అసిస్టంట్లుగా చేరనున్న ట్రాన్స్‌జెండర్లకు గోషామహల్‌లోని ట్రాఫిక్ శిక్షణా సంస్థలో పది రోజుల పాటు శిక్షణ ఇవ్వనున్నారు. అనంతరం వీరిని ట్రాఫిక్ విభాగంలో నియమించనున్నారు. సిటీ ట్రాఫిక్ విభాగంలో ప్రస్తుతం పోలీసులతో పాటు హోంగార్డులు విధులు నిర్వహిస్తుండగా వీరికి సహాయకులుగా ఎంపిక చేసిన చౌరస్తాల లో ట్రాన్స్‌జెండర్లను నియమించనున్నారు. మొత్తం వెయ్యిమంది వరకు ట్రాన్స్‌జెండర్లను ట్రాఫిక్ అసిస్టంట్లుగా నియమించాలని సర్కారు నిర్ణయించింది. సిటీ ట్రాఫిక్ విభాగంలో ఈ ప్రక్రియ విజయవంతం అయతే రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో దీనిని అమలు చేసేందుకు పోలీసు శాఖ యోచిస్తోంది.

# పదేళ్ల క్రితం తప్పిపోయిన బాలుడిని కన్నవారి చెంతకు చేర్చిన డబ్ల్యుఎస్‌డబ్ల్యు

**హైదరాబాద్, డిసెంబరు 4, ప్రభాతవార్త:** మిస్సింగ్ కేసుల చేధనలో రాష్ట్ర మహిళా భద్రతా విభాగం (డబ్లుఎస్‌డబ్ల్యు), సిఐడిలోని మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం మరో ఘనతను అందుకుంది. 2014లో హైదరాబాద్‌లోని కంచన్‌బాగ్‌లో 12 ఏళ్ల వయస్సులో ఇంటి నుంచి బయటకు వెళ్లి కనిపించకుండా పోయిన మహమ్మద్ ఖలీల్ ఘోరి కొన్ని రోజుల తరువాత యుపిలోని ప్రయోగరాజ్ వద్ద కాన్పూర్ రైల్వే పోలీసులకు కనిపించాడు. అయితే ఆ సమయంలో ఈ బాలుడు సరైన వివరాలు చెప్పలేక పోవడంతో బాలల సదన్‌లో చేర్చారు. దీని తరువాత 2022లో ఇతన్ని యుపికి చెందిన సంచిసింగ్ అనే ప్రభుత్వ ఉద్యోగి దత్తత తీసుకుని ఇతని పేరును అభినవ్ సింగ్‌గా మార్చి పెంచుకో సాగాడు. అయితే తెలంగాణలో సుదీర్ఘంగా పెండింగ్‌లో వున్న మిస్సింగ్ కేసులను చేధించేందుకు డబ్లుఎస్‌డబ్ల్యుతో పాటు సిఐడి లోని మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం అందుబాటులో వచ్చిన అధునాత సాంకేతిక పరిజ్ఞానం, ముఖ




పదేళ్ల క్రితం హైదరాబాద్‌లో తప్పిపోయిన బాలుడిని యుపిలో వుండగా కనుగొని కన్నవారి చెంతకుచేర్చిన డబ్లుఎస్‌డబ్ల్యు అధికారులు. చిత్రం లో డబ్లుఎస్‌డబ్ల్యు డిజి శిఖా గోయల్

కవళికల గుర్తింపు పరిజ్ఞానం వినియోగించి 10 ఏళ్ల క్రితం తప్పిపోయిన ఘోరి ఇప్పుడు వుంటే ఎలా వుంటాడనే దానిపై కృత్రిమంగా ఫోటో తయారు చేసి దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాలకు పంపాయి. ఇదే సమయంలో యుపి పోలీసులు దత్తత ఇచ్చిన బాలుడి ఫోటో తెలంగాణ డబ్లుఎస్‌డబ్ల్యు పంపిన ఫోటోతో సరిపోవడంతో ఒక పోలీసు బృందం యుపికి వెళ్లి ఆ బాలుడితో మాట్లాడగా కొన్ని వివరాలు లభ్యమయ్యాయి. ఇదే సమయంలో ఆ బాలుడికి డిఎన్ఎ పరీక్ష నిర్వహించారు. ఈ డిఎన్ఎ హైదరాబాద్‌లోని బాలుడి తల్లిదండ్రుల డిఎన్ఎతో సరిపోయింది. దీని తరువాత యుపిలోని సంచి సింగ్ అనే సర్కారు ఉద్యోగి వద్ద పెరుగుతున్న ఘోరి అలియాస్ అభినవ్ సింగ్‌ను డబ్లుఎస్‌డబ్ల్యు అధికారులు హైదరా బాద్‌కు తీసుకువచ్చి అతని అసలు తల్లిదండ్రులకు అప్పగించారు. ఈ కార్యక్రమంలో డబ్లుఎస్‌డబ్ల్యు డిజి శిఖా గోయల్ కూడా పాల్గొన్నారు.

కాగా ఈ సందర్భంగా శిఖా గోయల్ మీడియాకు వివరాలు వెల్లడిస్తూ తెలంగాణలో ఈ ఏడాదిలో ఇప్పటి వరకు 22,780 మిస్సింగ్ కేసులు నమోదవగా ఇందులో 19,191 కేసులను చేధించడం జరిగిందని తెలిపారు. మిస్సింగ్ కేసుల్లో తెలంగాణ 84.25 శాతం ఫలితాలు సాధించంగా దేశవ్యాప్తంగా ఇది 51.1 శాతంగా వుందని ఆమె తెలిపారు.

# సమగ్ర కులగణన సర్వేకు మరో వారం గడువు పెంచండి

### సిఎస్, ప్రణాళిక శాఖ కార్యదర్శికి జాజుల శ్రీనివాస్ గౌడ్ వినతి

**హైదరాబాద్, డిసెంబరు 4, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర కులగనన సర్వే వందశాతం పూర్తి చేయడానికి ప్రభుత్వం మరో వారం రోజులు గడువు పెంచాలని, ప్రత్యేకించి స్థిరనివాసం లేనటువంటి సంచార జాతులకు స్పెషల్ డ్రైవ్ చేపట్టి సర్వే చేయాలి బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ప్రభుత్వానికి విన్నవించారు. ఈమేరకు బుధవారం సెక్రటేరియట్‌లో ప్రణాళిక శాఖ ప్రధాన కార్యదర్శి సందీప్ సుల్తానియాకు, ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి కార్యాలయం ఓఎస్‌డి విద్యాసాగర్‌కు ఎనిమిది డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సచివాలయం వద్ద ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటికే 17 జిల్లాల్లో 100 సర్వే పూర్తయిందని ప్రభుత్వం ప్రకటించడానికి ఆయన తప్పుపట్టారు. అలాంటప్పుడు వందశాతం సర్వే పూర్తయిందని ఎలా నివేదిక ఇస్తారని ఆయన ప్రశ్నించారు. ముఖ్యంగా పట్టణ ప్రాంతాలలో హైదరాబాద్ లాంటి మహానగరంలో ఇప్పటివరకు 70 శాతం మాత్రమే సర్వే పూర్తి అయిందని ఇంకా 30 శాతం సర్వే పూర్తి కావాల్సి ఉందన్నారు. ఈవిషయంపై ఇప్పటికే బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, బట్టి విక్రమార్క, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌ల దృష్టికి తీసుకుపోయామని ముఖ్యమంత్రి జోక్యం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్‌చారి, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వక అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, తాటికొండ శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.



ప్రణాళిక శాఖ కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియాకు వినతిపత్రం ఇస్తున్న జాజుల శ్రీనివాస్‌గౌడ్ తదితరులు

# ఏఎన్‌యుతో పిబి సిద్దార్థ కళాశాల ఒప్పందం

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, డిసెంబర్ 4, ప్రభాతవార్త : ఏఎన్‌యుతో పిబి సిద్దార్థ కళాశాల బుధవారం అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ మేరకు విసి ఆచార్య గంగాధరరావు సమక్షంలో ఒప్పంద పత్రాలన మార్చుకున్నారు. ఈ ఒప్పందం వలన పిబి సిద్దార్థ కళాశాల, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ కంప్యూటర్ సైన్సెస్ విభాగాల సంయుక్త పరిశోధనలు, సాంకేతికసదస్సులు, సాంకేతిక శిక్షణా కార్యక్రమాలు, పాఠ్యప్రణాళికలు రూపొందించడంలో పరిశోధనలో నూతన కంప్యూటర్ పరిజ్ఞానాన్ని విద్యార్థులకు,



అధ్యాపకులకు బోధించడంలో వనరులను వినియోగించుకోవడంలో ఇరువురు కలసి వివిధ సంస్థలక సేవలు అందించి తద్వారా ఆదాయం చేకూర్చడం వంటి అంశంలో రెండు కళాశాలలు కలసి పనిచేయాలని ఒప్పందం కుదుర్చుకున్నారు. కార్యక్రమంలో పిబి సిద్దార్థ కళాశాల ప్రధాన అధ్యాపకులు డాక్టర్‌మేకా రమేష్, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ రెక్టార్ ఆచార్య కె.రత్నషీలా మణి, రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం, పిబి సిద్దార్థ కళాశాల కంప్యూటర్ సైన్స్ విభాగ అధిపతి డాక్టర్ టిఎస్‌రవి కిరణ్, ఉప విభాగ అధిపతి కె.సుధీర్, వర్సిటీ కంప్యూటర్‌సైన్స్ అధ్యాపకులు డాక్టర్ జి.నీలిమ, డాక్టర్ బి.బసవేశ్వరరావు, పిబి సిద్దార్థ కళాశాల ప్రధాన అధ్యాపకులు, డైరెక్టర్ వేమూరి బాబూరావు, డిన్ ఆచార్య రాజేష్, సి.జంపాల తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగులకు ఇళ్ళ స్థలాలు కేటాయించాలి


గుంటూరు విద్య, డిసెంబర్ 4, ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం గుంటూరు జిల్లా కార్యవర్గ సభ్యులు జిల్లా అధ్యక్షులు చాంద్ భాష అధ్యక్షతన గుంటూరు జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ని కలసి ఉద్యోగుల కు ప్రభుత్వం ఇళ్ళ స్థలాలు కేటాయించాలని వినతిపత్రం అందజేశారు. 35సంవత్సరాల ప్రభుత్వ సర్వీసుచేసి కనీసం ఇంటి నిర్మాణం కూడా



నోచుకోని పరిస్థితిలో ఉద్యోగుల ఉన్నారన్నారు. నెట్‌వర్క్ హాస్పటల్ యాజమాన్యంతో సమావేశం ఏర్పాటుచేసి నగదు రహిత వైద్య చికిత్స అందేవిధంగా కృషిచేయాలని కోరారు. కలెక్టర్ స్పందిస్తూ తప్పనిసరిగా నా పరిధిలో ఉన్నంతవరకు పూర్తి సహాయ సహకారం అందిస్తామన్నారు. అలాగె నెట్‌వర్క్ హాస్పటల్ యాజమాన్యంతో ఒక సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమం లో గుంటూరు జిల్లా అధ్యక్షులు ఎస్.చాంద్‌బాషా జిల్లాఆర్గనైజ్ సక్రటరీ కరీముల్లా, జిల్లా కోశాధికారి పోతురాజు, ఉపాధ్యక్షులు విజయబాబు, నగర శాఖ అధ్యక్షులు వై.నాగేశ్వరరావు, కార్యదర్శి సాంబశివారెడ్డి, కోశాధికారి శ్రీనివాస్ లెక్చరర్ సంఘం, నాయకులు, నాగూర్‌వలి, రవి, రత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# వికాస నూతన కార్యవర్గానికి సన్మానం


ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, డిసెంబర్ 4, ప్రభాతవార్త : వర్సిటీలోని వికాస నూతన కార్యవర్గానికి బుధవారం సన్మాన కార్యక్రమం జరిగింది. యూనివర్సిటీలోని కాంట్రాక్ట్ నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వికాస కార్యవర్గాన్ని దుశ్శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. నూతనంగా వికాస కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కాంట్రాక్టు నాన్ టీచింగ్ ఉద్యోగుల సంక్షేమానికి సహకారం అందించాలని ఈ సందర్భంగా కోరారు. కార్యక్రమంలో కాంట్రాక్ట్ నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కెవి సుధీర్, వైస్ ప్రెసిడెంట్ సుబ్రహ్మణ్యం, సెక్రటరీ డి.శివరామకృష్ణ, సలహాదారులు బి.అజయ్‌బాబు, ట్రెజరర్ సాంబశివరావు, రెసిడెన్షియల్ వార్డెన్స్ కిషోర్‌బాబు, వెంకటేశ్వర్లు, అబ్దుల్లా, లైబ్రరీ కంప్యూటర్ ఆపరేటర్ శారద, ల్యాబ్ టెక్నిషియన్ కెఆర్ఎస్ రామారావు, ఆర్గనైజేషన్ సెక్రటరీ ఎల్.సౌజన్య లైబ్రరీ సార్టర్ కె.కిషోర్, తదితరులు పాల్గొన్నారు.



# తూర్పులో ప్రతి వార్డుని మెడల్ వార్డుగా తీర్చిదిద్దుతాం : ఎమ్మెల్యే నసీర్

గుంటూరు క్రైమ్, డిసెంబర్ 4, ప్రభాతవార్త : గుంటూరు తూర్పు నియోజకవర్గంలో రూ.1.31కోట్లతో రోడ్లు డ్రైయిన్లు నిర్మించి మోడల్ వార్డుగా తీర్చిదిద్దుతామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మహ్మద్ నసీర్ అన్నారు. గొలుసుకొండలరావు నగర్‌లో రూ.38.50లక్షలతో 2,3లైన్స్‌లో సిసి రోడ్డు, 1లైన్‌లో సిసి డ్రెయిన్ రూ.40లక్షలతో 3,4,6 , లైన్లలో సిసి రోడ్లు, రూ.53లక్షలతో జున్ను షాద్నగర్ మెయిన్‌రోడ్డు, రూ.9లక్షలతో ఏటుజెడ్ లైన్ సిసి రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే నసీర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ గుంటూరుతూర్పు నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక అభివృద్ధిలో పరుగులు తీస్తుందన్నారు. 50–100గజాల్లో ఇల్లు కట్టుకునే పేద బడుగు బలహీన వర్గాల ప్రజలను టౌన్ ప్లానింగ్ అధికారులు ఇబ్బంది పెడితే ఉపేక్షించేది లేదని అధికారుల ప్రజలను ఇబ్బంది పెడితే తన దృష్టికి తీసుకొస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే నసీర్ అన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు ఎల్లావుల అశోక్, షాజీలా, ఉస్మాన్, జమీర్, గాలి సతీష్, అనిల్, సింగ్, సూర్యశ్రీను, ఎర్ల గురవయ్య, వంగర ఏడుకొండలు, మస్తాన్, బ్రహ్మాసాని శ్రీను, తదితర నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.






# జాతీయ క్రీడల షెడ్యూల్ ఖరారు

## ఉత్తరాఖండ్‌లో జనవరి 28 నుండి ఫిబ్రవరి 14 వరకు

**ఢిల్లీ:** 38వ జాతీయ క్రీడల నిర్వహణ తేదీలు ఖరారు అయ్యాయి. ఈ జాతీయ క్రీడలకు ఉత్తరాఖండ్ వేదిక కానుంది. ఈ క్రీడలకు 2025, జనవరి 28 నుండి ఉత్తరాఖండ్ ఆతిథ్యం ఇవ్వనుంది. ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ 36వ క్రీడల తేదీ, జాబితాను విడుదల చేస్తూ అధికారిక లేఖను విడుదల చేసింది. 38వ జాతీయ క్రీడలను ఉత్తరాఖండ్లో జనవరి నుండి ఫిబ్రవరి వరకు నిర్వహించనున్నట్లు భారత ఒలింపిక్ సంఘం ఒక లేఖను విడుదల చేస్తూ అధికారికంగా ప్రకటించింది. ఈ పోటీలలో ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ 32 ఒలింపిక్ క్రీడలతో పాటు, ఉత్తరాఖండ్ లోని నాలుగు స్థానిక క్రీడలను చేర్చింది. మల్కామ్, యోగాసన్, రాఫ్టింగ్, కలరిపయట్టులను స్థానిక క్రీడలుగా చేర్చారు. ।వీతి తీసుకున్న ఈ నిర్ణయం పట్ల ఉత్తరాఖండ్ రాష్ట్ర క్రీడల మంత్రి రేఖా ఆర్య సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇది వారి సన్నాహాలకు ఆమోదముద్ర లాంటిదని అన్నారు. షెడ్యూల్ ప్రకటించిన తర్వాత ఆయా తేదీల ప్రకారం ఉత్తరాఖండ్ ఇప్పటికే సన్నాహాలు చేస్తోందని, ఈ తేదీలను ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి కూడా సిఫార్సు చేశారని రేఖా ఆర్య తెలిపారు. ఈ కార్యక్రమం అనేక విధాలుగా చారిత్రాత్మకంగా నిలుస్తుందని ఆవిడ అన్నారు. రాష్ట్రంలోని క్రీడాకారులను ప్రోత్సహిస్తూ.. ఇది తమకు అపూర్వమైన అవకాశమని, తమ రాష్ట్ర క్రీడాకారులు సొంత మైదానంలో అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వగలరని ఆమె అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా క్రీడాకారుల సన్నద్ధత శరవేగంగా సాగుతున్నదని, ఉత్తరాఖండ్ క్రీడాకారులు ఈసారి రాష్ట్రానికి పతకాల పట్టికలో ముందు వరుసలో స్థానంలో నిలుపుతారని రేఖ ఆర్య అన్నారు.

# 10 వికెట్ల తేడాతో నెగ్గిన ఇండియా

## యుఎఇ 137 రన్స్‌కు ఆలౌట్



**ఢిల్లీ:** ఆసియా కప్‌లో ఇవాళ జరిగిన మ్యాచ్‌లో ఇండియా -19 జట్టు 10 వికెట్ల తేడాతో యునైటెడ్ అరబిక్ ఎమిరేట్స్ (యూఏఈ) జట్టుపై విజయం సాధించింది. ఫస్ట్ బ్యాటింగ్ చేసిన యూఏఈ జట్టు 44 ఓవర్లలో 137 రన్స్‌కు ఆలౌటైంది. రాయన్ అత్యధికంగా 35 రన్స్ చేశాడు. యుదజిత్ గుహ 3 వికెట్లు తీసుకోగా, చేతన్ శర్మ, హార్దిక్ రాజ్‌లు చెరి రెండు వికెట్లు తీసుకున్నారు. 138 రన్స్ టార్గెట్‌తో బరిలోకి దిగిన ఇండియా జట్టు సునాయాసంగా విజయాన్ని అందుకున్నది. 1601 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా 143 రన్స్ చేసి 10 వికెట్ల తేడాతో భారత్ విక్టరీ కొట్టింది. వైభవ్ సూర్యవంశీ 76 పరుగులు, ఆయుష్ మాత్రే 67 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచారు. వైభవ్ ఇన్నింగ్స్‌లో ఆరు సిక్సర్లు, మూడు ఫోర్లు ఉన్నాయి. కాగా కోటి రూపాయలు పెట్టి వైభవ్‌ను ఐపీఎల్‌లో రాజస్థాన్ జట్టు కొన్న విషయం తెలిసిందే.

# వరల్డ్ చెస్ ఛాంపియన్ షిప్‌లో మళ్లీ డ్రా

**ఢిల్లీ:** ప్రపంచ చెస్ ఛాంపియన్‌షిప్ మ్యాచ్‌లో భారత్, చైనాకు మధ్య మ్యాచ్ మళ్లీ డ్రా అయింది. భారత్ తరపున దొమ్మరాజు గుకేశ్, చైనా తరపున డింగ్ లిరెన్ మధ్య జరుగుతున్న వరల్డ్ చెస్ ఛాంపియన్‌షిప్ మ్యాచ్ గత కొన్ని రౌండ్‌లుగా డ్రాల పరంపర కొనసాగుతోంది. వీరిద్దరి మధ్య జరిగిన ఏడో గేమ్ కూడా



మరోసారి డ్రాగా ముగిసింది. ఛాంపియన్‌షిప్ సమరంలో ఇది వరుసగా నాలుగో డ్రా కావడం విశేషం. ఐదు గంటల 22 నిముషాల పాటు సాగిన గేమ్‌లో 72 ఎత్తుల తర్వాత ఆటను ముగించేందుకు గుకేశ్, లిరెన్ అంగీకరించారు. అయితే కీలక దశలో గెలిచే స్థితిలో నిలిచిన గుకేశ్ దాన్ని వృధా చేసుకోవడం అతడిని నిరాశ పరిచే అంశమైంది. తెల్ల పావులతో ఆడిన గుకేశ్ ఓపెనింగ్ నుంచే దూకుడుగా ఆడి ప్రత్యర్థిపై వత్తిడి పెంచాడు. గుకేశ్ 44వ ఎత్తు తర్వాత లిరెన్ ఓటమికి బాట పడినట్లుగా కనిపించింది. అయితే ఈ గెలుపు అవకాశాన్ని వాడుకోలేక గుకేశ్ వేసిన 45వ ఎత్తు లిరెన్ మళ్లీ కోలుకునేలా చేసింది. ఏడు గేమ్‌ల తర్వాత ఇద్దరూ చెర 3.5 పాయింట్లతో ఉన్నారు.



# డబ్ల్యుటిసి రేసులో ఆ 2 ఔట్

## జరిమానా, పాయింట్లలో కోత

### బిగ్ షాకిచ్చిన ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్

**ఢిల్లీ:** జట్లలో కీలక మార్పులు చోటు చేసుకుంటున్న ప్రస్తుత పరిస్థితుల్లో ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ రేసు చాలా ఉత్కంఠగా మారింది. భారత్‌తో సహా కొన్ని జట్లు ఇప్పటికీ రేసులో నిలిచాయి. ఆస్ట్రేలియాలో విజయంతో ఆరంభించి తన స్థానాన్ని మెరుగుపరుచుకున్న టీమ్ఇండియా, ఇప్పుడు అడిలైడ్‌లో జరిగే రెండో టెస్టులో మరింత పటిష్ఠం చేసుకోవాలనుకుంటోంది. అయితే, ఈ టెస్టుకు ముందు అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) రెండు జట్లపై చర్యలు తీసుకుని ఈ రెండు జట్లకు రెట్టింపు శిక్ష విధించింది. ఈ జట్లు న్యూజిలాండ్, ఇంగ్లాండ్. క్రైస్ట్‌చర్చ్‌లో ఇరు జట్ల మధ్య టెస్ట్ సిరీస్‌లో మొదటి మ్యాచ్ జరిగింది. ఇందులో న్యూజిలాండ్, ఇంగ్లండ్ జట్లు సమయానికి ఓవర్‌లను పూర్తి చేయలేక పోయాయి. ఈ కారణంగా, ఇప్పుడు రెండు జట్లకు జరిమానా విధించింది. కొన్ని పాయింట్లను కూడా తగ్గించింది. క్రైస్ట్‌చర్చ్‌లో జరిగిన మ్యాచ్‌లో ఇంగ్లండ్ 8 వికెట్ల తేడాతో న్యూజిలాండ్‌ను ఓడించింది. కేవలం 4 రోజుల్లోనే ముగిసిన ఈ మ్యాచ్‌లో ఆతిథ్య న్యూజిలాండ్ ఘోర పరాజయాన్ని చవి చూసింది. ఇటీవల భారత పర్యటనలో టీమ్ ఇండియాను 30తో క్లీన్ స్వీప్ చేసిన సంగతి తెలిసిందే. ఇటువంటి పరిస్థితిలో, కివీస్ నుంచి స్వదేశంలో మెరుగైన ప్రదర్శన ఆశించారు. అంతేకాకుండా, ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లో ఫైనల్‌కు చేరుకోవాలనే ఆశలు కూడా పెరిగాయి. అయితే, 2021 టెస్ట్ ఛాంపియన్ న్యూజిలాండ్ అవకాశాలు దాదాపు ఇప్పుడు ముగిశాయి. ఈ ఓటమితో న్యూజిలాండ్ ఇప్పటికే షాక్‌కు గురైంది. ఇప్పుడు స్లో ఓవర్ రేట్ కారణంగా పాయింట్లు తగ్గడంతో పరిస్థితి మరింత దిగజారింది. ఆ తర్వాత ఐసీసీ కూడా మందలించింది. తాజాగా జరిగిన ఈ మ్యాచ్‌లో ఓవర్లు పూర్తి చేయనందుకు ఇరు జట్లకు శిక్ష విధించింది. మ్యాచ్‌లో అంపైర్లు స్లో ఓవర్ రేట్లకు ఇంగ్లాండ్, న్యూజిలాండ్‌లను దోషులుగా నిర్ధారించారని ఐసిసి ప్రకటించింది. దీంతో మ్యాచ్ రిఫరీ డేవిడ్ బూన్ ఇరు జట్లకు శిక్షను ఖరారు చేసింది. ఈ మ్యాచ్‌లో, రెండు జట్లూ నిర్ణీత సమయానికి 3 ఓవర్లు వెనుకబడి ఉన్నాయి. ఆ తర్వాత రెండు జట్ల మొత్తం 11 మంది ఆటగాళ్లలో 15 శాతం మ్యాచ్ ఫీజును మినహాయించాలని రిఫరీ నిర్ణయించారు. అలాగే, నిబంధనల ప్రకారం వెనుకబడిన ప్రతి ఓవర్‌కు ఒక పాయింట్ కోత విధించారు. ఈ విధంగా న్యూజిలాండ్, ఇంగ్లండ్ చెరో 3 పాయింట్లు కోల్పోయాయి. ?దీంతో వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ రేసుకు చేరుకోవడంలో వీటి పరిస్థితి దాదాపు మరింత దిగజారింది.

# బంగ్లాదేశ్ చారిత్రాత్మక విజయం



## 108 పరుగుల తేడాతో వెస్టిండీస్ చిత్తు

**ఢిల్లీ:** వెస్టిండీస్‌తో జరిగిన రెండో టెస్టులో బంగ్లాదేశ్ చారిత్రాత్మక విజయం సాధించింది. ఆతిథ్య వెస్టిండీస్‌ను ఏకంగా 101 పరుగుల తేడాతో చిత్తుగా ఓడించింది. తద్వారా కరేబియన్ గడ్డపై పదిహేనేళ్లలో తొలి టెస్టు గెలుపు నమోదు చేసింది. అంతేకాకుండా ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్-2023-25 పాయింట్ల పట్టికలో వెస్టిండీస్‌ను వెనక్కి నెట్టింది. కాగా రెండు టెస్టులు, మూడు వన్డేలు, మూడు టీ20లు ఆడేందుకు బంగ్లాదేశ్ కరేబియన్ పర్యటనకు వెళ్లింది. ఈ క్రమంలో ఇరు జట్ల మధ్య అంటిగ్వా వేదికగా తొలి టెస్టు జరుగగా, విండీస్ 201 పరుగుల తేడాతో భారీ విజయం సాధించింది. దీంతో సిరీస్‌లో 1-0తో ఆధిక్యంలో నిలిచింది. అయితే రెండో టెస్టులో మాత్రం బంగ్లాదేశ్ వెస్టిండీస్‌కు ఊహించని షాకిచ్చింది. జాకర్ అలీ బ్యాట్‌తో, తైజుల్ ఇస్లాం బాల్‌తో చెలరేగడంతో బ్రాత్ వైట్ బృందాన్ని మట్టికరిపించింది. జమైకా వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన బంగ్లా తొలుత బ్యాటింగ్ చేసింది. బ్యాటర్లంతా నామమాత్రపు స్కోర్లకే పరిమితం కావడంతో తొలి ఇన్నింగ్స్‌ల 164 పరుగులకే ఆలైట్ అయింది. ఓపెనర్ షాద్‌మన్ ఇస్లాం 64 పరుగులు, కెప్టెన్ మెహదీ హసన్ మిరాజ్ 36 పరుగులతో రాణించడంతో ఈ మేర స్కోరు సాధించింది. ఇందుకు బదులిచ్చేందుకు సిద్ధమైన విండీస్ 146 పరుగులకే కుప్పకూలింది. బంగ్లా యువ పేసర్ నహీద్ రాణా 5 వికెట్లుతో చెలరేగి విండీస్ బ్యాటింగ్ ఆర్డర్ పతనాన్ని శాసించాడు. ఈ క్రమంలో 18 పరుగుల స్వల్ప ఆధిక్యంతో రెండో ఇన్నింగ్స్ మొదలుపెట్టిన బంగ్లాదేశ్ 268 పరుగులు సాధించింది. కెప్టెన్ మెహదీ హసన్ మిరాజ్ 42 పరుగులతో రాణించగా, వికెట్ కీపర్ బ్యాటరన జాకర్ అలీ 91 పరుగులతో దుమ్ములేపాడు. ఈ నేపధ్యంలో పర్యాటక బంగ్లాదేశ్ వెస్టిండీస్ ముంఉద 287 పరుగుల లక్ష్యాన్ని ఉంచింది. అయితే టార్గెట్‌ను ఛేదించే క్రమంలో వెస్టిండీస్‌ను ప్రారంభం నుంచే బాంగ్లా బౌలర్లు తిప్పలు పెట్టారు. ముఖ్యంగా సిన్నన్నర్ తైజుల్ ఇస్లాం ఓపెనర్లలో మ ఐకేల్ లాయిస్ 6 పరుగులతో పాటు, కెప్టెన్ బ్రాత్‌వైట్ 43 పరుగుల వద్ద ఔట్ చేసి వికెట్ల పతనానికి నాంది పలకగా, పేసర్లు టస్కిన్ అహ్మద్, హసన్ మహమూద్, నహీద్ రాణా అతడికి సహకారం అందించారు. ?ఇక విండీస్ బ్యాటర్లలో కేవం హోడ్జ్ 55 పరుగులతో అర్ధ శతకం చేసి కాసేపు పోరాడే ప్రయత్నం చేయగా, తైజుల్ ఇస్లాం అతడిని పెవిలియన్‌కు పంపి మరోసారి దెబ్బ కొట్టాడు. ?క నహీద్ రాణా షమార్ జోసెఫ్ 8 పరుగులకు 10వ వికట్‌గా వెనక్కి పంపడంతో విండీస్ కథ ముగిసిపోయింది. 185 పరుగలకే వెస్టిండీస్ ఆలౌట్ కాగా, బంగ్లా 101 పరుగుల తేడాతో జయభేరి మోగించింది. తద్వారా సిరీస్‌ను 1-1తో సమం చేసింది.

# విశ్వసనీయ వాణిజ్య కేంద్రంగా భారత్

**న్యూఢిల్లీ, డిసెంబరు 4:** ప్రపంచంలో అత్యంత సమర్థమతమైన, విశ్వసనీయ వాణిజ్య కేంద్రంగా అవతరించడమే భారత్ లక్ష్యమని కేంద్ర వాణిజ్య శాఖ కార్యదర్శి సంజయ్ మల్హోత్రా ప్రకటించారు. ఆర్థిక ఆపరేటర్ల (ఏఈవోలు) భాగస్వామ్య విస్తరణ, సమగ్ర స్వేచ్ఛా ఆర్థిక కేంద్రాలు, వినూత్నమైన విధానాలను



ప్రోత్సహించడం వల్ల ఇది సాధ్యమవుతుందని చెప్పారు. సులభమైన వాణిజ్యం, అంతర్జాతీయ అనుసంధానతతో నూతన బెంచ్‌మార్క్‌లను (ప్రమాణాలు) ఏర్పాటు చేయాలనే భారత్ సత్యం అని ఢిల్లీలో జరిగిన అంతర్జాతీయ ఎఇఒల సదస్సులో భాగం గా మల్హోత్రా తెలిపారు, టెక్నాలజీ, విశ్వాసం రెవెన్యూ విభాగానికి రెండు స్తంభాలుగా పేర్కొన్నారు. ప్రత్యక్ష, పరోక్ష పన్నుల నిర్వహణలో భారత్ టెక్నాలజీని అమలు చేస్తున్నట్లు చెప్పారు. అప్పీళ్లు, రీఫండ్‌లు చెల్లింపులు తదితర సేవలన్నీ ఆన్‌లైన్‌లో అందిస్తున్నట్లు వివరించారు. బిలియన్ల కొద్దీ బిల్లులను యేటా జారీ చేస్తున్నాం. టెక్నాలజీసాయం లేకుండా ఈ స్థాయిలో నిర్వహణ సాధ్యంకాదు. భారత్ అన్ని పోర్టులను ఆటోమేట్ చేయాలనుకుంటోంది. 20 ప్రధాన పోర్టుల్లో 17 పోర్టులు ఇప్పటికే ఆటో మేట్‌గామారాయి.పోర్టుల్లో అన్నిసేవలను, అన్నిసమయాల్లో ఎలక్ట్రానిక్ రూపంలో అందించేందుకు కృషి చేస్తున్నాం అని పేర్కొన్నారు.

## మరో సిమెంట్ కంపెనీపై అదానీ ఫోకస్ !

**ముంబై, డిసెంబరు 4:** దాదాపు రెండేళ్లగా అదానీ గ్రూప్ సిమెంట్ వ్యాపారంలో కొనుగోళ్లను చేపడుతోంది. అంబుజా, ఏసీసీ సిమెంట్స్ నుంచి ఇప్పటి వరకు దాదాపు అరడజనుకు పైగా కంపెనీల్లో కీలక వాటాలను కొనుగోలు చేసిన సంగతి తెలిసిందే. దీంతో అదానీ గ్రూప్ సిమెంట్ వ్యాపారంలో మొదటి స్థానంలో ఉన్న బిర్లాలకు చెందిన అల్ట్రాటెక్‌తో పోటీ పడుతోంది. ఈ క్రమంలో అదానీ గ్రూప్ మరో కీలక కొనుగోలు కోసం సిమెంట్ రంగంలో చర్చలు కొనసాగిస్తోందని వార్త వెలుగులోకి వచ్చింది. తాజాగా అదానీ గ్రూప్ సంస్థ అంబుజా సిమెంట్ ప్రస్తుతం స్టార్ సిమెంట్ కంపెనీలో కీలక వాటాల కొనుగోలు కోసం చర్చలు జరుపుతున్నట్లు వెల్లడైంది. అదానీ తన వ్యాపార విస్తరణ ప్రణాళికలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. చర్చలు ఏ స్థాయిలో ఉన్నాయి. లావాదేవీ వివరాలు వంటి విషయాలు బయటకు రానప్పటికీ ఈ డీల్ మూల్యాంకనం కోసం కన్సల్టెన్సీ సంస్థ ఇవై నియమించినట్లు తెలిసింది. ఈ విషయంపై ఇప్పటి వరకు అదానీ గ్రూప్ కానీ, స్టార్ సిమెంట్ కానీ ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. దేశంలోని ఈశాన్య ప్రాంతంలో స్టార్‌సిమెంట్ కంపెనీకి మెజారిటీ మార్కెట్ వాటా ఉన్నందున ఈ వ్యూహాత్మక కొనుగోలు జరుగుతోందని



నిపుణులు చెబుతున్నారు. ఈశాన్య రాష్ట్రాల్లో సిమెంట్ వ్యాపారంలో కింగ్‌గా కొనసాగుతున్న స్టార్ సిమెంట్ సంస్థకు ప్రస్తుతం 7.7 మెట్రిక్ టన్నుల వార్షిక ఉత్పత్తి సామర్థం ఉన్నాయి. అయితే 2030 నాటికి కంపెనీ దీనిని దాదాపు 25 మెట్రిక్ టన్నుల వార్షిక ఉత్పత్తి స్థాయిలకు పెంచాలని చూస్తున్నట్లు సమాచారం. కంపెనీకి మేఘాలయలో కంపెనీకి ఉత్పత్తి ప్లాంట్ ఉంది. 2001లో స్థాపించబడిన కంపెనీ దేశంలోని పేరుగాంచిన సిమెంట్ కంపెనీల జాబితాలో స్థానాన్ని దక్కించుకుంది.

## గగనతలంలో 17 కోట్ల మంది!

**ముంబై, డిసెంబరు 4:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో దేశీయ విమాన ప్రయాణికుల సంఖ్య 16,417 కోట్లకు చేరుకోవచ్చని అంచనా. 2023-24లో పర్యాటకుల సంఖ్య 710 శాతం పెరిగే అవకాశం ఉందని రేటింగ్ ఏజెన్సీ ఇక్ర లాజా నివేదిక అందించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి అర్ధభాగంలో దేశీయంగా 7.93 కోట్ల మంది విమానాల్లో రాకపోకలు సాగుదారు. 202324 ఏప్రిల్ సెప్టెంబర్‌లో 5.3 శాతం వార్షిక వృద్ధి నమోదైంది. తీవ్రమైన వడిగాలులు, ఇతర వాతావరణ సంబంధ అంత రాయాలతో 2024 ఏప్రిల్ -సెప్టెంబర్ కాలం పాక్షికంగా ప్రభావితమైంది. భారతీయ విమానయాన సంస్థలకు అంతర్జాతీయ ప్రయాణికుల ట్రాఫిక్ వృద్ధి ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ప్రథమార్ధంలో 16.2 శాతంగా ఉంది ఇకపై వివరాలు ద్వితీయార్ధం పుంజుకోవచ్చు. 2024 ఏప్రిల్-సెప్టెంబర్ మధ్య విమానయాన సంస్థల ఆదాయాలు పెరిగాయి. విమానాలు నిలిచిపోయాడు. అధిక ఇంధన ధరలు ఇందుకు కారణం. కానీ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ద్వితీయార్థం ప్రయాజీదుల సంఖ్య ఏరిగి ఆదాయం పుంజుకోవొచ్చని అంచనా. ఎయిర్లైన్స్ వ్యయాలనిర్మాణం సాధారణంగా రెండు విషయాల రైన్ ఫ్యూయల్ (ఏటిఎవ్) ధరలు, రూపాయి మారకు కదలిక ఆధారంగా ఉంటుంది. ధరతో 202425 మొదటి ఎనిమిది నెలల్లో సగటు ఏటిఎవ్ ధరలు 6.8కాలం తగ్గి కిలోలీటరుకు రూ.36,192కు చేరుకున్నాయి. మొత్తం వ్యయాల్లో ఇంధన ఖర్చులు దాదాపు 30 నుంచి 40 శాతం వరకు ఉంటాయి. నిర్వహణ వ్యయాలు 3550 శాతంగా ఉన్నా యి. విమానాల లీజు చెల్లింపులు, ఇందన ఖర్చులు, విమానాలు, ఇంజన్ నిర్వహణ వ్యయాలు డాలర్ పరంగా నిర్ణయించబడతాయి. కొన్ని విమానయాన సంస్థలు విదేశీ కరెన్సీ రుణాన్ని కలిగి ఉన్నాయి. దేశీయ



విమానయాన సంస్థలు కూడా తమ అంతర్జాతీయ కార్యకలాపాలకు అనుగుణంగా వచ్చే ఆదాయాలపై విదేశీ కరెన్సీలో నికర చెల్లింపులు చేయాల్సిన రేటింగ్ ఏజెన్సీ. దేశీయ, అంతర్జాతీయ విమాన ప్రయాణికుల ట్రాఫిక్‌లో నిరంతర వృద్ధి మధ్య భారతీయ విమానయాన పరిశ్రమపై స్థిర(స్టేబుల్)రేటింగ్‌ను కొనసాగించండి. 2024-25లో విమానయాన పరిశ్రమనష్టం రూ.2,000 రూ.3,000 కోట్ల వరకు ఉంటుందని చెబుతోంది.

## స్టీల్‌మ్యాన్ టెలికం షేర్ల ర్యాలీ

**ముంబై, డిసెంబరు 4:** దేశీయ స్టాక్ మార్కెట్లు ఒడిదొడుకుల్లో ఉన్నప్పటికీ కొన్ని కంపెనీల షేర్లు మాత్రం అవేవీ పట్టిం చుకోకుండా రాకెట్ వేగంతో దూసుకుపోతున్నా యి. అయితే ఏకంగా 20శాతం పెరిగి స్టాక్ మార్కెట్లో అందరి దృష్టిని ఆకర్షిస్తున్న కంపెనీ షేర్లు టాక్ ఆఫ్ ది టౌన్ కావటానికి కారణం ముఖేష్ అంబానీ కంపెనీ అని తెలుస్తోంది. వివరాల్లోకి వెళితే.. స్టీల్‌మ్యాన్ టెలికాం కంపెనీ షేర్లు ఇంట్రాడేలో ఏకంగా 20శాతం అప్పర్ సర్క్యూట్ తాకింది. ఇన్వెస్టర్ల నుంచి షేర్ల కొనుగోలు కోసం భారీగా స్పందన రావటంతో ఒక్కో షేరుధర ఈక్రమంలో రూ.154.80 రేటు వద్దకు ఇంట్రాడేలో చేరుకున్నాయి. అయితే కంపెనీ షేర్లలో హఠాత్తుగా భారీ పెరుగుదల రావటం, ఇన్వెస్టర్లు షేర్ల కొనుగోలు కోసం ఆతృతపడటానికి పెద్ద కారణం ఒకటి ఉంది. కంపెనీ రిలయన్స్ జియో సంస్థ నుంచి ఏకంగా రూ.147 కోట్ల విలువైన వర్క్ ఆర్డర్ పొందినట్లు వెల్లడి కావటంతో స్టాక్ ధర రాకెట్ వేగం తో పరుగులు పెట్టడం ప్రారంభించింది. కంపెనీ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఫైలింగ్స్ ప్రకారం, ఇండోర్ స్మాల్ సెల్స్, ఇండోర్ అండ్ అవుట్ డోర్ వైఫై, ఎంటర్‌ప్రైజ్ యూబీఆర్ నిర్వహణ కోసం ఫ్రంటెండ్, బ్యాక్ ఎండ్ మరియూ సూపర్‌వైజరీ టీమ్‌ను అందిస్తుంది. ఈడీల్ దాదాపు 3 ఏళ్లపాటు ఉండనుందని తెలుస్తోంది. ప్రస్తుతం కంపెనీ మార్కెట్ క్యాప్ రూ. 123.84 కోట్ల కంటే అంబానీ సంస్థ నుంచి పొందిన ఆర్డర్ విలువ చాలా ఎక్కువగా ఉండటంగమనార్హం. టెలికాం పరిశ్రమలో కంపెనీకి సర్వీస్ ప్రొవైడర్‌గా గుర్తింపు ఉన్న సంగతి తెలిసిందే. కమ్యూనికేషన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను నిర్వహించడం, విస్తరించడంపై కంపెనీ దృష్టి సారిస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా రెండవ అతిపెద్ద టెలికాం మార్కెట్ గా ఉన్న భారత్ గడచిన దశాబ్ద కాలంగా రిలయన్స్ జియో ఎంట్రీతో టెక్నాలజీ పరంగా కూడా భారీ మార్పులను చూస్తోంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14